

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD,RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 281, పేజీలు : 16 వెల : 6.50

**సుప్రీంకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జిలు**

**65 శాతం రిజర్వేషన్లకు**

5లో

# పులివెందుల దేశానికే ఆదర్శం



సిఎం జగన్‌కు రాధాకృష్ణుల ఫోటో బహూకరిస్తున్న ఆలయ కమిటీ సభ్యుడు రమణ

## రూ. 64.54 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు

## ప్రపంచానికే తలమానికంగా పరిశోధనలు సాగాలి: సిఎం జగన్

**పులివెందుల, నవంబరు 9, ప్రభాతవార్త :** వైఎస్సార్సీ ప్రభుత్వంలో నాలుగు సంవత్సరాలలో పులివెందుల పట్టణంలో జరిగిన అభివృద్ధి దేశానికే ఆదర్శమని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనమే పులివెందుల పట్టణం అన్నారు. రెండు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా గురువారం పులివెందులకు విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొదటి రోజు పులివెందుల మున్సిపాలిటీలో రూ.64.54కోట్లతో పలు అభివృద్ధిపనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అన్నమయ్య జిల్లా రాయచోటి నుండి హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం 1.30గంటలకు పులివెందుల బాకరాపురంలో హెలిప్యాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు పూర్తయిన పనులను ప్రారంభించారు.

**పూర్ణకుంభంతో సిఎంకు స్వాగతం**

బాకరాపురం రింగ్‌రోడ్డులో 4 ఎకరాల విస్తీర్ణంలో రూ.4.54కోట్ల వ్యయంతో నూతనంగా, అద్భుతంగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. ఆలయం వద్దకు చేరుకున ముఖ్యమంత్రికి పూర్ణకుంభంతో అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామిని ముఖ్యమంత్రి దర్శించుకుని ప్రత్యేక పూలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

**వ్యవసాయ, ఉద్యాన కళాశాలలను సద్వినియోగం చేసుకోవాలి**

పులివెందులలో రూ.9.96కోట్ల పాడా నిధులతో ఎపికార్ల్‌లో నిర్మించిన వ్యవసాయ, ఉద్యానశాఖ కళాశాలలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కళాశాల ఏర్పాటుతోబిఎస్సీ వ్యవసాయం 60 సీట్లు, ఉద్యాన కళాశాలకు సంబం ≫2

## ఫైబర్‌నెట్ కేసు


## చంద్రబాబు ముందస్తు బెయిలుపై 'సుప్రీం' విచారణ

# 30కి వాయిదా

**క్వాష్ పిటిషన్‌పై దీపావళి సెలవుల తర్వాతే తీర్పు వెల్లడి**



**విజయవాడ, నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ఫైబర్‌నెట్ కేసులో నేరాభియోగాలను ఎదుర్కొంటున్న విపక్షనేత చంద్రబాబుకు భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టులో గురువారం ముందస్తు బెయిల్ లభించలేదు. ఈ కేసుతో చంద్రబాబు స్కిల్‌స్కామ్‌లో దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ అంశం ముడిపడి ఉన్నందున ముందస్తు బెయిల్‌పై విచారణను ఈ నెల 30కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదిల ధర్మాసనం వెల్లడించింది. అప్పటి వరకు ఈ కేసులో ప్రత్యేకించి చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది. సిఐడి తనపై ఆపాదించిన స్కిల్ స్కామ్ కేసును క్వాష్ చేయాలంటూ చంద్రబాబు దాఖలు చేసిన కేసును సుప్రీం కోర్టు గతంలో విచారించింది. చంద్రబాబు, సిఐడి తరపు న్యాయవాదుల వాదనలను ≫2



## డిసెంబర్ 4 నుంచి శీతాకాల పార్లమెంటు

**న్యూఢిల్లీ, నవంబరు 9:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ నెల 4వ తేదీ నుంచి 22 వరకు మొత్తం 19 రోజులు 15 సిట్టింగులతో ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ≫2

# రాష్ట్రంలో మద్యం మాఫియా



**ఉగ్రవాదం కన్నా ప్రమాదకరంగా మద్యం మరణాలు**

**మోడీ పాలనలో దేశం మరింత అభివృద్ధి**

**బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి**

**కడప కార్పొరేషన్, నవంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది. మద్యం మాఫియా జరుగుతోంది. నాసిరకం మద్యం సేవించడం కారణంగా రాష్ట్రంలో మూడులక్షల మరణాలు సంభవిస్తున్నాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రాష్ట్ర ప్రభుత్వంపై ఆగ్రహంవ్యక్తంచేశారు. రష్యా, ≫2

గురువారం అనకాపల్లివద్ద సామాజిక సాధికార బస్సుయాత్ర బహిరంగసభలో మాట్లాడుతున్న మంత్రి అమర్‌నాథ్. హాజరైన జనసందోహం

# హామీలన్నీ అమలు చేశాం

**అనకాపల్లి నియోజకవర్గంలో విజయవంతంగా సాగిన బస్సుయాత్ర**

**పాల్గొన్న డిప్యూటీ సిఎంలు ముత్యాల నాయుడు, రాజన్నదొర, మంత్రి అమర్‌నాథ్**

**పేదలు ఆనందంగా ఉండాలంటే జగన్‌ను మళ్లీ గెలిపించాలి: మంత్రులు**

**అనకాపల్లి, నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి :** ఉత్తరాంధ్ర జిల్లాల్లో వైఎస్సార్సీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయయాత్రగా కొనసాగుతోంది. గురువారం అనకాపల్లి జిల్లాలోని అనకాపల్లి నియోజకవర్గం మారేడుపూడి వద్ద ప్రజలు మంగళ హారతలు, హర్షద్వానాల మధ్య సాగింది. అనంతరం జరిగిన భారీ ర్యాలీ, ఎన్టీఆర్ స్టేడియంకు చేరుకుంది. నియోజకవర్గం నలుమూలలు నుంచి భారీగా జనాలు తరలివచ్చారు. దీంతో స్టేడియం జనాలతో కిక్కిరిసి పోయింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాయకులంతా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలు ఆర్పించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర డిప్యూటీ సిఎం, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఉప ముఖ్యమంత్రి పదవులిచ్చి అణగారినవర్గాలకు జగన్ అధికారంఇచ్చారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సాధికారతకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. ≫2



## ఇకపై కలిసే ముందుకు

**17 నుంచి జనసేనతో ఉమ్మడి కార్యక్రమం: అచ్చెన్నాయుడు**

**అమరావతి, నవంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రానికి పట్టిన శని జగన్‌రెడ్డిని వదిలించటమే టిడిపి-జనసేన మొదటి టార్గెట్ అని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈనెల 14,15,16 తేదీల్లో అన్ని నియోజకవర్గాల్లో టిడిపి-జనసేన ఆత్మీయ సమావేశాలు ఉంటాయని, ఏయే తేదీల్లో ఏఏ నియోజకవర్గాల్లో సమావేశాలు నిర్వహించాలో త్వరలో తెలియజేస్తామని ఆయన తెలిపారు. గురువారం విజయవాడలో టిడిపి-జనసేన సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్‌తోపాటు ఇరు పార్టీల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సుమారు మూడు గంటలపాటు ఇరు పార్టీల నేతలు భవిష్యత్‌కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం భేటీ వివరాలను నారా లోకేష్, జనసేన పిఎసి చైర్మన్ నాదెండ్ల మనోహర్, జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యుల సమక్షంలో ≫2

## సంక్షేమ పథకాలు

# ప్రాథమిక హక్కు

**పేదరికం లేని జీవనవిధానం ప్రజలకు ఇవ్వాలన్నదే ధ్యేయం: సిఎం జగన్**

**'వై ఎపి నీడ్స్ జగన్' రాష్ట్ర వ్యాప్తంగా ఆరంభం**

**విజయవాడ, నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలె ఎంతో నమ్మకంతో ఎన్నుకున్న ప్రభుత్వాలు అత్యంత విశ్వసనీయత్తో పనిచేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. పేదరికం లేని జీవనవిధానాన్ని ప్రజలు కోరుకుంటారన్నారు. సంక్షేమ వారి ప్రాథమిక హక్కు అన్నారు. రాష్ట్రంలో నాకు నివేశన స్థలం లేదు, తగిన ఉపాధి లేదు, పేదరికంలో మగ్గుతున్నామనే పరిస్థితి ఉండకూడదన్నారు. అర్హత ఉన్న ప్రతి లబ్దిదారునికి మనం సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. "వై ఎపి నీడ్స్ జగన్ " కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్లి ఇంకా ఎవ్వరైనా అర్హతఉన్నా సంక్షేమ పథకాలు అందని వారుంటే, గుర్తించాలన్నారు. వారికి సంక్షేమం కల్పించాలన్నారు. నవరత్నాలు సంక్షేమ కార్యక్రమాలతో పాటు మనం అందిస్తున్న అన్ని అభివృద్ధి పథకాలు, అంతర్జాతీయ స్థాయిలో విద్యా, వైద్యరంగాల్లో తీసుకుని వచ్చిన సంస్కరణలు, మార్పులు గురించి ప్రజలకు వివరించాలన్నారు. "వై ఎపి నీడ్స్ జగన్ " కార్యక్రమం గురువారం రాష్ట్ర వ్యాప్తంగా లాంఛనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిఎం జగన్ "వై" వేదికగాను. సిఎంవో కార్యాలయం విడుదల చేసిన ప్రచార పత్రంలో "వై ఎపి నీడ్స్ జగన్" పై నిర్దేశిత అధికార యంత్రాంగానికి, ప్రజా ప్రతినిధులకు, పార్టీ కార్యకర్తలకు కీలకాదేశాలతో సందేశమిచ్చారు. గ్రామాల వారిగా ఎంత డిబిటి ఇచ్చాం, ఎంత మందికి ఏ విధంగా లబ్ది జరిగింది తెలియాలన్నారు. గ్రామాల వారిగా ఏయే పథకాలు ద్వారా లబ్దిపొందారో వివరించాలన్నారు. సామ్యవాదం, సమానత్వం, సమన్యాయం వంటివి కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం చేసిన పరిస్థితులు గతంలో ఉండేవన్నారు.

మన ప్రభుత్వం ప్రజాస్వామ్యంపట్ల అత్యంత విశ్వసనీయత్తో ఉంది. రాజ్యాంగ నిర్దేశిత కార్యక్రమాలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. రాజ్యాంగంలోని మొదటి పేజీలో రాసిన జస్టిస్, లిబర్టీ, ఈక్వాలిటి, ఫ్రెటర్నిటీ అనే పదాలకు నిర్వచనంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. 62 శాతం ఉన్న రైతాంగానికి, 50శాతం ఉన్న అక్కచెల్లెమ్మలకు అండగా నిలిస్తే వారి జీవితాల్లో ఆర్థిక విప్లవాలు రాకపోయినా మంచిమార్పులు వస్తాయని నమ్మామన్నారు, ఆ దిశలోనే రైతు భరోసా, చేయూత, అమ్మఒడి, ఆసరా వంటి పథకాలు అమలు చేయాలని కంకణం కట్టుకుని కార్యచరణలో పెట్టామన్నారు. ఇంటింటి అవసరాలు, ఆనందాలు నిండాలనే దిశలో పాలన సాగిస్తున్నామన్నారు. పేదల సమస్యలకు శాశ్వత పరిష్కారాలు లభించాలని సంక్షేమ పథకా ≫2





గురువారం సభాస్థలివద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రులు రాజన్నదొర, అమర్‌నాథ్, ముత్యాలనాయుడు తదితరులు

# హామీలన్నీ అమలు చేశాం

అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు దోపిడీలు చేసి ప్రజలను మోసం చేశారని, అందుకే జైల్లో చిప్పకూడు తిన్నారని దుయ్యబట్టారు. వచ్చే జనవరి నుంచి సీఎం జగన్ పెన్షన్ మూడు వేల రూపాయలు ఇవ్వనున్నారని, ఇకపై టిడిపి వాళ్లకు ప్రజలు మూడు చెర్లు చూపించాలని పిలుపు నిచ్చారు. మహిళలకు డ్వాక్రా రుణాల విషయంలో చంద్రబాబు మోసంచేశారని, జగన్ మాత్రం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే మాఫీ చేశారన్నారు. త్వరలోనే మరో విడత మహిళల ఖాతాల్లో జమ చేయనున్నారన్నారు. నాడు-నేడు ద్వారా విలువ లతో కూడిన విద్యను అందించారని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇంగ్లీష్ మీడియంలో కూడా పాఠాలు చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబం ఆనందంగా ఉండాలంటే మళ్లీ జగన్ సిఎం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పి.రాజన్నదొర మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో సంక్షేమంలో సమూల మార్పులు తీసుకు వచ్చామన్నారు. 14 ఏళ్ల సిఎంగా పనిచేసిన చంద్ర బాబు ఏమీచేశారో ప్రజలు ఆలోచన చేసి గుర్తించా లన్నారు. రాష్ట్రంలో నాలుగులక్షల 5వేల కోట్లను 12 కోట్ల 66 లక్షల మంది బడుగు, బలహీన వర్గాల సంక్షేమంకోసం ఖర్చుచేసిన సిఎం జగన్ మాత్రమేనన్నారు. కులాలకు,మతాలకు, రాజకీయా లకు అతీతంగా పాలన జరుగుతోందన్నారు. గిరిజ నుల కోసం సిఎం జగన్ 20 వేల కోట్ల రూపా యలు ఖర్చు చేశారన్నారు. అణగారిన వర్గాలకు ఎల్ల వేళలా మంచి జరగాలంటే మళ్లీ జగన్ సిఎం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ మాట్లాడుతూ రెండోసారీ సిఎంగా జగన్‌ను గెలిపించాల్సిన బాధ్యత మనందిరిపై ఉందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఎన్నికల్లో హామీలన్నింటినీ అమలు చేసి, అన్ని ప్రాంతాలఅభివృద్ధి, ప్రజా సంక్షేమానికి జగన్ కృషి చేశారన్నారు. 830 కోట్ల రూపాయలను అనకాపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి ఖర్చు చేశారన్నారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల వైఎస్సార్సీపీ ప్రభుత్వ పాలనను మహిళలు అపురూపంగా ఆదరించడం వెనుక జగన్ ఆలోచన విధానం ఉందన్నారు. దేశంలో సీనియర్ రాజకీయనాయకుడుగా చెప్పుకునే చంద్ర బాబు, చాలా ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చకుండా మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో 32 లక్షల మందికి 12,800 కోట్లతో భూమి కొనుగోలు చేసి స్వంత ఇంటికలను జగన్ నెరవేరుస్తున్నారని, గతంలో పాలకులు ఎవరైనా సరే ప్రజలకు స్వంత గూడు కల్పించాలన్న ఆలో చన చేశారా అని ఆయన ప్రశ్నించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, పోర్టులు, విద్యుత్ ప్రాజెక్టులతోపాటు అనేక పరిశ్రమలు ప్రారంభించడం అభివృద్ధి కాదా? అని ప్రశ్నించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశంలోనే అత్యుత్తమైనవని వివరించారు. వెనుకబడిన వర్గాలకు మెట్టు మొదటి గౌరవం ఇచ్చిన ఘనత జగన్ సామాజిక మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు. అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర సమయంలో దేశంలో అన్ని రాష్ట్రాలు విలవి లాడగా, సిఎం జగన్ మాత్రం ఎటువంటి అడ్డం కులు లేకుండా ప్రజలకు జగన్ సంక్షేమ అందించా రన్నారు. ఈరోజు ప్రజలంతా క్షేమంగా ఉన్నారంటే ఆరోజు జగన్ ప్రజలు పట్ల చూపిన సంరక్షణ, సంక్షేమమే కారణమని వివరించారు. వచ్చే ఎన్నికల్లో వై ఏపీ నీడ్స్ జగన్, వైనాట్ 175 అన్న సీఎం లక్ష్యాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు.

# పులివెందుల దేశానికే ఆదర్శం

ధించి 61సీట్లు అందుబాటులోకి వచ్చాయని, వీటిని విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని సిఎం సూచించారు.

**ప్రపంచానికే తలమానికం అయ్యేలా పరిశోధనలు సాగాలి**

ఎపికార్ల్‌లో రూ.11కోట్ల వ్యయంతో నిర్మించిన స్టేట్ ఆఫ్ ఆర్ట్ సెంట్రల్ టెస్టింగ్ లాబొరేటరీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. పాల ఉత్పత్తులు, కల్తీని తనిఖీ చేయడం, నాణ్యత పరీక్ష, దయాగ్నస్టిక్ సేవలు, నిర్దిష్ట వ్యాధికారక క్రిముల ఉత్పత్తులను పరీక్షించడం, టెక్నో కమర్షియల్ మార్గాల్లో అమలు చేయడం, ఆహారధాన్యాలు, తృణధాన్యాలు, పప్పుల నమూనాలను, ఫార్మా అప్లికేషన్ పరీక్షల నిర్వహణ వాటిపై పరిశోధనలు చేయడం జరుగుతుందని సీఎంకి అధికారులు వివరించారు. ఇక్కడ జరిగే పరిశోధనలు ప్రపంచా నికే తలమానికంగా మారాలని సిఎం జగన్ అధికా రులకు సూచించారు.

**శిల్పారామం ద్వారా ఆహ్లాదకర వాతావరణం**

పులివెందుల వాసులకు అత్యంత ఆహ్లాదకర, ఆరోగ్యకరమైన వాతావరణం శిల్పారామం ద్వారా అందుబాటులోకి వచ్చాయని సీఎం జగన్ అన్నారు. 38ఎకరాలలో రూ.14.04కోట్లతో నిర్మించిన శిల్పా రామంలో ఫేస్ లిఫ్టింగ్ పనులను ముఖ్యమంత్రి ప్రారంభించారు. 10 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఫంక్షన్‌హాల్ వివరాల గురించి తెలుసుకున్నారు.

**శ్రీస్వామి నారాయణ గురుకుల పాఠశాల 59వ బ్రాంచ్‌కు శంకుస్థాపన**

ఢిల్లీకి చెందిన శ్రీస్వామి నారాయణ గురుకుల పాఠశాల 59వ బ్రాంచిని పులివెందులలో గువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భూమిపూజ చేశారు. మొత్తం రూ.60కోట్ల అంచనా వ్యయంతో పాఠశాల ఏర్పాటు చేస్తుండగా మొదటి దశలో రూ.25కోట్లతో, రెండో దశలో రూ.35కోట్లు పాఠ శాల నిర్మాణానికి ఖర్చు చేయనున్నారు.

**ఇడుపులపాయకు చేరుకున్న సిఎం**

పులివెందుల పర్యటనను ముగించుకున్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సాయంత్రం హెలికాప్టర్ ద్వారా ఇడుపులపాయకు చేరుకున్నారు. రాత్రి అక్కడే బస చేశారు. శుక్రవారం ఉదయం ఇక్కడ నూతనంగా నిర్మించిన పోలీసుస్టేషన్‌ను ఆయన ప్రారంభించనున్నారు. అలాగే వేముల మండల నాయకులతో సమావేశం కానున్నారు.

# ఇకపై కలిసే ముందుకు

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు మీడియాకు తెలిపారు.. ఈనెల 13న ఉంటుందన్నారు. జనసేన ఇచ్చిన ఐదారు అంశాలను చేర్చి 17నుంచి టిడిపి -జనసేన కలిసి ఉమ్మడిగా భవిష్యత్‌గ్యారెంటీ ప్రచారం నిర్వహిస్తాయని తెలిపారు. గత నెల 23న టిడిపి-జనసేన సమన్వయ కమిటీ సమావేశం రాజమహేంద్రవరంలోనిర్వహించామని తెలిపారు. ఇది రెండో సమావేశం అన్నారు. దాదాపు మూడు గంటలపాటు అన్ని విషయాలపై చర్చించామని తెలిపారు.. హోటల్‌లో జరిగే సమావేశం జరి అన్నారు. ఇక నుంచి ప్రతి 15 రోజులకోకసారి సమా వేశం జరుగుతుందని తెలిపారు. వచ్చే సమావేశాన్ని జనసేన కార్యాలయంలో తర్వాత టిడిపి కార్యాలయంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. నేడు జరిగిన సమావేశంలో మొదటి నిర్ణయం రాష్ట్ర స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు టిడిపి-జనసేన కలిసి పనిచేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. చంద్రబాబకు పూర్తిస్థాయి బెయిల్ వచ్చాక రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే బహిరంగసభల్లో చంద్ర బాబు, పవన్‌కల్యాణ్ కలిసి ప్రసంగిస్తారని తెలిపారు. రెండు పార్టీల్లోని అన్ని అనుబంధ విభాగాలు కలిసి ఎక్కడున్నా కలిసి పనిచేస్తాయని తెలిపారు. ఉమ్మడి జిల్లాల యూనిట్‌గా తీసుకుని జిల్లాల సమావేశాలు నిర్వహించటం జరిగిందని గుర్తుచేశారు.. ఇప్పటికే భవిష్యత్ గ్యారంటీ పేరుతో టిడిపి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. పవన్‌కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ మేనిఫెస్టోలో చేర్చాలని కొన్ని అంశాలను ఇచ్చారని తెలిపారు. వీటిని కూడ భవిష్యత్ గ్యారెంటీలో చేర్చుతామని తెలిపారు. రెండు పార్టీల నుంచి ముగ్గురుచొప్పున తీసుకుని మేనిఫెస్టో కమిటీని ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. టిడిపి నుంచి యనమల నాయకత్వంలో ముగ్గురు సభ్యులుంటారని, రెండుపార్టీల మేనిఫెస్టో కమిటీలు ఈనెల 13న మొదటి సమావేశం అవుతారని అన్నారు. 17 నుంచి టిడిపి-జనసేన భవిష్యత్ గ్యారెంటీ ద్వారా ప్రతి ఇంటికీ వెళ్తాయన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం వ్యతిరేక కార్యనరకమాలు చాలా ఉన్నాయని, ఎపి చరిత్రలో ఏనాడూ రాని కరవు వచ్చిందన్నారు. వర్షపాతం తక్కువగా ఉండటం వలన తీవ్రమైన కరవు వచ్చిందన్నారు. కానీ జగన్ మాత్రం కరవు లేదు, రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని చెబుతున్నారని విమర్శించారు. దీనిపై ఉమ్మడి కార్యాచరణ రూపొందించి రైతుల పక్షాన గట్టిగా పోరాడటామని తెలిపారు. 18,19 తేదీల్లో రోడ్ల దుస్థితిపై క్షేత్ర స్థాయిలో ఆందోళన చేపడతామన్నారు.. మేనిఫెస్టో కమిటీ సమావేశమై ఏయే అంశాలు చేర్చాలో నిర్ణయించి, తర్వాత ఉమ్మడి మేనిఫెస్టోతో ముందు కెళతామన్నారు. రాష్ట్రానికి పట్టిన శని జగన్‌ను వదిలించటమే టిడిపి-జనసేన తొలి టార్గెట్ అని అన్నారు. ఈసమావేశంలో సీట్ల కేటాయింపుపై ఎటువంటి చర్చ జరగలేదని, ఇక నుంచి ఏ కార్యక్రమం జరిగినా టిడిపి-జనసేన కలిసి వెళ్తాయని అచ్చెనాయుడు వివరించారు.



గురువారం డెహ్రాడూన్‌లో ఉత్తరాఖండ్ అవతరణ దినోత్సవాలలో పాల్గొని గౌరవవందనం స్వీకరిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# సంక్షేమ పథకాలు ప్రాధమిక హక్కు

లతో అడుగులు ముందుకు వేస్తున్న ప్రభుత్వం తమదన్నారు.ఆర్థిక ఇబ్బందులున్నా తట్టుకుంటూ సంక్షేమ విషయంలో ముందుకు సాగుతున్నామన్నారు. బీసీల కోసం శాశ్వత కమి షన్ ఏర్పాటుచేసి వర్గాల చేసామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు విడివిడిగా కమిషన్లు ఏర్పాటు, మాల, మాదిగ,రెల్లికులాలకు విడి,విడిగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసామన్నారు. రైతులు ఎడ్యుకేషన్ మాత్రమే కాదు,రైతు ఇంగ్లీష్ ఎడ్యుకేషన్ కోరు కుంటున్నామన్నారు. రాష్ట్ర స్థాయిలో పరిపాలనా వికేంద్రీకరణ చేపడతామనటం మూడు రాజధానుల విషయాన్ని ఆయన పరోక్షంగా గుర్తు చేసారు. రాష్ట్రంలో విద్యారంగంలో కృత్రిమ మేధస్సుకు ప్రోత్సాహం ఇస్తున్నామన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పాలన ఇంటి వద్దకు తీసుకొచ్చా మన్నారు. వైద్య,విద్య,అంతర్గాల వ్యవస్థ,ఏ నూతనంగాచైన అడుగులు వృద్ధిలో ఉండే విధంగా పల్లెల్లో అందుబాటులోకి తీసుకుని వచ్చా మన్నారు. పోలీసుల్లో అనేక మార్పులు తెచ్చా మన్నారు.ప్రతి నెలా ఒకటో తేదీన ఇంటి వద్దనే పెన్షన్ అందిస్తున్నామన్నారు.ప్రతి మండలానికి రెండు పీహెచ్‌సీలు తీసుకొని వచ్చామన్నారు.తమ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు పాలన,ఆర్థిక స్వాలంబన, సామాజిక రంగాల్లో అండగా నిలుస్తున్నామన్నారు. తమ మంత్రి మండలిలో 72శాతంఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చామన్నారు.ఇక రాష్ట్రమంతటా వివిధ నియోజకవర్గాల్లో వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమం ప్రారంభ సందర్భంగా జరిగిన సభల్లో మంత్రులు జోగి రమేష్,కారుమూరి నాగేశ్వరరావు, కాకాని గోవర్ధన్‌రెడ్డి,తానేటి వనిత,విడదల రజని తదితరులు పాల్గొన్నారు.వారంతా గతంలో చంద్రబాబు ప్రభుత్వం చేసిన వాగ్దానాలు అమలులో ఎలా వైఫల్యం చెందింది.తమ ప్రభుత్వం 99శాతానికిపైగా వాగ్దానాలు అమలు చేసిన విషయాన్ని వివరిస్తున్నారు.

# తెలంగాణ మంత్రి కెటిఆర్‌కు తృటిలో తప్పిన ప్రమాదం

**ఆర్మూర్, నవంబరు 9, ప్రజాశక్తి:** బిఆర్ఎస్ ఎన్నికల ప్రచార ర్యాలీలో గురువారం అపశ్రుతి చోటు చేసుకుంది. కేటీఆర్‌తో పాటు పలువురు నేతలు బస్సుపై నుంచి ప్రచారం చేస్తుండగా ఒక్కసారిగా డ్రైవర్ బ్రేకులు వేయడంతో స్వల్పగాయాలు అయ్యాయి. ప్రచార వాహనం డ్రైవర్ ఒక్కసారిగా సడన్ బ్రేక్ వేయడంతో పైన ఉన్న రెయిలింగ్ విరిగి నేతలు కొందరు కిందపడబోయారు. అయితే రెయిలింగ్ విరిగి కింద పడక పోవడం, సిబ్బంది అప్రమత్తతో ముప్పు తప్పింది.

# పార్లమెంటు

ఎక్స్ ద్వారా వెల్లడించారు. డిసెంబర్ 3న అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్నాయి. ఆ మరుసటి రోజే పార్లమెంట్ వింటర్ సెషన్ మొదలవుతుంది. క్రిస్మస్ పండుగకు మూడు రోజుల ముందే డిసెంబర్ 22న సమావే శాలు ముగియనున్నాయి. ఈ సమావేశాల్లో ఐపిసి, సిఆర్‌పిసి, ఎవిడెన్స్ యాక్ట్‌ల సవరణలకు సంబం ధించిన బిల్లులు చర్చకు రానున్నాయి. ఈ బిల్లులకు సంబంధించిన మూడు నివేదికలు ఇప్పటికే కేంద్ర హోంశాఖ స్టాండింగ్ కమిటీకి చేరాయి. అదే విధంగా పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిష నర్ల నియామకానికి సంబంధించిన బిల్లులపై కూడా ఈ సమావేశాల్లో చర్చజరగనుంది. వాస్తవానికి పార్ల మెంట్ శీతాకాలసమావేశాలు ప్రతి యేడాది నవం బర్ మూడోవారంలో ప్రారంభమై క్రిస్మస్‌కు ముందు ముగుస్తాయి. కానీ, ఈ సారి అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆలస్యంగా పార్లమెంట్ వింటర్ సెషన్ మొదలవుతున్నది.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:09/11/23

| DAY - SINGAM SERIES Dr No:212 | DAY - KUIL SERIES Dr No:212 |
|---|---|
| 1st Prize Rs.100000/- 657809 | 1st Prize Rs.100000/- 236320 |
| 2nd Prize Rs.7000/- 22992 | 2nd Prize Rs.7000/- 98340 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19735 36345 52039 55418 65142 | 05739 27461 31533 35861 57243 |
| 67618 68988 76375 78489 82917 | 63094 75440 80661 88116 98185 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1899 2117 2687 3387 5730 6734 8237 | 1672 3705 4892 4959 6856 6898 6971 |
| 8487 9234 9246 | 7882 7949 8343 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1414 1464 1713 2339 2985 6480 6644 | 0087 0733 2127 2664 2690 3442 4399 |
| 7451 7556 9155 | 5693 6153 6662 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0149 2183 4031 5356 6702 7761 9192 | 0088 1674 2904 4592 5863 7057 8711 |
| 0175 2303 4217 5596 6846 7785 9236 | 0100 1800 2989 4601 5892 7134 8919 |
| 0218 2361 4223 5621 6881 7808 9535 | 0281 1916 3001 4609 5947 7194 8956 |
| 0342 2757 4405 5649 6943 7881 9553 | 0432 2076 3016 4730 6010 7297 9276 |
| 0600 2882 4439 5820 6982 7925 9626 | 0485 2141 3270 4777 6025 7334 9313 |
| 0699 2943 4495 5827 7074 7928 9672 | 0636 2149 3336 4991 6045 7387 9381 |
| 0804 2954 4515 5833 7181 8007 9724 | 0975 2162 3457 5012 6306 7538 9454 |
| 1154 3051 4596 5837 7241 8046 9761 | 0981 2205 3521 5186 6378 7589 9632 |
| 1238 3257 4687 5942 7483 8202 9878 | 1118 2266 3537 5195 6395 7848 9635 |
| 1289 3347 4706 5955 7517 8323 9907 | 1154 2323 3659 5257 6473 7860 9934 |
| 1558 3508 4774 6221 7561 8346 | 1180 2413 3713 5265 6548 8011 |
| 1653 3563 4847 6400 7633 8484 | 1365 2464 3953 5590 6553 8084 |
| 1857 3673 5075 6536 7650 8780 | 1406 2563 3986 5656 6579 8173 |
| 2048 3740 5125 6544 7658 8867 | 1520 2748 4302 5725 6768 8176 |
| 2075 3781 5126 6663 7745 9008 | 1576 2795 4462 5850 6960 8372 |

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:09/11/23

| DAY - ROSA SERIES Dr No:212 | DAY - DEAR SERIES Dr No:212 |
|---|---|
| 1st Prize Rs.100000/- 398962 | 1st Prize Rs.100000/- 445274 |
| 2nd Prize Rs.7000/- 99617 | 2nd Prize Rs.7000/- 20836 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02545 15112 22734 31221 45274 | 09989 24240 33974 49547 51477 |
| 51615 54351 74625 84081 86306 | 54688 58956 81148 85049 86151 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0252 0649 3840 4827 5489 5625 5827 | 1079 1951 3121 4541 4749 5496 6292 |
| 8284 9194 9699 | 7266 7810 9003 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0250 0259 3921 5577 7940 8338 8647 | 0923 1493 1531 1681 2138 6466 6576 |
| 9100 9114 9482 | 6664 6831 9825 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0063 1537 2918 5035 6146 7275 8828 | 0137 1193 2444 3626 5939 7214 9511 |
| 0068 1685 2925 5038 6319 7522 8911 | 0457 1202 2562 3824 5998 7253 9648 |
| 0230 1843 3024 5337 6361 7629 9000 | 0543 1228 2576 4120 6084 7388 9680 |
| 0268 2004 3313 5405 6377 7689 9004 | 0563 1251 2621 4160 6149 7503 9780 |
| 0291 2511 3407 5471 6393 7894 9223 | 0569 1300 2670 4215 6167 7511 9819 |
| 0679 2535 3446 5510 6417 7896 9238 | 0609 1404 2705 4297 6300 7724 9857 |
| 0695 2639 3449 5511 6431 7899 9270 | 0676 1561 2717 4454 6403 8206 9871 |
| 0700 2645 3798 5610 6561 7963 9452 | 0694 1679 2828 4573 6457 8477 9910 |
| 0762 2659 3963 5652 6611 8120 9731 | 0709 1864 2832 4768 6498 8531 9937 |
| 0916 2666 4179 5728 6722 8172 9778 | 0741 1917 2896 4812 6645 8704 9949 |
| 0935 2739 4214 5779 6953 8174 | 0750 2020 3123 5050 6671 8768 |
| 0948 2740 4249 5788 7028 8184 | 0776 2105 3353 5173 6768 8895 |
| 1180 2742 4446 6031 7137 8416 | 0856 2158 3358 5249 6802 9252 |
| 1449 2812 4906 6044 7154 8662 | 1049 2172 3421 5369 7040 9466 |
| 1452 2897 4950 6084 7263 8753 | 1160 2242 3508 5765 7171 9471 |

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:09/11/23

| DAY - THANGAM SERIES Dr No:212 | DAY - VAIRAM SERIES Dr No:71 |
|---|---|
| 1st Prize Rs.100000/- 948837 | 1st Prize Rs.50000/- 574858 |
| 2nd Prize Rs.7000/- 84579 | 2nd Prize Rs.7000/- 69832 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 38558 46209 47047 49692 50829 | 07666 13237 14006 24178 31739 |
| 54336 66619 74835 81769 92476 | 33580 39267 51131 53281 61438 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1411 1455 2953 3362 3415 3939 4239 | 1727 2203 4854 5327 5572 7726 7780 |
| 6091 7103 9943 | 8502 8804 8957 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0341 0922 1504 2369 3678 3982 5563 | 0694 1445 2645 4388 7574 7681 9249 |
| 5856 8676 9519 | 9732 9814 9938 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0039 1288 3524 4813 6907 8181 9406 | 0086 1504 3049 4957 6252 7539 8836 |
| 0184 1322 3555 4956 6938 8253 9493 | 0127 1724 3315 5032 6317 7559 9004 |
| 0231 1351 3630 5016 7070 8274 9735 | 0184 1779 3514 5131 6555 7756 9155 |
| 0337 1813 3768 5029 7078 8289 9764 | 0349 1802 3544 5193 6603 7846 9274 |
| 0538 1923 3914 5509 7511 8301 9775 | 0379 1863 3586 5227 6610 7929 9373 |
| 0651 2244 3917 5746 7556 8363 9852 | 0380 1999 3588 5300 6629 8119 9393 |
| 0748 2250 3945 5828 7563 8415 9869 | 0401 2012 4109 5325 6708 8260 9634 |
| 0774 2345 3962 6093 7704 8420 9882 | 0420 2042 4122 5571 6718 8344 9775 |
| 0848 2588 4275 6267 7855 8649 9920 | 0612 2063 4194 5706 6740 8380 9848 |
| 0927 2655 4296 6384 7873 8901 9966 | 0699 2109 4304 5714 6782 8385 9856 |
| 0949 2798 4360 6421 7922 8952 | 0768 2174 4336 5806 6880 8535 |
| 1095 2946 4520 6427 7938 9000 | 0797 2762 4355 5886 6962 8545 |
| 1138 3131 4522 6767 7939 9064 | 1022 2872 4720 5987 7106 8632 |
| 1171 3486 4688 6802 7971 9171 | 1075 2891 4860 6125 7195 8677 |
| 1255 3496 4709 6859 8062 9216 | 1429 2963 4880 6218 7440 8822 |

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:09/11/23

| DAY - NALLANERAM SERIES Dr No:212 | DAY - MANI SERIES Dr No:71 |
|---|---|
| 1st Prize Rs.50000/- 775282 | 1st Prize Rs.50000/- 574631 |
| 2nd Prize Rs.7000/- 24574 | 2nd Prize Rs.7000/- 22969 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11290 12355 22965 40793 49077 | 07953 09289 38767 39511 61102 |
| 57271 64508 67278 86995 89203 | 67434 73469 74078 77376 96041 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1131 2073 2560 3035 4196 5440 5615 | 0083 0970 1482 2708 3217 3384 4436 |
| 8475 9619 9698 | 5428 5527 9418 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0983 1121 1451 2806 3331 7400 7427 | 0592 1017 2546 4100 4612 4619 5811 |
| 7555 9596 9753 | 5925 7192 7590 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0092 1542 3375 4578 6621 7454 8938 | 0016 1362 2731 3507 5400 6884 8436 |
| 0189 1694 3473 4787 6661 7602 9188 | 0065 1436 2829 3567 5487 7144 8624 |
| 0211 1764 3500 4788 6673 7664 9380 | 0188 1441 2853 3598 5577 7185 8679 |
| 0235 1814 3526 5292 6711 7871 9406 | 0333 1549 2871 3684 5778 7227 8779 |
| 0259 1865 3652 5584 6764 7879 9517 | 0359 2040 2879 3728 5839 7285 9183 |
| 0306 1925 3769 5691 6780 7917 9631 | 0582 2076 2882 3772 5860 7288 9203 |
| 0405 2339 3823 5850 6818 8166 9750 | 0605 2089 2888 4108 5919 7363 9810 |
| 0805 2561 3840 5926 6852 8224 9842 | 0672 2148 2935 4235 5930 7591 9913 |
| 0808 2859 3974 5940 6899 8330 9943 | 0955 2223 2948 4249 6057 7677 9949 |
| 0949 3006 4083 6003 6923 8420 9991 | 0996 2274 2953 4285 6276 7819 9972 |
| 1020 3052 4109 6212 6941 8461 | 1070 2290 3120 4624 6308 7838 |
| 1257 3149 4187 6372 7010 8512 | 1077 2324 3243 4734 6458 7946 |
| 1367 3179 4198 6421 7083 8705 | 1098 2364 3244 4767 6460 7991 |
| 1419 3206 4522 6492 7253 8735 | 1183 2522 3286 5254 6539 8056 |
| 1474 3338 4560 6571 7439 8865 | 1217 2579 3368 5284 6643 8358 |

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:09/11/23

| DAY - KUMARAN SERIES Dr No:212 | DAY - VISHNU SERIES Dr No:212 |
|---|---|
| 1st Prize Rs.50000/- 724743 | 1st Prize Rs.50000/- 863106 |
| 2nd Prize Rs.7000/- 82527 | 2nd Prize Rs.7000/- 52402 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01283 03413 04069 30733 31386 | 02694 02800 07547 16498 29973 |
| 46250 49932 79684 90610 99027 | 48358 49459 58614 63965 82193 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0148 0652 1158 1842 1912 5224 5970 | 0102 0369 1910 5982 7741 7760 7974 |
| 6321 6487 9298 | 8231 9698 9804 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1034 1090 1884 3204 3871 5118 5605 | 3351 4458 4587 4818 5764 6217 6609 |
| 7330 8007 9670 | 8911 9026 9046 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0129 1355 2898 4270 5882 7652 9509 | 0022 1323 3026 3920 5711 6841 8739 |
| 0155 1414 2903 4489 5922 8153 9514 | 0042 1590 3173 3971 5881 7131 8792 |
| 0156 1450 2908 4592 6260 8162 9643 | 0096 1666 3183 4127 5928 7272 8817 |
| 0207 1457 3160 4658 6369 8187 9679 | 0244 1673 3221 4350 6020 7357 9106 |
| 0215 1596 3214 4737 6395 8222 9720 | 0537 1745 3256 4511 6132 7364 9313 |
| 0248 1852 3602 4781 6581 8279 9774 | 0566 2032 3272 4583 6211 7594 9324 |
| 0301 1896 3631 4872 6687 8398 9779 | 0594 2060 3370 4597 6221 7710 9361 |
| 0400 1924 3711 5085 6700 8440 9881 | 0678 2079 3380 4602 6224 7714 9434 |
| 0525 2107 3909 5236 6930 8526 9956 | 0692 2628 3398 4784 6359 7830 9673 |
| 0723 2304 4002 5349 7252 8621 9986 | 0698 2679 3712 4802 6482 7943 9919 |
| 0948 2363 4156 5389 7337 8665 | 0777 2784 3748 4891 6638 8096 |
| 1118 2479 4173 5551 7432 8792 | 0892 2792 3802 5119 6643 8192 |
| 1159 2515 4201 5575 7511 9033 | 0943 2909 3806 5155 6665 8263 |
| 1252 2790 4223 5668 7537 9382 | 1210 2962 3917 5629 6806 8396 |
| 1337 2893 4238 5712 7644 9504 | 1310 2979 3918 5670 6816 8732 |

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:09/11/23

| SWARNALAXMI SERIES Dr No:212 | DAY - LION SERIES Dr No:71 |
|---|---|
| 1st Prize Rs.50000/- 564245 | 1st Prize Rs.50000/- 139736 |
| 2nd Prize Rs.7000/- 75235 | 2nd Prize Rs.7000/- 74165 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18442 18792 29432 31931 42184 | 17950 28477 39406 41506 52745 |
| 53535 64631 75848 86787 97306 | 63219 63848 74891 85206 96276 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2789 4454 5284 5365 5383 5751 7086 | 1784 2562 3539 4764 5050 5779 6471 |
| 7743 9298 9676 | 6962 8669 8720 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0055 0737 5140 5270 5527 6433 7219 | 0053 2417 2853 4894 7536 7848 8454 |
| 7446 7995 8278 | 8664 8755 9427 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0200 1112 2605 4036 5618 7727 8839 | 0113 1501 3994 4865 6360 7531 9159 |
| 0240 1157 2628 4196 5834 7849 9050 | 0115 1534 4061 4982 6407 7648 9188 |
| 0298 1299 2907 4250 5838 7898 9127 | 0198 1803 4116 5059 6561 7860 9504 |
| 0414 1418 2924 4439 5936 8164 9214 | 0236 1994 4185 5344 6572 8047 9544 |
| 0426 1492 2930 4442 6129 8240 9328 | 0253 2053 4260 5445 6575 8118 9639 |
| 0568 1574 3234 4532 6142 8274 9390 | 0261 2200 4431 5505 6720 8128 9669 |
| 0743 1577 3286 4696 6151 8304 9406 | 0614 2347 4464 5645 6831 8308 9750 |
| 0802 1584 3464 4835 6373 8343 9587 | 0789 2505 4508 5979 6923 8330 9820 |
| 0857 1647 3587 4976 6709 8381 9751 | 0792 2607 4509 6015 7090 8351 9946 |
| 0923 1830 3617 5067 6844 8398 9949 | 0929 3110 4546 6072 7105 8387 9973 |
| 1023 2026 3624 5142 7035 8408 | 0956 3159 4675 6122 7189 8559 |
| 1045 2225 3660 5423 7375 8444 | 1090 3192 4689 6147 7326 8772 |
| 1054 2243 3706 5482 7428 8505 | 1248 3341 4761 6253 7351 8783 |
| 1073 2266 3789 5526 7486 8565 | 1264 3493 4845 6264 7439 8836 |
| 1107 2416 3928 5590 7550 8583 | 1435 3776 4853 6312 7512 9109 |

# రాష్ట్రంలో మద్యం మాఫియా

ఉక్రెయిన్, ఇజ్రాయెల్, పాలస్తీనా యుద్ధ మరణాల మాదిరిగా ఎపిలో మద్యం మరణాలు ఉన్నాయని, జగన్ ప్రభుత్వం కారణంగానే జరుగు తున్నాయని ఆరోపించారు. ఉగ్రవాదులకన్నా రాష్ట్రంలో మద్యంమాఫియా ప్రమాదకరంగా మారిం దని విమర్శించారు. నదుల నుంచి యథేచ్ఛగా ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి కడప నగరంలో పర్యటించారు. ఎంపి సిఎం రమేష్, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి, బిజెపి సీనియర్ నేత సింగారెడ్డి రామచంద్రారెడ్డి, బాలకృష్ణ యాదవ్, బొమ్మన విజయ్, పవన్‌లతో కలిసి పురంధేశ్వరి కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్కును సందర్శించారు. అక్కడ డిక్షన్ కంపెనీ ప్రతినిధులతో ముచ్చటించారు. సిసి కెమెరాల తయారీ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి తిరిగి వల్లూరు మార్గంలోని పంట పొలాలను పైర్లను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ దేశ ప్రధాని మోడీఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తోందని కొనియా డారు. రాష్ట్రంలో 13 జాతీయ రహదారులను రూ.4900 కోట్లతో నిర్మిస్తుందని రూ.800 కోట్లతో మైదుకూరు, ప్రొద్దుటూరు రహదారి రూ.1500 కోట్లతో బెంగళూరు రహదారి, కడప, రాయచోటి నాలుగు వరసల రహదారులు కేంద్ర ప్రభుత్వం నిర్మిస్తుందని తెలిపారు. 1997 పివి నరసింహారావు హయాంలో మొదలై పెండింగ్‌లో ఉన్న కృష్ణపట్నం పోర్టును రూ.800 కోట్లతో కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు. పేదలకు ఐదు కిలోల ఉచితంగా బియ్యం అందిస్తోందని దీన్ని మరో ఐదేళ్లు పొడిగించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తీవ్ర అన్యాయం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా పర్యటనలు చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లాలో కార్యకర్త లతో ముచ్చటించడానికి వచ్చినట్లు తెలిపారు. తన తండ్రి ఎన్టీఆర్ ఆశీర్వాదం తనకి ఎప్పుడు ఉంటుం దన్నారు. ఎంపీ సిఎం రమేష్, మాజీ మంత్రి ఆదినారాయణరెడ్డిలు మాట్లాడుతూ కరువు మండ లాలను జగన్ సర్కార్ ప్రకటించలేదన్నారు. కరవు మండలాలను ప్రకటించి ఉంటే కేంద్రం రైతన్నలను ఆదుకునేదన్నారు. క్యాబినెట్‌లో రైతుల గురించి వారు పండించే పంటల గురించి చర్చ జరగలేద న్నారు. కేవలం రాజకీయాలపై చర్చించారని విమ ర్శించారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి, బిజెపి నాయకులు సింగా రెడ్డి రామచంద్రారెడ్డి, బాలకృష్ణ యాదవ్, లక్ష్మీ నారాయణరెడ్డి, బొమ్మనా విజయ్, తదితర బిజెపినాయకులు, కార్యకర్తలు, జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున పాల్గొన్నారు.

# 30కి వాయిదా

విన్నది.వాదోపవాదాలు ముగిసిన తరువాత కేసులో తీర్పును త్వరలో వెలువరిస్తామని ఇటీవల సుప్రీం కోర్టు ప్రకటించింది.ఈ క్రమంలో క్వాష్ పిటిషన్‌పై సుప్రీం కోర్టు మంగళవారం తీర్పు వెలువరిస్తుందని భావించినా అలా జరుగలేదు.ఈ పరిణామాల నడుమ క్వాష్ పిటిషన్‌పై తీర్పును దీపావళి సెలవుల తరువాతనే వెల్లడిస్తామని సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. ఈ క్రమంలో జస్టిస్ అనిరుద్ధ బోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో ధర్మాసనం ఈ రోజు ఫైబర్‌నెట్‌లో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ జరుపుతూ ఫైబర్‌నెట్ కేసులోను సెక్షన్ 17ఏ నిబంధనను చంద్రబాబు న్యాయమూర్తులు ప్రస్తావించారని వ్యాఖ్యానించింది. ఆ దృష్ట్యా స్కిల్‌స్కామ్‌లో క్వాష్ పిటిషన్‌పై తీర్పు వెల్లడి కావాల్సి వుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ తీర్పును అనుసరించి చంద్రబాబు ముందస్తు బెయిల్‌పై విచారణ జరుపుతామని ధర్మాసనం తెలిపింది.ఫైబర్‌నెట్ కేసులో చంద్రబాబును సిఐడి అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని,ఈ విషయంలో ఒక స్పష్టత కావాలని ఆయన తరపు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా ధర్మాసనాన్ని కోరారు.ముందస్తు బెయిల్ కేసు విచారణ ముగిసేంత వరకు ఆయనను అరెస్ట్ చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దశలో సీఐడీ తరపు న్యాయవాదులు కేసు ముగిసేవరకు చంద్రబాబును అరెస్ట్ చేయబోమన్న నిబంధనకు కట్టుబడి ఉంటామని ధరా ్మసనానికి వివరించారు. దీంతో చంద్రబాబును తదుపరి విచా రణ వరకు అరెస్ట్ చేయవద్దని జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. కేసు తదుపరి విచారణను ఈ నెల 23వరకు సుప్రీంకోర్టు వాయిదా వేసిన నేపథ్యంలో చంద్రబాబు తరపు న్యాయవాది సిద్దార్ధ లూథ్రా అభ్యర్థన మేరకు ఈనెల 30కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం త్రివేదిల ధర్మాసనం పేర్కొంది.

## వారం - వర్జ్యం

తేది : 10-11-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఆశ్వీయుజ మాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
ద్వాదశి మ.12.35, హస్త రా.12.08
వ.ఉ.7.07-8.51
దు.ఉ.8.26-9.11
2) మ.12.14-12.59
శుభసమయం లేదు, స్వాతి కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** అభిరుచి కలిగిన పనులను పూర్తి చేయగలుగుతారు. ఋణాలు లభిస్తాయి.

**వృషభం :** శక్తి సామర్థ్యాలు, పట్టుదల, ఓర్పునేర్పు కలిగి ఉంటారు. వ్యక్తిగత గౌరవం పెంపొందుతుంది.

**మిథునం :** జీర్ణసంబంధమైన ఇబ్బందులు ఏర్పడవచ్చు. బంధుమిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం :** ఇతరుల నుండి సలహాలను ఎక్కువగా తీసుకుంటారు. సొంత నిర్ణయాలనే అమలు చేస్తారు.

**సింహం :** జీవితం ఒకే చట్రంలో సాగుతున్నట్లుగా భావిస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి

**కన్య :** స్థిరాస్తి విషయమై అభిప్రాయ భేదాలు చోటు చేసుకుంటాయి. అదృష్టాన్ని ఎక్కువగా నమ్ముతారు.

**తుల :** దైనందిన కార్యక్రమాలతో హడావుడిగా కాలాన్ని గడుపుతారు. సేవాశ్రమాలను సందర్శిస్తారు.

**వృశ్చికం :** జీవిత భాగస్వామి సలహాలను సంప్రదింపులను పాటిస్తారు. వాహనయోగం.

**ధనుస్సు :** క్రయవిక్రయాలపట్ల ఆసక్తి చూపుతారు. ఆధ్యాత్మిక చింతన కలిగి ఉంటారు.

**మకరం :** అనుకున్న విధంగా కాకపోయినా పనులను కొంతవరకు పూర్తి చేయగలుగుతారు.

**కుంభం :** వృత్తి,ఉద్యోగాలపరంగా మీ స్థాయి యధాతథంగా ఉంటుంది. చిరునవ్వును చెరగనివ్వరు.

**మీనం :** సుగంధద్రవ్యాలను కొనుగోలు చేస్తారు. వివాదాలకు ఆమడదూరంలో ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

emptpy file:Layout 1 1/1/02 6:55 AM Page 1



# చంద్రబాబు మళ్లీ అధికారంలోకి రాలేరు: మంత్రి మేరుగ నాగార్జున

## టిడిపి, జనసేన ఉమ్మడి మేనిఫెస్టో పేరిట కొత్త నాటకానికి తెరతీస్తున్నారన్న మంత్రి జోగి రమేష్

## పామర్రులో వైఎస్సార్సీపి సామాజిక సాధికార బస్సుయాత్రలో ఉద్వేగంగా మాట్లాడిన మంత్రులు

### సామాజిక సాధికార బస్సుయాత్రకు భారీగా తరలివచ్చిన జనం

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ చరిత్రలో సామాజిక విప్లవానికి తెరతీసిన ప్రజానాయకుడు సీఎం జగన్ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగునాగార్జున అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళల



పామర్రుల్లో సామాజిక సాధికార బస్సుయాత్ర సందర్భంగా జరిగిన సభ,భారీగా హాజరైన జనం

జీవితాల్లో నూతన ఉత్తేజాన్ని నింపిన ఘనుడు జగన్ అన్నారు. గత ప్రభుత్వ హయంలో నిమ్న జాతుల పట్ల ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో ప్రజలు మరిచిపోలేదన్నారు. అటువంటి నాయకులకు గట్టి గుణపాఠాన్ని ప్రజలు చెప్పారన్నారు. మళ్ళీ అదే పరిస్ థితి పునారావృతం అవుతుందన్నారు. బడుగు జాతులను అవమానపరిచినందునే చంద్రబాబు రాజకీయంగా అదోగతి పాలయ్యారు. ఆయన తిరిగి అధికారంలోకి రావడం అసాధ్యమన్నారు. కృష్ణా జిల్లా పామర్రులో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ సామాజిక సాధికార బస్సుయాత్ర కొనసాగింది. అనుహ్యాంగా ఈ యాత్రకు జనం తరలివచ్చారు. యాత్ర అనంతరం కైలే అనిల్‌కుమార్ అధ్యక్షతన పామర్రు ప్రధాన కూడలిలో జరిగిన బహిరంగ సభలో మెరుగు నాగార్జున మాట్లాడుతూ సామాజిక సాధికార యాత్ర బడుగుల వికాసానికి ప్రతీకమన్నారు. అనేక మంది ఉద్దండులు, పెద్దలు సామాజిక రుగ్మతలు పోవాలని ఉద్యమాలు చేసారన్నారు. ఏపీ చరిత్రలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చారన్నారు. సీఎం జగన్ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు పాలన, ఆర్థిక స్వాలంబన, సామాజిక రంగాల్లో అండగా నిలుస్తున్నామన్నారు. సీఎం జగన్ మంత్రి మండలిలో 72శాతంఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాలకు ప్రాధాన్యతను సీఎం జగన్ ఇచ్చారన్నారు. రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేసి అనేక ఫలితాలను సాధిస్తున్నామన్నారు.. ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన సాగుతుందన్నారు.. హక్కులు అందరికి సమానంగా ఉండాలన్న లక్ష్యంతో ముందుకు అడుగులు వేసిన సీఎం జగన్ అద్భుతాలను సాధించారన్నారు.. హక్కులు, వాటి అమలు మధ్య తేడాలను రూపుమాపాలని చర్యలు ప్రభుత్వం చేపట్టిన సామాజిక సాధికార యాత్రకు ప్రజల నుంచి అనుహ్య స్పందన లభిస్తోందన్నారు. ప్రతి ఒక్కరికి భవిష్యత్తుపై భరోసా ఇవ్వాలన్నారు. మన రైతులు వారి రెక ్కలకు మరింత బలం కావాలని కోరుకుంటున్నానన్నారు. అనేక కారణాలతో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలని, వారిలో ఆత ్మవిశ్వాసం నింపాలని సీఎం జగన్ లక్ష్యమన్నారు. కేవలం జగన్ చిత్రపటాన్ని ముందుంచుకుని తాము వస్తేనే ప్రజలు స్వచ్ఛంధంగా వస్తున్నారన్నారు. విజయవాడ నగరం నడిబొడ్డున బాబా సాహేబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్న ఘనత సీఎం జగనదన్నారు. మన పిల్లలు ప్రభుత్వపాఠశాలల్లో ఖరీదైన ,నాణ్యమైన విద్యను చదువుతున్నారన్నారు. సీఎం జగన్ అన్నట్లు మనం పెత్తందారి తనంపై యుద్ధం చేస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లోను మన పేదలదే విజయమన్నారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ 2014 నుంచి 2019 వరకు అయిదేళ్ళ కాలంలో చంద్రబాబు అవినీతి అంతులేకుండా సాగిందన్నారు.

ఆయనపై నమోదైన ప్రతి కేసుకు కీలకాధారాలున్నందునే న్యాయ స్థానాలు సైతం ఆయన విషయంలో తగిన చర్యలు తీసుకుంటున్నాయన్నారు. చంద్రబాబును జనం ఏనాడో అవినీతి వరునిగా గుర్తించినందునే ఆయనను ఇంటికి పంపించారన్నారు. సీఎం జగన్ సంక్షేమ పథకాలకు అడుగడుగున అడ్డుపడ్డ చంద్రబాబు. ఆయన దత్తపుత్రుడు ఉమ ్మడి మేనిఫెస్టో అంటూ కొత్త నాటకానికి తెర తీస్తున్నాయన్నారు.



# చంద్రబాబు పేరుతో ఫేక్‌లెటర్ వదిలిన జగన్ మనుషులు

## వైఎస్సార్సీ ఎత్తుగడల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - నారా లోకేష్ ట్వీట్

**అమరావతి, నవంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కమ్మ సామాజికవర్గానికి చంద్రబాబు లేఖ రాసినట్టుగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న ఉదంతంపై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఘాటుగా స్పందించారు.. జగన్ కిరాయి మనుషులు చంద్రబాబు పేరుతో ఒక ఫేక్‌లెటర్ వదిలారని దుయ్యబట్టారు.. ప్రజా విశ్వాసం కోల్పోయిన వైకాపా ఫేక్ ఎత్తుగడల పట్ల ప్రజలు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు లోకేష్ తాజాగా ట్వీట్ చేశారు. ఒక్క యూనిట్ కూడ వాడని ఇంటికి రూ.295 కరెంట్ బిల్లు బాదిన ఘనత జగన్ ప్రభుత్వానిదన్నారు.

# నేడు సీమ మీదుగా నిజాముద్దీన్‌కు ప్రత్యేక రైలు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 9 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా సాధారణ ద్వితీయ శ్రేణి తరగతి ప్రయాణీకుల సౌకర్యార్థం బెంగుళూరు నుంచి హజరత్ నిజాముద్దీన్‌కు ఈ నెల 10న శుక్రవారం ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 10న శుక్రవారం మధ్యాహ్నం 12:00 గంటలకు బెంగళూరు సిటీ నుంచి బయల్దేరే నెంబర్ 06520 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు ఆదివారం ఉదయం 8:30 గంటలకు హజరత్ నిజాముద్దీన్‌కు చేరుకుంటుంది.

# తిరుమల సమాచారం

## 12న దీపావళి ఆస్థానం

### - తిరుమల అంతటా నేతి దీపాలు



**తిరుమల,నవంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఆనందనిలయుడు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో 12వతేదీ ఆదివారం దీపావళి ఆస్థానం నిర్వహిస్తున్నారు. వైఖానస ఆగమోక్తంగా ఆలయంలోపల బంగారువాకిలిలో గరుడాళ్వార్ సన్నిధిలో అభిముఖంగా ఈ ఆస్థానం జరుగుతుంది. ఆరోజు ఉదయం 7గంటల నుండి 9గంటల వరకు ఆలయంలోపల ఘంటా మండపంలో ఈ దీపావళి ఆస్థానం చేపడతారు. వేంకటేశ్వరస్వామి మూలమూర్తికి, శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు అలంకరిస్తారు. ఆలయంలోపల ఘంటామండపంలో ఉత్సవమూర్తులను, విశ్వక్సేనులను గరుడాళ్వారు సన్నిధిలో అభిముఖంగా కూర్చోబెట్టి ఆస్థానం నిర్వహింపజేస్తారు. అదేరోజు సాయంత్రం ఉత్సవమూర్తులు స్వామి అమ్మవార్లు సహస్రదీపాలంకార సేవలో పాల్గొని ఆలయ నాలుగు మాఢవీధుల్లో ఊరేగి భక్తులను కటాక్షిస్తారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం సేవలు రద్దయ్యాయి. తోమాల, అర్చన ఏకాంతంగా జరిపిస్తారు.

## కార్తీక బ్రహ్మోత్సవాలకు లక్షకుంకుమార్చన

### - పద్మావతి అమ్మవారి ప్రసన్నానికి శ్రీకారం

**తిరుమల,నవంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పట్టపురాణి తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారి కార్తీకబ్రహ్మోత్సవాలకు శ్రీకారంగా గురువారం ఉదయం లక్షకుంకుమార్చన సేవ నిర్వహించారు. ఈ విశిష్టమైన సేవ ద్వారా పద్మావతిఅమ్మవారు ప్రసన్నమై ఉత్సవాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా జరిగేలా ఆశీర్వదిస్తారని అర్చకులు తెలిపారు. హిందూ సనాతన ధర్మంలో కుంకుమకు ఎనలేని ప్రాధాన్యత ఉంది. వివాహితురాలైన మహిళ నుదుట కుంకుమ ధరించడం వల్ల భర్త దీర్ఘాయుష్షు పొందుతాడని హిందూ ధర్మం చెబుతోంది. లక్ష్మీ, సరస్వతి, పార్వతి అమ్మవార్ల పేర్లతో పిలుస్తున్న శక్తి అమ్మవారికి ప్రతిరూపంగా కుంకుమకు ప్రాశస్త్యం ఉంది. అమ్మవారి ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు వంటి భారీ ఉత్సవాలను నిర్వహించే ముందు ఆలయ అర్చకులు లక్ష కుంకుమార్చన నిర్వహించడం ఆనవాయితీ. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం ఉదయం ఆలయంలోని శ్రీకృష్ణ



ముఖ మండపంలో అమ్మవారిని ఆశీనులను చేసి ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అర్చకులు శాస్త్రోక్తంగా లక్షకుంకుమార్చన నిర్వహించారు. లక్ష్మీ అష్టోత్తరం, లక్ష్మీసహస్రనామాలను వల్లిస్తూ అమ్మవారిని కుంకుమతో అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, ఎఇఒ రమేష్, పాంచరాత్ర ఆగమ సలహాదారుడు శ్రీనివాసాచార్యులు, అర్చకులు బాబుస్వామి, మణికంఠస్వామి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## భక్తులకు మరింత రుచిగా అన్నప్రసాదాలు

### - తరిగొండ వెంగమాంబ భవనంలో ఆయుధపూజ



**తిరుమల, నవంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి తిరుమలకు వస్తున్న భక్తులకు నిరంతరాయంగా అక్షయపాత్రలా అన్నప్రసాదాలు రుచిగా శుచిగా అందించడం జరుగుతోందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఇందుకోసం ప్రకృతి వ్యవసాయంతో పండించే పంటల ఉత్పత్తులు వినియోగిస్తున్నామన్నారు. గురువారం ఉదయం తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో ఆయుధపూజ జరిగింది. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పాల్గొని స్వామిఅమ్మవార్ల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, కల్యాణకట్ట డిప్యూటీ ఇఒ సెల్వం, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, విఎస్ఒ నందకిశోర్, కేటరింగ్ అధికారి శాస్త్రి, ఎఇఒ శ్రీనివాస్ ,శ్రీవారిసేవకులు పాల్గొన్నారు.

## దీపావళి పండుగ అందరికీ శుభాలు కలగాలి

### - ప్రముఖుల ఆకాంక్ష



**తిరుమల, నవంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలతో తెలుగురాష్ట్రాల్లోని ప్రజలకు దీపావళి పర్వదినం శుభాలు కలిగించాలని, అందరికీ మంచి జరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో మండలి ఛైర్మన్ మోసిన్‌రాజు, సినీనటుడు లారెన్స్, వాణిజ్యశాఖ కార్యదర్శి రాంగోపాల్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# నిర్దేశిత గడువులోగా పెన్షన్ దారులు లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

**విజయవాడ,నవంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్టంలో వివిధ శాఖ పరిధిలోని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు లైఫ్ సర్టిఫికేట్లను సమర్పించాలని ట్రెజరీ, ఎకౌంట్స్ డైరెక్టరేట్ ఆదేశాలను జారీ చేసింది. వీరు నిర్దేశిత గడువులోగా తమ జీవన పత్రాలను అందించాలని కోరింది. ఈ దృవీకరణ పత్రాలు అందజేయటానికి వచ్చే ఏడాది మొదటి రెండునెలల్లోను అవకాశం కల్పించింది. అంటే వచ్చే ఏడాది జనవరి1 నసుంచి ఫిబ్రవరి 29లోపు తమ లైప్‌సర్టిఫికేట్లు ట్రేజరీకి అందజేయాల్సి వుంటుంది. ప్రతి ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలల్లో పెన్షన్‌దారు తన జీవన స్థితిని వివరించే దిశగా ట్రేజరీకి లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాల్సి వుంటుంది. ఇది కేవలం ఆయా పెన్షన్‌దారు జీవన పరిశీలనకు మాత్రమే తీసుకుంటారు. థంబ్‌నెయిల్ తదితర విధానాల్లో పెన్షనర్ ఈ సర్టిఫికేట్‌ను సమర్పించాల్సి వుంటుంది. గతంలో ఈ సర్టి ఫికేట్ సమర్పించడం ఇబ్బందికరంగా ఉండేది. సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తరువాత సులభతరంగా మారింది

# బస్సు డ్రైవర్ దాడి కేసులో కీలక ముద్దాయి అరెస్టు

## - ముద్దాయిపై 10 పోలీసు స్టేషన్లో 25 కేసులు, ఒక సస్పెక్ట్ షీట్ నమోదు

## - ముద్దాయి ఇంటిలో వాకి టాకీలు, కత్తులు, పిస్టల్, హ్యాండ్ కప్స్‌తో పాటు నగదు స్వాధీనం

**నెల్లూరు క్రైమ్, నవంబర్ 9, ప్రభాతవార్త** గత నెల 26వ తేదీన విజయవాడ బస్సు డిపోకు చెందిన డ్రైవర్ రామ్‌సింగ్‌ను శ్రీ పొట్టిశ్రీరాములునెల్లూరు జిల్లా కావలి రూరల్ స్టేషన్ పరిధిలో అతి కిరాతకంగా దాడి చేసిన ఏడుగురు ముద్దాయిలను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రూరమైన దాడిలో అతి కిరాతకంగా బస్సు డ్రైవర్ రామ్‌సింగ్‌ను చితకబాదిన కీలక ముద్దాయి



దేవరకొండ సుధీర్ అలియాస్ అజయ్‌రెడ్డి(43)ని కావలి రూరల్ పోలీసులు అరెస్టు చేసిన సందర్భంగా గురువారం ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి నెల్లూరు నగరంలోని ఉమేష్‌చంద్ర సమావేశ మందిరంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముద్దాయి దేవరకొండ సుధీర్‌పై ముఖ్యంగా అమాయకులైన ప్రజలను మోసగించడం బెదిరించడం లక్ష్యంగా చేసుకొని తన జల్సాలకు అలవాటు పడి పలుసార్లుగా రాష్ట్రంలోని 10 పోలీసు స్టేషన్‌లో 25 పోలీసు కేసులతో పాటు సస్పెక్ట్ షీట్ కూడా నమోదు చేసి ఉందని తెలిపారు. డ్రైవర్ రామ్‌సింగ్‌పై దాడిని కీలకంగా తీసుకున్న జిల్లా పోలీసు శాఖ జిల్లా అడిషనల్ ఎస్పీ హిమవతి ఆధ్వర్యంలో కావలి డీఎస్పీ వెంకటరమణ నేతృత్వంలో కావలి రూరల్ పోలీసులు ముద్దాయి దేవరకొండ సుధీర్ కోసం గాలించగా ఎంతో చాకచక్యంగా కావలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్ తన సిబ్బందితో కలిసి దేవరకొండ సుధీర్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. ముద్దాయిని అరెస్టు చేసిన అనంతరం విచారణ కొరకు అతని ఇంటిని సోదా చేయగా ఇంటిలో లభ్యమైన వస్తువులను చూసి పోలీసు శాఖ ఒక్కసారిగా ఆశ్చర్యపడిందని తెలిపారు. ముద్దాయి ఇంటిలో 4 వాకీటాకీలు, 2 పదునైన కత్తులు, 2 నాలుగు రౌండ్స్ పిస్టోళ్లు, 2 ఫోల్డింగ్ ఇనుప రాడ్లు, లీడింగ్ చైన్లు, 4 హ్యాండ్ కప్స్, 2 టెలిఫోన్ జామర్సు, సెల్‌ఫోన్లు, లాప్‌టాప్‌లతో పాటు రూ.7లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఇంటిలో లభ్యమైన వస్తువులను చూసి అతడు ఎంత కిరాతమైన పనులను చేస్తున్నాడని తెలిసిందని వివరించారు. ముద్దాయి గత నేర చరిత్రను పరిశీలించగా కొంత మంది అనుచరులతో ఒక గ్రూపుగా ఏర్పడి నకిలీ బంగారాన్ని అమ్మడం, రూ.2వేల రూపాయల నోట్లు మార్చడం లాంటి పనులకు ముద్దాయి ఇంట్లో దొరికిన వస్తువులను ఉపయోగించే వారని తెలిసిందని పేర్కొన్నారు. ఎంతటి వారైనా నేరపూరిత చర్యలకు పాల్పడితే శిక్షలు తప్పవని హెచ్చరించారు. ముద్దాయిని పట్టుకోవడంలో ప్రతిభ చూపించిన కావలి రూరల్ పోలీసులను జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీ(అడ్మిన్) హిమవతి, కావలి డీఎస్పీ వెంకటరమణ, కావలి రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజేష్, సబ్ ఇన్‌స్పెక్టర్ సుమన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఒడిశాలో బయటపడ్డ మావోయిస్టుల డంప్

## బియస్‌యఫ్ బలగాల కూంబింగ్‌లో వెలికితీత




**చింతూరు నవంబర్ 9 ప్రభాతవార్త** ఒరిస్సాలోని మల్కనగిరి జిల్లాలో మాయిస్టుల డంప్ కూంబింగ్ ఆపరేషన్ చేపడుతున్న పోలీసు బలగాలకు చిక్కింది. ఛత్తీస్‌ఘడ్-ఒరిస్సా సరిహద్దులను ఆనుకోని ఉన్న దండకారణ్యంలోని తులసి అటవి ప్రాంతంలో మావోయిస్టుల కదిలికలు ఉన్నట్టు పసిగట్టిన బలగాలు గత కొన్ని రోజులుగా తులసి రిజర్వు ఫారెస్టు పరిధిలోని కిరిమిట్టి గ్రామ సమీపంలో ఏరియా డామినేషన్‌లో భాగంగా గాలింపు చేపడుతున్నారు. గాలింపులో భాగంగా బలగాలు అటవి ప్రాంతాన్ని క్షుణ్ణంగా తనిఃచేస్తుండగా రాళ్ళ మధ్య వారికి అల్యూమినియం పెద్ద డబ్బా కనిపించటంతో అలర్ట్ అయిన బలగాలు దానిని తనిః చేసి పెలుడు పదార్దాలు లేవని నిర్దారణకు వచ్చాక ,జాగ్రత్తగా వెలికి బయటకు తీశారు. దాంట్లో మాయిస్టులు దాచిన వైర్‌లెస్ సెట్, గ్రేనేడ్, 12బోర్ తుపాకి తూటాలు4,82 పుస్తకాలు, కరపత్రాలను వెలికితీశారు. ఈ సందర్భంగా అధికారులు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి పోలీసు బలగాలపై దాడులు చేయటానికి మావోయిస్టులు ముందస్తుగా ఇటువంటి డంప్‌లు ఏర్పాటు చేసుకుంటున్నారని, వాటిని పసిగట్టి వెలికి తీస్తున్నట్టు అధికారులు పెర్కోన్నారు. ఈ గాలింపులో బోర్డర్ సెక్యూరిటి ఫోర్స్‌కు చెందిన యఫ్ కంపెనీ బియస్ బలగాలు పాల్గోన్నాయి.

# జగన్ తాడేపల్లి ప్యాలెస్ వదిలి ప్రజా క్షేత్రంలోకి రావాలి

## - ఎపి పిసిసి అధ్యక్షుడు గిడుగు డిమాండ్

**విజయనగరం, నవంబరు 9 (ప్రభాతవార్త ప్రతినిధి)** అప్పుల బాధ తట్టుకోలేక రాష్ట్రంలోని రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్ థితి దాపురించిందని ఏపీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు వ్యాఖ్యానించారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కనీసం రైతుల ఆత్మహత్యలను చూసైనా వెంటనే తాడేపల్లి ప్యాలెస్ వదిలి ప్రజా క్షేత్రంలోకి, వ్యవసాయ క్షేత్రంలోకి రావాలని ఆయన ముఖ్యమంత్రి జగన్‌ను డిమాండ్ చేశారు. రైతు గర్జన పేరిట గురువారం విజయనగరంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ వద్ద జరిగిన సభలో గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ పంట నష్టపోయిన రైతుకి ఎకరానికి యాభై వేల రూపాయల నష్ట పరిహారం, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి పాతిక లక్షల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి ఎన్.రఘు వీరారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ లెక్కల ప్రకారం రోజుకి ఆరుగురు రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. దేశంలో, రాష్ట్రంలో గడచిన పదేళ్ళుగా రైతుల ఆత్మహత్యలు పెరిగిపోయాయన్నారు. సాగునీటి ప్రాజెక్టుల పనులు పడకేశాయని విమర్శించారు. పంట రుణాల మంజూరుకు సంబంధించి బ్యాంకర్లు కాకి లెక్కలు చెబుతున్నారని ఆక్షేపించారు. రైతుల ఉచిత కరెంటుకు తిలోదకాలు ఇచ్చే పరిస్థితి దాపురించిందని, రైతుల మోటార్లకు మీటర్లు బిగించడం దారుణమని రఘు వీరారెడ్డి పేర్కొన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి ఏపీకి నిధులు కేటాయించాలని, ఒకవేళ కేంద్రం ఇవ్వకపోయినా రాష్ట్ర ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి బలం లేదని, నాయకులూ లేరని రఘు వీరారెడ్డి వ్యాఖ్యానించారు. అధికారం ఉన్న వాళ్ళు, నాయకులన్న వాళ్ళు వాస్తవ పరిస్థితులపై నోరు మెదపడం లేదని ఆక్షేపించారు. దేశంలో క్రమంగా కాంగ్రెస్ పార్టీ బలం పుంజు కుంటోందని, వచ్చే ఏడాది రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని అవడంతో పాటు ఆగస్టు పదిహేనవ తేదీన ఎర్రకోట నుంచి జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తారన్నారు.

# అధికారంలోకి కాంగ్రెస్ - కేంద్ర మాజీమంత్రి డాక్టర్ చింతా మోహన్

**కోట, నవంబర్ 9 ప్రభాతవార్త** 2024లో జరిగే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని కేంద్ర మాజీమంత్రి డాక్టర్ చింతా మోహన్ అన్నారు. గురువారం కోటలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ దేశంలో బిజెపికి వ్యతిరేక పవనాలు వీస్తున్నాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వారికి దారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. అదానికి ఇప్పటికే అనేక ప్రభుత్వరంగ సంస్థలను కట్టబెట్టారని విమర్శించారు. అందులో భాగంగానే కృష్ణపట్నం పోర్టును గుప్పెట్లో పెట్టుకున్నారని విమర్శించారు. దుగరాజపట్నం పోర్టు నిర్మాణ పనులను బిజెపి అడ్డుకుందని విమర్శించారు. 2014లో విభజన చట్టంలో రాజ్యసభ, లోక్‌సభలో దుగరాజపట్నం ఓడరేవు బిల్లు ఆమోదం పొందిందని, చివరిగా రాష్ట్రపతి కూడా ఆ బిల్లుపై సంతకం చేశారని గుర్తు చేశారు. కృష్ణపట్నం పోర్టుకు ఎక్కడ దుగరాజపట్నం పోర్టు పోటీ వస్తుందోనని ఆ ఓడరేవు పనులు నిలిపేశారని తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దుగరాజపట్నం ఓడరేవును ప్రారంభిస్తామని చెప్పారు. నాయుడుపేట మరో చెన్నైగా, గూడూరు మరో విశాఖపట్నంగా మారుబోతుందని చెప్పారు. గొప్ప సంకల్పంతో ఆ ఓడరేవును మంజూరు చేయిస్తే బిజెపి నాయకులు అడ్డుపడ్డారని విమర్శించారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క ఎకరా ఉన్న రైతులు కూడా కోటీశ్వరులుగా మారిపోతారని చెప్పారు.

# విజయవాడలో నాలాలో పడి ఐదేళ్ల బాలుని మృతి

**విజయవాడ,నవంబరు19, ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ టూటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో అష్రఫ్(5) అనే బాలుడు ప్రమాదవశాత్తు నగర పాలక సంస్థ నాలాలో పడి మృతి చెందాడు. ఈ విషయాన్ని రెండురోజులు ఆల స్యంగా గురువారం గుర్తించారు. విజయ వాడ 56వ డివిజన్ లోని పాత రాజరా జేశ్వరి పేటలో ఈ ఘటన చోటు చేసు కుంది. అష్రఫ్ అనే బాలుడు ఇంటి సమీ పంలో ఆడు కుంటూ ఉండగా తల్లి దండ్రులు గమనించారు.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ

Rc.No.619/2022/TO **సంక్షిప్త టెండర్ ప్రకటన నం. 04(B)/2023-24/TO** తేది: 03.11.2023

ఐటమ్ : విశాఖపట్నం, ఇందిరాగాంధీ జూలాజికల్ పార్క్‌లో అంచనా ధర: రూ.1.60 లక్షలతో పబ్లిక్ టాయిలెట్-1 (కొత్త)కు ప్లంబింగ్ ఐటమ్‌ల సరఫరా మరియు ఫిక్సింగ్. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది, సమయం : 07.11.2023 ఉ.10.00గం., బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ముగింపు తేది: 15.11.2023 మ.12.00గం. వరకు. బిడ్ దాఖలు ముగింపు తేది: 15.11.2023 మ.2.00గం. వరకు. టెక్నికల్ బిడ్ తెరచు తేది: 15.11.2023 మ.2.30గం. వద్ద. ప్రైస్ బిడ్ తెరచు తేది: 16.11.2023 ఉ.11.00గం. వద్ద. తదుపరి వివరాలకు https://tender.apeprocurement.gov.in దర్శించండి. ఫోన్ నం: 9440168997.

సం/-. క్యూరేటర్ ఇందిరాగాంధీ, జూలాజికల్ పార్క్, విశాఖపట్నం.

DIPR.No. 11597/CL/Advt/1/1/2022-23 తేది: 09.11.2023

వార్త


కొన్ని సందర్భాలలో మౌనమే భయంకరమైన విమర్శ అవుతుంది.

-చార్లెస్ బక్స్‌టన్

# మిస్సింగ్ కేసుల 'మిస్టరీ'!

దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసుల సంఖ్య సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ కేసుల దర్యాప్తుల్లో అధికారులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిపై పటిష్టమైన చట్టం లేకపోవడం కూడా మరో కారణంగా చెబుతున్నారు. అదృశ్యమవుతున్న వారిలో అధిక సంఖ్యలో పిల్లలు, మహిళలు ఉండడం ఆందోళన కలిగించే అంశం. మహిళలను పూజ్యభావంతో చూసి గౌరవించే భారతావనిలో గత మూడేళ్లలో పదిలక్షల అరవైవేల మంది మహిళలు అదృశ్యమయ్యారని మొన్న జులైలో కేంద్ర హోంశాఖసహాయ మంత్రి రాజ్యసభలో వివరించారు. ఒక గౌరవసభ్యుడు ప్రశ్నకు సమాధానం ఇస్తూ విస్తుపోయే విషయాలను వెల్లడించారు. జాతీయ నేర రికార్డుల బ్యూరో గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా గత మూడేళ్లలో రెండులక్షల ఇరవై ఒక్కవేల మంది బాలికలు అదృశ్యమైనట్లు వెల్లడించారు. తెలంగాణలో 2019-21 వరకు ముప్పైనాలుగువేల నాలుగువందల తొంభైఐదు మంది మహిళలు, ఎనిమిదివేల మంది బాలికలు అదృశ్యమయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ఇరవైరెండువేల రెండువందల డెబ్బైఎనిమిది మహిళలు, ఏడువేల తొమ్మిదివందల మంది బాలికలు మిస్ అయినట్లు స్పష్టం చేశారు. ఇదే కాదు అంతకుముందు నుంచి చూసుకున్నా యేడాదియేడాదికి ఈ అదృశ్యాలు పెరిగిపోతున్నాయి. 2015-16 మధ్యకాలంలో బాలల అదృశ్య ఘటనలు 16శాతం పెరిగినట్లు రికార్డులే వెల్లడిస్తున్నాయి. అయితే కేంద్రమంత్రి రాజ్యసభలో వివరించిన వివరాలను విభేదిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కొంతమేరకు వివరణ ఇచ్చారు. అదృశ్యమైనవారిలో అధికశాతం తిరిగి వస్తున్నారని అయితే వారు అలాతిరిగి వచ్చిన విషయాన్ని బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియచేయకపోవడం వల్లనే రికార్డుల్లో అదృశ్యాల సంఖ్య అంతగా పెరిగిపోతున్నదని వివరించారు. ఆ అంకెలు అంతగా వాస్తవం కాకపోయినా అదృశ్యాల సంఖ్య యేడాదియేడాదికి పెరుగుతున్నదనే విషయం కాదనలేని వాస్తవం. అందుకు రకరకాల కారణాలు ఉండవచ్చు. కొన్ని సందర్భాల్లో బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితులను అర్థం చేసుకున్న దేశంలోని అనేక హైకోర్టులు సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సందర్భాలు కూడా ఉన్నాయి. అదృశ్యమైన వారికోసం ఆ కుటుంబ సభ్యులు ఏళ్లతరబడి కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నారు. అనారోగ్యంతోనో, ప్రమాదంలోనో ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కాలం గడిచేకొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర ఒత్తిడిలతో క్రమేపీ ఆ బాధను మరిచిపోతే ఆ వ్యక్తిలేని లోటును పూర్తిగా మరిచిపోతారని చెప్పలేం కానీ మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలను అప్పుడప్పుడు నెమరవేసుకుంటూనే ఉంటారు. కొన్ని వర్గాల్లో అయితే చనిపోయిన రోజును గుర్తుంచుకొని తిథి లాంటి కార్యక్రమాలు, పిండప్రదానాలు చేస్తుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైతే నెలల తరబడి, ఏళ్లతరబడి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం అనుభవిస్తున్న నరకయాతన మాటల్లో వర్ణించలేం. చనిపోయారో, బతికిఉన్నారో తెలియదు. ఎలాంటి కష్టాలు అనుభవిస్తున్నారో, తిరిగి వస్తారో రారో, తదితర ఆలోచనలతో ఆ కుటుంబం అనుభవించే మానసిక క్షోభ వర్ణనాతీతం. తెలుగు రాష్ట్రాల్లో కూడా యేటా ఎందరో అదృశ్యమైపోతున్నారు. దశాబ్దాలు దాటిపోతున్నా ఆచూకీ దొరకకుండాపోతున్నది. గుడులు, గోపురాలచుట్టూ తిరుగుతున్నారు. కన్పించిన ప్రతి స్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. ఆ బాబాలు చెప్పేదంతా అమలు చేస్తున్నారు. ఇందుకు ఎంత డబ్బు ఖర్చు చేస్తున్నారో చెప్పలేం. ఎన్నో కేసులు పోలీసుల దృష్టికి రాకుండానే పోతున్నాయి. తీవ్రవాద ప్రాబల్యం ఉన్న ప్రాంతాల్లో యువతీయువకుల అదృశ్యాల గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడానికి వెనుకంజ వేస్తున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో యువతులు అదృశ్యమైనప్పుడు తమ కుటుంబ గౌరవప్రతిష్టకు ఎక్కడ భంగం కలుగుతుందోననే భయంతో పక్కవారికి కూడా తెలియకుండా జాగ్రత్తలు పడుతున్న సంఘటనలు కోకొల్లలు. యువతి పోయి తిరిగి వచ్చినా, వివాహం, తదితర విషయాల్లో సమస్యలు వస్తాయని, రాకపోయినా మిగిలిన వారికి పెళ్లిసంబంధాలు కుదరడంలో కష్టాలు ఎదురవుతాయని నోరువిప్పలేకపోతున్నారు. అయితే నమోదైనకేసుల్లో కూడా పోలీసులు అంతగా పట్టించుకోవడం లేదు. వారికి ఉన్న పనులు, ఒత్తిడి ప్రాధాన్యత దృష్ట్యా వీటిపై దృష్టి సారించలేకపోతున్నారు. అసలే సిబ్బంది కొరతతో ఉన్న పోలీసు విభాగానికి నేరాలతోపాటు ముఖ్యంగా అన్నింటికి మించి విఐపి భద్రత లాంటి కార్యక్రమాలు పెరగడంతో వీటిపై శ్రద్ధచూపలేకపోతున్నారు. విఐపిలో వారి కుటుంబ సభ్యులో మిస్ అయినప్పుడు మాత్రం కొద్దిగా పట్టించుకొని దర్యాప్తు చేస్తున్నారు. అంతగా ఫలితాలు రావడం లేదు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వెంకటస్వామి మనుమడు అదృశ్యమైన కేసులో ఆనాడు రాష్ట్రపోలీసులు ప్రతిష్టాకరంగా తీసుకున్నారు. ఆ తర్వాత కేసును సిబిఐకి అప్పగించారు. ఇప్పటికీ చిన్న ఆచూకీ కూడా కనుక్కోలేకపోయారు. ట్రాన్స్‌పోర్టు విభాగంలో పదవీ విరమణచేసిన సైదులు ఇంటి నుంచి వెళ్లి అదృశ్యమైపోయారు. అంతకు ముందు కరీంనగర్‌జిల్లాలో ఒక పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్‌తన కుమారుడితోసహా అదృశ్యమైపోయారు. ఇలా ఎందరోఅదృశ్యమైపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అవసరం అనుకుంటే చట్టంలో మార్పులు చేయాలి. పోలీసుశాఖలో దీనికోప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా వ్యవస్థపైనే విశ్వాసం సన్నగిల్లే ప్రమాదం ఉంది.

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కాని, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.



శామ్యూల్ జాన్సన్

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.



జార్జి ఆర్వెల్


# నేతలిచ్చిన హామీలు జీవనభద్రత కల్పిస్తాయా?

**ఓటర్లు చైతన్య వంతులై తమ భవిష్యత్‌ను అంధకారం చేయబోతున్న ఉచితాల వలలో పడి విలవిల్లాడుతూ తమనుతాము అంగడిలో సరుకు ల్లాగా విక్రయించుకోకుండా నిజాయితీతో సమర్థులైన అభ్యర్థులనే తమ ప్రతినిధులుగా ఎంపిక చేసుకుని చట్టసభలకు పంపాలి. ఎన్నికల కమిషన్ అందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా ఏ రకమైన ఎన్నికల తాయిలాలు, ప్రలోభాలు, అవినీతికి ఆస్కారమే లేకుండా పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్ని కలను నిర్వహించినప్పుడే ప్రజల కోసం, ప్రజల ద్వారా, ప్రజల చేత ప్రజలే తమను తాము పాలించుకునే అత్యుత్తమ పాలనా విధానమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని తద్వార తమ దశాబ్దాల కల సాకారమవుతుందని తెలంగాణ ప్రజలు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు.**



డాక్టర్ నీలం సంపత్

శాసనసభకు ఎన్నికలు జరగబోతున్న సందర్భంగా ఆయా రాజకీయ పార్టీలు ప్రజలను ఉద్దేశించి ఒకవేళ మాకు అధికారమిస్తే రాబోయే ఐదేళ్ల శాసనసభా కాలంలో పాలకులుగా ప్రాధాన్యత క్రమంలో మీ అభ్యున్నతి కోసం మేం చేపట్టబోయే వివిధ పథకాలు వాటిని అమలు పరిచే కార్యాచరణ ప్రణాళికల సమాహారంగా తయారు చేయబడే వాగ్దానాల ప్రామాణిక పత్రమే ఎన్నికల మేనిఫెస్టోగా భావించక తప్పదు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికల మేనిఫెస్టోల అమలుకు చట్టబద్ధత లేకున్నా ఓటర్లను ఆకర్షించడం ద్వారా రాజకీయ పార్టీలకు ఓట్ల ద్వారా రాజ్యాధికారాన్ని సంపాదించుకోవడానికి అత్యధికంగా అవి ఉపయోగపడతాయనేది నిర్వివాదాంశమే. ఎన్నికల సందర్భంగా హామీల రూపంలో రాజకీయ పార్టీలు చేసే వాగ్దానాలను ఏ మేరకు ఆ పార్టీలు నెరవేరుస్తాయనేది ఆయా పార్టీల నైతికత మీదే ఆధారపడి ఉన్నప్పటికీ అసలు మెజార్టీ ప్రజల జీవన మనుగడే కేంద్ర బిందువుగా రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలను రూపొందించడం లేదనే భావన సర్వత్రా వెల్లువెత్తుతోంది. రాజ్యాంగ నిర్దేశాలనుసరించి ప్రజల మధ్య సామాజిక, ఆర్థిక సమానతల సాధన, ప్రజల జీవించే హక్కును సుస్థిరం చేయడం, ఐక్యరాజ్యసమితి ఆదేశాల ప్రకారం పర్యావరణ పరిరక్షణ, విద్యవైద్య సదుపాయాల కల్పన, జెండర్ వివక్ష బారి నుండి మహిళలను రక్షించడం, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించడం, సమీకృత వ్యవసాయ విధానాన్ని రూపొందించడం ద్వారా ఆహార భద్రతను చేకూర్చడం, సామాజిక న్యాయం, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన ద్వారా నిరుద్యోగ రక్కసిని తరిమి వేయడం, పౌర హక్కుల పరిరక్షణ, పత్రికా స్వేచ్ఛ లాంటి ఆధునిక మానవ జీవనానికి ఊపిరులూదే పై అంశాలేవీ రాజకీయ పార్టీల మేనిఫెస్టోలో టార్చ్ వేసి చూసినా కనపడకపోవడం అత్యంత దురదృష్టకరం. మెజారిటీ ప్రజలు తమ దైనందిన జీవితావసరాలను తీర్చుకోవడానికి అవసరమైన ఆర్థిక వనరులను తమంతట తామే సేకరించుకోవడానికి దారులు చూపే పథకాలనూ, ప్రణాళికలనూ రూపొందించి వాటిని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టకుండా ఫ్రీ బీలతో వారిని సోమరులుగా, పరాన్న జీవులుగా మార్చే పథకాలతో ప్రజలను ఆకర్షిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. హామీలకే తప్ప ఆచరణకు నోచుకోని అనేక జనాకర్షక సంక్షేమ పథకాలతో కులాలు, మతాల పేరుతో మెజార్టీ ప్రజలను ఓటు బ్యాంకుగా మారుస్తున్న వైనం బాధాకరం. వీటికితోడు నగదు పంపిణీతో ఓటర్లను కొనుగోలు చేయడం, సదరు డబ్బులు రాని ఓటర్లు మాకెందుకు డబ్బులు పంపిణీ చేయలేదంటూ రాజకీయ పార్టీల నాయకులను వారి వీధులకూ, గ్రామాలకు రాకుండా నిలదీసి ప్రశ్నించిన వైనం సమీప గతంలో హుజురాబాద్ ఉప ఎన్నికల సందర్భంగా పత్రికలూ, ప్రసార సాధనాల ద్వారా వెలుగులోకి వచ్చిన వైనం ఎన్నికల నిర్వహణలో ప్రలోభాలకు పరాకాష్ఠగా, వాటిని నివారించాల్సిన ఎన్నికల వ్యవస్థ ఉదాసీనతకు నిలువెత్తు నిదర్శనంగా భావించాల్సిందేనని మేధావుల నిశ్చితాభిప్రాయం. ఈ నేపథ్యంలో నేటి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికారపార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఇటీవల ఓ ఎన్నికల సభలో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మేము మద్యం పంపిణీ చేయం, డబ్బులిచ్చి ఓటర్లను కొనుగోలు చేయం, గెలిస్తే పాలిస్తాం, ఓడితే ఇంటి దగ్గరే ఉండి విశ్రాంతి తీసుకుంటామంటూ బహిరంగ ప్రకటన




చేయడం అభినందనీయమే. ఈ ప్రకటనను ఆహ్వానిస్తూ మద్యం, నగదు ఇతర అనేక తాయిలాలు ప్రలోభాలతో ఓటర్లను మభ్య పెట్టకుండా ఎన్నికల పోరాటానికి సిద్ధమేనా అంటూ ప్రతిపక్ష పార్టీలనాయకులు సైతం అధికార పక్షానికి తొడకొట్టి సవాల్ విసరడం గమనిస్తున్నారు. ఈ నేపథ్యంలో అన్నిరాజకీయ పార్టీలు ఎన్నికల అవినీతికి, తాయిలాలకూ ప్రలోభాలకు వ్యతిరేకమైనప్పుడు ఎన్నికల్లో గెలవడానికి అభ్యర్థులకు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఎందుకు తలెత్తుతోందనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. మరోవైపు అదే రాజకీయనాయకులు ఓటర్లను ఉద్దేశించి తమ ప్రత్యర్థి రాజకీయ పార్టీలు ఇవ్వబోయే డబ్బులను తీసుకోండి, మద్యం తాగండి, ఓట్లు మాత్రం మాకే వేయండి అంటూ ప్రకటనలు చేస్తున్న నేపథ్యంలో ఎన్నికల్లో పోటీపడుతున్న రాజకీయ నాయకులే ఓటర్లపై ప్రలోభాల వల విసురుతున్నారనేది నిర్వివాదాంశమే. అయితే ఎన్నికల ప్రలోభాలను ప్రేరేపిస్తూ ఎన్నికల నేరాలకు పాల్పడుతున్న రాజకీయ నాయకుల పట్ల ఎన్నికల కమిషన్ నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమే. నిజానికి ఇంకా నామినేషన్లు వేసే చివరితేదీ కూడా రాకముందే తాయిలాల రూపంలో ఇప్పటికే ఐదు వందలకోట్ల పైచిలుకు నగదు, మద్యం, బంగారం, వెండి, ఆభరణాలు, గోడ గడియారాలు, క్రికెట్, వాలీబాల్ లాంటి స్పోర్ట్స్ కిట్లూ, లారీలు, వ్యాన్ల లోడ్ల కొద్దీ చీరలు, మిక్సీలు, గ్రైండర్లు లాంటి గృహోపకరణాలు ఎన్నికల నిర్వహణలో భాగంగా జరుగుతున్న తనిఖీల్లో పట్టుబడుతున్న నేపథ్యంలో ఎన్నికల అవినీతి ప్రలోభాలు, తాయిలాల పంపిణీ చేసేది మేం కాదు, ఎదుటి పార్టీలే అంటూ రాజకీయ నాయకులు చేస్తున్న ప్రకటనలు వెనకట చందమామ కథల్లో తనను తాను రక్షించుకోవడానికి దొంగే ఎదుటి వారిని పట్టుకొని దొంగ, దొంగ అని అరిచే వైనాన్ని గుర్తు చేస్తోందనే బుద్ధిజీవుల అభిప్రాయంతో ఏకీభవించకతప్పదు. ఈ సందర్భంగా ఎన్నికల విశ్లేషకులు ఎన్నికల నిఘా వలలో చిక్కుతున్న మద్యం, డబ్బులు ఇతర అనేక రకాల తాయిలాలు, ప్రలోభాల పేర ఓటర్లకు చేర్చే రకరకాల వస్తువుల విలువ ఇప్పటికే ఐదువందల కోట్ల రూపాయలపై చిలుకు ఉంటే సదరు నిఘాకు చిక్కని తాయిలాల విలువ వాటికి వందరెట్లు ఎక్కువగా ఉంటుందని ఆందోళన చెందుతుండడం గమనార్హం. బహుళ జాతి సమాజంలో జనాభా గణనే వద్దనే వారు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వివిధ కులాలతో ఆత్మీయ సమ్మేళనాలను నిర్వహిస్తూ సదరు కులాల ఓటర్లకు అనేక ప్రలోభాలను ఎరగా వేస్తూ వారి ఓట్లను కొల్లగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. డెబ్బైఐదేళ్ల క్రితమే రాజ్యాంగం దేశంలో మహిళలకు, పురుషులతో సమానంగా రాజ్యాధికారాన్ని అందుకునే అవకాశాలిచ్చినా ఇంకో పదేళ్ల తర్వాతగాని చట్టసభల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లను సమకూర్చే వీలులేని పరిస్థితులు కల్పించిన వారు ఈ భవిష్యత్ హామీతో మహిళల పట్ల ఛాంపియన్‌లుగా మారి వారి ఓటు బ్యాంకుని గంపగుత్తగా కొల్లగొట్టాలనే వ్యూహంతో ముందుకొస్తున్నారు. అమలు సాధ్యంకాని అనేక హామీలతో ప్రజలకు అరచేతిలో వైకుంఠాన్ని చూపుతూ అధికారం కోసం వెంపర్లాడుతున్నారు. గంపగుత్తగా పోటాపోటీ ధరతో ఓటుకు రెండువేల నుండి ఐదారు వేల రూపాయలను చెల్లించి ఓటర్లను కొనుగోలు చేస్తూ ప్రపంచంలో అత్యంత ప్రభావపూరితమైన పాలనా విధానమైన ప్రజాస్వామ్యవ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్నారనే వార్తలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓటర్లు చైతన్య వంతులై తమ భవిష్యత్‌ను అంధకారం చేయబోతున్న ఉచితాల వలలో పడి విలవిల్లాడుతూ తమనుతాము అంగడిలో సరుకుల్లాగా విక్రయించుకోకుండా నిజాయితీతో సమర్థులైన అభ్యర్థులనే తమ ప్రతినిధులుగా ఎంపిక చేసుకుని చట్టసభలకు పంపాలి. ఎన్నికల కమిషన్ అందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించడం ద్వారా ఏ రకమైన ఎన్నికల తాయిలాలు, ప్రలోభాలు, అవినీతికి ఆస్కారమే లేకుండా పూర్తి స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించినప్పుడే ప్రజల కోసం, ప్రజల ద్వారా, ప్రజల చేత ప్రజలే తమను తాము పాలించుకునే అత్యుత్తమ పాలనా విధానమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని తద్వార తమ దశాబ్దాల కల సాకారమవుతుందని తెలంగాణ ప్రజలు వేయికళ్లతో ఎదురు చూస్తున్నారు. రాబోయే శాసనసభ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు తమ కలలను నిజం చేసుకుంటారో లేదా తప్పుడు తీర్పుతో కష్టాల కడలిలో మరో ఐదేళ్లపాటు ప్రయాణాన్ని కొనసాగిస్తారో కాలమే తేల్చి చెప్పాల్సి ఉంది. ●

# రాజకీయాల్లో మహిళలకు ఏదీ తగిన గౌరవం!



సిహెచ్.వి ప్రభాకర్‌రావు

ప్రజాస్వామ్యదేశంలో ప్రతిపక్ష నాయకుల, ప్రజాసంఘాల పాత్ర ఎంతో ముఖ్యమైనది. కానీ ఈ రోజుల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షాల నాయకులను, ప్రజాసంఘ నాయకులను అణగదొక్కడమే ప్రభుత్వంలోని పార్టీల కార్యాచరణగా కొనసాగుతుంది. పార్లమెంట్‌లో అధికార పార్టీని ఇబ్బంది పెట్టే ప్రశ్నలతో, విమర్శలు చేసే ప్రతిపక్ష సభ్యులను పార్లమెంట్‌కు రాకుండా చేయడంలో, రాష్ట్రాలలో అసెంబ్లీకి రాకుండా చేయడంలో అధికార పార్టీచూపుతున్న తెగువ, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చూపడం లేదంటే అతిశయోక్తికాదు. మహిళలు పురుషులతో స్నేహంగా, స్వేచ్ఛాయుత భావాలతో, ఆధునిక జీవనం గడపకూడదని రాజకీయాల్లో నియంత్రించాలనుకొంటున్న కొంత మంది స్వార్థ పురుషాధిక్య నాయకుల వల్లే ఈ రోజు గుట్టుగా ఉంటూ, రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకొన్న మహువా మొయిత్ర జీవితం బజారు పాలైనదంటే తప్పుకాదేమో. ఇదేనా మన సంస్కృతి. స్త్రీలను గౌరవించే సనాతన ధర్మం అని నిజమైన భారతీయులంతా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఈనాటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నీ ప్రజాసంక్షేమం కంటే, కార్పొరేట్ అధిపతుల, రియల్‌ఎస్టేట్ సంస్థల మేలుకొరకే పనిచేస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. వ్యవసాయదారుల రుణమాఫీ కంటే కార్పొరేట్ కంపెనీల రుణాల మాఫీకే అధిక ప్రాధాన్యత ఇచ్చే ప్రభుత్వాలు, కార్పొరేట్ అధినేతల అరచకాలను ప్రశ్నించే శాసన సభ్యులను ఏదో ఒక కారణం చెప్పి సభనుండి బహిష్కరిస్తున్నాయి. రాజకీయాల్లోకి మహిళలు రావాలంటేనే ఎంతో ఆలోచిస్తారు. పురుషాధిక్యతతో, మహిళలను చిన్నచూపు చూడడమే కాకుండా, వారిని అన్నిరకాలుగా అణగదొక్కడానికి, వారి వ్యక్తిత్వాన్ని నాశనం చేసే ప్రయత్నాలు జరుగుతుంటాయి.



అంతర్జాతీయ ఆర్థిక సంస్థలలో పనిచేసి, రాజకీయాల్లోకి వచ్చిన మహువా కేంద్ర ప్రభుత్వాన్ని అదాని వ్యాపార సామ్రాజ్యాన్ని కుదిపివేసే అనేక ప్రశ్నలు సంధించారు. ఆమె చాలా కాలం పాటు విదేశాలలో ఉండడం వల్ల ఆమె జీవన శైలి అక్కడి సంప్రదాయాలకు అనుగుణంగానే ఉంది. ఉన్నత వ్యాపార వర్గాల జీవన శైలికి అనుగుణంగా ఉండే ఆమె జీవన విధానాన్ని, ఆమె వేశభాషలను కూడా అవహేళన చేస్తూ, ఆమె పార్లమెంట్ సభ్యురాలిగా ఉండడానికి పనికిరాదని, ఆమెను భర్తరాఫ్ చేయాలనే వరకు కేంద్రంలోని ప్రభుత్వం ట్రోల్‌లాబీ ప్రచారం చేస్తుంది. టివి ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ లాగిన్ వివరాలు ఇతరులకు ఇవ్వకూడదనే నిబంధన ఎక్కడా లేదని, నాతోపాటు చాలా మంది లాగిన్ ఐడిలు వారి వారి సహాయకుల వద్ద టీం సభ్యుల వద్ద ఉంటాయని, వారు ప్రశ్నలను పార్లమెంట్‌సైట్‌లో పోస్టు చేసిన తరువాత ఆమోదం కొరకు ఓటిపి తనకే వస్తుందని, తానే వాటిని ఆమోదిస్తానని చెప్పారు. ఒకవ్యక్తి దేశం మొత్తం మీద జరిగే అంశాలను అవగాహన చేసుకోవడానికి తనకు అనుకూలమైన కొంతమంది సహాయం తీసుకోవడం తప్పాఅని ఆమెప్రశ్నిస్తున్నారు. ఆమెరాహుల్ గాంధీతో, మరో ప్రతిపక్ష సభ్యులతో, విదేశీ, స్వదేశీ పాత్రికేయులతో స్నేహంగా ఉండడాన్నికూడా తప్పుపడుతున్నారు. అమెరికాలో, ఇంగ్లాండ్‌ల్లోని ఆర్థికసంస్థలోల పనిచేసిన ముఖ్యంగా ఆర్థిక వ్యవహారాలలో దిట్టఅయిన మహువా అమెరికాలోని ఫైనాన్షియల్ టైమ్స్, వాషింగ్టన్‌పోస్ట్, బిబిసి ప్రతినిధులతో కానీ దేశంలోని ఇతర పాత్రికేయులతో సత్సంబంధాలు కలిగిఉండడం కూడా ఆమె చేసిన నేరంగా ప్రచారంచేయడం ఎంతవరకుసమంజసమో ఆలోచించాలి. మహువా వేసిన 60కిపైగా ప్రశ్నలలో 50ప్రశ్నలు అదాని, మోడీలపైనే అనిచెపుతున్నారు. ఆ ప్రశ్నలకు సంబంధించిన వివరాలకు మాత్రం ప్రధాని పార్ల మెంటులో జవాబు చెప్పలేదు. దీనిని ప్రశ్నించిన రాహుల్‌గాంధీ సభ్యత్వాన్నేకోల్పోయారు. ఆప్ పార్టీ సభ్యుడు సంజయ్‌సింగ్ జైలు పాలయ్యారు. ఇప్పుడు మహువా వంతు వచ్చినట్లుంది. ఆమె వేసిన ప్రశ్నలలోని అసలు అంశాన్ని పక్కనపెట్టి ఆమెగొంతు నొక్కాలనే ప్రయత్నాన్ని మానుకోవాలని ప్రజాస్వామ్యవాదులు కోరుకొంటున్నారు. ●

# క్యూబాపై అమెరికా పెత్తనం ఇంకెన్నాళ్లు?

జె.జె.సి.పి. బాబూరావు

సామ్రాజ్యవాదానికి పరాకాష్టగా నిలిచి తనకు అనుకూలంగా లేని దేశాలలో కీలుబొమ్మ ప్రభుత్వాలను ఏర్పరచి ప్రపంచ పోలీసు పాత్రని పోషిస్తున్న అమెరికా నాటి నుంచి నేటి వరకు ఆయా దేశాలపై ముఖ్యంగా సోషలిస్ట్ దేశాలపై నిరంతరం కఠిన ఆంక్షలు అమలుపరుస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న తీరు పట్ల నేడు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు మిన్నంటుతున్నాయి. అమెరికా వివిధ దేశాలపై విధిస్తున్న ఆంక్షలతో ప్రపంచంలో నానాటికీ అసమానతలు విరివిగా పెరుగుతూనే ఉన్నాయి తప్ప ఏమాత్రం తగ్గడం లేదు. ముఖ్యంగా లాటిన్ అమెరికాలోని క్యూబా దేశంపై అమెరికా అరవై ఏళ్లకుపైగా అనేక రకాల ఆంక్షలు విధిస్తూ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తూనే ఉంది. బాటిస్టా నియంతృత్వానికి వ్యతిరేకంగా సోషలిస్ట్ దేశంగా ఆవిర్భవించి ప్రగతి పథంలో పురోగమిస్తున్న క్యూబాని సహించని అమెరికన్ సామ్రాజ్యవాదులు ఆ దేశంపైన క్రూరమైన ఆంక్షలు అమలుపరచడం ఏ రకంగానూ సహేతుకం కాదు. ఈ రకంగా ఒక స్వతంత్ర సోషలిస్ట్ దేశమైన క్యూబాపై ఆరు దశాబ్దాలకుపైగా అమెరికా సామ్రాజ్యవాద దాహంతో కఠిన ఆంక్షలను నేటికిని కూడా అమలు పరుస్తున్న తీరును ఆదేశ ప్రజలతోపాటు ప్రపంచవ్యాప్తంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య వ్యక్తులు చాలాతీవ్రంగా నిరసిస్తున్నారు. అమెరికా ఆంక్షలను వ్యతిరేకంగా శాంతి, న్యాయం కోసం క్యూబా అనునిత్యం పోరాడుతూనే ఉంది. అమెరికా నిరాటంకంగా కొనసాగిస్తున్న ఆంక్షలు క్యూబా ఆర్థికవృద్ధి వ్యూహాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపించడాన్ని సునిశితంగా గమనించవచ్చు. అమెరికా ఆంక్షల వల్ల ఔషధాలు శాస్త్ర, సాంకేతిక విషయాల్లో అంతర్జాతీయ మార్కెట్‌లో క్యూబా తీవ్ర విషమ పరిస్థితులను ఎదుర్కొంటూనే ఉంది. క్యూబాకు వ్యతిరేకంగా అమెరికా చేసిన దిగ్బంధనం వలన ఇంధన కొరత, వైద్యసామాగ్రి కొరత, ఆహార కొరత ఆర్థిక వ్యవస్థకు నష్టాన్ని కలిగించాయి. అమెరికా అనైతిక ఆంక్షలు కారణంగా ప్రపంచ బ్యాంకింగ్ వ్యవస్థతో లావాదేవీలు జరపడం క్యూబాకు కష్టసాధ్యంగా మారింది. ఇంధనం, ఆహారం, నిర్మాణ సామాగ్రి, పారిశుధ్య ఉత్పత్తులు, మందుల సేకరణ అంతిమంగా అంతర్జాతీయ మార్కెట్ నుంచి పలు రకాల నిత్యావసరాలను సైతం పొందలేని విషమ పరిస్థితులను అమెరికా సృష్టించింది. దీంతో క్యూబా ప్రజలు జీవితాలు మరింతగా దుర్భరమయ్యాయి. ఈ రకంగా దేశ ప్రజలకు నిత్యావసరాలు, మందులు, ఆహారం కూడా అందకుండా ఆంక్షలు అమలుపరచడం ఏరకంగానూ సహేతకం



కాదు. ఈ రకంగా అమెరికా ఆంక్షల వల్ల క్యూబా ఔషధాలు, శాస్త్ర, సాంకేతిక విషయాల్లో అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రతికూల ప్రభావాలను అధిగమించాల్సి రావడం విచారకరం. ముఖ్యంగా క్యూబా 30ఏళ్లలో అత్యంత దారుణమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. ఆహారం, ఔషధాల కొరతతో కొవిడ్-19 విపత్తు కారణంగా కీలకమైన ఆదాయ వనరు అయిన పర్యాటకానికి భారీ దెబ్బ తగిలింది. మొత్తంగా అమెరికా ఆంక్షలు క్యూబా దేశ అభివృద్ధికి అడ్డుకట్ట వేసే విధంగా ఉండడం విచారకరం. ఏదిఏమైననూ క్యూబా ఒకపక్క ఆంక్షలు, నిషేధాలను ఎదుర్కొంటూనే మరోపక్క వాటితో సంబంధం లేకుండా ఇతర దేశాలకు సహాయం చేస్తూనే వైద్యులు, మందులను కూడా సరఫరా చేస్తూ సహాయకారిగాను ఉండడాన్ని ఆయా దేశ స్ఫూరిగాను తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజానీకం శాంతియుతంగా జీవిస్తున్న క్యూబాలో ఆంక్షల పేరుతో అమెరికా అశాంతికి కారణభూతంగా వ్యవహరించడం ఏరకంగానూ సమంజసంకాదు. అందువలన ఇకనైననూ అమెరికా స్వచ్ఛందంగా ఆంక్షలను ఉపసంహరించుకోవాల్సిన అవసరం తప్పకుండా ఉంది. కాని అమెరికా ఆ విధంగా కాకుండా మరిన్ని ఆంక్షలు రుద్దే విధంగా వ్యవహరిస్తున్న తీరు దేశ ప్రజానీకాన్ని మరింతగా కలవరపెడుతూనే ఉంది. క్యూబాదేశ ప్రజలు కలిసికట్టుగా ఒకపక్క సామ్రాజ్యవాద అమెరికా అప్రజాస్వామిక విధానాలను అడుగడుగునా నిరసిస్తూనే మరోపక్క ఈ అనైతిక, అక్రమ, నేరపూరిత ఆంక్షలన్నింటిని బేషరతుగా ఎత్తివేయాలని అనేక సందర్భాల్లో డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఒకపక్క తీవ్ర ఆంక్షలతో సతమతమవుతుంటే మరోపక్క అమెరికా రాజధాని నగరమైన వాషింగ్టన్ డిసిలోని క్యూబా దౌత్య కార్యాలయంపై గత సెప్టెంబర్ నెలలో ఉగ్రదాడి జరగడం అత్యంత హేయకరం. ఇదే భవనంపై ఈ ఉగ్రదాడి జరగడం ఇది రెండోసారి కావడం గమ నార్హం. ఇలాంటి దాడులు ఏమాత్రం శ్రేయస్కరం కానేకావు. సోష లిస్ట్ క్యూబాలో అరవై ఏళ్లకుపైగా నిరాటంకంగా కొనసాగుతున్న అమెరికా ఆంక్షలను ఎత్తివేయాలని ప్రదర్శనకారులు గత సెప్టెంబర్ నెలలో న్యూయార్క్‌లో లెట్ క్యూబా లివ్ అనే నినాదంతో భారీ ప్రదర్శనని నిర్వహించడాన్ని ఆంక్షల సమాప్తానికి తుదిపోరుగాను భావించవచ్చు. క్యూబాపై ఆరు దశాబ్దాలకుపైగా కొనసాగుతున్న అమెరికా అక్రమ దిగ్బంధాన్ని తొలగించాలని కోరుతూ అత్యధిక మెజార్టీతో రూపొందించిన తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి ఈ నవం బర్ నెల 1వ తేదీ నాడు ఆమోదించడం శుభపరిణామం. అయితే అమెరికా దిగ్బంధానికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితి తీర్మానం చేయడం వరుసగా ఇది 31వసారి కావడం గమనార్హం. ఇలా ప్రతి సారి తీర్మానాలు చేయడమే తప్ప ఆయా తీర్మానాలు ఆచరణ దిశగా అడుగులు పడకపోవడం విచారకరం. క్యూబాపై అమెరికా దిగ్బంధానికి స్వస్తిపలకాలి అనే తీర్మానానికి అనుకూలంగా 187 దేశాలు ఓటువేయగా కేవలంఅమెరికా, ఇజ్రాయిల్‌దేశాలు మాత్ర మే ఈ తీర్మానాన్ని వ్యతిరేకించడం, ఉక్రెయిన్, ఓటింగ్‌కు దూరంగా ఉండడం గమనార్హం. ●

# ప్రజావాక్కు



## ఓటు మన జన్మహక్కు

మరో ఏడెనిమిది నెలల్లో అంటే 2024లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అసెంబ్లీఎన్నికలు జరగబోతున్నాయి. అయితే ఎప్పటిలాగే ఓటుకు ఉన్న ప్రాధాన్యత అనేది అంతా ఇంతా కాదు. ఎందుకంటే ఓటు అనేది మన జన్మహక్కు. అందులో భాగంగా వజ్రాయుధం వంటి మన ఓటు మంచి పరిపాలన దక్షకుడిని ఎన్నుకోవడానికి ఉపయోగపడుతుంది అనే మాట సత్యదూరం కాదు. అదేవిధంగా మనం వేసే ఓటు ఎంతో కొంత మన తలరాతను మార్చేలా ఉండాలి. కానీ మనకు శాపంలా మాత్రం ఎలాంటి పరిస్థితుల్లో మారరాదు. అలాగే ఓ రక్షణ కవచం లాంటి మన ఓటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి, అంతేకాదు కులాలు, మతాలకు అతీతంగా అన్ని వర్గాల వారు అత్యంత సౌకర్యవంతంగా జీవించేందుకు ఉపయోగపడాలి. అలా కాకుండా డాకాసులకు కక్కుతిపడి, ఒత్తిడులకు ప్రలోభాలకు లొంగిపోయి, ప్రజలను మభ్యపెట్టేందుకు కొంతమంది నాయకులు ఇచ్చే తాయిలాలకు ఆశపడి పొరపాటున మనఓటును మనం అమ్ముకున్నట్లయితే అంతకుమించిన దౌర్భాగ్యం ఇలలోనైనా కలలోనైనామనకు మరొకటిఉండదు కాకఉండదు.

-బుగ్గన మధుసూదనరెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

## అవగాహన కల్పించాలి

చాలా మందికి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ ద్వారా ఓటు హక్కు వినియోగించే పద్ధతిపై అవగాహన లేదు. మిషన్‌లో ఎక్కడ బటన్‌నొక్కితే ఓటు పడుతుందో తెలియడం లేదు. ఓటు వేయడానికి కంపాట్మెంట్‌లోకి వెళ్లి ఓటు వేయడానికి చాలా సమయం తీసుకుంటున్నారు. అందుకే అధికారులు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలి. అలాగే వివిధ ప్రచార సాధనలతో ప్రజలకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌పై అవగాహన వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

## సెలవు ఇవ్వాలి

తెలంగాణలో ఈనెల30న తెలంగాణఅసెంబ్లీకి ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికలు అయిపోయిన మరుసటి రోజు అనగా డిసెంబరు ఒకటో తేదీన పోలింగ్‌లో పాల్గొన్న సిబ్బందికి సెలవును ఇవ్వాలి. పోలింగ్ జరిగిన రోజు సామాగ్రి మొత్తం అప్పచెప్పే వరకు అర్ధరాత్రి అయిపోతుంది. మళ్లీ ఉదయాన్నే డ్యూటీకి రాలేరు. కావున ఎన్నికల కమిషన్ ఆలోచించి డిసెంబర్ ఒకటో తేదీన పోలింగ్‌లో పాల్గొన్న సిబ్బందికి మాత్రమే సెలువు ప్రకటించాలి.

-అరుణసాగర్, జోగులాంబ, గద్వాలజిల్లా

## పర్యాటకులకు రక్షణ కల్పించాలి

మన పుణ్యభూమిలో పర్యాటక స్థలాలకు ప్రాచీన దేవాలయాలకు కొదువలేదు. అష్టదశ శక్తి పీఠాలు, ద్వాదశ జ్యోతిర్లింగాలు వెలిసిన దేశంమనది. మన తెలుగురాష్ట్రాల్లో కూడా అనేక పుణ్య క్షేత్రాలు, పర్యాటక స్థలాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో చాలా ఎక్కువే. రెండు తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోకొన్ని పర్యాటక స్థలాలకు, దేవాలయాలకు వెళ్లినప్పుడు కొన్ని చోట్ల తెలంగాణ పర్యాటకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రూములు ఇచ్చే దగ్గర, ఐడికార్డులు చూసి మీరు తెలంగాణ అని అడుగుతున్నారు. విడిపోయారు ఇక్కడికి ఎందుకు వస్తున్నారు అని అంటున్నారు. కొన్ని చోట్ల తిడుతున్నారు. ఏ రాష్ట్రమైనా దేశమైనా మనం ఎక్కడికైనా వెళ్లవచ్చు. ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి ఈ విషయాన్ని గమనించి తెలంగాణ పర్యాటకులకు రక్షణ కల్పించాలి.

-సరికొండ రవిప్రకాశ్, సూర్యాపేటజిల్లా

## మంచి నాయకులు రావాలి

ఎన్నికలు ప్రజాస్వామ్యంలో చాలా ముఖ్యమైనవి. ప్రజాస్వామ్యమే ఉత్తమం. ఇతర ప్రభుత్వాలు వారసత్వం వల్ల పదవులు వస్తాయి. కాని ప్రజాస్వామ్యంలో మాత్రం ఓటు ద్వారానే పదవులు వస్తాయి. ప్రజలు మంచి ప్రభుత్వాలను కోరుకుంటారు. మార్పు కాదు. మిగతా విషయాలలో మార్పు కోరుతారు తప్ప ప్రభుత్వాల మార్పు కాదు. గత పార్టీ చేసిన మేలు ఏమిటి? నిర్మించిన భవనాలు ప్రాజెక్టులు వగైరా చూసి మరి ఓట్లు వేస్తారు. ఎన్నికలపై అనవసర చర్చలు చేయడం వల్ల లాభం లేదు. ఓటర్లు ఆచితూచి వ్యవహరిస్తారు.

-వి.కనకమ్మ, దొండపర్తి, విశాఖపట్నం

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

రెండువేల నాలుగు సెప్టెంబర్ తర్వాత నియామకమైన ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకురావడం, ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగించే విషయం. ప్రతిఉద్యోగి పదవి విరమణ తర్వాత పెన్షన్ పొందడం హక్కు. ఉద్యోగుల కుటుంబాలకు భరోసా కలిగించే పాత పెన్షన్ విధానాన్ని అమలుచేయాలి. ఈవిధానంలో ఉద్యోగి అనుమతి లేకుండా షేర్ మార్కెట్లో, మదింపు పెట్టుబడులు పెట్టడం ఆందోళన కలిగించే అంశం. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ హక్కుకాదు. ఉద్యోగి హక్కుగా భావించి సిపిఎస్ విధానం రద్దు చేయాలి. ఉద్యోగులకు భరోసా ఇవ్వాలి. ఈ ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చి అమలుచేస్తేనే ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుంది.

-వై. చంద్రకాంత్, సిద్దిపేట

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

10-11Pg5exHNWMJQE:Layout 1 1/1/02 6:08 AM Page 1





## కాంగ్రెస్ కేరాఫ్ విధ్వంసమే

### ఎంపిలో ప్రధాని మోడీ ధ్వజం

**భోపాల్, నవంబరు 9:** మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన చాలా రోజుల పాటు విధ్వంసకర పాలన సాగిందని ప్రధాని నరేంద్రమోడీ విమర్శించారు. రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు జరగనున్నందున బిజెపి నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని పాల్గొన్నారు. తర్వాత ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. 'మధ్యప్రదేశ్ అభివృద్ధికి కాంగ్రెస్ వద్ద రోడ్‌మ్యాప్ లేదు. మోడీ హామీలపై ప్రజలకు విశ్వాసం ఉంది. రాష్ట్ర యువత కాంగ్రెస్‌ను విశ్వసించడం లేదు. మోడీ ఇచ్చిన హామీలపై వారికి నమ్మకం ఉంది. ఇచ్చిన ప్రతి హామీ నెరవేస్తాం. మీ ఒక్క ఓటు శత్రువులను భయపెట్టేలా చేస్తుంది. ఢిల్లీలో మోడీని బలపరుస్తుంది. అవినీతి చేస్తున్న కాంగ్రెస్‌ను శాశ్వతంగా తరిమికొడుతుంది. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఉచిత రేషన్, ఉచిత వైద్యం ఆగిపోతాయి.

అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్, రాష్ట్రంలోని బిజెపి సర్కార్‌ను పనిచేయడానికి వీలులేకుండా అడ్డంకులు సృష్టించింది. కాంగ్రెస్ రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టేసింది. బిజెపి వచ్చాక చీకట్లో నుంచి రాష్ట్రాన్ని బయటకు తీసుకువచ్చాం. ఇప్పుడు దళితులు, గిరిజనులు, పేదలందరి సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్నాం. 10 యేళ్లలో ప్రజల కోసం 4 కోట్ల ఇళ్లు నిర్మించాం. అదే సంకల్పంతో అయోధ్య రామమందిరాన్ని నిర్మిస్తున్నాం. ఇళ్లు లేని వారందరికీ ఇళ్లు కట్టిస్తాం. కాంగ్రెస్ హయాంలో దోచుకున్న డబ్బంతా ఎటు పోయింది? బిజెపి అధికారంలోకి వచ్చాక స్కాంలన్నీ ఆపాను. 10 యేళ్లలో 10 లక్షల పేదల ఖాతాలకు డబ్బులు పంపాం. ఉచిత రేషన్ పథకాన్ని మరో ఐదేళ్లు పొడగించనున్నాం. సాత్నా జిల్లాలో 4 లక్షల మంది ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారు.' అని ప్రధాని అన్నారు. మధ్యప్రదేశ్‌లో ఈ నెల 17న ఒకే దశలో ఎన్నికలు జరుగుతాయి. డిసెంబరు 3న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# 65% రిజర్వేషన్లకు బీహార్ అసెంబ్లీ ఆమోదం



**పాట్నా,నవంబరు 9 :** బీహార్ ప్రస్తుతమున్న 50% రిజర్వేషన్లు ఇకపై 65శాతానికి పెరగను న్నాయి. ఈ పెంపు కోసం తీసుకొచ్చిన బిల్లును రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించింది. ఇక గవర్నర్ సంత కమే మిగిలింది.విద్య, ఉద్యోగ రంగాల్లో కల్పిస్తున్న రిజర్వేషన్లను ప్రస్తుతమున్న 50శాతం నుంచి 65శాతానికి పెంచుతూ బీహార్ ప్రభుత్వం తీసు కొచ్చిన బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోద ముద్ర వేసింది. ఈ రిజిస్టేషన్ సవరణ బిల్లును గురువారం శాసనసభలో ప్రవేశపెట్టగా ..సభ్యులు దీనికి ఆమోదం తెలిపారు.జనాభా నియంత్రణపై రాష్ట్ర ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో శాసనసభ ప్రతిపక్షాలు ఆందోళన చేపట్టాయి.వారి నిరసనలమధ్య ఈ బిల్లును ప్రవేశ పెట్టిన మూజువాణి ఓటింగ్ చేపట్టారు. రిజర్వేషన్ల పెంపునకు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదిం చారు. గవర్నర్ సంతకంతర్వాత ఈ బిల్లు చట్టంగా మారనుంది. ఇటీవల రాష్ట్రంలో నిర్వహించిన కుల గణనకు సంబంధించిన నివేదికను నీతీశ్ సర్కారు గత మంగళవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా సిఎం నీతీశ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

తాజా బిల్లుతో ఎస్సీలు, ఎస్టీలు, ఇతర వెనుక బడిన వర్గాలు, అణగారిన వర్గాల రిజ ర్వేషన్లు 50% నుంచి 65 శాతానికి పెరిగాయి. ఇక ఆర్థికంగా వెనుకబడిన వారిని ఉద్దేశించి 10శాతం రిజర్వేషన్లు కలిపితే మొత్తం రిజర్వేషన్లు 75శాతానికి పెరగనున్నాయి.

కొత్త బిల్లు ప్రకారం ఎస్సీలకు రిజర్వేషన్ 16 శాతం నుంచి 20శాతానికి పెరగనుంది. ప్రస్తుతం ఓబీసీ,ఈబీసీలు కలిపి 30% ఉండగా.. తాజా పెంపుతో అవి 43శాతం నుంచి 20 శాతానికి పెరగనుంది. ప్రస్తుతం ఒబిసి, ఇబిసిలు కలిపి 30% ఉండగా.. తాజా పెంపుతో 43% కానున్నాయి. మరోవైపు ఎస్టీలకు 2శాతాన్ని ప్రతిపాదించారు.



## 130 హమాస్ సొరంగాలను పేల్చేశాం: ఐడిఎఫ్

**జెరూసలెం,నవంబరు 9 :** హమాస్‌ను అంతం చేసే లక్ష్యంతో ఇజ్రాల్ దాడులను తీవ్రం చేస్తోంది. ఈ దాడులు కీలక దశకు చేరుకున్నట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ వెల్లడించింది. భారీ సంఖ్యలో సొరంగాలను ధ్వంసం చేసినట్లు పేర్కొంది. మిలిటెంట్లను ఏరివేసే లక్ష్యంతో ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. ఇప్పటికే యుద్ధం విమానాలతో విరుచుపడుతోన్నఇజ్రాయెల్ భూతలదాడుల్ని కూడా తీవ్రతరంచేసింది. గత నెల భూతలదాడుల్ని ప్రారంభించిన నాటి నుంచి హమాస్‌కు చెందిన టన్నెళ్లు, రాకెట్ లాంఛర్లు, ఇతర ఆస్తుల్ని గుర్తించి ధ్వంసం చేసేందుకు కంబాట్ ఇంజనీరింగ్ విభాగం మార్గం సుగమం చేస్తోందని పేర్కొంది. ఇదిలా ఉంటే. హమాస్ అగ్రనేత యాహ్యా సిన్వర్‌ను చుట్టు ముట్టామని, అతడు ఉన్న బంకర్‌ను నియంత్రణలోకి తీసుకున్నామని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. యుద్ధం తుది దశకు చేరుకుందని తెలిపింది. సిన్వర్‌ను గాజా బిన్ లాడెన్‌గా ఇజ్రాయెల్ భావిస్తుంటుంది. అతడే లక్ష్యంగా గాజాలో భూతల దాడులకు ఇజ్రాయెల్ దిగింది.

ఇదిలా ఉంటే ఇజ్రాయెల్, పాలస్తీనాకు కొత్త నాయకత్వం అవసరమని అమెరికా మాజా విదేశాంగ మంత్రి హిల్లరీ క్లింటన్ కీలక వ్యాఖ్యలు చేశారు. యుద్ధం ముగిసిన తర్వాత శాంతి ఒప్పందం సాధన కోసం ఈ నాయకత్వ మార్పు అవసరమన్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రదాడికి పాల్పడింది.

ఈదాడిలో ఇజ్రాయెల్ వైపు 1400 మంది మృతి చెందారు. నిఘా వైఫల్యంతో జరిగిన ఈ అనుహ్యా దాడిపై విచారణ జరిగితే ప్రధాని బెంజమిన్ నేతన్యాహు తీవ్ర ఒత్తిడి ఎదు ర్కొనే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే తమ నాయకుడిగా ఎవరిని ఎంచుకోవాలనేది ప్రజలే నిర్ణయించుకోవాల్సి ఉంటుంది హిల్లరీ అభిప్రాయపడ్డారు.

# సుప్రీంకోర్టుకు ముగ్గురు కొత్త జడ్జిలు

## కేంద్రం ఆమోదం



జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్ జస్టిస్ సందీప్ మెహతా

సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. దీంతో ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఉన్న సతీష్‌చంద్ర శర్మ, రాజస్థాన్ హైకోర్టు సిజెగా ఉన్న జస్టిస్ ఆగస్టీన్ జార్జ్ మసీహ్, గువాహటి హైకోర్టు సిజెగా ఉన్న జస్టిస్ సందీప్ మెహతా సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా గురువారం ప్రమాణస్వీకారం చేశారు. సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ సంజయ్‌కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్‌కన్నా, జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లతో కూడిన కొలీజియం ఈ నెల 6న సమావేశమై వీరి పేర్లను కేంద్రానికి సిఫార్సు చేసిన విషయం విదితమే. రెండు రోజుల్లోనే వీరి నియామకాన్ని కేంద్రం ఆమోదించింది. ఈ ముగ్గురు కొత్త న్యాయమూర్తుల రాకతో సుప్రీంకోర్టు (34 మంది న్యాయ మూర్తులు) పూర్తి సామర్థ్యంతో పనిచేయనున్నది. ప్రస్తుతం సుప్రీంకోర్టులో 31 మంది న్యాయమూర్తులు ఉన్నారు.

ప్రస్తుతం ఢిల్లీ హైకోర్టు సిజెగా ఉన్న జస్టిస్ సతీష్ చంద్రశర్మ గతంలో తెలంగాణ హైకోర్టుకు సిజెగా పనిచేశారు. ఆయన 2008 జనవరి 18న మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 అక్టోబరు 11న తెలంగాణ హైకోర్టు సిజెగా పదోన్నతి పొందారు. 2022 జూన్ 28న ఢిల్లీ హైకోర్టుకు బదలీ అయ్యారు. జస్టిస్ సతీష్‌చంద్రశర్మకు న్యాయమూర్తిగా 13 యేళ్లు, ప్రధాన న్యాయమూర్తిగా రెండేళ్లకుపైగా అనుభవం ఉంది. ప్రస్తుతం అఖిల భారత స్థాయిలో హైకోర్టు న్యాయమూర్తుల సీనియారిటీలో రెండో స్థానంలో ఉన్నారు. జస్టిస్ ఎ.జి.మసీహ్ 2008 జులై 10న పంజాబ్, హరియాణా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 మే 30న రాజస్థాన్ హైకోర్టు సిజెగా పదోన్నతి పొందారు. జస్టిస్ సందీప్ మెహతా 2011 మే 30న రాజస్థాన్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2023 ఫిబ్రవరి 15న సిజెగా పదోన్నతిపై గువాహతి హైకోర్టుకు వెళ్లారు.

## అయోధ్యలో తొలిసారి కేబినెట్ సమావేశం

**లక్నో,నవంబరు 9 :** రామమందిర నిర్మాణ పనసులు శరవేగంగా జరుగుతున్న అయోధ్యలో యూపీ కేబినెట్ సమావేశమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఉత్తరప్రదేశ్‌లో అరుదైన సంఘటన చోటు చేసుకుంది.రామమందిర నిర్మాణం జరుగుతున్న అయోధ్యలో రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని మంత్రి వర్గం గురువారం సమావేశమైంది.సాధారణంగా రాజధాని లఖ్‌నపూర్‌లో జరిగే ఈ కేబినెట్ భేటీ ఇలా అయోధ్యలో జరగడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలి సారి. నేటి ఉదయం అయోధ్యకు చేరుకున్న సిఎం, మంత్రులు తొలుత హనుమాన్ గర్హి ఆలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి రామ్‌లల్లా ఆలయాన్ని దర్శించుకొన్నారు. అనంతరం శ్రీరామ జన్మభూమి మందిర్ నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడి నుంచి రామకథ మ్యూజియంకు చేరుకున్నారు. ఇక్కడ యోగి నేతృత్వంలో రాష్ట్ర కేబినెట్ సమావేశమైంది. ఈ భేటీలో కీలక ప్రకటనలు చేసే అవకాశమునన నట్లు తెలుస్తోంది. కాగా..నవంబర్ 9న అయోధ్య కేబినెట్ సమావేశం నిర్వహించడానికి మరో ప్రత్యేకత ఉందని యూపీ బిజెపి వర్గాలు చెబుతున్నాయి. 1989లో ఇదేరోజున అయోధ్యలో రామమందిర నిర్మాణానికి విశ్వ హిందూ పరిషత్ శంకుస్థాపన చేసినట్లు తెలిపాయి. ఇక 2019 నవంబు 9న బాబ్రీ మసుదు-రామజన్మభూమి కేసులో సుప్రీం కోర్టు చారిత్రక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ తీర్పుతో అయోధ్యలో రామమందిర నిర్మాణానికి మార్గం సుగమమైంది. మంత్రి వర్గ సమావేశం నేపద్యంలో అయోధ్యలో భద్రతను కట్టుదిట్టంచేశారు. నగరమంతటా ఎటిఎస్ బృందాలను మోహరించారు.

## ఐపిఒకు టిబిఒ టెక్ దరఖాస్తు

**న్యూఢిల్లీ, నవంబరు 9:** ప్రయణ సేవల సంస్థ టిబిఒ లిమిటెడ్ మరో సారి ఐపిఒకి దరఖాస్తు చేసుకుంది. ఈ మేరకు మార్కెట్ నియంత్రణా సంస్థ సెబీకి గురువారం ప్రాథమిక పత్రాలు సమర్పించింది. రూ.400 కోట్లు విలువ చేసే కొత్త షేర్లతో పాటు 15,635,996 వాటాలను 'ఆఫర్ ఫర్ సేల్' కింద అందుబాటులో ఉంచనున్నారు. ఈ ఐపిఒ ద్వారా సమకూరిన నిధులను వ్యాపార విస్తరణ, సంస్థ బలోపేతానికి వినియోగించనున్నారు. కొత్త విక్రేతలు, సరఫరాదారులను చేర్చుకోవడంతో పాటు ఇతర కంపెనీల కొనుగళ్లకు కూడా కొన్ని నిధులను వెచ్చింనున్నారు. మరికొన్ని నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలను వాడుకోనున్నట్లు కంపెనీ తెలిపింది. 2021లో టిబిఒ టెక్ రూ.2,100 కోట్ల సమీకరణ లక్ష్యంతో ఐపిఒకి దరఖాస్తు చేసుకుంది. కానీ అప్పుడు పబ్లిక్ ఇష్యూను మాత్రం ప్రారంభించలేదు. ఈ కంపెనీ ప్రయాణ, పర్యాటక రంగంలో ఉన్న విక్రేతలు, సరఫరాదారులకు కావాల్సి న సేవలను అందిస్తుంటుంది. 2023 జూన్ 30 నాటికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 100 దేశాలకు ఈ కంపెనీ కార్యకలాపాలు విస్తరించాయి. దాదాపు 7,500 గమ్యస్థానాలకు ఇది సేవలు అందిస్తోంది. రోజుకి కనీసం 33వేల బుకింగ్‌లను ప్రాసెస్ చేస్తుంటుంది. ఈ కంపెనీఓల మైనారిటీ వాటాలను కొనుగోలు చేయనున్నట్లు ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ జనరల్ అట్లాంటిక్ ఆగస్టులో ప్రకటించింది. యాక్సిస్ కేపిటల్, గోల్డ్‌మన్ శాక్స్ సెక్యూరిటీస్ ప్రైవేట్ లిమిటెడ్, జఫరీస్ ఇండియా లిమిటెడ్, జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్ ఈ ఐపిఒకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరి స్తున్నాయి. బిఎస్ఇ, ఎన్ఎస్ఇల్లో ఈ షేర్లను లిస్ట్ చేయనున్నారు.





# పీయూష్ గోయల్‌తో మస్క్ భేటీ!

**వాషింగ్టన్, నవంబరు 9:** ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందిన విద్యుత్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత ప్రవేశంపై ప్రచారం జోరందుకొంది. త్వరలోనే దేశీయ రోడ్లపై ఈ కార్లు చక్కర్లు కొట్టే అవకాశాలు ఉన్నాయంటూ వార్తలు వస్తున్నాయి. ఈ తరుణంలో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో అమెరికాలో వచ్చేవారం టెస్లా అధినేత ఎలాన్ మస్క్ భేటీ కానున్నట్లు సమాచారం. ఇప్పటికే జర్మనీలోని గిగాఫ్యాక్టరీ నుంచి భారత్‌కు కార్లను సరఫరా చేసేందుకు టెస్లా ప్రణాళికలు రచిస్తున్నట్లు వార్తలు వచ్చిన విషయం విదితమే. జూన్‌లో అమెరికా పర్యటన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ఎలాన్ మస్క్ సమావేశమయ్యారు. భారత్‌లో గణనీయ స్థాయిలో పెట్టుబడులుపెట్టేందుకు తాము ఆసక్తిగా ఉన్నామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో మస్క్ తాజాగా గోయల్‌తో భేటీ కానుండడం ప్రాధాన్యం ఏర్పడింది. భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు, దేశీయంగా పరికరాల కొనుగోలు, ఛార్జింగ్ మౌలిక వసతుల ఏర్పాటుపైనే ప్రధానంగా వీరు చర్చించనున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు తెలిపారు. దేశీయంగా కొంత వరకైనా తయారీ చేపట్టే కంపెనీలకు, అవి దిగుమతి చేసుకొనే ఇతర మోడళ్లపై సుంకాన్ని 5శాతానికి తగ్గించడంపై కూడా మస్క్‌తో గోయల్ చర్చించనున్నట్లుతెలుస్తోంది. పూర్తిగావిదేశాల్లో తయారై భారత్‌కువచ్చే వాహనాలపై ప్రస్తుతం 100శాతం వరకు సుంకం వర్తిస్తోంది. ఒకవేళ దేశీయంగా కొన్నిమోడళ్లనైనా తయారు చేసే కంపెనీలకు దిగుమతి సుంకంలో రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు సరికొత్త ఎలక్ట్రిక్ వాహనాల విధానాన్ని కూడా రూపొందిస్తున్నట్లు సమాచారం. ఈ కొత్త ఎలక్ట్రిక్ వాహనాల విధానంపైనే ప్రధాన మంత్రి కార్యాలయం సోమవారం వివిధ మంత్రిత్వశాఖలతో చర్చలు జరిపినట్లు ఓ ఉన్నతాధికారి తెలిపారు. అయితే దిగుమతి సుంకం తగ్గింపు వల్ల ఆ ప్రభావం దేశీయ ఎలక్ట్రిక్ వాహనాల కంపెనీలపై ఎలా ఉంటుందనే అంశాన్ని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. టెస్లా 2021 నుంచి భారత్‌లోకి ప్రవేశించేందుకు యత్నాలుచేస్తోంది. అయితే ఎలక్ట్రిక్ వాహనాలపై దిగుమతి సుంకాలను గణనీయంగా తగ్గించాలని కోరుతోంది. దీనికి ప్రభుత్వం కొన్ని షరతులను విధించింది. దేశీయంగా తయారీ ప్రారంభించడంతో పాటు ప్రాంతీయంగానే విడిభాగాలను కొనుగోలు చేయాలని కోరింది.



## క్షీణించిన హోనాస కన్స్యూమర్

**ముంబై, నవంబరు 9:** మామ ఎర్త్ మాతృ సంస్థ అయిన హోనాస కన్స్యూమర్ ప్రైవేట్ లిమిటెడ్ గురువారం ట్రేడింగ్ సెషన్‌లో భారీగా పడి పోయింది. రెండు రోజుల లిస్టింగ్ తర్వాత, హోనాస కన్స్యూమర్ యొక్క స్టాక్ దాని ఐపిఒ ధర నుంచి దాదాపు 6.99 శాతం తగ్గి రూ.299.95 వద్ద ముగిసింది. అంటే ఐపిఒలో షేర్లు కేటాయించిన ఇన్వెస్టర్లు ఒక్కో షేరుకు రూ.16 చొప్పున నష్టపోతున్నారు. హోనాస కన్స్యూమర్ ఐపిఒ 7 నవంబరు 2023న స్టాక్ ఎక్చేంజీలో లిస్ట్ అయింది. ఈ స్టాక్ నేషనల్ స్టాక్ ఎక్చేంజీలో ఇష్యూ ధర కంటే కేవలం రూ.6 తక్కువ ధరతో లిస్ట్ కాగా, మార్కెట్ ముగిసే సమయానికి తొలిరోజున ఈ షేరు రూ.337 వద్ద ముగిసింది. లిస్టింగ్ మరుసటి రోజు స్టాక్ దాని ఇష్యూ ధర చుట్టూ రూ.322.50 వద్ద ముగిసింది. కానీ లిస్టింగ్ అయిన రెండు రోజుల తర్వాత స్టాక్ ఇష్యూ ధర కంటే 5 శాతానికిపైగా పడిపోయింది. ఐపిఒ ద్వారా కంపెనీ మార్కెట్ నుంచి రూ.1700 కోట్లు సమీకరించింది.

# వాణిజ్యం

## డిస్నీ ఇండియా కొనసాగుతుంది: సిఇఒ క్లారిటీ

**వాషింగ్టన్, నవంబరు 9:** అమెరికాకు చెందిన ప్రముఖ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ డిస్నీ భారత్‌లోని తన విభాగమైన డిస్నీ ఇండియాను విక్రయించాలని చేస్తోందని గత కొంత కాలంగా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సంస్థ సిఇఒ ఆఫీసర్ బాబ్ ఐగర్ స్పందించారు. భారత మార్కెట్‌లో తమ వ్యాపారాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వ్యాపారాన్ని విస్తృతం చేయడం కోసం అనేక మార్గాలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. 'భారత్‌లో మా వ్యాపారం సజావుగా సాగుతోంది. లాభాల్ని ఆర్జిస్తున్నాం. అయితే కొన్ని విభాగాల్లో సవాళ్ల ఎదుర్కొంటున్న మాట వాస్తవం. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాల జాబితాలో భారత్ రెండు స్థానంలో ఉంది. అందుకని ఈ మార్కెట్‌లో పట్టు కోసం యత్నిస్తున్నాం. ఇక్కడ వ్యాపారాన్ని కొనసాగిస్తాం. అయితే వ్యాపారాన్ని ఏ విధంగా బలోపేతం చేయగలమనే అంశాన్ని పరిశీలిస్తున్నాం' అని డిస్నీ సిఇఒ ఐగర్ తెలిపారు. ఖర్చులు కూడా గణనీయంగా తగ్గించుకున్నట్లు వెల్లడించారు. ఐపిఎల్‌కు సంబంధించిన స్ట్రీమింగ్ రైట్స్ డిస్నీప్లస్ హాట్‌స్టార్ కోల్పోయిన విషయం విదితమే. రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18 ఈ హక్కులను దక్కించుకుంది. అప్పటి నుంచి డిస్నీ హాట్‌స్టార్‌కు సబ్‌స్క్రైబర్లు తగ్గుతున్నారు. గతేడాది సెప్టెంబరు ముగిసే సమయానికి డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌కు 61.3మిలియన్ల చందాదారులు ఉన్నారు. ఈ యేడాది అదే సమయానికి వారి సంఖ్య 37.6మిలియన్లకు పరిమితమైంది. దీంతో డిస్నీ తన భారత్ వ్యాపారాన్ని పూర్తిగా విక్రయించడం లేదా జాయింట్ వెంచర్ ఏర్పాటు వంటి ఆప్షన్లు పరిశీలిస్తున్నట్లు కూడా తెలిసింది. రిలయన్స్, సన్‌టివి, అదానీ వంటి వారు కొనుగోలు రేసులో ఉన్నారనీ కథనాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో సిఇఒ స్పష్టతనిచ్చారు.


## కళ తప్పిన బులియన్ మార్కెట్

**ముంబై, నవంబరు 9:** భారతీయ మార్కెట్లో విజయదశమి తర్వాత భారీగా పెరిగిన బంగారం ధరలు గత కొన్ని రోజుల నుంచి తగ్గుముఖం పడుతున్నాయి. గురువారం 10 గ్రాముల బంగారంపై రూ.440 వరకు తగ్గింది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,700లుగా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.60,760గా ఉంది. ఈ లెక్కన 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.55,700, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.60,760గా ఉంది. చెన్నైలో 22క్యారెట్లు 10 గ్రాములకు బంగారం ధర రూ.56,150, 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధరకు రూ.61,250గా ఉన్నాయి. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.55,700లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.60,760గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో గురువారం 22 క్యారెట్ల పసిడి ధర రూ.55,850గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.60,910గా ఉంది. వెండి ధర కూడా రూ.300 తగ్గింది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు మధ్యాహ్నం వరకు ఒడుదుడుకుల మధ్య చలించాయి. అమ్మకాల సెగతో చివరకు పూర్తి నష్టాల్లోకి జారుకున్నాయి. ఎఫ్ఐఐల అమ్మకాలు, అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల నేపథ్యంలో సూచీలు అప్రమత్తంగా చలించాయి. చివరికి సెన్సెక్స్ 142.41 పాయింట్లు క్షీణించి 64,832.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 48.20 పాయింట్లు క్షీణించి 19,395.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.29 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, ఎల్అండ్‌టి, మారుతి సుజుకి, టాటా స్టీల్, బజాజ్ ఫిన్ సర్వ్, ఎన్‌టిపిసి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, బజాజ్ ఫైనాన్స్, టిసిఎస్, అల్ట్రాటెక్ సిమెంట్స్, టైటాన్ కంపెనీ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐటిసి వంటి షేర్లు క్షీణించాయి.



## ప్రమోషనల్ ఎస్సెమ్మెస్‌లు, కాల్స్‌కు చెక్..

**న్యూఢిల్లీ, నవంబరు 9:** ఒక్కోసారి మనకొచ్చే రెగ్యులర్ కాల్స్, మెసేజులు కంటే ప్రమోషనల్ కాల్స్, మెసేజులే ఎక్కువగా ఉంటాయి. ఓ యూజర్ రోజుకు సగటున 12 మెసేజులను స్పామ్ సందేశాలు అందుకుంటున్నారని ఓ నివేదిక వెల్లడించింది. ఇలాంటి పరిస్థితుల్లో టెలికం కంపెనీలకు ట్రాయ్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రమోషనల్, స్పామ్ ఎస్సెమ్మెస్‌లకు సంబంధించి కొత్త మార్గదర్శకాలు ఇచ్చింది. ఈ తరహా సందేశాలు పంపే ముందు యూజర్ల నుంచి అనుమతి తీసుకోవాలని సూచించింది. ప్రమోషనల్ సందేశాలను అరికట్టడానికి డిజిటల్‌గా అనుమతి పొందేందుకు డిసిఎ పేరిట ఓ ప్రోగ్రామ్‌ను ఇటీవల ట్రాయ్ తీసుకొచ్చింది. దీని ప్రకారం లోన్లు, స్కీములు అంటూ బ్యాంకులు, రియల్ ఎస్టేట్ సంస్థలు ప్రమోషనల్ సందేశాలు పంపించాలంటే ముందుగా యూజర్ అనుమతి తీసుకోవాలి. ఒకవేళ ఏదైనా ఏజెన్సీ యూజర్‌కు కంటెంట్ పంపించాలంటే, ముందుగా టెలికం ఆపరేటర్ నుంచి అనుమతి పొందాలి. అనంతరం సదరు టెలికం ఆపరేటర్ 127స్టార్‌స్టార్ షార్ట్ కోడ్‌తో కూడిన ఓ ఎస్సెమ్మెస్ పంపుతుంది. ఆ సందేశంలో దేనికోసం అనుమతి కోరుతున్నదీ అందులో ఉంటుంది.



10-11Pg6exHMNWJQE:Layout 1 1/1/02 6:37 AM Page 1



# ఇంద్రకీలాద్రిలో 14 నుండి కార్తీకమాస ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 9, ప్రభాతవార్త' :** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో ఈనెల 14 నుండి డిసెంబర్ 12 వరకు కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నామని ఆలయ ఇఒ కెఎస్ రామారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ వైదిక కమిటీ సూచనల మేరకు ఈనెల 14నుండి సాయం సంధ్యా కాలంలో ఆకాశదీపం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు సహస్ర లింగార్చనలు, ఉదయం 8 నుండి 11 వరకు చతుర్వేద పారాయణలు నిర్వహిస్తామన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదనలు సమర్పిస్తామన్నారు. అలాగే నవంబర్ 15న విదియ తిధినాడు శ్రీ దుర్గమ్మకు గాజుల అలంకారం చేయనున్నామని వెల్లడించారు. ఈ ప్రత్యేక పూజలు డిసెంబర్ 12వ తేదీవరకు నిర్వహిస్తామన్నారు.



దాతలకు శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న చైర్మన్

దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన బి బాలిరెడ్డి, కొండా కృష్ణకుమారి లతోపాటు వారి కుటుంబ సభ్యులు రు.1,00చ116ల విరాళాన్ని గురువారం ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందజేశారు. వారికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో లు అందించగా వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. చక్కని తల్లికి చాంగుభళా అంటూ దుర్గమ్మ ఆలయంలో కళాకారులు నృత్య నివేదనలనర్పించారు. గురువారం ధర్మపథంలో భాగంగా మల్లిశెట్టి తనూషనాయుడు శిష్యబృందమైన వై కావ్య, పి వాత్సల్య, యం యజు, వి శ్రీప్రియ, వి దుర్గామల్లేశ్వరి, సిహెచ్ పూజిత, యం చైత్ర, పి యోషిత, ఎస్ కార్తిక, వేదశ్రీ, డి ప్రణీత, వి కుసుమాంజలి, పి అభిత,

యం బాల, పి నీలిమ లు కొండలలో నెలకొన్న కోనేటి రాయుడు వాడు, బావములోన, ముద్దుగారె యశోద అంటూ సాగిన కీర్తనలకు సమ్మోహనంగా కూచిపూడి నృత్యశైలిలో నీరాజనాలను అందించారు.

# 12న విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు

## - రేపు సిఫార్సులేఖలు తేవద్దు

**తిరుమల,నవంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** దీపావళి పర్వదినం సందర్భంగా ఆదివారం ఆలయంలో దీపావళి ఆస్థానం నిర్వహిస్తుండటంతో విఐపి బ్రేక్ దర్శనాలు, ఆర్జిత సేవలు టిటిడి రద్దుచేసింది. ఈ కారణంగా 12వతేదీ విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుతో 11వతేదీ సిఫార్సు లేఖలు కూడా తీసుకురావద్దని టిటిడి భక్తులకు సూచించింది. ముందుగానే భక్తులు ఈ విషయం తెలుసుకుని సహకరించాలని కోరారు.

# స్కూల్ బస్సు ఢీకొని 6వ తరగతి విద్యార్థి దుర్మరణం

**తాడేపల్లిగూడెం,నవంబర్09,ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో గురువారం ఒక స్కూలు బస్సు ఢీకొని 6వ తరగతి చదువుతున్న విద్యార్థి మృతి చెందడం అందరినీ తీవ్రంగా కలిచివేసింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తాడేపల్లిగూడెం రూరల్ మండలం కుంచనపల్లి గ్రామానికి చెందిన తూముల దేవాదత్తు అనే బాలుడు తాడేపల్లిగూడెంలోని శశి స్కూల్లో 6వ తరగతి చదువుతున్నాడు. ఈ బాలుడు సుమారు 6.30 గంటల సమయంలో సైకిల్ పై ఇంటికి వెళుతుండగా అదే రూట్లో శశి స్కూల్ బస్సులో విద్యార్థులను ఎక్కించుకుని వస్తోంది. ఈ క్రమంలో ఏపీ ఎన్.ఐ.టి. పడమర వైపు గేటుకు సమీపంలో సైకిల్పై వెళుతున్న బాలుడిని బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆ బాలుడి తలకు బలమైన గాయం కావడంతో స్పందించిన స్థానికులు హుటాహుటిన స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో వైద్యానికి స్పందించలేదని వైద్యులు తెలిపారు. దీంతో కొన ఊపిరితో చావుబ్రతుకులు మధ్య కొట్టుమిట్టాడుతున్న ఆ విద్యార్థిని తాడేపల్లిగూడెం ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా మృతి చెందాడు. సమాచారం అందుకున్న పట్టణ పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని విద్యార్థి మృతి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తాడేపల్లిగూడెం డి.ఎస్.పి. శరత్ రాజ్‌కుమార్ ఏరియా ఆసుపత్రికి చేరుకుని మృతికి గల కారణాలను తెలుసుకున్నారు.

# సమనస లాకుల వద్ద వలలకు చిక్కిన మొసలి

## - పేరుకే రెస్క్యూ టీం.. పట్టుకున్నది స్థానికులే

## - ఊపిరి పీల్చుకున్న జనం - ఊరేగింపుగా మొసలి తరలింపు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అమలాపురం రూరల్, నవంబర్ 9, ప్రభాతవార్త :** అమలాపురం రూరల్ మండలం చల్లపల్లి ప్రధాన పంట కాలువలో గత నెల రోజులుగా సంచరిస్తూ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న మొసలి ఎట్టకేలకు దొరికేసింది. సమనస లాకుల వద్ద వలలకు చిక్కింది. ఆ మొసలిని బంధించేందుకు రెస్క్యూ టీం రంగంలోకి దిగినప్పటికీ స్థానికులే వలలతో గురువారం రాత్రి ఆ మొసలిని బంధించారు. వలల్లో చిక్కిన మొసలిని గట్టుపైకి తీసుకువచ్చారు. దాంతో ప్రజలు భయాన్ని వీడి ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. పట్టుకున్న మొసలిని వ్యాన్లో ఎక్కించి ఊరేగింపు నడుమ ఏజన్సీకి తరలించారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మొసలిని పట్టుకున్న విషయాన్ని చెప్పారు. నడిపూడి లాకుల వద్ద అక్టోబర్ 7వ తేదీన కాలువలో మొసలి తిరుగుతున్నట్లు స్థానికులు గుర్తించారు. నడిపూడి లాకుల నుండి నల్లవంతెన ప్రధాన పంట కాలువలో మొసలి సంచరిస్తుందంటూ అక్టోబర్ 8వ తేదీన మున్సిపల్ కమీషనర్ నాయుడు ప్రకటన జారీ చేశారు. ప్రజలు ఎవ్వరు కాలువలోకి దిగకుండా అప్రమత్తంగా ఉండాలంటూ సూచించారు. అయితే మరల కొద్ది రోజులకు ఆ మొసలి ఎర్ర వంతెన సమీపంలో సంచరిస్తున్నట్లు పసిగట్టారు. దాంతో ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు కాలువకు అడ్డంగా వలను కట్టి మొసలికి ఆహారంగా కుక్కను కట్టారు. అయినా సరే మొసలి చిక్కలేదు. రాత్రి సమయంలో అది గట్టు మీదకు రావడంతో పలువురు గుర్తించి ఫోటోలు తీశారు. ఇంతలో సమనస లాకుల వద్ద ఆ మొసలి ప్రత్యక్షమైంది. రాత్రి సమయంలో రోడ్డెక్కి మరీ నేనున్నానంటూ నిరూపించింది. దాంతో ఇరిగేషన్, అటవీశాఖ అధికారులు మేల్కొన్నారు. ఆ మొసలిని బంధించేందుకు బోన్ తెచ్చారు. అయినప్పటికీ మొసలిని పట్టుకోలేక పోయారు. దాంతో ఒకవైపు ప్రజాగ్రహం-మరోవైపు పత్రికల్లో సీరియస్‌గా కథనాలు రావడంతో ఉన్నతాధికారులు స్పందించారు. మొసలిని పట్టుకునేందుకు విశాఖపట్నం నుండి ముగ్గురు సభ్యుల రెస్క్యూ టీం బృందం గురువారం ఉదయం సమనస చేరుకుంది. లాకుల వద్ద మొసలి టచ్చాడుతున్నట్లు గుర్తించారు. దాంతో కాలువకు ఇటువైపు అటువైపు వలలను కట్టారు. వచ్చిన రిస్క్యూ టీం సభ్యుల బృందం గట్టుమీద ఉంటే స్థానికులు, మత్స్యకారులు ప్రాణాలు తెగించి మరీ వలలతో మొసలిని వేటాడేందుకు దిగారు. ఆ మొసలిని పట్టుకునేందుకు రకరకాల ప్రయత్నాలు చేశారు. అది వలలకు చిక్కినట్లే చిక్క మరల జారుకునేది. దాంతో వేటాడే వారికి కత్తిమీద సాముల మారింది. సాయంత్రం వరకు మొసలిని బంధించేందుకు కుస్తీపట్లు పట్టిన ప్రయోజనం లేకపోయంది. దానిని పట్టుకునేందుకు కోళ్లను కూడా ఆహారంగా వేశారు. అయినా మొసలి చిక్కలేదు. రాత్రైనా సరే మొసలిని పట్టుకుని తీరాలని అధికారులు కంకణం కట్టుకున్నారు. వారికి స్థానికులు, మత్స్యకారులు పూర్తిగా సహకరించారు. మొసలి ఉన్న ప్రదేశంలో నీటిని కట్టడి చేసేందుకు కాలువకు అడ్డంగా కర్రలతో కట్టి ఇసుక బస్తాలతో నీటికి అడ్డుకట్ట వేశారు. వేటాడే వారికి ఇబ్బందులు కలగకుండా స్థానిక గ్రామ సర్పచర్ పరమట శ్యామ్ కుమార్ సహకరించారు. అక్కడ లైటింగ్ ఏర్పాటు చేయడంతో మొసలిని బంధించేందుకు వీలయ్యింది. ఎట్టకేలకు మొసలి జాడ దొరికింది.

# అడవిలోకివెళ్లి ఆదివాసీల కష్టాలు తెలుసుకున్న ఎఎస్పీ

**రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఎఎస్పీ జగదీష్ అడహాళ్ళి గురువారం రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీకి ఐదు కిలోమీటర్లు దూరంలో నాగులకొండ పర్వతప్రాంతంలో ఉన్న కిండంగి గ్రామానికి కాలిబాటలో మోటార్‌బైక్‌పై వెళ్ళి అక్కడ నివశిస్తున్న 35 ఆదివాసీ కోందు కుటుంబాల సమస్యలను తెలుసుకున్నారు. రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 35 కుటుంబాలకు రగ్గులు, కూరగాయలు, చెప్పులు, బియ్యంను సర్పంచ్ లోతా రామారావు, ఎఎస్పీ జగదీఫ్ అడహాళ్ళి పంపిణీ చేసారు ఈసందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ పోలీసులు ప్రజల్లో ఒక భాగమని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. మీసమస్యలను చెబితే ఉన్నతస్థాయి అధికారులు దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. లోదొడ్డి పంచాయితీకి 5కి.మీ.దూరంగా ఉండి అడవినే నమ్ముకుని జీవిస్తున్న మాకు రహదారి, విద్యుత్, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల వంటి కనీస




కిండంగిలో ఆదివాసీయులకు దుస్తులు అందిస్తున్న దృశ్యం

సౌకర్యాలు లేవని ఎఎస్పీకి మొరపెట్టుకున్నారు. సమస్యలను ఉన్నతస్థాయి అధికారులకు తెలియజేసి పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎల్లవేళలా మీకు పోలీసులు సహకారం ఉంటుందని బరోసాని ఇచ్చారు. 35 కుటుంబాలకు బోజనాలను ఎఎస్పీ పంపిణీ చేసారు. యువకులకు వాలీబాల్ కిట్లును పంపిణీ చేసారు. తిరుగు ప్రయాణంలో కిండంగి నుండి కాలినడకన ఎఎస్పీ లోదొడ్డి గ్రామానికి చేరుకోవడం జరిగింది. అనంతరం లోదొడ్డి, వాతంగి, అమీనాబాద్ ఆశ్రమపాఠశాలల్లో పోలింగ్‌కేంద్రాలను ఎఎస్పీ పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎఎస్పీ జగదీష్ అడహాళ్ళి, సర్పంచ్ లోతా రామారావు. సిఐ షేక్ బాజీలాల్, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావు, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, కానిస్టేబుల్‌లు ప్రసాద్‌రెడ్డి, కరుణకుమార్, శివరామకృష్ణ, దుర్గారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# అఖండ శివనామస్మరణకు అవకాశం కల్పించండి: విజయశంకర్ స్వామి

**శ్రీకాళహస్తి,నవంబర్ 9 ప్రభాతవార** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అఖండ శివనామస్మరణకు అవకాశం కల్పించాలని శుక్రవారం విజయశంకర స్వామి శుక్రవారం విలేకరుల సమావేశంలో కోరారు.టిటిడి తరహాలో ముక్కంటి చెంత ఆఖండ శివనామస్మరణ పారాయణం చేసేందుకు స్థానికజానపద,భజన బృందాలకు అవకాశం కల్పించాలని అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి విజయశంకరస్వామి డిమాండ్ చేసారు.అన్నమయ్య కళాక్షేత్రం సారథ్యంలో గురువారం లోబావిలోని శివసదన్‌లో జానపద గురువులు, భజన బృందాల కళాకారుల జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విజయశంకరస్వామి మాట్లాడుతూ హిందూధర్మాన్ని, సనాతన సమ



ధర్మాన్ని స్థానికంగా ఉన్న జానపద భజన బృందాల కళాకారుల క్షేత్రస్థాయిలో చాటి చెబుతున్నారన్నారు.శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం పరిసర ప్రాంతాల్లో సుమారు 2వేలకు పైగా జానపద, భజన బృందాలున్నాయని అయితే టిటిడి తరహాలో శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదుకోవాలని పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి చుట్టుపక్కల రెండు వేల బృందాలుంటే శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదుకొనుటకు చేయూత నివ్వటం లేదని తెలిసిందన్నారు. టిటిడి సంప్రదాయ కళాకారులను ఆదుకొనుటకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుంటే శ్రీకాళహస్తీశ్వరాలయం పట్టించుకోవటం లేద న్నారు. మహాశివరాత్రి సమయంలో ఉత్సవాల సమయంలో మొక్కుబడిగా అవకాశం ఇచ్చి చేతులు దులుపుకోవటం లేదన్నారు.అప్పుడు కూడా కార్యక్రమాలు నిర్వహించుకుంటూ కళాకారులకు కనీసం ఖర్చులకు కూడా మంజూరు చేయటం లేదన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ఆదాయం రూ.వందకోట్లు దాటుతుందని అయితే హిందూ ధర్మం ప్రచారానికి కళాకారులను పట్టించుకోవటం లేదన్నారు. శివరాత్రి సమయంలో జానపద కళాకారులకు అవకాశం కల్పించాలన్నారు.



# ఆటలో గెలిస్తే చరిత్రలో నిలుస్తాం!

## - చరిత్ర సృష్టించేందుకు వందశాతం కృషి చేయాలి

## - ఆదిత్యలో ఉత్సాహంగా ప్రారంభమైన సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ పోటీలు

## - కబడ్డీ ఆడి అలరించిన మంత్రి రోజా

**గండేపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విద్యా ప్రాంగణంలో సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ కబడ్డీ (పురుషులు) టోర్నమెంట్ 2023 ఉత్సాహపూరిత వాతావరణంలో ఎంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈనెల 9, 10, 11, 12 తేదీల్లో నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ పోటీలకు దక్షిణాది ఆరు రాష్ట్రాలకు చెందిన 113 యూనివర్సిటీలకు చెందిన 95 టీమ్‌లు సుమారు 1200 మంది ఆటగాళ్లు ఈ పోటీల్లో పాల్గొని మార్చ్‌పాస్ట్ నిర్వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. జెఎన్‌టియుకె, ఆదిత్య విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వైస్ చాన్సలర్ ప్రొ జివిఆర్ ప్రసాద్ రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ.హేమచంద్రారెడ్డి, నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె.పద్మరాజు, ఇండియన్ యూనివర్సిటీస్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ బల్జీత్ సింగ్ సేఖోన్ ఆదిత్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి, ఎన్‌వి రమణ, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఇజ్జపురెడ్డి ప్రసాదరావు (కబాడ్డి రావు), ప్రొ.ఎస్.సుమలత, డాక్టర్ జివి రాజు, శ్యామ్, తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో జివిఆర్ ప్రసాదరాజు కార్యక్రమం యొక్క నిర్వాహకులకు, క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత ప్రసాదరావు మాట్లాడుతూ భారతదేశంలో క్రికెట్ తర్వాత అత్యధిక ప్రాచుర్యం పొందిన క్రీడ కబడ్డీ అని అన్నారు. కబడ్డీ అనేది భారతీయ సంస్కృతిలో భాగం అని ఈ క్రీడకు ప్రభుత్వం తరుపున ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి రోజాను కోరారు. ప్రొ.హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ జేఎన్‌టియూకే నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలు ఆదిత్య విద్యా సంస్థల చేరికతో వేరే లెవెల్‌కు కలర్‌ఫుల్ ఈవెంట్‌గా మారిపోయాయని అన్నారు.

సంయుక్త ముఖ్య అతిథి ఆరెకె రోజా మాట్లాడుతూ ప్రొ కబడ్డీ స్థాయిలో ఆదిత్య యాజమాన్యం చేసిన ఏర్పాట్లుతో ఈ పోటీలకు మరింత స్థాయికి చేర్చారన్నారు.

# చంద్రబాబు మోసాన్ని వివరిస్తాం... జగన్ మంచిని గుర్తు చేస్తాం : ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 9, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో వ్యవస్థను చిన్నాభిన్నంచేసిన చంద్రబాబు మోసాలను ప్రజలకు వివరించి,



ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యవస్థను ఎలా గాడిలోపెట్టారు, ప్రజారంగకంగా ప్రతి ఇంటికి మేలు జరిగేలా పరిపాలిస్తున్నారు అనే విషయాలను వెల్లడించి రాష్ట్రానికి జగన్మోహనరెడ్డి ఎంత అవసరమో తెలియజెప్తున్నామని ప్రభుత్వవిప్, టిటిడి పాలక మండలి సభ్యులు, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తొర్రగుంటపాలెం 15వ సచివాలయం వద్ద సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలతో గురువారం ఏర్పాటుచేసిన వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఉదయభాను, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు నూతలపాటి హనుమయ్య, యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ తదితర నేతలు పాల్గొన్నారు. సభలో ఉదయభాను మాట్లాడుతూ గతంలో చంద్రబాబు జన్మభూమి కమిటీలు పెట్టి ప్రజలను దోచుకున్నారని, నేడు జగనన్న సచివాలయాల ఎదుటే బోర్డు పెట్టి ఎంతమందికి ఏపీ పథకాల ద్వారా లబ్ధి చేకూరిందో ననే వివరాలను ఏర్పాటుచేయటం జరుగుతుందన్నారు. తొర్రగుంటపాలెంలో డిబిటి నాన్ డిబిటి ద్వారా రూ.15 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు.

కాగా కార్యక్రమంలో కెడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు, పార్టీ నాయకులు ఆకుల బాజీ, నంబూరి రవి, లాహోరి బద్దునాయక్, షేక్ మొహిద్దీన్, చారుగుండ్ల కొండ తదితర నాయకులు పాల్గొన్నారు.

కాగా గురువారం రాజన్న ఉచిత భోజన శిబిర నిర్వహణ 100వ రోజుకు చేరుకోగా వందలాదిగా తరలివచ్చిన పేదలు, కూలీలు, కార్మికులు, విద్యార్థులకు విప్ ఉదయభాను ఆధ్వర్యంలో భోజనాలు పంపిణీచేశారు.



# మోడీ ఎస్సీ వర్గీకరణసభపై తెలంగాణ, ఎపిలో నిరసన తెలుపుతాం

## - మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డా॥ యమలా సుదర్శనం

**కుప్పం, నవంబర్ 9 ప్రభాతవార్త** ఈనెల 11న ప్రధాని మోడీ హైదరాబాదులో చేపట్టే ఎస్సీ వర్గీకరణ సభకు వ్యతిరేకంగా ఆరోజు తెలంగాణా, ఆంధ్ర రాష్ట్రాల్లో నిరసనలు తెలుపుతామని మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డా॥ యమలా సుదర్శనం పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎన్జీఓ హోంలో ఈనెల 19న మదనపల్లిలో నిర్వహించే మాలమహానాడు సిల్వర్ జూబ్లీ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వర్గీకరణ చేస్తామంటే పళ్ళు ఊడగొడతామని హెచ్చరించారు. మాదిగలు కూడా అభివృద్ధి చెందాలనేది తమ ఆశయమన్నారు.

# దక్షిణామూర్తికి ప్రత్యేకాభిషేకాలు.. అలంకరణ

**శ్రీకాళహస్తి,నవంబర్ 9 ప్రభాతవార్త** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడశాభిషేకాలు నిర్వహించారు.పట్టణంలోని కర్నాల వీధిలోని షిరిడి సాయిబాబా,పొలిమేరల్లోని బాబా సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.ఆలయాలు భక్తి భావంతో కిట కిట లాడాయి. బాబా విగ్రహానికి అభిషేకాలతో పాటు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆధ్యాత్మిక చింతనతో ఆలయాలు కళ కళ లాడాయి.పట్టణంలోని కరణాల వీధి,మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి సాయిబాబా ఆలయానికి భక్తులు పోటెత్తారు.ప్రసాదాల వితరణలో చొరవ చూపారు.బాబాకు పూజారులు విశేషాలంకారాలు జరిపారు.భక్తులు సాయి పారాయణం జరిపారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారుతున్నారు.ఈ నేపధ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో ముసార కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు



అంతంతమాత్రంగానే ఉన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ ధనపాల్, సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్,సుదర్శనం నాయుడు ఎపిఆర్ఓ కిషోర్‌రెడ్డి స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# శివకేశవులకు ప్రీతిపాత్రం కార్తీకమాసం

**తొట్టంబేడు, నవంబర్ 9 ప్రభాతవార్త** కార్తీకమాసం అంటే ప్రతి ఒక్కరి హృదయాల్లో మదించే దేవుడు పరమశివుడు. అందరి దేవుళ్ళ కంటే భిన్నస్వరూపుడైన ముక్కంటి..భక్తులకు లింగస్వరూపంలో దర్శనమిస్తాడు. ఈ మాసంలో శివునికి అభిషేకాలు, అర్చనలు చేస్తే ఎంతో పుణ్యఫలితాన్ని ఇస్తాయని పురాణాల్లో చెప్పబడింది. ఈ ఫలితం కోటి జన్మలకు ముక్తినిస్తుందని పెద్దలు చెప్తుంటారు. అందుకే వరమపవిత్రం..కార్తీకమానం..తెలుగు సంవత్సరంలో ఎనిమిదవ నెల. పౌర్ణమిరోజున కృత్తికా నక్షత్రం అనగా చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలసిన రోజు కావున ఈనెల కార్తీకం. శివుడు, మరియు విష్ణువు లిద్దరి పూజకోసం చాలాపవిత్రమైనది. ఈ కార్తీకమాసం స్నానాలకు మరియు వివిధ వ్రతములకు శుభప్రదమైనది. కార్తీకమాసం గురించి స్కంధ పురాణంలో ఈవిధంగా పేర్కొనబడింది.

కార్తీక మాసానికి సమానమైన మాసమేదీ లేదు. సత్యయుగంతో సమానమెన యుగమేదీ లేదు. వేదములతో సమానమైన శాస్త్రమేదీ లేదు. గంగానది వంటి పవిత్ర నదేదీ లేదు. ఈమాసంలో భక్తులు ధార్మికత అలవరచుకుని ఏకభుక్తం, లేక నిరాహారాది వ్రతాలు చేస్తారు. రాత్రులలో దేవాలయాలందు లేదా తులసి మొక్క వద్ద దీపాలు వెలిగిస్తారు. స్వయంగా దీపదానాలు చేయనివారు ఆరిన దీపాలను వెలిగించుట వలన, గాలి మొదలైన వాటి వలన దీపాలు ఆరిపోకుండా చేసి





దీపారాధన ఫలితాన్ని పొందవచ్చును. కార్తీకమాసం శివకేశవులకి ప్రీతిపాత్రం ఈమసంలో దేశంలో నలుమూలలా ఉన్న ఆలయాల్లో రుద్రాభిషేకాలు, లక్షబిల్వార్చనలు, రుద్రపూజలు విశేషంగా జరుపుతారు. విశేషార్చనలు జరిపే భక్తులకు సదాశివుడు అనుగ్రహించి వారి అభీషాటలను నెరవేర్చుతాడని నమ్మకం. అందుకే స్వామికి 'అశుతోషుడు' అన్న పేరు వచ్చింది.' అభిషేక ప్రియ శివః' శివునికి అలంకారాలతో రాజోపచారాలతో, నైవేద్యములతో పనిలేదు. మనస్సులో భక్తినుంచుకుని శివుడిని ధ్యానిస్తూ చేసే అభిషేకంతో శివుడు ప్రీతిపాత్రుడవుతాడు. శివాభిషేకం అన్ని దోషాలను పోగొట్టి సకల శుభాలను కలిగిస్తుంది. ఈమాసంలో శివార్చన చేసే వారికి గ్రహదోషాలు, ఈతిబాధలు ఉండవు. శివునిని బిల్వపత్రాలు(శ్రీవృక్ష పత్రములు)తో పూజించిన స్వర్గంలో లక్ష సంవత్సరాలు జీవించవచ్చును ప్రతీతి. ప్రదోషకాలంలో పరమేశ్వరుడు, ఏకకాలంలో రెండు రూపాలని ప్రదర్శిస్తూ ఎడమభాగాన పార్వతీ, కుడిభాగాన పరమేశ్వర రూపంగా అర్ధనారీశ్వరునిగా దర్శనమిచ్చే సమయమే ప్రదోషకాలంగా చెప్పబడుతుంది. తులసీ దళాలతో శ్రీమహావిష్ణువుని కార్తీకమాసంలో పూజిస్తే ముక్తిదాయకం. ఈమాసంలో విష్ణువు దామోదర నామంతో పిలవబడుతాడు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26
శుక్రవారం, 10 నవంబర్ 2023




## పలు అభివృద్ధి పనులకు మేయర్ శంకుస్థాపన

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త

నగర ప్రజలకు ఆరోగ్యకరమైన జీవనం అందించేందుకు జగనన్న ప్రభుత్వం నిరంతరం కృషి చేసు_ందని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె రెండవ జోన్ 9వ వార్డు విశాలాక్షి నగర్ పరిధిలోని షిరిడి సాయిబాబా వెంటర్నరీ కాలనీ సంజయ్ గాంధీ కాలనీ మిగతా 11లో



11లో

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో అట్టహాసంగా ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..

## రాత్రి వేళల్లో ఎయిర్‌పోర్ట్ క్లోజ్....

### కేవలం 5 నెలలు మాత్రమే



11లో

### పేదవాడు ఆనందంగా ఉండాలంటే

# మళ్లీ జగన్ సీఎం కావాలి

### మంత్రి అమర్‌నాథ్

ఉత్తరాంధ్రలో విజయయాత్రగా సాగుతున్న సామాజిక సాధికార బస్సుయాత్ర -మారేడుపూడి నుంచి బస్సుయాత్రకు బ్రహ్మరథం -12కోట్ల 66 లక్షల మందికి సంక్షేమ లబ్ధి : డిప్యూటీ సీఎం రాజన్నదొర -రెండోసారీ ప్రభుత్వాన్ని తీసుకువచ్చే బాధ్యత అందరిపై ఉంది : మంత్రి అమర్‌నాథ్ -జగన్ ఆలోచనా విధానం వల్ల మహిళల ఆదరణ పెరిగింది : మంత్రి ధర్మాన, భారీగా తరలివచ్చిన జనం... కిక్కిరిసిన ఎన్టీఆర్ స్టేడియం ... కనీవినీ ఎరుగని రీతిలో బైక్ ర్యాలీ -జోష్‌లో అనకాపల్లి క్యాడర్ - మంత్రి అమర్‌నాథ్‌కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు





11లో

## ఆర్మీ అధికారిపై దురుసుగా ప్రవర్తించిన సిబ్బంది సస్పెండ్

### విధులులో నిర్లక్ష్యం చేస్తే సహించేదిలేదు : విశాఖ రేంజ్ డీఐజీ ఎస్.హరికృష్ణ




విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త

ఆర్మీ అధికారిపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసు సిబ్బందిని సస్పెండ్ చేశామని విశాఖ రేంజ్ డీఐజీ ఎస్ హరికృష్ణ తెలిపారు. అనకాపల్లి పోలీస్ గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల 7వ తారీఖున పరవాడ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆయన ఉమెన్ పి.సి-710 బి శోభ, పిసి-3553 ఎం ముత్యాలనాయుడు కలిసి పోలీసు యూనీఫార్మ్‌లో పరవాడ సంతబయలు జంక్షన వద్ద ప్రజల మొబైల్ ఫోన్లలో ప్రజలకు అత్యవసర సమయములో ఉపయోగపడేలా దిశా యాప్ డైన్లోడ్ కార్యక్రమం చేస్తూ ఉండగా ఇంతలో ఇండియన్ ఆర్మీలో 52బెటాలియన్ , రాష్ట్రీయ రైఫిల్ ్స లో నాయిక్ గా పనిచేస్తున్న సయ్యద్ అలీముల్లా అను వ్యక్తి తన స్వగ్రామమైన ఎలమంచిలి మండలం రేగుపాలెం గ్రామం వెళ్లుటకు సంత బయలు జంక్షన్ వద్ద బస్సు కోసం వేచి చూస్తుండగా సదరుపోలీసు సిబ్బంది సైనికుడి మొబైల్ ఫోన్లలో దిశ యాప్ డౌన్లో చేయమని కోరగా అతని మొబైల్ ఫోన్లో యాప్ డౌన్లోడ్ చేస్తుండగా యాప్‌కు సంబంధించి ఓటిపి నెంబర్ జనరేట్ అవ్వడంతో పోలీస్ సిబ్బంది సదరు ఓటిపిని నోట్ చేసుకోగా అంతటా ఆర్మీ ఉద్యోగి ఓటిపి ఎందుకు నోట్ చేస్తుకుంటున్నారు. అసలు మీరు పోలీసు లేనా లేదా దొంగపోలీసులా మీ ఐడి కార్డు చూపించమని మిగతా 11లో

### విశాఖ విమానాశ్రయ రన్‌వే పునరద్ధరణకై

## రాత్రి వేళ మూసివేత

### జీవీఎల్ కోరగా పగటిపూట విమాన కార్యకలాపాలను పెంచడానికి సుముఖత వ్యక్తం చేసిన ఈఎన్‌సి చీఫ్



విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త

విశాఖపట్నం విమానాశ్రయం రన్‌వే మూసివేత వ్యవధిని వీలైనంత తగ్గించాలని కోరుతూ ఎంపీ జీవీఎల్ నరసింహారావు నెల రోజుల క్రితం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ కార్యదర్శి గిరిధర్ అరమనేనిని కలిసిన నేపథ్యంలో మరోసారి ఈఎన్‌సీ చీఫ్‌తో జీవీఎల్ చర్చించారు జీవీఎల్ ఈఎన్‌సీ చీఫ్‌తో జరిగిన చర్చలో విమానాల సంఖ్యను పెంచేందుకు వీలుగా రన్‌వేను రాత్రి 9గంటల నుంచి ఉదయం 8గంటల వరకు మూపివేసే సమయాన్ని తగ్గించడా నికి గల అవకాశాలను ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆరా తీశారు. ఈసందర్భంగా మిగతా 11లో

## ఏపీకి జగనే ఎందుకు కావాలి...

### పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం : పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి



విశాఖపట్నం నవంబర్ 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి...అని పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఎస్సీ బీసీ కాలనీ సచివాలయానికి సంబంధించిన వివిధ పథకాల కింద 20,57,82,877రూపాయాలు (ఇరవై కోట్ల యాభై మిగతా 11లో

## ద్విచక్ర వాహన ప్రమాదంలో ముగ్గురు మృతి..



11లో

## పలు అభివృద్ధి అంశాలపై సీఎస్ సమీక్ష

### వర్చ్యువల్ విధానంలో హాజరైన జేసి కె.ఎస్.విశ్వనాధన్



11లో

## దళారీ వ్యవస్థ లేని పాలన కావాలి అంటే.. జగనన్న కావాలి



### ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతున్న రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమం మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు ముఖ్య అతిధులుగా ఆనందపురం మండలం పెద్దిపాలెం లోఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ముత్తంశెట్టి చేతుల మీదుగా వైసీపీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి బాలరాజుకి నియోజకవరగం నాయకులు భారీ కారు ర్యాలీ తో ఘనంగా సాదర స్వాగతం పలికారు. అనంతరం మా నమ్మకం నీవే జగనన్న అనే నినాదంతో ఈ నాలుగు ఏళ్ళలో 4వ వార్డులో సంక్షేమం అభివృద్ధి క్రింద అందించిన వివరాలను ప్లేక్సీ రూపంలో ఆవిష్కరించిన దానిని ముత్తంశెట్టి శ్రీనివాసరావు బాలరాజు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం మిగతా 11లో

## అరకులో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు ప్రారంభం

### అరకు శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ



అరకులోయ, నవంబర్ 9, ప్రభాతవార్త

అరకులోయ కంఠంబౌసుగుడ జిటిడబ్ల్యూ ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న 67 వ ఎస్‌జిఎఫ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు అండర్-14 బాలురు మరియు బాలికల టోర్నమెంట్‌లో పాల్గొనడానికి వివిద జిల్లాల నుండి విచ్చేసిన విధ్యార్థులు ఉత్తమ ప్రతిభ కనభరిచి జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనాలని మిగతా 11లో

## ఏపీకి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం ప్రారంభం

### ఎలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబురాజు





విశాఖపట్నం నవంబర్ 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఏపీకి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించడం అయినది ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు యువి రమణమూర్తిరాజు (కన్నబాబు) ఈకార్యక్రమాన్ని అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ముందుగా ఎమ్మెల్యే చేతుల మీదుగా పార్టీ జెండాని మిగతా 11లో

## మైనర్ బాలికపై అత్యాచారం... కేసు నమోదు

నక్కపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త

మండలంలోని ఒక మత్స్యకార గ్రామానికి చెందిన మానసిక దివ్యాంగులైన ఒక మైనర్ బాలికపై ఒక వ్యక్తి అఘాయిత్యానికి పాల్పడిన సంఘటనపై నక్కపల్లి పోలీసులకు గురువారం ఫిర్యాదు అందింది. అదే మత్స్యకార గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అఘాయిత్యానికి పాల్పడినట్టు బాధితురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపినట్లు గురువారం నక్కపల్లి ఎస్ఐ విభీషణరావు స్థానిక విలేకరుకు తెలిపారు. ఈ నెల 5నజరిగిన తమ కుమార్తె చర్చిలో ప్రార్థనకు వెళ్లి ఇంటికి వస్తుండగా, ఆ గ్రామానికి చెందిన ఆ వ్యక్తి తన ఇంట్లోకి పిలిచి అసభ్యకరంగా, లైంగికంగా వేధించి, అత్యాచార యత్నానికి ప్రయత్నించాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితులు పేర్కొన్నారు. అయితే తమ కుమార్తె మానసిక దివ్యాంగురాలైన మైనర్ బాలిక కావడంతో అత్యాచారం చేసి ఉంటాడనే అనుమానం వ్యక్తి చేయడంతో ఆ బాలికను బాధితుల ఫిర్యాదు మేరకు వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విభీషణరావు పాత్రికేయులకు తెలిపారు.



## ఘనంగా 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్

కశింకోట, నవంబరు 9, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలోని డిపిఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా మెత్తంలో 270 ప్రాజెక్టులు రాగా వాటిలో 7 ప్రాజెక్టుకులు రాష్ట్ర స్థాయికి ఎంపికయినట్లు ఆప్ కాస్ట్ జిల్లా సమన్వయకర్త పి.రాజారావు తెలిపారు.ఈ నెల 29,30 తేదీల్లో విజయవాడలోని కెఎల్ యూనివర్సిటీలో రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యం,సంక్షేమం కోసం పర్యావరణాన్ని అర్థం చేసుకోవడం ప్రధానాంశంగా విద్యార్థులు తమ ప్రాజెక్టులు తయారు చేసారు.ఈ ప్రాజెక్టులు అనకాపల్లి ఎ.ఎమ్.ఏ.ఏ కాలేజీ ప్రొఫెసర్ల ముందు ఈ ప్రాజెక్టులు విద్యార్థులు వివరించారు.జిల్లా విద్యాశాఖాధికారిణి కె.వెంకటలక్ష్మమ్మ,జిల్లా సమగ్రశిక్ష మోనటరింగ్ అధికారి పట్నాయక్, ఆప్‌కాస్ట్ జిల్లా సయన్వయకర్త పి.రాజరావు సమీక్షించారు. హైస్కూల్ హెచ్ఎం అప్పారావు, తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయులకు లిప్‌పై రెండోరోజు శిక్షణ

కశింకోట,నవంబరు 9, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలోని స్థానిక డిపిఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమగ్ర శిక్ష జిల్లా మోనటరింగ్ అధికారి పట్నాయక్ ఆధ్వర్యంలో అనకాపల్లి, కశింకోట మండలంలో గల హైస్కూల్ ఉపాధ్యాయులకు లిప్‌పై శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో తెలుగు,ఇంగ్లీషు, లెక్కలు,సైన్స్, సోషల్ సబ్జక్టులపై ఉపాధ్యాయలకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖాధికారిణి కె.వెంకటలక్ష్మమ్మ తనిఖీ చేసారు.శిక్షణపై అంశాలు అడిగి తెలుసుకున్నారు.

## మలసాల భరత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

కశింకోట, నవంబరు 9, ప్రభాతవార్త

అనకాపల్లిలో గురువారం జరిగిన వైసీపీ సాధికార బసుయాత్రకు వైసీపీ యువనాయుకులు మలసాల భరత్‌కుమార్ ఆధ్వర్యంలో 500 బైక్‌లతో కశింకోట మండలం నుంచి అనకాపల్లి బయలుదేరాడు. మలసాల అభిమానులు,వైసీపీ నాయుకులు,మలసాల కుమార్‌రాజా, తదితరులు పాల్గొన్నారు.

## సింహగిరిపై ట్రాఫిక్ పోలీస్ అవుట్ పోస్టు ప్రారంభం

**- నూతన వాహనానికి పూజలు - కోండపైన వర్తకులకు సంపూర్ణ సహకారం**

సింహచలం నవంబరు 9 ప్రభాతవార్త



సింహగిరిపై ఏకాదశి పర్వదినం సందర్భంగా పోలీస్ విభాగం ఏర్పాటు చేసిన నూతన ట్రాఫిక్ ఔట్ పోస్టు ను అప్పన్న ఆలయ ఈవో ఎస్ శ్రీనివా సమూర్తి , ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల.శ్రీనుబాబు, దినేష్‌రాజ్ ,ఎస్ శ్రీదేవి, ఎం.రాజేశ్వరి ,ట్రాఫిక్ సిఐ అశోక్‌కుమార్ ఇతర అధికారలు సంయు క్తంగా ప్రారంభించారు. తోలుత అవుట్ పోస్టు కు ఈవో ధర్మకర్తల మండలి సభ్యులు ప్రత్యేక పూజాది కార్యమ్రాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో శ్రీనివాసమూర్తి మాట్లడుతూ ట్రాఫిక్ ఔట్‌పోస్టు వల్ల సింహగిరి పై ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు ఉపయోగపడుతుంది అన్నారు. ఇక త్వరలోనే పూర్తి స్థాయిలో పోలీస్ అవుట్ పోస్టు కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నమన్నారు. ఇందుకు సంబందించి పోలీసు ఉన్నతాధికారలతో ఇప్పటికే మాట్లాడటం జరిగింది అన్నారు. త్వరలోనే ధర్మకర్తల మండలి సభ్యులతో కలిసి స్థల పరిశీలన జరిపి ఇందుకు అవసరమైన చర్యలుచేపడతామన్నారు.

**నూతన వాహనానికి పూజలు**

సింహచలం దేవస్థానానికి సంబందించి తాజాగా 28.లక్షలతో నూతన వాహనం కోనుగోలు చేశారు. ప్రస్తుతం ఈవో వినియోగిస్తున్న కారు పాతది కావడంతో దాని స్థానంలో నూతన వాహనం కోనుగోలు ఇటీవల ధర్మకర్తల మండలి అనుమతి ఇచ్చింది .దీంతో నూతన వాహనం కోనుగోలు చేసి గురువారం ఈవో ,ధర్మకర్తల మండలి సభ్యులు ప్రత్యేక పూజలు జరిపారు. సభ్యులు గంట్ల .శ్రీనుబాబు, శ్రీదేవి, ఏఈఓ భ్రమరాంబ అధికారలు పూజలు నిర్వహించారు.

**సింహగిరి వ్యాపారులకు సంపూర్ణ సహకారం**

సింహగిరిపై ఎన్నో ఏళ్ళుగా వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వర్తకులకు సంపూర్ణ సహకారం అందిస్తామని ఆలయ ఈవో ఎస్.శ్రీనివాస్ మూర్తి ,ధర్మకర్తలమండలి సభ్యులు గంట్ల.శ్రీనుబాబు తెలిపారు. వర్తకులకు తాజాగా ఏర్పాటు చేయనున్న తాత్కలిక దుకాణ సముదాయాల ప్రాంతాన్ని ధర్మకర్తల మండలి సభ్యులు ఈఓ శ్రీనివాసమూర్తి కలిసి పరిశీలించారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ అధికారలు ఏర్పాటు చేసిన మాదిరిగా కాకుండా వలయాకారంలో తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు చేయాలని వర్తకులు వీరిని కోరారు. ఐతే వారు కోరిన విధంగానే ఏర్పాటు చేయాలని ఈవో ,ధర్మకర్తల మండలి సభ్యులు అధికారులు కు సూచించారు. నూతన దుకాణాలు నిర్మాణంలో కూడా వర్తకులు సూచనలు ,సలహాలు పరిగణలోకి తీసుకుని ముందుకు సాగాలని గంట్ల .శ్రీనుబాబు కోరారు. సింహగిరి గ్రామం తరలింపు విషయంలో ప్రజలు ఎంతగానో సహకారం అందించిన విషయం పరిగణలోకి తీసుకోవాలని శ్రీనుబాబు చెప్పారు. ఎం.రాజేశ్వరి, వర్తకలు ,ఇఇ శ్రీనివాసరాజు, డిఈ హరి, సిరిపురపు కనకరాజు, సునీల్ ,పి.ఆర్ .ఓ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సబ్జెక్టు టీచర్ల శిక్షణా తరగతులు డివిజన్ పరిధిలోనే నిర్వహించాలి

**యుటియఫ్ డిమాండ్**

చింతూరు నవంబర్ 9 ప్రభాతవార్త

సబ్జెక్టు టీచర్ల శిక్షణా తరగతులను డివిజన్ పరిధిలోనే నిర్వహించాలని యుటియఫ్ నాయకులు డిమాండ్ చేశారు.డివిజన్ పరిధిలో ఉన్న మండల కేంద్రాల్లో నిర్వహించాలి తప్ప రవాణా సౌకర్యాలు లేని ప్రాంతాల్లో నిర్వహించి ఇబ్బందులకు గురిచేయవద్దని,ఒక రోజు ముందుగా హాజరుకావాలని ఆదేశాలు ఇచ్చి శిక్షణకు హాజరుకాకుంటే చర్యలు తీసుకుంటాం అని చెప్పటం అన్యాయమని నాయకులు అభిప్రాయపడ్డారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పండా క్రిష్ణయ్య పాల్గొన్నారు. సమావేశం అనంతరం మండలం కమిటీని ఎన్నుకోవటం జరిగింది.యుటియఫ్ మండల నూతన అధ్యక్షులుగా యం.సోమరాజు,ప్రధాన కార్యదర్శిగా బొగ్గ ముత్యయ్య,గౌరవ అధ్యక్షులుగా భీమయ్య,మహిళా అధ్యక్షురాలుగా తులసి,కోశాధికారిగా కె.బ్రమ్మయ్య ఎన్నికైనారు.

## పాఠశాలలో క్రీడా పోటీలను ప్రారంభించిన యంఇవో

చింతూరు నవంబర్ 9 ప్రభాతవార్త

నవంబర్ 14 బలల దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలను చింతూరు యంఇవో -2 ,జి.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు.విద్యార్ధిని ,విద్యార్థులకు పరుగుపందెం,షటిల్,వాలీబాల్,ఖోఖో తదితర పోటీలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్ధిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిషన్-12లో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి-కలెక్టర్

మాకవరపాలెం నవంబరు 9 ప్రభాతవార్త



మిషన్-12లో భాగంగా వచ్చే జనవరి నాటికి ఏ ఒక్కరూ రక్తహీనత కలిగి ఉండరాదని జిల్లా కలెక్టర్ రవిపటన్‌శెట్టి అన్నారు. ఈమేరకు గురువారం మండలంలోని వజ్రగడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ హైస్కూల్లో కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ముందుగా ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు వెళ్లేవేసే పాఠాలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వజ్రగడ జిల్లా పరిషత్ హైస్కూల్లో పర్యటించిన కలెక్టర్ అక్కడ ప్రతీ విషయం క్షుణ్ణంగా తెలుసుకుని ప్రయత్నం చేసారు.ఈసందర్భంగా జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి హేమంత్‌ను ఆదేశాలు ఇస్తూ ప్రతీ ఒక్క విద్యార్థి కి తు,ద తప్పకుండా ఐరన్ మాత్రం అందేటే చర్యలు చేపట్టాలన్నారు. దీనితో భాగంగా వజ్రగడలో విద్యార్థులు ప్రతీ వారం పరీక్షలు నిర్వహించడంలో సిబ్బంది అలసత్వం వహిస్తున్నట్లు గుర్తించిన కలెక్టర్ తన సమక్షంలోనే విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించారు. ఈసందర్భంగా వైద్యసిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని మిషన్-12 కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాధ్యతగా వ్యవహరించాలని హెచ్చరించారు.ప్రతీగురువారం పాఠశాలలకు వైద్యసిబ్బంది వెళ్లి ఐరన్ మాత్రలు విద్యార్థులకు వేయించాలన్నారు. పాఠశాల ఉపాధ్యా యులకు విద్యార్థులకు చదువుతోపాటు వారి ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ వైద్యఆరోగ్యాధికారి హేమంత్ తహశీల్దార్ ప్రసాద్‌రావు ఇన్‌చార్చి ఎంపిడిఓ సీతామహలక్ష్మి మండల విద్యాశాఖ అధికారి మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు రావాలంటే రోడ్డు అవసరం



మాకవరపాలెం నవంబరు 9 ప్రభాతవార్త

కనీసం రోడ్డుకూడాలేని పాఠశాలకు విధ్యా ర్థులు ఎలా వస్తారంటూ జిల్లా కలెక్టర్ రవిపటన్ శెట్టి అధికారులను ప్రశ్నించారు. ఈమేరకు గురువారం మండలంలోని వజ్రగడ జిల్లాపరిషత్ హైస్కూలో సందర్శించిన కలెక్టర్ వాహనం సైతం రావడానికి అవకాసం లేక నడిచిరావలసి వచ్చింది. ఈసందర్బంగా గ్రామానికి కిలోమీటరున్నర దూరంలో ఉన్నపాఠశాలకు విధ్యార్థులు రావడం చాలా కష్టతరమైన విషయంగా కలెక్టర్ గుర్తించారు.ఇప్పటి వరకూ కనీసం మట్టిరోడ్డు వేయకుండా విధ్యార్థులు వచ్చేదారి గోతులు మయంగా మారిందని కలెక్టర్ ప్రశ్నించారు. దీంతో వైసిపి నాయకులు మాజీ సర్పంచ్ కాళ్ళత్రినాద్ దీనిపై స్పందిస్తూ గతంలో ఎన్‌ఆర్‌ఇజిఎస్‌లో గ్రావెల్ రోడ్డు వేస్తామని వర్షాలుకు కొట్టుకు పోయినట్లు తెలిపారు.వెంటనే ప్రక్కనే ఉన్న ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ అధికారులతో రోడ్డు నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్దంచేయాలని అదేశించారు. ఇంతదూరంలో పాఠశాల నిర్మా ణం చేసినప్పుడు దానికి అవసరమైన రోడ్డు అవసరమని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్‌రావు ఇన్‌చార్చి ఎంపిడిఓ సీతామహలక్ష్మి డిఇఓ వెంకటలక్ష్మమ్మ జిల్లా వైద్య అరోగ్యశాఖ అధికారి హేమంత్ ఎంఇఓ మూర్తి గ్రామపెద్దలు మాజీ సర్పంచ్ కాళ్లత్రినాద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేస్తాం..సంక్షేమం అందిస్తాం!

**మర్రివాడలో సిసిరోడ్డుపనులను ప్రారంభించిన ఎంపిపి బడుగురమేష్**

కొయ్యూరు, నవంబర్9, ప్రభాతవార్త



ప్రజలసమస్యలపై స్పందిస్తూ ఒకవైపు అభివృద్ధి పనులు చేస్తూనే,అర్హులందరికీ సంక్షేమాన్ని అందించడమే వైసిపిప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి బడుగు రమేష్ అన్నారు. గురువారం మండ లంలోని మర్రివాడలో ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ ద్వారా టిడబ్ల్యుశాఖ పరిధిలో నిర్మించ నున్న సిసిరోడ్ల నిర్మాణాలకు సంభధించి సర్పంచ్ మాదలసత్యవతితో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎంపిపి బడుగురమేష్ మాట్లాడుతూ-వైసిపిప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లలాంటివన్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికోసం జగనన్నసర్కారు రూ.కోట్లు నిరుపేదల ఖాతాల్లో జమ చేస్తుందని వివరించారు. ప్రతీ ఇంటికి వైసిపి సంక్షేమం అందింద న్నారు. విద్య,వైద్య,ఐటి రంగాల అభివృద్ధికి, విప్లవాత్మకమార్పులకు వైసిపిసర్కారు ప్రాధాన్యత నిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాదలచిన్నారావు,పొత్తూరుతాతారావు, వార్డుమెం బర్లు జల్లిఆనంద్, చీడిపాలెంసర్పంచ్ నత్తూరుసోమన్నదొర, గ్రామస్థులు జర్తాశివ, పొత్తూరు రాజు బాబు, కించెసతీష్, బంగారం, అర్జునరావు, అలాగే గ్రామసచివాలయ డిడిఓ విజయ్‌కుమార్, పం చాయితీకార్యదర్శి ఆగూరు అశోక్‌కుమార్, ఇంజనీరింగుఅసిస్టెంటు పిడికెవిప్రసాద్, సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చీడిపాలెంలో 'జగనే ఎందుకు కా(రా)వాలి'..?

**హాజరైన మండలవైసిపిప్రజాప్రతినిధులు,నేతలు**

కొయ్యూరు, నవంబర్9, ప్రభాతవార్త



ఇన్నేళ్ల రాష్ట్రపరిపాలనలో కులం,మతం చూడకుండా, రాజకీయాలకతీతంగా ప్రజలకు నేరుగా మంచిచేసిన ఘనతఉంది గనుకనే రాష్ట్రంలో సిఎంగా మరలా జగనే కా(రా)వాలని ఎంపిపి బడుగురమేష్ అభిప్రాయపడ్డారు. గురువారం మండలంలోని చీడిపాలెంలో పార్టీఅధ్యక్షులు జల్లిబాబులు ఆధ్వర్యంలో పార్టీజెండా ఆవిష్కరణచేసారు. అనంతరం గృహసారధులకు సంక్షేమపధకాల డిస్‌ప్లేబోర్డులు, కిట్‌లను అందజేసారు. ఈ కార్యక్రమానికి ముందు ఈ గ్రామంలో ఇప్పటివరకు రూ.8కోట్ల రూపాలకు అర్హులైన ప్రజలకు నేరుగా వారిఖాతాలో జమచేసిన ఘనత సిఎం జగన్‌దేనన్నారు. తిరిగి ఈ రాష్ట్రానికి జగన్ అవసరం ఉందని ఎంపిపి బడుగురమేష్ అభిప్రాయపడ్డారు. అంతేకాకుంగా ఉద్యోగ,ఉపాధికల్పన, విద్య,వైద్యం ఇలా ప్రతీ అంశాలలో ప్రజలకు కనువిప్పు కలిగే జగన్‌పాలనతో ప్రజలకు మంచి జరిగిందన్నారు. ఈ మంచిని ప్రజలందరికీ తెలియచేయడానికే జగనే ఎందుకు కా(రా)వాలి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన వివరించారు. కార్యక్రమంలో సీనియర్‌నేతలు గాడిసత్యనారాయణ, సర్పంచ్ నత్తూరుసోమన్నదొర, సచివాలయ కన్వీనర్ బండిసుధాకర్, జిల్లాఎగ్జిక్యూటివ్‌సభ్యులు రేమెలగంగాధర్, నీలాపుసూరిబాబు, కొప్పురమేష్, పొట్టికపోతురాజు, శివరామరాజు, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణాలు

**పనులను ప్రారంభించిన జిల్లాగ్రీవెన్‌సెల్ అధ్యక్షులు మహేష్**

కొయ్యూరు, నవంబర్9, ప్రభాతవార్త



వైసిపిప్రభుత్వంలో మారుమూల గిరిజన గ్రామాల్లో కూడా సిసిరోడ్డు నిర్మాణానికి సీఎం జగన్ అధికప్రా ధాన్యత కల్పిస్తున్నారని అల్లూరిజిల్లా గ్రీవెన్‌సెల్ అధ్యక్షులు గొడ్డేటిమహేష్ తెలిపారు. మండలంలోని వెలగలపాలెం పంచాయితీ, రావిమాను పాలెంలో నూతనంగా మంజూరైన సిసిరోడ్లను సర్పంచ్ ఇరువాడ రత్నకుమారి, సత్యనారాయణ లతో కలిసి ఆయన పనులను ప్రారంభించారు. ఈ సంధర్భంగా మహేష్ మాట్లాడుతూ- ఎంపి గొడ్డేటిమాధవి ఆధ్వర్యంలో ఈ ప్రాంతసమస్యలను తెలుసుకుని, వాటిని సత్వరమే పరిష్కరించడానికి కృషిచేస్తున్నట్టు తెలిపారు. డ్రైనేజీలు, తాగునీటిబోర్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్టు మహేష్ వివరించారు. కార్యక్రమంలో వైసిపినేతలు వార్డుసభ్యులు సత్యనారాయణ, కొండబాబు, సత్తిబాబు, వెంకటరమణ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## హక్కులు చట్టాలను రక్షించాలని ఎస్టీ కమీషన్ ఛైర్మన్ కు వినతి

అరకులోయ, నవంబర్ 9, ప్రభాతవార్త:



5 వ షెడ్యూల్డ్ భూ బాగంలో గల హక్కులు, చట్టాలను రక్షించుటకు ప్రత్యేక చట్టాలను చేయాలని కోరుతూ గురువారం అరకులోయ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్టీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు కు దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ ఎల్ బి కామేశ్వరావు, సెక్రటరీ పెనుమల సూర్య ప్రకాష్, దండకారణ్య విమోచన సమితి అల్లూరి జిల్లా ఉపా ధ్యక్షులు కొర్రా ప్రసన్న కుమార్, జిల్లా కోశాధికారి మొర్డోన్ రమేష్ కుమార్, విధ్యార్ధి సమితి రాష్ట్ర అధ్యక్షుడు నన్ని జాన్, అల్లూరి జిల్లా జనరల్ సెక్రటరీ సీదారి అంజలీ రావు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కోరుతూ రాష్ట్ర ఎస్టీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావుకు వినతి పత్రం అందించినట్లు తెలిపారు. దండకారణ్య భూభాగంలో ఎప్పటి నుండో షెడ్యూల్డ్ చట్టాలను అమలు చేయు అధికారాలు నిర్లక్ష్యం చేయుట మూలంగా భూ హక్కు చట్టాలు, వలస చట్టాలన్నీ నిర్వీర్యం అయిపోతున్నాయన్నారు. ఆదివాసులకు వర్తించే చట్టాలు పూర్తిగా కనుమరుగైపోతున్నాయని, వలసలు పెరిగిపోవడం వలన సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఆదివాసులు అనిచి వేయబడుతున్నట్లు కమీషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. వలసల నిరోధక చట్టాన్ని 5 వ షెడ్యూల్డ్ భూ భాగం లో తీసుకురావాలని, ప్రత్యేక బినామి చట్టాన్ని ఆంధ్రప్రదేశ్ లో గల 5 వ షెడ్యూల్డ్ భూభాగం లో తేవాలని ఎస్టీ కమీషన్ ఛైర్మన్ కు విన్నవించినట్లు తెలిపారు. అలాగే షెడ్యూల్డ్ ప్రాంతంలో గత ఉద్యోగాలను షెడ్యూల్డ్ ప్రాంతంలో గల ఆదివాసీల ద్వారానే భర్తీ చేయాలని కమీషన్ ఛైర్మన్ ను వినతి పత్రం ద్వారా కోరినట్లు వారు తెలియజేసారు. దీనికి ఎస్టీ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి జరుపుతామని హామి ఇచ్చినట్లు వారు తెలిపారు.

## గడ్డిమందు త్రాగిన గిరిజన యువకులు మృతి

రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి గ్రామానికి చెందిన జర్తా చిన్నబ్బాయి (23)సం. అనే గిరిజన కొండరెడ్డి తెగకు చెందిన యువకుడు గత నెల 27 తేదీన మేకలుతో అడవికి వెళ్ళి మేకలు కన్పించకపోవడంతో పురుగులు మందు త్రాగి కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలను పొందుతూ మరణించినట్లు జెడ్డంగి ఎఎస్ఐ యం.యస్.యన్.రాజు తెలిపారు. అడిషినల్ ఎస్ఐ యం.యస్.యన్.రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లోదొడ్డి గ్రామానికి చెందిన జర్తా దొంగబ్బాయి, లక్ష్మి దంపతుల మొదటి సంతానమైన చిన్నబ్బాయి గత నెల 27 తేదీన లోదొడ్డిలో ఇంటి నుండి మేకలుతో అడవికి వెళ్ళారు. మేకలు కన్పించకపోవడంతో మనస్తాపం చెంది గడ్డిమందు త్రాగడంతో కాకినాడ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యసేవలు పొందుతూ నవంబరు8తేదీ మద్యాహ్నం మరణించాడని అడిషినల్ ఎస్.ఐ యం.యస్.యన్.రాజు అన్నారు. మృతుని తండ్రి దొంగబ్బాయి ఇచ్చిన పిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామ న్నారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం చిన్నబ్బాయి మృతదేహాన్ని తల్లిదండ్రులు దొంగబ్బాయి,లక్ష్మి, ఇన్‌చార్జి విఆర్వో చదల వెంకటరెడ్డి, కుటుంబీకులు సమక్షంలో శవపంచనామాను నిర్వహించామన్నారు. పోస్ట్‌మార్టమ్ అనంతరం మృతదేహాన్ని కుటుంబీకుల అప్పగించారు. ఈకార్యక్రమంలో యం.యస్.యన్.రాజు, కానిస్టేబుల్ గంగాధర్, ఇన్‌చార్జి విఆర్వో చదల వెంకటరెడ్డి కుటుంబీకులు పాల్గొన్నారు.

## వేగంగా వెళ్తున్న వాహన డ్రైవరుపై కేసు నమోదు

**ఎస్ఐ టి.రఘునాధరావు**

రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మం డలం జెడ్డంగి గ్రామంలో గురువారం ఎస్ఐ టి.రఘు నాధరావు ఆద్వర్యంలో వాహన తనిఖీలను నిర్వహిం చారు. ఆసమయంలో వేగంగా అజాగ్రత్తగా టాటా ఏసి వాహనాన్ని నడుపుతున్న బూరుగుపూడి వాసి, డ్రైవరుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

**- సర్పంచ్ తొంటా ఆదిరాజు**



రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం మారేడుబాక గ్రామంలో గురువారం గ్రామ సమైఖ్య మహాసభ జరిగింది. ఈసందర్భంగా సర్పంచ్ తొంటా ఆదిరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే అన్ని పథకాల్లో మహిళలకు అధిక ప్రాదాన్యతను ఇస్తున్నారన్నారు. వైయస్ఆర్ ఆసరా, వైయస్ఆర్ చేయూత, పించను, బ్యాంకు రుణాలు, జగనన్న తోడు వంటి పథకాలతో బాటు రైతు ఉత్పాదక సంఘాల్లో మహిళలను భాగస్వాములను చేయడం బృహత్తర కార్యక్ర మమని సర్పంచ్ అన్నారు.అనంతరం రైతు ఉత్పాదక సంఘ నూతన గ్రూపును ఏర్పాటు చేసారు. సకాలంలో రుణాలను చెల్లించి తిరిగి పొందాలని సిసి గౌరమ్మ తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తొంటా ఆదిరాజు, సిసి గౌరమ్మ, విఓఏ పాతగొలుసుల రమేష్‌బాబు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## పొగరాని పొయ్యిలు ఆరోగ్యకరం

**సర్పంచ్ బొర్రా బుజ్జమ్మ**

రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కిర్రాబు పంచాయతీ కిర్రాబు కాలనీ గ్రామంలో గురువారం సర్పంచ్ బొర్రా బుజ్జమ్మ అద్యక్షతన సమావేశం జరిగింది. క్రాప్ జోన్ సంస్థ గిరిజనులకు ఉచితంగా అందిస్తున్న పొగరాని పొయ్యిలను వినియోగించుకోవాలని క్రాప్ జోన్ సంస్థ డైరక్టర్ డి.రమేష్ అన్నారు. పొయ్యి వెలిగించడం సులువుగా ఉండి 80 శాతం పొగరాదన్నారు. తక్కువ పుల్లలుతో ఎక్కువగా వంటకాలు తయారు చేసుకోవచ్చునని అన్నారు. అనారోగ్య సమస్యలు రావని అన్నారు. పొయ్యి వినియోగించే విధానాన్ని సింగిరెడ్డి అచ్చారావు వివరించారు. కిర్రాబు పంచాయతీ 500 పొయ్యిలు వచ్చాయని సర్పంచ్ అన్నారు. రూ.3,100లు విలువైన ఈపొయ్యిని గిరిజనులకు ఉచితంగా ఇస్తున్నట్లు సర్పంచ్ అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బొర్రా బుజ్జమ్మ, కింద్ర సర్పంచ్ బూసరి సత్యనారాయణ, లాగరాయి సర్పంచ్ మిరియాల గణిలక్ష్మి, సంస్థ డైరక్టర్ డి.రమేష్, డివిజన్ ఇన్‌చార్జి సింగిరెడ్డి అచ్చారావు మండల కోఆర్డినేటర్లు యం.సత్యనారా యణ(రాజవొమ్మంగి), డి.కిరణ్‌కుమార్(కొయ్యూరు), యం.నవీన్‌కుమార్ (దేవీపట్నం), టి,శ్రీనివాస్ (రంపచోడవరం), జి.బాబూరావు (మారేడుమిల్లి), సుందరయ్య (చింతూరు), లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవచేయడానికే పోలీసులు

**రంపచోడవరం ఎఎస్పీ జగదీష్ అడహాళ్ళి**




రాజవొమ్మంగి, నవంబరు 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ కిండంగి గ్రామాన్ని రంపచోడవరం ఎఎస్పీ జగదీష్ అడహాళ్ళి సందర్శించారు. అటవీప్రాంతంలో జీవిస్తున్న 35 కొందు గిరిజన కుటుంబాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు సేవచేయడానికి పోలీసులు ముందుటామని అన్నారు. సమస్యలు ఉంటే తెలుపమని ఆదివాసీయులు అడగటం జరిగింది. రహదారి, విద్యుత్, అంగన్‌వాడీకేంద్రం, పాఠశాల వంటి కనీస సౌకర్యాలు లేవని ఎఎస్పీకి గిరిజనులు మొరపెట్టుకున్నారు. సమస్యలను ఉన్నతస్థాయి అధికారులు దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 35 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, రగ్గులు, జోళ్ళు, బియ్యం, యువకులు వాలీబాల్ కిట్లను ఎఎస్పీ జగదీష్ అడహాళ్ళి, సర్పంచ్ లోతా రామారావు పంపిణీ చేసారు.35 కుటుంబాలకు బోజనాలను ఏర్పాటు చేసారు. అనంతరం లోదొడ్డి, వాతంగి, అమీనాబాద్ గ్రామాల్లో గల గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలల్లో కొనసాగుతున్న పోలింగ్ కేంద్రాలను పరిశీలన చేసారు. ఈకార్యక్రమంలో ఎఎస్పీ జగదీష్ అడహాళ్ళి, సర్పంచ్ లోతా రామారావు, సిఐ షేక్ బాజీలాల్, ఎస్‌బి హెడ్‌కానిస్టేబుల్ దుర్గారావు, కానిస్టేబుల్‌లు కరుణకుమార్, ప్రసాద్‌రెడ్డి, శివరామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## బోయినను పరామర్శించిన బోడపాటి

నక్కపల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త



ఎస్‌రాయవరం మండలం తిమ్మాపురం పంచాయితీ కోనవానిపాలెంలో గాయపడిన టిడిపి నాయకుడు బోయిన సత్యనారాయ ణను జనసేన పార్టీ రాష్ట్రకార్యదర్శి బోడబపాటిశివదత్ గురువారం పరామర్శిం చారు. బోయిన కుటుంబీకులకు ధైర్యం చెప్పారు. బోయిన త్వరగా కోలుకోవాలని భగవంతుని కోరుతున్నట్లు శివదత్ తెలియచేసారు. ఈకార్యక్రమంలోజనసేన పార్టీ సీనియర్ నాయకులు బాబూరావు (మాష్టారు) కోరదుర్గాప్రసాద్, దమ్ముురాజు, పిక్కిస్వామి, టిడిపి నాయకులు అప్పలరాజు తదితరులు ఉన్నారు.

**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

అల్లూరి జిల్లా పరిధిలో ఖాళీగా ఉన్న మండల కేంద్రాల వివరాలు జి.మాడుగుల, డుంబ్రిగుడ, దేవీపట్నం, గంగవరం,వై.రామవరం,మారేడుమిల్లి

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము
సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## మీ అతిధులకోసం మూడు ఆలోచనాత్మకమైన బాదం బహుమతులు

జగదాంబ,నవంబర్ 9,ప్రభాతవార్త

షీలాకృష్ణస్వామి, న్యూట్రిషన్ అండ్ వెల్నెస్ కన్సల్టెంట్,దీపావళి సమీపిస్తున్నవేళ, ఇష్టున బహుమతిలో పోషకాలు కలిగిన బాదములను జోడించాలని ప్రముఖ న్యూట్రిషన్ వెల్నెస్ కన్సల్టెంట్ షీలా కృష్ణస్వామి కోరారు. గురువారం జరిగిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ ఆలోచనాత్మకంగా ఎంచుకున్న బహుమతులను బంధాలను బలోపేతం చేయుస్తాయని బాదములను ఎంపిక చేసుకోవాలని సూచించారు. పోషకాలు అధికంగా కలిగిన సంరక్షణ చిహ్నం బాదంపప్పులు ఆరోగ్యం చైతన్యానికి చిహ్నం అన్నారు. బాదంపప్పులు ఫైబర్, ప్రోటీన్ ఆరోగ్యకరమైన కొవ్వులు, అలాగే కొన్ని విటమిన్లు, ఖనిజాలు వంటిపోషకాలను కలిగి ఉన్నాయన్నారు. బాదంపప్పులు గుండె ఆరోగ్యానికి, బరువు నిర్వహ ణలో సహాయపడతాని ముత్తుశ్రేయస్సుకు దోహదం చేస్తాయని తెలిపారు.

## ఏపికి జగన్ ఎందుకు కావాలి

అరకులోయ, నవంబర్ 9, ప్రభాతవార్త:

మండలంలోని గన్నెల పంచాయతీ పరిధిలోకి వచ్చే కెంటిబడి గ్రామంలో గురువారం వైసిపి అరకులోయ నియోజకవర్గం సీనియర్ నాయకులు పాంగి చిన్నారావు, సమర్ధి భాస్కరావు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారావు, బాస్కరావు లు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రస్తుతం అమలు పరిచిన, అమలు పరుస్తున్న సంక్షేమ పధకాలను వివరించారు. భవిష్యత్ లో సంక్షేమ పధకాలు అమలు కావాలన్నా, కొత్తవి రావాలన్నా తిరిగి ఆంధ్రప్రదేశ్ కు జగనే తిరిగి ముఖ్యమంత్రి కావాలని చెప్పారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గిరిజనాభివృద్ధికి పెద్ద పీఠ వేసినట్లు వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎం గోవింద్, గుడివాడ ప్రకాష్, గొల్లొరి ప్రసాద్, భూర్జ బారికి సుందరావు, ధర్మ, అప్పన్న, మల్లేష్, రాజు, చిన్నయ్య, మధు, కన్నయ్య గ్రామస్థులు పాల్గొన్నారు.



## అభివృద్ధిని తెలపడానికే సాధికార యాత్ర

### -ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు



కశింకోట,నవంబరు 9, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రానికి చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పడానికే సాధికార బసుయాత్ర చేపట్టినట్లు ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు.సాధికార యాత్ర సంధర్భంగా ముఖ్య అతిధిగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఉత్తరాంధ్ర కో.ఆర్డినేటరు వై.వి.సుబ్బారెడ్డి ముందుగా కశింకోట మండలంలోని తేగాడ గ్రామంలో జగనన్న గృహాలను ప్రారంభించారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ ప్రగతికి సంక్షేమానికి వైసిపీ ప్రభుత్వ పనితీరు నిదర్శమని అన్నారు.పార్టీ చేస్తున్న అభివృద్దే ప్రజల హృదయాలలో మరలా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కావాలి అన్న విదంగా చేరుకుందన్నారు. మంత్రి అమర్‌నాథ్ మాట్లాడుతూ 30 లక్షల కుటుంబాలకు సొంత ఇల్లు ఇచ్చిన ఘనత వైసిపీ ప్రభుత్వానికేనని అన్నారు.ఒక తేగాడలోని 240 ఇల్లులు ఇవ్వడం జరిగిందన్నారు.రాష్ట్ర మొత్తం మీద 15 వేల కోట్లు మోడల్ స్కూల్స్,ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేసామన్నారు.జగన్ ఎందుకు కావాలో తెలిపే విధంగా ఈ నాలుగున్నర సంవత్సరాల పాలనలో జరిగిన అభివృద్దికి చిహ్నంగా జెండా ఎగురవేసామన్నారు.కేవలం నియోజకవర్గ అభివృద్దికి 1200 కోట్లు నిధులు ఖర్చు పెట్టామన్నారు. ఎంపి సత్యవతి మాట్లాడుతూ దేశ పటంలో ఆంధ్ర రాష్ట్రం అగ్రగామిగా వెలుగొందడానికి జగన్ ప్రభుత్వమే కారణమన్నారు.ప్రజా స్పందన ప్రజలకు తెలియపరచడానికి ఈ కార్యక్రమం చేపట్టమని అక్టోబరు 26న ప్రారంభమైన ఈ యాత్ర ఈ మూడోవిడతో ముగిసిద్దన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అదీప్‌రాజు,పెట్ల ఉమాశంకర్, జిల్లా వైసిపీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్,ఎమ్మెల్సీ వరుద కళ్యాణి,ఎంపీపీ కలగా లక్ష్మీగున్నయ్య నాయుడు, జడ్పీటీసి దంతులూరి శ్రీధర్‌రాజు,వైస్ ఎంపీపీలు నమ్మి మీనా,పెంటకోట జ్యోతి, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, వైసిపీ మండల అధ్యక్షుడు మలసాల కిషోర్, మాజీ జడ్పీటీసి మలసాల ధనమ్మ,డెయిరీ డైరక్టరు మలసాల రమణారావు, నాయుకలు అభిమానులు పాల్గొన్నారు.

### జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపుపై

## రెండు, మూడు రోజుల్లో విధి విధానాలు

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయింపుకు సంబంధించి ప్రభుత్వం రెండు మూడు రోజుల్లో విధి విధానాలు ప్రకటిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు గురువారం విశాఖపట్నంలో ఒక ప్రకటన విడుదల చేశారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇటీవల క్యాబినెట్లో తీసికున్న నిర్ణయం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జర్నలిస్టుకు నేరుగా మూడు సెంట్లు స్థలం కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉండే వేలాది మంది జర్నలిస్టులకు ఒకే ఉత్తర్వులపై స్థలాల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఈనేపథ్యంలో సిఎం జగన్మోహన్‌రెడ్డి బుధవారం సాయంత్రం తనతో పాటు ఏపీడబ్ల్యూజేఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వెంకట్రావు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేసినట్లు పేర్కొన్నారు.

## కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ లోగో ఆవిష్కరణ



జగదాంబ, నవంబర్ 9,ప్రభాతవార్త

జాతీయస్థాయిలో కొత్తగా ప్రారంభించిన కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ లోగోను బుధవారం విశాఖపట్నం స్థానిక హోటల్‌లో ప్రారంభించారు. సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వికాస్‌పాండేచేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరింత మందికి తన సేవలను అందించాలనే ఆలోచనతో ఈ సంస్థను ప్రారంభించినట్లు చెప్పారు. తాను కన్స్యూమర్ రైట్స్‌కౌన్సిల్‌ను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. గతంలో తాను చేసిన సేవకు రాష్ట్రస్థాయిలో రెండు అవార్డులు, జాతీయస్థాయిలో ఆరు అవార్డులు పొందినట్టు తెలిపారు.అలాగే వివిధ ప్రభుత్వ విభాగాల నుంచికూడా ప్రశంసలు వచ్చాయన్నారు. వినియోగదారుల కోర్టులో భాధితుల తరుపునుంచి పోరాటంచేసి ఎంతో మందికి న్యాయం చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం, విజయవాడ ,కడప ప్రాంతాల్లోని వినియోగదారులు తరుపున కూడా ఎన్నో కేసుల నమోదుచేసినటు తెలిపారు.ఇందులో చాలా మందికి న్యాయం జరిగిందన్నారు.

## వివేకానంద సంస్థలో మెరుగైన వైద్యసేవలు

జగదాంబ, నవంబర్ 9, ప్రభాతవార్త



స్నేహసంధ్య ఏజ్‌కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో ప్రతి నెలరెండో గురువారం ఉచితంగా బిపి, షుగర్ వైద్యశిబిరంను ఆశ్రమంలోని రోగుల నిమిత్తం నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం ఈ వైద్య శిబిరం నిర్వహించినట్టు సంస్థ అద్యక్షుడు సూరాడ అప్పారావు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తగిన వ్యాయామం చేయాలని, భోజనం చేసి మందులు తప్పనిసరిగా వాడాలని, ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు.అందరూ ఈ ఉచిత వైద్యశిబిరాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. శ్యామల, పుండరీ, ప్రసాద్‌నాయుడు, సుమతి,శ్రావణి,కిరణ్ తదితర వైద్య బృందం పాల్గొన్నారు.

## మింత్రా దీపావళి ధమాకా ఇప్పుడు లైవ్‌లో..

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త

పండుగ సీజన్ అనేది వేడుక ఉత్సాహం అనంతమైన ఆనందాల సంపూర్ణ కలయిక ఈసీజన్ మరింత ప్రత్యేకంగా చేయడానికి మింత్ర దీపావళీ ధమాకాను అందుబాటులోకి తీసుకువచ్చింది నవంబర్ 1 ప్రారంభమైన ఈ ఫ్యాషన్ ఉత్పత్తుల విక్రయాలు నవంబర్ 11 వరకు కొనసాగుతుంది. బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్ నుంచిఫ్యాషన్ బ్యూటీ జీవనశైలి లో ఉత్పత్తులపై వినియోగదారుల నుంచి అధిక ఆసక్తిని దక్కించుకోనున్నాయి. కర్వా చౌట్ భైదూజ్ ధంతేరాస్, దీపావళీ, ఛత్‌పూజ, వంటి పండుగలు సమీపిస్తున్నందున వినియోగదారులు ఇంటికి సంబంధించిన ఉత్పత్తులు ప్రయాణం, ఉపకరణాలు బంగారు నాణేలు నగలు పాదరక్షలు గడియారాలతో సహా ఫ్యాషన్ బ్యూటీ జీవనశైలిలో అనేక రకాలు ఎంచుకోవచ్చు మింత్రా ఫ్యాషన్ ఫార్వర్డ్ వినియోగదారులకు 1.6ఇంటు కు పైగా స్టైల్స్‌ను అందస్తోంది. షాపర్ల కోసం ఆయా విభాగాలలో వివిధ ఉత్పత్తులు అద్భుతమైన ధరలకు అందుబాటులో మింత్రా 17000వృఢమైన కిరాణా నెట్‌వర్క్ పిన్ కోడ్‌లలో లాస్ట్ మైల్ సేవలను అందిస్తుంది.

## 3ఎఫ్ ఆయిల్ పామ్ గ్రీన్ ఫీల్డ్ ఆయిల్ ఫామ్ ప్రాసెసింగ్ మొదలు

అల్లిపురం, నవంబర్ 9, ప్రభాతవార్త

దేశంలోని ప్రముఖ ఆయిల్ పామ్ కంపెనీలలో ఒకటైన 3ఎఫ్ ఆయిల్ పామ్ రాష్ట్రంలోని రైతుల సుస్థిర అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో తమ అవగాహన ఒప్పందపు సంతకాలకు కొనసాగింపుగా ఆంధ్రప్రదేశ్‌లో భారతదేశం మొట్ట ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేసినట్లు ప్రకటించింది. తూర్పుగోదావరి నల్లజర్ల మండలం అయ్యవరం గ్రామంలో ని ఈ ఆయిల్ పామ్ ప్రాసింగ్ కాంప్లెక్స్‌కు భూమి పూజ నిర్వహించారు. 3ఎఫ్ ఆయిల్ పామ్ ఎండి సంజయ్‌గోయెంకా ఈసందర్భంగా మాట్లాడుతూ ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్ కోసం రూ. 250 కోట్లు ను 3ఎఫ్ ఆయిల్ పామ్ పెట్టుబడి పెడుతున్నారు. ఇప్పటికే ద్వారకా తిరుమల రోడ్డు లో 75ఎకరాల భూమిని కంపెనీ సేకరించిందని చెప్పారు.

## వ్యాపార రంగానికి విశాఖ ఎంతో అనుకూలం

### నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి



ఆరిలోవ, నవంబర్ 9, ప్రభాతవార్త

వ్యాపార రంగానికి ఎంతో అనుకూలమైన నగరం విశాఖ అని మేయర్ గొలగాని హరివెంకటకుమారి తెలిపారు. గురువారం 11వ వార్డు ఆరిలోవ బాలాజీనగర్‌లో ఎస్ ఎస్ కె ఎం ఎల్ జ్యువలరీ దుకాణాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరై ఆమె చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విశాఖలో పెట్టుబడులు పెట్టి వ్యాపారాలు చేసేందుకు పెట్టుబడిదారులకు విశాఖ నగరం ఎంతో అనుకూలమైనదని, పర్యాటక నగరంగా అభివృద్ధి చెందిన విశాఖ నగరంలో వ్యాపారులు తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకునేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వార్డు బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీను, ప్రొప్రైటర్ బోరడా రమణ, ఇజ్జాడ శివ, వైకాపా నాయకులు పి.ఐ.బాలరాజు పాల్గొన్నారు.

## ప్రజాశ్రేయస్సే సీఎం లక్ష్యం : కెకె రాజు



### -50వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహణ

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వ కార్యాక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు ఉడా కోలని సచివాలయం మాధవధార ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు , 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్ తో కలిసి పర్యటించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ప్రజా శ్రేయస్సు కోసం ప్రతి క్షణం పాటు పడుతున్నారని ప్రజలందరి సహకారంతో 2024లో ముఖ్యమంత్రిగా మళ్ళీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కొనసాగతారని అన్నారు. మండల అధ్యక్షులు కృష్ణారావు, మాస్టర్ వార్డు అధ్యక్షురాలు పప్పల సునీత, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి 50వ వార్డు నాయకులుశ్రీనివాస్, రాజు రామ్మోహన్ ఏవిఎన్ రాజు సబ్బవరపు శ్రీను, రాజేశ్వరరావు, పొన్నాడ అప్పారావు, నారాయణస్వామి, లక్ష్మణరావు సరస, చిరంజీవి, రఘు త్రినాథ్, సీనియర్ నేతలు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 44వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త



ఉత్తర నియోజకవర్గం 44వ వార్డు రామచంద్రనగర్లో 80లక్షల రూపాయల వ్యయంతో బీటీ రోడ్లు పలు అభివృద్ధి పనులు కోసం శంకుస్థాపన కార్యక్రమం జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిధిగా ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కెకె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఏఈ రమణమ్మ 44వ వార్డు నాయకులు సీతారాములు, దుర్గాప్రసాద్, సన్యాసిరావు, కన్నప్పడు, మహేష్, రాజు గోపి, వెంకట్ మల్లేశ్వరరావు, గ్రామ పెద్దలు, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు మేయర్, ఎంపి శంకుస్థాపన



ఆరిలోవ, నవంబర్ 9, ప్రభాతవార్త

స్థానిక 9వ వార్డులో అభివృద్ధి పనులకు వార్డు కార్పొరేటర్ ఉమ్మడి స్వాతి దాస్ ఆధ్వర్యంలో నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి, విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎంవీవీ సత్యనారాయణ శంకుస్థాపన చేశారు. విశాలాక్షినగర్ వెటర్నరీ కాలనీలో డ్రైనేజీ పనుల నిమిత్తం పూల కార్యక్రమాలతో శంకుస్థాపన చేశారు. అలాగే సంజయ్‌కాలనీలో నూతనంగా నిర్మించిన సామాజిక భవనాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖ నగర అభివృద్ధి తమ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. వార్డు అధ్యక్షులు నీలాపు మోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మారిశెట్టి నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మానికి ఆదిగురువు భారత్

జ్ఞానాపురం, నవంబరు 9, ప్రభాతవార్త



కార్తీకమాసంలో విరాట్ హిందూ సంఘ్ సంస్థ ఆధ్వర్యంలో భారీ దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు. డిసెంబరు 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మూడు రోజుల పాటు కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపద్యంలో తొలిసారిగా గురువారం నాడు సింహాచలం తొలి పావంచ, సింహాద్రినాథుని ప్రాంగణంలో హిమాలయ సౌర్య పీఠాధిపతి శ్రీ ప్రభాకర్ యోగి దీపోత్సవ కార్యక్రమ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆయన భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ దివ్యమైన కార్తీకమాసంలో కోటి దీపోత్సవాన్ని నిర్వహించడం శుభపరిణామంగా తెలిపారు. సనాతన ధర్మంతో కూడిన హిందుస్థాన్ అనేది ముడిపడి ఉందన్నారు. అలాగే డిసెంబరులో మూడు రోజులపాటు నిర్వహించనున్న కోటి దీపోత్సవం ఎంతో ఘనంగా జరగాలని ఆశీర్వదించారు. అలాగే డిసెంబరు 8వ తేదీన జ్ఞానాపురం శ్రీ యెర్నిమాంబ అమ్మవారి దేవాలయం నుంచి కళశాలతో బారీ ఊరేగింపు నిర్వహణతో ఈ కార్యక్రమం మొదలవ్వడం శుభపరిణామంగా స్వామీజీ పేర్కొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు పూడిపెద్ది శర్మ, మీసాల రవీంద్ర, నమ్మి రాజగోపాల్, బీసెట్టి నాగభూషణం, కాళ్ళ జగన్మోహన్, ఆర్. జయరాజ్, బూరాడ సాయి రోజా, బూరాడ జ్యోతి, బొమ్మకంటి రాధిక ,తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈలను డిజిటల్‌గా మారుస్తున్న జస్ట్ డయల్

అల్లిపురం, నవంబర్ 9, ప్రభాతవార్త

డిజిటలైజేషన్ వ్యాపార సాధికారత దిశగా రాజమండ్రి ప్రయాణంలో జస్ట్‌డయల్ కీలక పాత్ర పోషించింది నగరం అభివృద్ధి చెందుతున్న ఎంటర ప్రైజెస్ జస్ట్‌డయల్ డిజిటల్ శక్తి శకానికి నాంది పలికింది రాజమండ్రిలో ని స్థానిక వ్యాపారాలు తమ డిజిటల్ ఉనికిని మెరుగుపరచుకోవడానికి పోటీతత్వ ల్యాండ్ స్కేప్‌ను నావిగేట్ చేయడానికి ఈ ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించుకుంటున్నందున జస్ట్‌డయల్ నగరంలోని వ్యవస్థాపకులతో కలిసి పనిచేస్తునే డిజిటల్ సాధనాలతో కలిసి పనిచేస్తూనే డిజిటల్ సాధనాలతో వారికి సాధికారత కల్పిస్తుంది. ది సన్ ఇంజినీరింగ్ ఎంటర్‌ప్రైజెస్ యాజమాని నరేంద్ర మాట్లాడుతూ మా సంస్థ 2015లో జస్ట్‌డయల్ లో చేరినప్పటి నుంచి రిఫరెన్స్ లను అందించడంలో కీలకపాత్ర పోషిందింది జస్ట్ డయల్ లో మా స్థానాన్ని నిలబెట్టుకోవడానికి ఏటా పెట్టుబడి పెట్టడం కొనసాగిసు_త్నామ ఇది అసాధారణ ఫలితాలను తెస్తుంది మారుతున్న మార్కెట్ ట్రెండ్‌లతో మమ్మల్ని ఆప్‌డేట్ చేస్తుందన్నారు.

## 7వ రోజు కొండవాల ప్రాంతాల్లో గడపగడపకు మన ప్రభుత్వం

ఆరిలోవ, నవంబర్ 9, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతున్నారని ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవీవీ సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక 12వ వార్డు కొండవాల ప్రాంతాలోగల చినగదిలి, సాలిపేట, పెదగదిలి తదితర ప్రాంతాల్లో వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణిరామన్ ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్ళి ఇప్పటి వరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పలాలను వివరిస్తూ - ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. రానున్న ఎన్నికలలో మరలా ఏపీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని గెలిపించే దిశగా ప్రతి ఒక్కరు ఆయనను ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అల్లంపల్లి రాజబాబు, సత్తిమందారెడ్డి, కన్నెటీ సుబ్బారెడ్డి, బాలరాజు, ఈగల బుజ్జీ , కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తగెత్సెమనె ప్రేయర్‌హౌస్ మందిర ప్రతిష్ట



జగదాంబ, నవంబర్ 9, ప్రభాతవార్త

క్రైస్తవ మందిరం పరిశుద్ద స్థలంలో భక్తిశ్రద్దలతో దేవుణ్ణి మహిమ పరిచాలని రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.బొల్లవరపు జాన్‌వెస్లీ పేర్కొన్నారు. గెత్సె మనె ప్రేయర్‌హౌస్ చర్చి మందిర ప్రతిష్ట కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మందిర ప్రతిష్ట కార్యక్రమాన్ని శిలాఫలకం ప్రారంభించారు. ముందుగా చర్చి మందిర ప్రవేశం క్రైస్తవ నాయకులతోను, మత పెద్దలతోను సంఘ సభ్యులతో జరగడం ఐక్యతగా నిర్వహించడం సంతోషదా యకమన్నారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రెవరెండ్ ఎం.ప్రసాద్ వ్యవహరించి మాట్లాడుతూ ఈ చుట్టుపక్కల గ్రామాలకు మంచి పేరు తెచ్చే విధంగాఈ సంఘాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత సంఘ సభ్యులపై ఉందన్నారు.దేవుని మందిరంలో భయభక్తులతో మెలగాలని సూచించారు. అలాంటి వారి వల్ల సమాజానికి మేలు జరుగుతుందన్నారు. దేవుని మందిరంలో ఒక్కరోజు నివాసం ఉండడం అంటే అది వెయ్యిరోజులతో సమానమని బైబిల్‌లో తెలిపిన వ్యాఖ్యాన్ని గుర్తుచేసారు.దావీదు మహారాజుకు ఎంతో సంపదలు ఉన్నప్పటికి 'సదాకాలము నీ మందిరంలో నేను ఉండాలని' కోరుకున్నాడని, ఆ విధంగా మనం జీవించాలని పిలుపునిచ్చారు. ప్రార్థనతో ప్రతి సమస్యకు పరిష్కారం అవుతుందన్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు డా. జాన్‌వెస్లీని ఘనంగా సత్కరించారు. రెంరెండ్ టిజె కర్మేలు, పాస్టర్ తిమోతీ, పాస్టర్ ఇశ్రాయేలు,పాస్టర్ రామ్మోహనరావు, గంగాధర్‌రావు, అధిక సంఖ్యలో క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.

## గీతం బిజినెస్ స్కూల్ విద్యార్థుల జి-బజార్

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త



ఎంబిఎ బిబిఎమ్ తదితర కోర్సులు అభ్యసించే మేనేజ్‌మెంట్ విద్యార్థులలో వాణిజ్య నైపుణ్యాలను పెంచడానికి చిన్నపాటి వ్యాపారాలలో మెలకువలను అర్థం చేసుకోవడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఆధ్వర్యంలో గురువారం జి-బజార్ పేరిట ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు స్వయంగా రూపొందించిన గృహ అలంకరణ వస్తువులు గ్రీటింగ్ కార్డులు ఫోటోఫ్రేమ్‌లతో పాటు వివిధ ఫుడ్ స్టాల్స్‌ను జి-బజార్‌లో ఏర్పాటు చేశారు. గీతం ప్రొవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు ముఖ్య అతిధిగా హాజరై జి బజార్‌ను ప్రారంభించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదిలో నేర్చుకునే విద్యతో పాటు వాస్తవిక ప్రపంచంలో వ్యాపార లావాదేవీలు జరిగే తీరుతెన్నులను లోతుగా అర్థం చేసుకోవడానికి ఈ తరహా జి బజార్‌లు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థి దశలో స్వయంగా వ్యాపార సూత్రాలను అర్థం చేసుకోవడం వల్ల నాణ్యతా ప్రమాణాలు, మార్కెటింగ్ ధరల నిర్ణయం కొనగోలు దారుల అసక్తి అభిరుచి తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు. కార్యక్రమంలో గీతం వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ చైర్‌పర్సన్ డాక్టర్ ఐ బంగారురాజు, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ పిజి కోర్సుల విభాగం డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ పి మంజశ్రీ సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు పాల్గొన్నారు.

## పరిశోధన పత్రాల ప్రచురణ ద్వారా గుర్తింపు



### -గీతం బెంతెమ్ సైన్స్ వర్క్‌షాప్‌లో నిపుణులు

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త

విశ్వవిద్యాలయాలలో పనిచేసే అధ్యాపకులు బోధనతో పాటు పరిశోధనలు జరపడం వాటిని ప్రఖ్యాత జర్నల్స్‌లో ప్రచురణ అయ్యే విధంగా కృషి చేసినప్పుడే అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని అయితే దీనికి తగినంత ముందస్తు శిక్షణ అవగాహన అవసరమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం బెంతెమ్ సైన్స్ ప్రచురణ సంస్థ నిర్వహించిన వర్ క్షాప్‌లో నిపుణులు పేర్కొన్నారు. గీతం నాలెడ్జి రిసోర్స్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బెంతెమ్ సైన్స్ ప్రచురణ సంస్థ అకడమిక్ రిలేషన్స్ డైరెక్టర్ గరేత్ డైక్ మాట్లాడుతూ తాము 160కి పైగా ముద్రణ ఆన్‌లైన్ జర్నల్స్‌ను ప్రచు రిస్తున్నామని వీటికి దాదాపు 30 శాతం శాస్త్ర విజ్ఞాన పరిశోధన పత్రాలు భారతీయ విశ్వవిద్యాలయాల నుంచి అందుతున్నాయని వెల్లడించారు. జర్నలస్స్‌లో తమ పరిశోధన పత్రాలను పంపేవారిని సంపాదక వర్గం తీవ్రంగా పరిగణిస్తుందని ప్లాగరిజం గుర్తించేందుకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ లు అందుబాటులోకి వచ్చేయన్నారు. ప్రచురణ కోసం పరిశోధన పత్రాలు పంపే వారు ఆంగ్లభాష విషయంలో జాగ్రత్త తీసుకోవాలని ముఖ్యంగా పదగంభీరం కోసం క్లిష్టమైన పదాలను వాడకుండా అందరికి సులువుగా అర్థం అయ్యే శాస్త్ర విజ్ఞాన భాషను ఉపయోగించాలన్నారు. పరిశోధన ఫలితాలను వెల్లడించే క్రమంలో సరికొత్త పంధాలో తాము ఏవిధంగా పరిష్కార మార్గాలు సూచిస్తున్నామో వివరించాలన్నారు. జర్నల్స్ లో పరిశోధన పత్రాలు ప్రచురించకుండా తిరస్కరణకు గురైతే అందుకు చింతించకుండా సంపాధక వర్గానికి కారణాలు తెలిపమని కొరవచ్చునని తద్వారా మెరుగైన పద్దతిలో పరిశోధన పత్రాలను రచించడం సాధ్యపడుతోందన్నారు. బెంతెమ్ సైన్స్ గ్లోబల్ లైసెన్సింగ్ అధిపతి డాక్టర్ లెటివ్ స్టార్మ్ భారతీయ విభాగం ప్రతినిధి కమల్‌బాబు, గీతం గ్రంధాలయ అధికారి డాక్టర్ సిబి ప్రసాద్ పాండా వివిధ విభాగాల పరిశోధకులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## డాక్టర్ రమాదేవికి ప్రతిష్టాత్మకమైన జెండర్ డైవర్సిటీ ఐకాన్ అవార్డు

జగదాంబ, నవంబర్ 9,ప్రభాతవార్త



ఇండియన్ స్టీల్ అసోసియేషన్ వారి జెండర్ డైవర్సీటీ ఐకాన్ అవార్డు జెండర్ డైవర్సిటీ ఐకాన్ ప్రతిష్టాత్మక అవార్డును ఆర్ఐఎన్ఎల్‌కు చెందిన డాక్టర్ రమాదేవి సాధించారు. ఈనెల 7న న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన జెండర్ డైవర్సిటీ ఐకాన్ అవార్డును ఇండియన్ స్టీల్ అసోసియేషణ్ ఆర్ఐఎన్ఎల్ జిఎం (పిపిఎం అండ్ సిటిక్యూఎం-ప్రొడక్షన్ ప్లానింగ్ అండ్ మానిటరింగ్ అండ్‌కాస్ట్ అండ్ టోటల్ క్వాలిటీ మేనేజ్‌మెంట్) డాక్టర్ జి.రమాదేవి ప్రదానం చేసింది.అదే కార్యక్రమంలో డాక్టర్ జి.రమాదేవికి 'వింగ్స్ ఆఫ్ స్టీల్ అవార్డు' గ్రహీతలందరిలో ఒక వ్యక్తి మాత్రమే ప్రతిష్టాత్మకమైన జెండర్ డైవర్సిటీ ఐకాన్ అవార్డును అందించారన్నారు.ఈ గొప్ప ప్రతిష్టాత్మకమైన జెండర్ డైవర్సిటీ ఐకాన్ అవార్డును గెలుచుకున్నందుకు డాక్టర్ జి రమాదేవిని అతుల్‌భట్, సిఎండి ఆర్ఐఎన్ఎల్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది ఆర్ఐఎన్ఎల్‌కి గొప్ప గర్వకారణం అని అభివర్ణించారు.


## రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు అనకాపల్లి జిల్లాలో అనకాపల్లి, అనకాపల్లి టౌన్, అచ్చుతాపురం, రోలుగుంట, దేవరాపల్లి, చీడికాడ, రావికమతం, రాంబిల్లి, బుచ్చియ్యపేట, కె.కోటపాడు, సబ్బవరం, పెందుర్తి, నాతవరం, పాయకరావుపేట టౌన్, రూరల్ విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో 10-11-2023 శుక్రవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం

ఫోన్ నెంబర్ 9052142215, 94906 60993


## రేషన్ సరుకుల పంపిణీలో అలసత్వం వద్దు

### - రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు ఈ.లక్ష్మిరెడ్డి



విశాఖసిటీ నవంబర్ 9, ప్రభాతవార్త

రేషన్ సరుకులు పంపిణీలో ఎలాంటి జాప్యం చేయరాదని ఎండియు వాహనాల ద్వారా సకాలంలో లబ్దిదారులకు సరుకులు అందజేయాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు ఈ.లక్ష్మిరెడ్డి నిర్వాహకులను, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం ఆయన నగరంలో పలు రేషన్ డిపోలు ,అంగన్వాడి సెంటర్,ప్రాధమిక పాఠశాల , మధ్యాహ్న భోజన పధకాలను తనిఖీ చేసి తగు సూచనలు ఇచ్చారు. పంపిణీ లో పొరపాట్లు జరిగితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పౌరసంఘాల అధికారి సూర్యప్రకాష్ రావు, ఇతర శాఖ అధికారులతోకలిసి ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి చినగదిలి మండలంలో పలు రేషన్ డిపోలను, రేషన్ పంపిణీ వాహనాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఆరిలోవ అంబేద్కర్ నగర్లో గల రేషన్‌డిపో నెంబర్ 228 లో తనిఖీ నిర్వహించి అక్కడ ఐదు క్వింటాల్ బియ్యం తక్కువగా ఉండడం చూసి షాప్‌ను సీల్ వేయించి 6ఏ కేసు నమోదు చేయమని డిఎస్ఓకు ఆదేశించారు. స్టాక్ సరిపడ లేకపోవడం రిజిస్టర్ నిర్వహణ సరిగా లేకపోవడంపై ఆ సంతృప్తి వ్యక్తం చేశారు. బియ్యం పంపిణీ వాహనంలో పంచదార గోధుమపిండి నందు వ్యత్యాసంఉన్నట్లు గుర్తించారు. బియ్యం పంపిణీ వాహనదారుడు అక్రమాలకు పాలుపడుతున్నట్లు ఆహార కమిషన్ సభ్యులు గుర్తించి తగు చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా పౌరసరఫరాల అధికారికి ఆదేశించారు. ఆరిలోవ అంగన్వాడీ 6 లో గుడ్లు ఎక్కువగా ఉండడం కనుగోన్నారు. సూపర్వైజర్ సరియైన తనిఖీలు జరుపనందుకు సూపర్వైజర్, అంగన్వాడీ సహాయకురాలు కిమెమోజారీ చేయాలని ఐసిడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కు ఆదేశించారు. అడివివరం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు భోజనం తనిఖీ చేసి అక్కడ భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఐసిడియస్‌పిడి వెంకటేశ్వరి, డియమ్ సివిల్ సప్లై రాజేశ్వరీ, డిఇఓ చంద్రకళ, లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్ రామారావు, రెవెన్యుఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.


ఇండియన్ బ్యాంక్ సరస్వతీ పార్క్ శాఖ

డి.నెం.30-15-176, సరస్వతీ పార్క్ జంక్షన్, విశాఖపట్నం. ఫోన్:0891-2567933

బంగారు నగల వేలము నోటీసు

| సం | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | నికర బరువు |
|---|---|---|---|
| 1. | 7041039053 | [illegible] | 119.700 |

ప్రదేశం : సరస్వతీ పార్క్
తేది : 10-11-2023

సం/- అధీకృత అధికారి, ఇండియన్ బ్యాంక్, సరస్వతీ పార్క్ శాఖ

## ప్రధానమంత్రి ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ



చోడవరం, నవంబర్ 9, ప్రభాతవార్త

చోడవరం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో గురువారం ప్రధానమంత్రి ఉజ్వలయోజన పథకం కింద ఉచిత గ్యాస్ కలెక్షన్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చేతుల మీదుగా పంపిణీ చేశారు.సుమారు 250 కనెక్షన్స్ రూ.6వేలు విలువ గల గ్యాస్ కనెక్షన్స్ లబ్ధిదారులు సద్వినియోగ పరచుకోవాలని కార్యక్రమం లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ శ్రీకరణం ధర్మశ్రీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్పి గ్యాస్ డీలర్ విజయ్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యరావు, ఓరుగంటి నెహ్రూ, బండి శ్రీను, దేవరపల్లి సత్య, లబ్ధిదారులు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పురస్కారం అందుకున్న కేఎన్ఆర్‌కి అభినందనల వెల్లువ



గాజువాక నవంబర్ 9,ప్రభాతవార్త

రాజమాత భారత్ గౌరవ్ పురస్కార్ అవార్డు గ్రహీత కేఎన్ఆర్ కు గురువారం రాగరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ద్వారపూడి సురేష్ రెడ్డి అభినందనలు తెలిపారు. బీజేపి మహిళా మోర్చా ఉత్తరాంధ్ర ఇంచార్జ్ వి.రోహిణి, భువనేశ్వరి, బీజేపి నాయకులు పొడిమేర శ్రీను, సోంబాబు, బొండా యల్లాజీ, శ్రీరామ్మూర్తి, కానూరు అప్పలరాజు, శ్రీనివాస్, నాగేశ్వరరావు తదితరులు శాలువాతో సత్కరించి అభినందించారు. కాపు సంఘం నాయకులు మదక రమేష్ ఆధ్వర్యంలో లంకెలపాలెం సంఘం నాయకులు, జిల్లా మాదిగ సంఘం నాయకులు తదితరులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ గాజువాకలో అన్ని వర్గాల వారికి చేయూత నిస్తూ విశేష సేవలందిస్తున్న కే.ఎన్.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కరణంరెడ్డి నరసింగరావు ఎంతో మందికి స్ఫూర్తి ప్రదాత అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి తన సేవలను మరింత పెద్ద సంఖ్యలో పేదలకు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తమలంపూడి రాఘవరెడ్డి, వెలగ విజయ్ కుమార్, వడ్డేపల్లి సంతోష్ కుమార్, రమేష్, మనీ, మధు, జాను, అప్పారావు, ఎస్.కె నాగూర్, గౌతమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కు కర్మాగారం ప్రభుత్వ రంగ సంస్థగా కొనసాగే వరకు పోరు ఆపేది లేదు



గాజువాక, నవంబర్ 9,ప్రభాతవార్త

ఉక్కు నష్టాలకు కేంద్రమే బాధ్యత వహించాలని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపడుతున్న రిలే దీక్షలు గురువారంతో 1001 రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో ఏ.ఎం.ఎస్.ఎంఆండ్ ఎన్ఈఎం విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు. దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి ఆదినారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారానికి స్వంత గనులు కేటాయించక పోవడం వల్లే ఉక్కుకి నష్టాలు వస్తున్నాయని అన్నారు. సకాలంలో రామెటీరియల్ సరఫరా జరగక పోవడం, తద్వారా రామెటీరియల్స్ అధిక ధరలకు కొనడం మూలంగా ఉక్కుకు తీవ్ర నష్టం ఏర్పడిందని అన్నారు. ఉక్కు కర్మాగారం ప్రభుత్వ రంగ సంస్థగా కొన సాగే వరకు పోరు ఆపేది లేదన్నారు. బుధవారం జరిగిన ఉక్కు రోజుల దీక్షల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. పోరాట కన్వీనర్ జె. అయోధ్య రామ్, నాయకులు జె.రామకృష్ణ, ఉద్యోగులు డి.దేముడు, జి.ఆనంద్, ఎం.కె.వి రాజేశ్వరరావు, డి.రమేష్, వర్మ, టి.వి మోహన్ కుమార్, కె.ఆర్ కె రాజు, దాసరి శ్రీనివాస్, జీవి రమణా రావు, మహ్మద్, ఎన్.నర్సింగరావు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల విశ్వాసం కోల్పోయిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం



గాజువాక, నవంబర్ 9,ప్రభాతవార్త

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని, ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగు దేశం పార్టీ జనసేన కూటమికి ప్రజలు బ్రహ్మరథం పడతారని మాజీ ఎమ్మెల్యే తెదేపా విశాఖ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గాజువాక తెదేపా కార్యాలయంలో గురువారం 64,65,79,85 వార్డుల కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పల్లా మాట్లాడుతూ భవిష్యత్తు గ్యారంటీకి బాబు ష్యూరిటీ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజలు తీసుకువెళ్లాలని అన్నారు. ఓట్లు తొలగించి అరాచకాలకు పాల్పడుతున్న వైసిపి తీరును ఎండగట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, 79వ కార్పొరేటర్ రౌతు శ్రీనివాస రావు, 85వవార్డ్ అధ్యక్షులు కర్రి దశంధ్ర, ప్రధాన కార్యదర్శి ఏంచెల రాజు, 79వ అధ్యక్షులు మచ్చ శివకుమార్, ప్రధాన కార్యదర్శి బర్బిరి సూర్య 64వ అధ్యక్షులు కొవిరి గౌరినాయుడు, 65వ అధ్యక్షులు రట్టి దాసు, గాజువాక నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సుజాత, సమ్మిడి ఉమ తదితరులు పాల్గొన్నారు.

## గౌరీ పరమేశ్వరి ఉత్సవాలకు ఏర్పాట్లు



గాజువాక, నవంబర్ 9,ప్రభాతవార్త

గౌరీ పరమేశ్వరుల మహోత్సవాల్లో భాగంగా పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం 60వ వార్డు ఇందిరా కాలనీ అశోక్ నగర్ గౌరీ పరమేశ్వరుల ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం ఆలయ ప్రాంగణంలో ముహూర్తపురాటను ప్రతిష్ఠించడం జరిగింది. ఈ శుభకార్యానికి ఆలయ గౌరవ అధ్యక్షులు, నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఏటా ఈ ప్రాంతంలో శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించ బడుతున్నాయని, ఈ నెల కార్తీక మాసం నెల రోజులపాటు అతి పవిత్రంగా స్థానిక గౌరీ పుత్రులతో పాటు స్థానికులు అందరూ కలిసి భక్తి భావాలతో గౌరీ పరమేశ్వరుని కొలుస్తారని దీనిలో భాగంగానే ఈ ముహూర్త రాటను ప్రతిష్ఠించడం జరిగిందని అన్నారు. ఈ పండుగలో పాల్గొని ఈ మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దాడి నాగరాజు, ఉపాధ్యక్షులు ఫిలిప్స్ అప్పలనాయుడు, కార్యదర్శి సరగడం సూరిబాబు, కళ్ల సతీష్, కోశాధికారి పోలమర శెట్టి అప్పారావు, బుద్ధా లక్ష్మణరావు, సరగడం రాము, దాడి త్రినాథ్, దాడి వెంకటరావు, బొడ్డేట జగదీష్, స్థానిక మహిళలు భక్తులు, పాల్గొన్నారు.

## దువ్వాడ పోలీస్ స్టేషన్లో కోఫ్లా బర్డే....!

### -ఆలస్యంగా వెలిగి చూసిన వైనం....



గాజువాక, నవంబర్ 9, ప్రభాతవార్త

బాధితులకు అండగా ఉంటూ ప్రజా సమస్యలు తీర్చవలసిన పోలీస్ సిబ్బంది క్రికెటర్ల వేడుకలలో మునిగితేలు సిగ్గుచేటు. దువ్వాడ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. వివరా ల్లోకెళ్తే... దువ్వాడ పోలీస్ స్టేషన్లో క్రైమ్ సిబ్బంది కోఫ్లా బర్డే వేడుకలు నిర్వహించారు. వారి సొంత ఇల్లు లాగా బర్డే ఫంక్షన్ చేయడం పట్ల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. విధులను సక్రమంగా నిర్వహించి పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయవలసిన సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా స్టేషన్లో బర్డేలు చేయడం పట్ల పలువురు విమర్శలను వ్యక్తం చేస్తున్నారు. పోలీస్‌స్టేషన్లో చట్టవిరుద్ధమైన కార్యక్రమాలు చేయడం ఎంతవరకు సబబు అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. దువ్వాడ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ సిబ్బంది తీరుపై బహిరంగ విమర్శలు వినిపిస్తున్నా అడిగే నాథుడు లేకపోవడం వల్ల ఇంత జరుగుతుందనేది జగమెరిగిన సత్యం. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించాలని పలువురు కోరుతున్నారు.

## అరకులోయలో పర్యటించిన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకర్రావు

### ఎమ్మెల్యే చెట్టి పాల్గునతో కలిసి సందర్శిత ప్రాంతాలు సందర్శన



అరకులోయ, నవంబర్ 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనలో భాగంగా గురువారం రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివి జి శంకర్రావు అరకులోయలో పర్యటించారు. దీనిలో భాగంగా స్థానిక సందర్శిత ప్రాంతాలైన గిరిజన మ్యూజియం తిలకించగా, కాఫీ హౌస్ను స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గునతో కలిసి సందర్శించారు. అంతకు ముందు అరకులోయ కంఠం బొంసుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో జరుగుతున్న అండర్ 14 విభాగంలో జరుగుతున్న వాలీబాల్ క్రీడలను ఆయన గురువారం సందర్శించారు. పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో విద్యార్థుల్లో టీం స్పిరిట్ పెరుగుతుందని చెప్పారు. క్రీడలతో మంచి క్రమశిక్షణ అలవడుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులు జాతీయ స్థాయి క్రీడల్లో కూడా రాణించాలన్నారు. విభిన్న వాతావరణ పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. అనంతరం కొత్త భల్లుగుడ బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్టీ కమిషన్ చైర్మన్ శంకర్రావుకు, స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గున కు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు థింసా డాన్స్‌తో స్వాగతం పలికారు. కాగా కమిషన్ చైర్మన్ ఎదుటే బాలికల గదిని సందర్శించి విద్యార్థులకు ఆంగ్ల పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థులతో ఆంగ్ల పదాలను చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. బాలికలకు హక్కులపై అవగాహన ఉండాలన్నారు. అక్కడ నుండి కమిషన్ చైర్మన్ కొత్తభల్లుగుడ గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలను నివారించాలని సూచించారు. బాలికలను బాగా చదివించాలని గ్రామస్తులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక విద్యా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని చెప్పారు. కార్యక్రమంలో ఆయన శాసనసభ్యులు చెట్టి పాల్గున మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజనుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని చెప్పారు. గిరిజన హక్కులు చట్టాల పరిరక్షించడానికి ప్రత్యేకంగా ఎస్టీ కమిషన్ను ఏర్పాటు చేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ.కొండలరావు, తహశీల్దార్ వేణుగోపాల్, ఎంపిడీవో వెంకటేష్, ఎస్టీ కమిషన్ సభ్యురాలు రామలక్ష్మి, తడబారికి లిల్లీ సురేష్, జడ్పిటిసి శెట్టి రోషిని, ఎంపిటిసి దురియా ఆనందరావు, వైసిపి జోనల్ అధ్యక్షులు విశ్వ, కమిడి అశోక్, సమర్థి రఘునాథ్ పాల్గొన్నారు.

## దీపావళి పండుగ దగ్గరకు వస్తున్న జీతాలు అందని వైనం



పీఎం పాలెం, నవంబర్ 9, ప్రభాతవార్త

వైద్య ఆరోగ్య శాఖ ( ఎన్‌హెచ్ఎం)లో పనిచేస్తున్న సిబ్బందికి నేటికీ జీతాలు అందలేదు. ప్రతి నెల ఇదే వైనం. రాష్ట్రంలో నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న సుమారుగా 22,000 మందికి అక్టోబర్ నెల జీతం అమ్మ లేదు. ప్రతి నెల ఎలా ఇదే వైనంతోనే ఎన్‌హెచ్ఎం ఉద్యోగస్తులు ఇక్కట్లు పడుతున్నారు. ఇప్పుడు వరకు జీతాలు అందకపోతే వాళ్లు నిత్యావసర సరుకులు గాని ఇంటి రెంట్లను గాని స్కూలు ఫీజులు గాని ఏ విధంగా చెల్లిస్తారు. అలాగే పండగ దగ్గరికి వస్తున్నా కుటుంబ ఖర్చులకు జీతాలు లేకపోతే ఎలాగా బతకగలరు. అలాగే విశాఖపట్నం జిల్లాలో నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న సుమారుగా ఉమ్మడి జిల్లాలో అయితే 1500 పైగా సిబ్బంది ఉన్నారు. జిల్లాలో చాలామంది చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎలా ప్రతినెలా నిరంత పని చేయించుకుని జీతాల కోసం అడిగించుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వస్తుంది అని సిబ్బంది సిబ్బంది ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పేట అసెంబ్లీ నియోజకవర్గంలో పేద విద్యార్థులకు బాసటగా ఉంటా

### స్టీల్‌ప్లాంట్ వైద్య విభాగం ఏజీఎం డా. ప్రకాశ రత్నం



పాయకరావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయ సాధన కోసం పేద విద్యార్థులకు బాసటగా నిలబడతానని పాయకరావుపేట వైసీపీ టికెట్ ఆశావహులు, స్టీల్‌ప్లాంట్ వైద్య విభాగం జనరల్ మేనేజర్ డా.ప్రకాశరత్నం భరోసా ఇచ్చారు. రానున్న చిల్డ్రన్స్ డే సందర్భంగా మండలంలోని గుంటపల్లి ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఆరుగురు టాలెంటెడ్ పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున నగదును ఆ పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గురువారం ఆయన వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ వైద్య విభాగం సహాయ జనరల్ మేనేజర్ డాక్టర్ తాడి ప్రకాశ రత్నం మాట్లాడుతూ పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో త్వరలో ఉచిత వైద్య ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వాసులకు వైద్య, ఆరోగ్య పరంగా ఏ సమస్య వచ్చినా తన వంతు పూర్తి సహాయ సహకారాన్ని అందజేస్తానన్నారు. కాగా విశాఖ స్టీల్ ప్లాంట్‌లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రకాశ రత్నం ఇటీవల వరకు గాజువాక పరిసర ప్రాంతాల్లో ఎన్నో ధార్మిక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఆయన పేద ప్రజలకు అందించిన వైద్య సేవలు సహా ఇప్పటి వరకు అనేక సేవా కార్యక్రమాలను చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా డాక్టర్ ప్రకాశ రత్నం గుర్తుచేశారు. పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసీపీ టికెట్ ఆశిస్తున్న తనకు పార్టీ అధిష్టానం ఆశీస్సులతో నియోజవర్గం వాసులకు సేవ చేసుకుంటూ ఏ కష్టం వచ్చినా నిత్యం అందుబాటులో ఉంటానని స్టీల్ ప్లాంట్ వైద్య విభాగం ఏజిఎం డాక్టర్ ప్రకాశ రత్నం తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీ ప్రకాష్‌లో ధన్వంతరి జయంతి వేడుకలు

పాయకరావుపేట నవంబర్ 9, ప్రభాతవార్త

జాతీయ ఆయుర్వేద దినోత్సవ సందర్భంగా స్థానిక శ్రీ ప్రకాష్ ఆయుర్వేద ఆసుపత్రిలో ఆయుర్వేద మూల పురుషుడు ధన్వంతరి జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించినట్లు శ్రీ ప్రకాష్ ఆయుష్ చారిటబుల్,రీసెర్చ్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సిహెచ్.వికె. నరసింహారావు గురువారం తెలిపారు. సర్వ జనుల ఆరోగ్యం సుభిక్షంగా ఉండాలన్న ఆయుర్వేద మూల పురుషుడు ధన్వంతరి ఆశయ సాధన కోసం ధన్వంతరి హోమం నిర్వహించబడుతల పెట్టినట్లు ఆయన తెలిపారు. ఆయుర్వేద వైద్య రంగంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, భారతదేశంలో ప్రముఖ అష్ట వైద్య శాలగా గుర్తింపు పొందిన కేరళకు చెందిన పూంతొట్టం ఆయుర్వేదాశ్రమ్ ఫౌండర్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పిఎమ్ఎస్ రవీంద్రనాథ్, తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరులోని సాయిగ్రామ్ ఆయుర్వేద హాస్పిటల్, రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌లు అతిధులుగా హాజరవుతారని శ్రీ ప్రకాష్ ఆయుష్ చారిటబుల్, రీసెర్చ్ ట్రస్ట్ ఫౌండర్ ట్రస్టీ సిహెచ్.వికె. నరసింహారావు తెలిపారు.

## పేటలో ఘనంగా సర్పంచ్ ఉషశ్రీ ప్రసాద్ జన్మదిన వేడుకలు



పాయకరావుపేట నవంబర్ 9, ప్రభాతవార్త

పంచాయితీ సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్ జన్మదిన వేడుకలు పాయకరావుపేట పట్టణంలో గల తమ స్వగృహం వద్ద కుటుంబ సభ్యులు, బంధుగణం, ప్రజా ప్రతినిధులు సహా స్నేహితులు, అభిమానగణం ఆనందోత్సాహాలు, అభినందనల నడుమ గురువారం ఘనంగా జరిగాయి. సర్పంచ్ ఉషశ్రీ ప్రసాద్‌కు అభిమానులు పలువురు హ్యాపీ బర్త్డే టూ యు మేడం అంటూ పుష్ప గుచ్ఛాలతో ఆమెను అభినందించారు. ఉషశ్రీ ప్రసాద్‌కు జన్మదిన శుభాకాంక్షలు ఇక్కడకు విచ్చేసిన ఆమె అభిమానగణం సాధర స్వాగతంతో ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ దేవుని కోరి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర దళిత నాయకులు పెదపాటి మేఘరంజన్, దళిత యువ నాయకులు ఇంజరపు సూరిబాబు, తాటిపాక లోవరాజు, ఇంజరపు నరసింహమూర్తి కువల కుమార్, పల్ల ప్రసాద్, బోడపాటి శ్రీను, గుల్ల నాగ దండ లోవరాజు, గాతాడ అప్పారావు, దువ్వాడ లక్ష్మణరావు, గుర్రె మోసే, చిరుకూరి నాగరాజు, పాదపాటి నూకరాజు, ఇంజరపు తేజ తదితర శ్రేయోభిలాషులు సర్పంచ్ ఉషశ్రీ ప్రసాద్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కర్రల ట్రాక్టర్ ఇంజన్ బోల్తా డ్రైవర్ మృతి



పాయకరావుపేట, నవంబర్ 9, ప్రభాతవార్త

పట్టణంలోని షుగర్ ఫ్యాక్టరీ సమీపంలో గల పటేల్ చెక్కల మిల్లు వద్ద ట్రాక్టర్ ఇంజన్ బోల్తా కొట్టిన ప్రమాదంలో డ్రైవర్ బోడపాటి జగ్గులు(55) అక్కడికక్కడే సంఘటన ఒకటి చోటు చేసుకున్నది.గత రాత్రి జరిగిన ఈ ప్రమాదానికి సంబంధించి స్థానిక ఎస్సై రమేష్ అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.నక్కపల్లి మండలం రెబాక గ్రామం నుంచి స్థానిక చెక్కల మిల్లుకు ఏపీ 39 ఎక్స్1649 నెంబర్ గల ట్రాక్టర్ పై డ్రైవర్ సుమారు ఎనిమిది టన్నుల బరువు గల వేపకర్రలు ట్రాక్టర్‌లో వేసుకొని ఇక్కడ రవాణా చేస్తున్నారు. అయితే ట్రాక్టర్‌లో ఉన్న దుంగలను సామిల్లుకు తీసుకు వచ్చిన తర్వాత అన్లోడ్ చేయడం కోసం ట్రాక్టర్‌ను వరుస క్రమంలో పెడుతుండగా తొట్టిలో ఉన్న కర్రల బరువు ఎక్కువైపోవడం వలన ప్రమాదవశాత్తు ట్రాక్టర్ ఇంజిన్ పైకిలేచి పోవడంతో ఈ సంఘటన సంభవించింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ వెనుక ఉన్న ట్రాలర్‌లో దుంగలు ఇంజన్‌కి మధ్యలో గల సీటు భాగంలో డ్రైవర్ జగ్గులు ఇరుక్కుపోవడంతో తల నలిగిపోయి ఊపిరాడక డ్రైవర్ మృతి చెందినట్లు ఎస్సై రమేష్ తెలిపారు. మృతుడి కుమారుడు బోడపాటి వెంకటరమణ ఫిర్యాదు మేరకు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.అప్పలరాజు ఆదేశాల మేరకు ఎస్సై రమేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు జగ్గులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

## సీతంలో జాతీయ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



మాధవధార, నవంబర్ 9, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు ఆతిథ్యమిచ్చింది. ఈ కార్యక్రమంలో వర్ధమాన పారిశ్రామికవేత్తలు, అధ్యాపకులు, వ్యాపార మరియు ఆవిష్కరణ ప్రపంచంలోకి ప్రవేశించడానికి ఉత్సాహంగా ఉన్న విద్యార్థులు సమావేశమయ్యారు. ఈ కార్యక్రమానికి నేనోలైట్ ఇన్ఫ్రాటెక్ వ్యవస్థాపకులు బి.ఆర్.ప్రదీప్ వర్మ, ధీరజ్ వర్మ విశిష్ట వక్తలుగా విచ్చేశారు. వారి విశేషమైన ప్రయాణాలు విద్యార్థులలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మార్గదర్శక కాంతిగా పనిచేస్తాయని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ధీరజ్ వర్మ తన ప్రసంగంలో వ్యవస్థాపకతలో సృజనాత్మకత, అనుకూలత ప్రాముఖ్యతను వివరించారు. ఏదైనా విజయవంతమైన వెంచర్‌కు ఆవిష్కరణ మూలస్తంభమని ఆయన చెప్పారు. వృద్ధికి అవకాశాలుగా సవాళ్లను స్వీకరించమని హాజరైన వారిని ప్రోత్సహించారు. ప్రదీప్ వర్మ, నిర్మాణ పరిశ్రమలో స్థిరమైన పరిష్కారాలను అభివృద్ధి చేయడం గురించి వివరించారు. సీతం డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణ రావు, ఎంట్రప్రెన్యూర్‌షిప్ అనేది వ్యాపారానికే పరిమితం కాదని, వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించడం, సానుకూల సామాజిక ప్రభావాన్ని సృష్టించడమని వివరించారు. సీతం ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, విద్యార్థులందరూ తమ సృజనాత్మక శక్తులను ఉపయోగించుకోవాలని ప్రోత్సహిం చారు. వారి వ్యవస్థాపక ప్రయత్నాలు భవిష్యత్తును పునర్నిర్మించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని నొక్కి చెప్పారు. ఈడీసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ జి.రవికిషోర్, సీతం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రా ద్వారా బాణాసంచా విక్రయ దుకాణాల కేటాయింపు



నర్సీపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త

నర్సీపట్నంలో బాణాసంచా దుకాణాలకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో డ్రా తీశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో 55 మంది దుకాణదారులకు వారి చేత డ్రా తీయించి షాపులను కేటాయించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పారదర్శకంగా అందరి సమక్షంలో డ్రా తీసి షాపులను కేటాయించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రవిబాబు, దుకాణాదారులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుడిని నియమించేందుకు దరఖాస్తులు ఆహ్వానం

నర్సీపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త

నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ స్థాయి కెమిస్ట్రీ బోధించుటకు అతిథి అధ్యాపకుడిని నియమించుటకు ఎమ్మెస్సీ కెమిస్ట్రీలో 55 శాతంతో ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రాజు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 14తేదీ ఒరిజినల్ సర్టిఫికేట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. అలాగే కళాశాల ఆవరణలో మొక్కలకు నీరు పోయుటకు, వాటి నిర్వహణ నిమిత్తం గార్డెనర్ పోస్టుకు తాత్కాలిక పద్ధతిన నియమించుటకు ఆసక్తి ఉన్న అభ్యర్థులు 14న కళాశాలకు హాజరు కావాలని కోరారు.

## సీతంలో సాంకేతిక రంగంలో ముఖ్యమైన యాంత్రిక నాణ్యత అంశాలపై కార్యశాల



మాధవధార, నవంబర్ 9, ప్రభాతవార్త

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గురువారం మెకానికల్ విభాగానికి చెందిన రెండు, మూడు, నాలుగో సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు అప్లికేషన్స్ ఆఫ్ నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ మెథడ్స్ అనే అంశంపై ప్రత్యేక కార్యశాల నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి ఎన్.డి.టి ట్రైనర్ డి.వి.వి నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఈ కోర్స్ ప్రాముఖ్యతను, ఈ ఎన్డిటిని ఉపయోగించడం ద్వారా పరిశ్రమలోని యంత్రసామాగ్రి, పరికరాల నాణ్యతను, మన్నికను పెంపొందించవచ్చని విద్యార్థులకు పూర్తి స్థాయిలో దీని గొప్పతనాన్ని తెలియజేసి, విద్యార్థుల్లో శిక్షణ నైపుణ్యాలపై ఆసక్తి కలిగేలా బోధించారు. ఆర్‌విఎస్ ఉపాధి కల్పన అధికారి అయినటువంటి చందన్ మాట్లాడుతూ సీతం కళాశాలలో ఎన్‌డిటిపై ఆసక్తి, ఉత్సాహం ఉన్న ప్రతి ఒక్క విద్యార్థికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలియజేశారు. ఆర్‌విఎస్ బృందం నిపుణులతో నిర్వహించినటువంటి ఈ రెండు రోజులు వర్క్ షాపులో మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ పద్ధతులపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డా.మజ్జి శశి భూషణరావు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక అంశాలపై మరింత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని, విద్యార్థులకు ఈ రంగంలో శిక్షణ ఇచ్చి సర్టిఫికేషన్ చేయించి సక్రమమైన భవిష్యత్తు ప్రణాళిక అందించడం ద్వారా విద్యార్థులకు సత్వర, పటిష్టమైన ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.వి.రామమూర్తి మాట్లాడుతూ నాన్ డిస్ట్రక్టివ్ టెస్టింగ్ మెథడ్స్ పై తనకున్న అనుభవాలు పంచుకుంటూ, మెకానికల్ విభాగంలో నాన్ డిస్ట్రాక్టివ్ టెస్టింగ్ ఉపయోగాన్ని విద్యార్థులకు తెలియజేశారు. మెకానికల్ విభాగాధిపతి సి.హెచ్.వెంకటలక్ష్మి విద్యార్థులకు ఎన్.డి.టిపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## నీ అర్హతే.. నీ సిఫార్సుగా... ప్రభుత్వ పథకాలు

### మళ్లీ జగనే కావాలి కార్యక్రమంలో జడ్పిటిసి గిరిబాబు



గొలుగొండ, నవంబర్ 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా మళ్లీ జగనే కావాలి అంటూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం చీడిగుమ్మల సచివాలయంలో జడ్పిటిసి సుర్ల వెంకటగిరిబాబు, ఎంపీపీ గజ్జలపు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టిన కార్యక్రమంలో వీరు పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ ముఖ్యమంత్రిగా ఉండడం ఎంత అవసరమో తెలియజేసేందుకు ఏమ్మెల్యే పెట్ల ఉమాశంకర్గణేష్ ఆదేశాలతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు అర్హతను బట్టి ఏ సిఫార్సు లేకుండా ఇంటికి చేరే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కృషి చేశారన్నారు. ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని మరల సీఎంను చేసేందుకు ప్రజలంతా పట్టుదలతో పనిచేయాలన్నారు. అసత్య ప్రచారాలు నమ్మవద్దని ఎన్ని కుట్రలు చేసినా మాకు జగనే సీఎంగా కావాలనే దృఢ సంకల్పంతో ప్రజలంతా జగన్ వెంట నడిచేందుకు సిద్ధమవ్వాలన్నారు. ఐదేళ్ల పాలనలో ఇచ్చిన హామీలతో పాటు కొత్త హామీలను కూడా నూరు శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ప్రభుత్వం ప్రజలు మధ్య ప్రజా ప్రతినిధులు వారదులుగా నిలిచి నిత్యం ప్రజల్లో ఉంటూ పాటుపడుతున్నారని గుర్తు చేశారు. ఇంతటి సంక్షేమ పాలన ఇంత ప్రజాదరణ మునిపెన్నడు ఏ ప్రభుత్వాలు అందించలేదన్నారు. ప్రజలంతా గమనించాలని ఇటువంటి దళారీలు లేకుండా నేరుగా ఇంటికే సంక్షేమం చేరుతుందని తెలిపారు. అలాగే గ్రామ వాలంటీర్లు ద్వారా వివరాలు సేకరించి సచివాలయాలకు అందజేస్తున్నారని అన్నారు. తద్వారా నేరుగా ప్రభుత్వం లబ్ధిదారులు ఖాతాల్లోకి సంక్షేమాన్ని బదలాయిస్తుందని ఇది గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, పిఎసిఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, రామకృష్ణ, మండల యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణ, ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు, ఎంపీడీవో ఎస్ దేవిడ్ రాజు, సర్పంచులు, ఎంపీటీసీలు ముఖ్య నాయకులు, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు,

## అక్రమంగా తరలిస్తున్న టేక్ కలుపు స్వాధీనం



గొలుగొండ, నవంబర్ 9, ప్రభాతవార్త

మండలంలో గింజర్తి గ్రామం నుండి ఆటోలో అక్రమంగా తరలిస్తున్న టేక్ కలపను స్వాధీనం చేసుకున్నట్టు గొలుగొండ ఫారెస్ట్ సెక్షన్ అధికారి లక్ష్మణ్ తెలిపారు. గురు వారం సాయంత్రం ఆటోలో 5 టేకు దొంగలను గింజర్తి నుండి మాకిరెడ్డి రమణ అనే వ్యక్తి కొత్త మల్లంపేట తరలిస్తుండగా గింజర్తి జంక్షన్‌లో పట్టుకున్నట్టు తెలియ జేశారు. వీటి విలువ రూ.3800 ఉంటుందని అన్నారు. పట్టుబడిన ఆటోతోపాటు టేకు దొంగలను గొలుగొండ కలపండి తరలించినట్లు సెక్షన్ అధికారి తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ఎం సత్యనారాయణ, బి రాణి పాల్గొన్నారు.

## అన్ని వర్గాలను కలుపుకొని పనిచేద్దాం....

### విభేదాలకు పోకండి.... చెడ్డ పేరు తెచ్చే వ్యక్తి కాదు బాబురావు -బాబురావుకు జగన్ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి.... జిల్లా పార్టీ అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్





నక్కపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగ న్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు ఎందుకు అవస రమో అనేది అందరం కలిసి కట్టుగా ప్రతి గుమ్మానికి తెలియ జేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ విధంగా ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక సుబ్బిరాంరెడ్డి కల్యాణ మండపంలో పార్టీ మండల శాఖ అధ్య క్షులు సీరం నరసింహమూర్తి అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు ముందుగా దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ అన్ని సచివాలయాలు పరిధిలో మొదటి విడతగా ఎంపిక చేసిన సచివాలయాల్లో గురువారం నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎందుకు అవసరమో తెలియజేసే కార్యక్రమాన్ని ఈ కార్యక్రమాన్ని కలిసికట్టుగా అం దరూ జయప్రదం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నాయకులు కంటే వాలంటీర్లు పైనే జగ న్మోహన్ రెడ్డికి ఎక్కువ నమ్మకాన్ని అందుకునే ఎటువంటి నిజాయితీగా వాలంటీర్లు పనిచేస్తూ పథకాలు లబ్ధిదారులు ఇంటికి చేరుస్తున్నారని అటువంటి వాలంటీర్లకు అభినందనలు అన్నారు. గత టిడిపి ప్రభు త్వంలో పథకానికి ఒక రేటు ఉండేదని ఆ రేటు ఇస్తేనే ఆ పథకం ఆ లబ్ధిదారులకు చేరేదని ఎద్దేవ్య చేశారు. ఎటువంటి అవకతవకలు లేకుండా నేరుగా లబ్ధిదారులకు పథకాలు చేరుతున్నాయని ప్రసాద్ అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు సక్రమంగా అందుతున్నాయి కనుకనే ఆనందంగా ఆ వర్గాలు ఉన్నాయి కనుకనే ఈ రాష్ట్రానికి జగనన్న కావాలని ఆ విషయాన్ని తెలియచేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు ఒక సామాజిక వర్గానికి న్యాయం జరిగేదని కానీ అది జగన్ ఆ విధంగా చేసేవాడు కాదని అన్ని వర్గాలు బాగుండాలని ఆలోచించే వ్యక్తిని అన్నారు. వ్యవసాయ రంగం గానీ జిడిపి వృద్ధిరేటు గాని పరిశీలిస్తే జగనన్న ఈ రాష్ట్రానికి ఏమి చేశారో ఏ స్థాయిలో ఉండేదో ఏ నెంబర్ వన్ స్థాయిలోకి తీసుకొచ్చారు తెలుసుకోవాలని కోరారు. ఈ నాలుగు సంవత్సరాలు కాలంలో 4.93 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తే అందులో రెండు లక్షల పైబడి పర్మినెంట్ ఉద్యోగాలు కూడా పూర్తి చేశారని ఇది జగనన్న మార్క్ అని అన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు నిరాశ చెందవద్దని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పించి నందుకు వారికి రుణపడి ఉండాలని అన్నారు. పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు గత ఎమ్మెల్యేలు కంటే అందర్నీ కలుపుకొని పోయే మనస్తత్వం కలిగిన వ్యక్తిని ఎవరిని ఇబ్బందులు గురిచేరని ఇటువంటి వ్యక్తి ఇక్కడ ఉండడం కార్యకర్తల అదృష్టం అన్నారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే గొల్ల బాబు రావును గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరు పైన ఉందని అన్నారు. చెడ్డ పేరు తెచ్చే వ్యక్తి కావాలో మంచి పేరు తెచ్చే వ్యక్తి కావాలో మీరే నిర్ణయించుకోవాలని మంచి పేరు తేవాలంటే బాబురావు లాంటి వ్యక్తి అవసరమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని ప్రసాద్ అన్నారు. ఎవరు విభేదాలకు పోవద్దని రానివారితో మాట్లాడి కలుపుకొని పోవాలని ఆ విధంగా అందరం కలిసి కట్టుగా పనిచేద్దామని అవసరమైతే మాట పడిన పర్వాలేదని పార్టీ కోసం కష్టపడాలని ఆ సమయంలో మండల పార్టీ అధ్యక్షులకు సూచించారు. చంద్రబాబు నాయుడు తప్పు చేశారు .కనుకనే జైలుకు వెళ్లాల్సి వచ్చిందని ఆరోగ్య కారణాల రీత్యా విడుదలపై బయటకు వస్తే సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందని ఎలాగైనా ఈనెల 28వ తేదీన సెంట్రల్ జైలుకు వెళ్లాల్సిందేనని ఎద్దేవై చేశారు. వంగవీటి ఒక రంగా మరో ముద్రగడ ఇంకో పరిస్థితిలో చిరంజీవి లాంటి వ్యక్తులను ఇబ్బందులకు గురిచేసిన చంద్ర బాబు నాయుడు లాంటి నాయకులను పవన్ కళ్యాణ్ ఎందుకు సీఎం చేయాలనుకుంటున్నారో ఎందుకు మద్దతు ఇవ్వాలనుకుంటున్నారో అర్థం కావడం లేదని అన్నారు. ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాట్లాడుతూ కాలం మారుతుంది ఎప్పుడో ఒకలాగే ఉండకూడదని కాలాన్ని బట్టి మారుతూ ఉండాలని ఆ విధంగా ముఖ్యమైన జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రానికి చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఎందుకు కావాలో ప్రజలు పూర్తిస్థాయిలో ఆలోచించి ప్రోత్సహించాలని అన్నారు. జగన్మోహన్ రెడ్డి కోసం ఎంత దూరమైనా నడుస్తానని ఎటువంటి త్యాగానికైనా సిద్ధమేనని అన్నారు. ఆ కుటుంబం కోసం రాజీనామా చేశాను జగ నన్న కోసం పదవిని వదులుకున్నాను ఎందుకంటే జగనన్న కావాలి మళ్లీ 2024లో ముఖ్యమంత్రిగా చూడాలని ఆశతో ఉన్నానని అన్నారు. చంద్రబాబును ఆదరిస్తే 30 సంవత్సరాలు వెనుకకు పోతామని బాబురావు అన్నారు. ప్రతి ఒక్కరు ఆలోచించి జగన్మోహన్ రెడ్డిని మరోసారి సీఎంగా చూద్దామని కార్య కర్తల విధంగా అడుగులు వేయాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ ఏ మాత్రం మనం నిర్లక్ష్యంగా ఉంటే అందరం నష్టపోతామని దాని దృష్టిలో ఉంచుకొని ప్రతిపక్షాలతో రాజ కీయ యుద్ధం చేద్దామని టిడిపి మోసాలను బహిర్గతం చేద్దామని అన్నారు. ఈ రాష్ట్రానికి తన అవసరం ఏంటో ఇంటింటికి చెబుదామని పిలుపునిచ్చారు. జిల్లా పార్టీ కార్యదర్శి లొడగల చంద్రరావు, సింహాచల దేవస్థానం ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, పార్టీ నాయకులు గొర్ల బాబురావు, యలమంచిలి తాత బాబు, సురకాసుల గోవిందు, బొల్లం బాబ్జి, గొర్ల నరసింహమూర్తి, గొర్ల నాగప్పలరాజు, అల్లు రమణ, ముసలయ్య, బచ్చల రాజు, వియ్యపు శ్రీను, బేగం, కిల్లాడి కృష్ణ, కర్రి శ్రీను, చంద్రరావుతోపాటు పార్టీ నాయకులు ఉన్నారు.

## 9వ వార్డులో పలు అభివృద్ధి పనులకు ...

7వ పేజీ తరువాయి..

కైలాసగిరి తదితర ప్రాంతాలలో పలు అభివృద్ధి పనులకు తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న, స్వాతిదాస్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ దేశంలోనే పరిశుభ్ర నగరాలలో విశాఖ నగరం ఒకటిగా అభివృద్ధి చెందిందని తెలిపారు. నగర ప్రజలకు మంచి ఆరోగ్యం అందించాలని నిరంతరం పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టమైన భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ కాలుష్య నియంత్రణ పర్యావరణ పరిరక్షణ కొరకు జీవీఎంసీ అనేక చర్యలు చేపట్టి అమలు చేస్తుందని తెలిపారు ఇందులో భాగంగా 9వ వార్డు షిరిడి సాయి వెటర్నరీ కాలనీలో సుమారు రూ. 85లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ పెపులైన్లు పొడిగింపు పనులకు సంజయ్ గాంధీ కాలనీలో సుమారు రూ. 37.48లక్షల వ్యయంతో సామాజిక భవనం నిర్మాణానికి హనుమంతవాక జంక్షన్ నుంచి సింహగిరి కాలనీ వరకు సుమారు రూ. 48.71లక్షల వ్యయంతో కాలువల నిర్మాణానికి కైలాసగిరి బీచ్ వద్ద సుమారు రూ. 37.90 లక్షల వ్యయంతో బస్ షెల్టర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలో విశాఖ నగర మరింత అభివృద్ధి సాధించిందని తెలిపారు. అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గం పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేసే ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వం మేనని తెలిపారు. నేడు 9వ వార్డు పరిధిలో రెండు కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేశామని తెలిపారు ఈకార్యక్రమంలో జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీర్ ఉప కార్యనిర్వాహక ఇంజనీరు అసిస్టెంట్ ఇంజనీర్ ఇతర వైఎస్ఆర్సిపీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ విమానాశ్రయ రన్‌వే పునరద్ధరణకై ...

7వ పేజీ తరువాయి..

రోజువారీ రన్‌వే ఉపరితలం మరియు క్యూరింగ్ కోసం నావికాదళం ప్రకటించిన్ని మూసివేత గంటలు అవసరమని ఈఎన్‌సి చీఫ్ తెలియజేశారు. ప్రయాణీకుల భద్రత దృష్ట్య ఈ సమయాన్ని తగ్గించడం మంచిది కాదని ఈఎన్‌సి చీఫ్ తెలియజేశారు. ఇతర రక్షణ విమానాశ్రయాల కంటే విశాఖ విమానాశ్రయాల కంటే విశాఖ విమానాశ్రయంలో పునరుద్ధరణ కార్యకలాపాలు ఎందుకు ఎక్కువ సమయం తీసుకుంటున్నాయన్న జీవీఎల్ ప్రశ్నకు విశాఖ ఎయిర్‌ఫీల్డ్ కు ఇతర పెద్ద విమానాశ్రయాల మాదిరిగా సమాంతర టాక్సీ ట్రాక్ లేదని దీని వల్ల విశాఖపట్నం విమానాశ్రయంలో ఉపరితల కార్యకలాపాలకు ఎక్కువ సమయం పడుతుందని ఈఎన్‌సి చీఫ్ పేర్కొన్నారు. విశాఖ ఎయిర్‌లైన్స్ షెడ్యూల్ నుంచి మూడు విమానాలు రన్‌వే మూసివేత కారణంగా రద్దు చేయపడ్డాయని ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఆందోళన వ్యక్తపరచగా పగటిపూట మరిన్ని విమానాలు నడపడానికి మరిన్ని విమానాలు నడపడానికి టైమ్ స్లాట్ల్ అందుబాటులో ఉన్నాయని పగటి సమయంలో విమానాల సంఖ్యను పెంచడానికి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ లో అదనపు సిబ్బందిని పెంచడానికి ఈఎన్‌సి సిద్ధంగా ఉందని ఈఎన్‌సి చీఫ్ పేర్కొన్నారు. ఈఎన్‌సీ చీఫ్‌తో చర్చానంతరం ఎంపీ జీవీఎల్ నరసింహారావు మాట్లాడు తూ మూసివేసే సమయం వ్యవధిలో ఎలాంటి జాప్యాలు, అంతరాయాలు ఉండవని ఉత్తరాంధ్ర విశాఖ ప్రజలకు హామీ ఇచ్చారు. రన్ వేను 10సంవత్సరాల క్రితం బాగుచేసిన నేపథ్యంలో ప్రస్తుతం రన్ వే పునరుద్ధరణ పౌర ప్రయాణీకుల భద్రతకు రక్షణ కార్యకలాపాలు రెండు ప్రయోజనాల దృష్ట్యా ఖచ్చితంగా అవసరమని ఈఎన్‌సి చీఫ్ పేర్కొన్నారు. విమాన కార్యకలాపాలను పెంచడానికి పునరుద్ధరణ కార్యకలాపాల కోసం రన్‌వేను మూసివేయవలసిన ఆవశ్యకతపై ప్రజలు వ్యాపారాలలో అవగాహన కల్పించడానికి అన్ని వర్గాల ప్రజలకు సమాచారాన్ని అన్ని వర్గాల ప్రజలకు సమాచారానిన అందజేసి ప్రక్రియ ను నిర్వహించాలని ఎంపీ జీవీఎల్ ఈఎన్‌సి చీఫ్‌ను కోరారు.

## ఏపీకి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం ప్రారంభం

7వ పేజీ తరువాయి..

ఎగురవేశారు అనంతరం నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈకార్యక్రమంలో విధి విధానాలను ప్రజలకు తెలియజేశారు ప్రజలకు తెలియజేశారు గత ప్రభుత్వాలకు ప్రస్తుత్వానికి ఉన్న తేడాలను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికలలో తిరిగి మళ్లీ జగన్మోహన్‌ని ముఖ్యమంత్రి చేసుకునే విధంగా మీరందరూ సహకరించాలని కోరడమైనది ఈకార్యక్రమంలో విధి విధానాలను ప్రజలకు తెలియజేశారు. గత ప్రభుత్వాలకు ప్రస్తుత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ఉన్న తేడాలను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికలలో తిరిగి మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకునే విధంగా మీరందరూ సహకారించాలని కోరడమైనది ఈకార్యక్రమంలో అచ్చుతాపురం మండలం ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తరంలో అట్టహాసంగా ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంప్రారంభోత్సవం సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కారా ్యలయం నుంచి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు ఆధ్వర్యంలో 42వ వార్డు న్యూకోలని హైస్కూల్ వద్దనున్న సచివాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో సచివాలయంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం , అభివృద్ధి పనులు వివరాలు బోర్డు ఓపినింగ్ చేశారు. అనంతరం జగన్నాథపురం మూడుగుళ్ళు వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో లబ్ధిదారులకు ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఎన్నికల ముందు ఇచ్చిన మేనిషెస్టోను ఒక భగవద్గీత ఒక బైబిల్, ఒక ఖురాన్ లా భావించి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరిచిన ఏకైక నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని 2024లో మళ్లీ ముఖ్యమంత్రి కావాలిని ఆం ధ్రరాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని కోనియాడారు. మాజీఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శి నాయకులు సనపల చం ద్రమౌళి, డిప్యూటీ మేయర్ మండల పార్టీ అధ్యక్షుడు కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ మంల పార్టీ అధ్యక్షులు బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ కంపా హనుక్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మండల పార్టీ అధ్యక్షులు అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు కంటిపాము కామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

## దళారీ వ్యవస్థ లేని వివక్ష చూపని పాలన కావాలి

7వ పేజీ తరువాయి..

జరిగింది. ఈసందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభత్వాలు పాలన లా దళారీ వ్యవస్థతో పాటు కులం మతం, ప్రాంతం పార్టీ చూడకుండా పైసా లంచం లేకుండా ప్రతి అసరానికి ప్రభుత్వ అధికారులు కారా ్యలయాలు చుట్టూ విధానం లేకుండా నేరుగా మీకే పథకాలు అందాలంటే మళ్లీ ఆంధ్రా లో ముఖ్యమంత్రిగా జగనన్నే రావాలని స్వరాజ్యం గ్రామ సచివాలయం ద్వారా మునపటి కంటే మరింత సేవలు అందించడం జరుగుతుంది. కడుపులో ఉన్న బిడ్డ నుంచి కాటికి కాలు చాచుకొనే పండు అవ్వా తాతల వరకూ సుభిక్షమైన పాలన అందిస్తున్న జగనన్న మళ్ళీ జగన్ రావాలి అని పిలుపు నిచ్చారు. అనంతరం జగనన్న రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే విషయాన్ని గడపగడపకు నాయకులు కార్యకర్తలు అభిమానులు చేరేలా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు భీమిలి మండలం వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్లు గృహసారథలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకి జగనే ఎందుకు కావాలి

7వ పేజీ తరువాయి..

ఏడు లక్షల ఎనభై ఏడు రూపాయలు) మంజూరు గురువారం సాయంత్రం 4గంటలకు 92వ వార్డు ఎస్సీ బీసీకాలనీలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కర్ రావు ఆధ్వర్యంలో మన జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ముందుగా పార్టీ జెండాను ఎగురవేసి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత ప్రియతమ నాయకులు రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాడు నేడు కార్యక్రమం ద్వారా వచ్చిన మార్పులను గమనించాలన్నారు. ఆర్థిక ప్రగతిలో గత ప్రభుత్వంలో ఏ విధంగా ఉన్నాము మన ప్రభుత్వంలో ఏ విధంగా ఉన్నాం అన్న విషయాన్ని గడపగడపకు వెళ్లి చాటి చెప్పాలని కోరారు. నేను వచ్చిన తర్వాత 70కోట్ల రూపాయలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని మరల కొన్ని సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే మూడో రోజుల క్రితం 11కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ బీసీ కాలనీ సచివాలయానికి సంబంధించి వివిధ పథకాల కింద 20,57,82,677 రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు.ఏడున్నర సవత్సరాల క్రితమే గోపాలపట్నం లోని 30పడకల ఆసుపత్రికి అవసరమైన సదుపాయాలను ఆడారి ఆనంద్‌కుమార్ సొంత నిధులతో కలి ్పంచడం జరిగింది. జీవీఎంసీ కోఆప్షన్ సభయులు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ ఏపీ కి జగనే ఎందుకు కావాలంటే పశ్చిమ నియోజకవర్గానికి ఆడారి ఆనంద్‌కుమార్ ఎందుకు కావాలంటే అనేది మన నినాదం అని స్పష్టం చేశారు. ఆడారి ఆనంద్‌కుమార్ సమన్వయకర్త పదవి చేపట్టిన తర్వాత ముందు కూడా ప్రజలు గమనించాలని కోరారు. ఆడారి ఆనంద్‌కుమార్‌ని గెలిపించుకుంటే మనకు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జోనల్ కమిషనర్ మల్లయ్య నాయుడు, ఏంపీడి శ్రీరాం, వివిధ వార్డుల కార్పొరేటర్లు వార్డు ఇన్చార్జిలు, అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు జేసిఎస క్లస్టర్ కన్వీనర్లు, సచివాలయం సిబ్బంది, మాజీ కార్పొరేటర్లు, రాష్ట్ర కార్పొరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలు

7వ పేజీ తరువాయి..

అరకులోయ శాసనసభ్యులు చెట్టి ఫాల్గుణ అన్నారు. వాలీబాల్ టోర్నమెంట్ ను జ్యోతిప్రజ్వలన తో ప్రారంభించిన ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ విద్యార్థులునుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు విద్యతో పాటు ఇటువంటి క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలన్నారు. క్రీడలు చురుకుదనంతో పాటు ఉత్సాహానిస్తాయన్నారు. రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న వాలీబాల్ టోర్నమెంట్‌లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనభరచాలన్నారు. ఇటువంటి టోర్నమెంట్‌ల నిర్వహణకు తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. గిరి విద్యకు, క్రీడలకు వైసిపి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. అంతకు ముందు టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ కు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. కాగా వాలీబాల్ టోర్నమెంట్ ఈనెల 11 వ జరుగుతాయని, పోటీల్లో బాలికలు 156 మంది, బాలురు 156 మంది పాల్గొంటున్నట్లు పాఠశాల హెచ్‌ఎంలు దయానిధి విలేకరులకు తెలిపారు. ఎంఈఓ భారతీ రత్నం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దయానిధి, మండల ఎంపిపి రంజపల్లి ఉషారాణి, సీనియర్ నాయకులు శెట్టి అప్పాలు, అప్పలస్వామి, ముఖీ చిన సాంబయ్య, నగేష్, తదితరులు పాల్గొన్నారు.

### పేదవాడు ఆనందంగా ఉండాలంటే

# మళ్లీ జగన్ సీఎం కావాలి

అనకాపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి

ఉత్తరాంధ్ర జిల్లాల్లో వైఎస్సార్ సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర విజయయాత్రగా కొనసాగుతోంది.గురువారం అనకాపల్లి జిల్లాలోని అనకాపల్లి నియోజకవర్గం మారేడుపూడి వద్ద ప్రజలు మంగళ హారతలు, హర్షధ్వానాల మధ్య సాగింది. బస్సు యాత్ర ద్వారా చేరుకున్న కార్యకర్తలు పలు గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను తిలకించారు. అనంతరం జరిగిన భారీ ర్యాలీ , ఎన్టీఆర్ స్టేడియంకు చేరుకుంది. నియోజకవర్గం నలుమూలలు నుంచి భారీగా జనాలు తరలివచ్చారు. దీంతో స్టేడియం జనాలతో కిక్కిరిసిపోయింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో నాయకులంతా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు ఆర్పించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్ర డిప్యూటీ సీఎం , పంచాయితీ రాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ బలహీన వర్గాలకు ఉప ముఖ్యమంత్రి పదవులచ్చి అణగారిన వర్గాలకు జగన్ అధికారం ఇచ్చారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సాధికార తకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు చం ద్రబాబు దోపిడీలు చేసి ప్రజలను మోసం చేశారని, అందుకే జైల్లో చిప్పకూడు తిన్నారని దుయ్యబట్టారు. వచ్చే జనవరి నుంచి సీఎం జగన్ పెన్షన్ మూడు వేల రూపాయలు ఇవ్వనున్నారని, ఇకపై టీడీపీ వాళ్లకు ప్రజలు మూడు వేళ్లు చూపించాలని పిలుపునిచ్చారు. మహిళలకు డా ్వక్రా రుణాల విషయంలో చంద్రబాబు మోసం చేశారని, జగన్ మాత్రం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే మాఫీ చేశారన్నారు. త ్వరలోనే మరో విడత మహిళల ఖాతాల్లో జమ చేయనున్నారన్నారు. నాడు-నేడు ద్వారా విలువలతో కూడిన విద్యను అందించారని, అత్యాధునిక సాంకేతిక పరిజాజ్ఞానంతో ఇంగ్లీషు మీడియంలో కూడా పాఠాలు చెబుతున్నారన్నారు.రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబం ఆనందంగా ఉండాలంటే మళ్లీ జగన్ సీఎం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం , గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పి.రాజన్నదొర మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో సంక్షేమంలో సమూల మార్పులు తీసుకువచ్చామన్నారు. 14 ఏళ్ల సీఎంగా పనిచేసిన చంద్రబాబు ఏమీ చేశారనో ప్రజలు ఆలోచన చేసి గుర్తించాలన్నారు. రాష్ట్రంలో నాలుగులక్షల 5వేల కోట్ల లను 12 కోట్ల 66 లక్షల మంది బడుగు, బలహీన వర్గాల సంక్షేమ కోసం ఖర్చు చేసి సీఎం జగన్ మాత్రమేనన్నారు. కులాలకు, మతాలకు , రాజకీయాలకు అతీతంగా పాలన జరుగుతోందన్నారు. గిరిజనుల కోసం సీఎం జగన్ 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారనా న్నరు. అణగారిన వర్గాలకు ఎల్ల వేళలా మంచి జరగాలంటే మళ్లీ జగన్ సీఎం కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మాట్లాడుతూ రెండోసారీ సీఎం జగన్ గెలిపించాల్సిన బాధ్యత మనందిరీపై ఉందన్నారు. ఇచ్చిన మాట ప్రకాం ఎన్నికల్లో హామీలన్నింటినీ అమలు చేసి, అన్ని ప్రాంతాలభివృద్ధి , ప్రజా సంక్షేమానికి జగన్ కృషి చేశారన్నారు. 830 కోట్ల రూపాయలను అనకాపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమానికి ఖర్చు చేశారన్నారు. రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ నాలుగున్నరేళ్ల వైపీపీ ప్రభుత్వ పాలనను మహిళలు అపురూపంగా ఆదరించడం వెనుక జగన్ ఆలోచన విధానం ఉందన్నారు. దేశంలో సీనియర్ రాజకీయ నాయకుడుగా చెప్పుకునే చంద్రబాబు , చాలా ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చి నెరవేర్చకుండా మోసం చేశారని ఆరోపించారు. రాష్ట్ర ంలో 32 లక్షల మందికి 12,800 కోట్ల తో భూమి కొనుగోలు చేసి స్వంత ఇంటికలను జగన్ నెరవేరుస్తున్నారని, గతంలో పాలకులు ఎవరైనా సరే ప్రజలకు స్వంత గూడు కల్పించాలన్న ఆలోచన చేశారాని ఆయన ప్రశ్నించారు. భోగాపురం ఎయిర్‌పోర్టు, పోర్టులు, విద్యుత్ ప్రాజెక్టులతోపాటు అనేక పరిశ్రమలు ప్రారం భించడం అభివృద్ధి కాదా ? అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశంలోనే అత్యుత్తమైనవని వివరించారు. వెనుకబడిన వర్గాలకు మొట్టమొదటిసారిగా అధికారం ఇచ్చి జగన్ సామాజిక మార్పుకు శ్రీకారం చుట్టారన్నారు.అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర సమయంలో దేశంలో అన్ని రాష్ట్రాలు విలవిలలాడుగా, సీఎం జగన్ మాత్రం ఎటువంటి అడ ్డంకులు లేకుండా ప్రజలకు జగన్ సంక్షేమ అందించారన్నారు. ఈరోజు ప్రజలంతా క్షేమంగా ఉన్నారంటే ఆరోజు జగన్ ప్రజలు పట్ల చూపిన సంరక్షణ, సంక్షేమమే కారణమని వివరించారు. వచ్చే ఎన్నికల్లో వై ఏపీ నీడ్ స్ జగన్, వైనాట్ 175 అన్న సీఎం లక్ష్యాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు.

# దద్దరిల్లిన సామాజిక సాధికార సభ

### -భారీగా తరలివచ్చిన జనం -కిక్కిరిసిన ఎన్టీఆర్ స్టేడియం

అనకాపల్లి,నవంబర్ 9, ప్రభాతవార్త

అనకాపల్లి నియోజకవర్గ రాజకీయ చరిత్రలోసువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజు ఇది. అనకాపల్లిపట్టణంలో ఎటుచూసినా జనసందోహం.రోడ్లన్నీ జనంతో కిక్కిరిసిపోయాయి. పట్టణంలోని ప్రతిరోడ్డు ఎన్టీఆర్ స్టేడియం వైపే దారి చూపించాయి. గతంలోఎన్నడూ లేనివిధంగా సుమారు 30 సంవత్సరాల తర్వాత ఎన్టీర్ స్టేడియం ఇసుక కూడా రాలనంత విధంగా జనంతో నిండిపోయింది. సామాజిక సాధికారిక బస్సు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖమంత్రి గుడివాడ అమర్నాథ్ ఇచ్చిన పిలుపుమేరకు అనకాపల్లి,చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు వేలాదిగా తరలివచ్చారు. లెక్కకు మించి వచ్చిన జనాన్ని చూసి రాజకీయ నాయకులు నివ్వెరపోయారు. గత నెల 26వ తేదీన ప్రారంభమైన తొలి విడత సాధికారి యాత్ర సభలలో చివరిది అయిన అనకాపల్లి నియోజకవర్గం సభ అగ్రగామిగా నిలుస్తుండడంతో ఏమాత్రం అతిశయోక్తి లేదు. విశేష సంఖ్యలో హాజరైన సభికులను ఉద్దేశించి మంత్రి అమర్నాథ ప్రసంగిస్తూ 70ఏళ్ళ చరిత్రలో గుర్తింపులేని అనేక కులాలకు గుర్తింపు తీసుకువచ్చింది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌ఎడ్డి మాత్రమే అని అన్నారు. ఏ ఆశయంతో అయితే వైయస్‌రాజశేఖర్‌రెడ్డి పార్టీని స్థాపించారో ఆశయానికి మించి జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సామాజిక సాధికార యాత్రకుప్రజలు నీరాజనాలు పడుతున్నారన్నారు. నీ వెంటే మేముంటాం అంటూ జగన్మోహనరెడ్డికి జనం అండగా నిలుస్తున్నారని ఆయన అన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటు,ప్రజల అండదండలను కోరుకుంటున్నా జగన్మోహనరెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన భాధ్యత మనందరిపై ఉందని అమర్నాథ్ అన్నారు. స్వతంత్ర భారత చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయలేని జగన్మోహనరెడ్డి ప్రజా రంజక పాలనను అందిస్తున్నారన్నారు. నాలుగున్నర సంవత్సరాలలో అనకాపల్లిలో నియోజకవర్గంలో 880 కోట రూపాయల సంక్షేమ పథకాలను అందించమంటే ఆ ఘనత జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని అమర్నాథ్ అన్నారు. ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర మాట్లాడుతూ ఎస్టీకులానికి చెందిన తాను ఉపముఖ్యమంత్రిని అయ్యానంటే దానికి జగన్మోహనరెడ్డి కారణమన్నారు. సిఎం కేబినెట్లో సామాజికంగా వెనుకబడినవారికి ఉప ముఖ్యమంత్రి పదవులు ఇచ్చారంటే ఆయన సామాజిక న్యాం ఎంత ఖఛ్చితంగా అమలు చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చున్నారు. టిడిపి ప్రభుత్వం ఎప్పుడైనా ఇటువంటి గుర్తింపు ఇచ్చిందా; అని ఆయన ప్రశ్నించారు. రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ పథకాలను నేరుగామహిళలకుఅందచేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ని మహిళలు ఎంతగానో ఆదరిస్తున్నారన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను తెలుగుదేశం నాయకులు విమర్శిస్తున్నారని, అందులో ఏ పథకం మంచిది కాదు వాళ్ళలో ఎవరైనా చెప్పగలరా అని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకా కన్నా మంచిపథకాల అమలు చేస్తామంటూ ప్రజల ముందుకు వస్తున్న తెలుగుదేశం పార్టీ నేతలను నమ్మవద్దనిధర్మాన పిలుపునిచ్చారు. ప్రజలకు ఏదిఅవసరమో గమనించి దానిని అందచేస్తున్న సిఎం జగన్‌రెడ్డిని అన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిడిపి డ్వాక్రా మహిళలను మోసంచేసిందని అన్నారు. రాష్ట్రప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయంటే దానికి జగన్మోహనరెడ్డి తీసుకున్న విధానాలే కారణమని ఆయన చెప్పారు. సొంత ఇల్లులేని నిరుపేదలకు సైతం లక్షలాదిఇళ్ళను నిర్మించి ఇచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి జనం మరువకూడదని అన్నారు. కేవలం నాలుగున్నర సంవత్సరాలలోనే రాష్ట్రాన్ని అనుహిమమైన అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లారంటే, జగన్మోహనరెడ్డికి మళ్లీ అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే ఉన్నత స్థానంలో నిలబెడతారన్నారు. మన రాష్ట్రంలో ఉన్న మెరుగైన వ్యవస్థలు దేశంలోనిఇతర రాష్ట్రంలో లేదని మంత్రి ధర్మాన స్పష్టంచేసారు.ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరుతో కోట్లాది రూపాయలు దుర్వినియెగం చేసిందన్నారు. అదే జగన్మోహనరెడ్డి ప్రభుత్వంలో ఎటువంటి అవినీతికి తావులేకుండా సంక్షేమ పథకాలు అన్నింటినినేరుగాలి లబ్దిదారులకు అందిస్తున్న విషయాన్ని ప్రజలుగుర్తించాలన్నారు. చంద్రబాబునాయుడు అవినీతిపరుడు కాబట్టే జైల్లో ఉండాల్సివచ్చిందన్నారు. అనకాపల్లి నియోజకవర్గ ప్రజలు ఆశీస్సులు గుడివాడ గుర్నాథరావు తర్వాత ఆ స్థాయిలతో అమర్నాథ్ అందుకుంటున్నారని ముత్యాలనాయుడు అన్నారు. అనకాపల్లి ఎంపి సత్యవతి మాటా ్లడుతూ కరోనాకాలంలో కూడా సంక్షేమ పథకాలు నిర్విరామంగా అందించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి మాత్రమే అని అన్నారు. గత ముఖ్యమంత్రి ఎవరికి సాధ్యం కాని విధంగా జగన్మమోహన్‌రెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా గూడుకట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గొల్లబాబురావు, అనకాపల్లి జిల్లాపార్టీ అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్ తదితరులు ప్రసంగించారు.

## పలు అభివృద్ధి అంశాలపై సీఎస్ సమీక్ష

విశాఖసిటీ , నవంబర్ 9, ప్రభాతవార్త

పలు అభివృద్ధి అంశాలపై సంక్షేమ పథకాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్‌రెడ్డి గురువారం వివిధ జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రీసర్వే, గోదాములు నిర్మాణ, గృహ నిర్మాణాలు, ఇతర మౌలిక వసతుల కల్పనలో నిర్దేశిత లోక్ష్యాలను చేరుకునేందుకు ప్రణాళికాయుత చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో మరింత కనబరచాలని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమల్లో పాదర్శకత పాటించాలని చెప్పారు. జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని ,ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధజంచిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నవంబర్ 15 నుంచి ప్రారంభమయ్యే వికాసిత్ భారత్ సంకల్ప యాత్రకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. సమావేశ:లో స్థానిక కలెక్టరేట్ వీసీ హాలు నుంచి పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రటరీ బి.రాజశేఖర్, జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్.వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులు భాగస్వామ్యమయ్యారు.

## విశాఖ ఎయిర్‌పోర్టు రాత్రిపూట మూసివేత

విశాఖపట్నం నవంబర్ 9, ప్రభాతవార్త

ఈనెల 15వ తేదీ నుంచి రాత్రి 9 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు విమానాశ్రయాన్ని మూసివేయనున్నట్లు అధికారులు తెలిపారు. రన్‌వే పునరుద్ధరణ పనుల కోసం రాత్రి పూట విమానాశ్రయాన్ని మూసివేస్తున్నట్లు చెప్పారు. దీని కారణంగా పగటిపూట విమానసర్వీసులు పెంచాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

## ఆర్మీ అధికారిపై దురుసు ప్రవర్తనలో సిబ్బంది సస్పెన్షన్

7వ పేజీ తరువాయి..

అడగడంతో సదరు పోలీస్ సిబ్బంది మేము ఐకి కార్డు తీసుకురాలేదు మీరు పోలీస్ స్టేషన్ కు వస్తే ఐడి కార్డు చూపిస్తామని తెలియజేయడం జరిగింది. అంతటా ఆర్మీ ఉద్యోగి తన ఐడి కార్డును పోలీసు సిబ్బందికి చూపిస్తూ మీ ఐడి కార్డు చూపించమని కోరండ జరిగింది దీనికి ఆగ్రహించిన పోలీసు సిబ్బందితో పెనుగులాడి నేనేమీ తప్పు చేయలేదు పోలీస్ స్టేషన్ కి రానని ప్రతిఘటించగా పోలీసు స్టేషన్ నుంచి ఇద్దురు పోలీసులు రాగా బలవంతంగా ఆటోలో సదరు వ్యక్తిని ఎక్కించి పోలీస్ స్టేషన్‌కి తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా పెద్దపెద్ద కేకలు వేయగా కొంతమంది వీడియోలో ఈ ఘటనను చూపగా అక్కడ విషయం సద్దుమనిగింది. అంతట సదరు విషయం తెలిసిన వెంటనే అనకాపల్లి జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ వెంటనే స్పందించి సదరు ఆరీ ్మ ఉదో ్యగిని పిలిపించి విషయం తెలుసుకుని పై నలుగురు పోలీస్ సిబ్బందిని ఆర్ ్మడ్ రిజర్వ్ కు అటాచ్ చేయడం జరిగింద. సదరు హాలీముల్లా పనిచేయుచున్నా ఆర్మీ అధికారులు పోలీస్ తక్షణమే చేపట్టిన చర్యలకు సంతృప్తి చెందిన విషయం తెలియపరిచారు. సదరు సంఘటనకు సంబంధించిన నివేదిక ఆధారంగా డిజిపి, ఏపీ, మంగళగిరి ఆదేశాల మేరకు ఎస్పీ మరుసటి రోజు పై నలుగురు పోలీస్ సిబ్బందిని విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది ఆర్మీ ఉద్యోగి పట్ల సదరు పోలీస్ సిబ్బంది వ్యహరించిన తీరు పై చింతిస్తూ మీడియా మాధ్యమం గా జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ తన విచారాన్ని వ్యక్తం చేశారు. ఇటువంటి సంఘటనలు మరలా పునరావృత్తం కాకుండా అనకాపల్లి జిల్లా పోలీసు లకు ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా ఎస్పీ , తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన ప్రమాదంలో ముగ్గురు మృతి

విశాఖ క్రైం/ గాజువాక, నవంబర్ 9, ప్రభాతవార్త

నగరంలో గల స్టీల్‌ప్లాంట్ సెక్టార్-11 వద్ద దేశపాత్రుడుపాలెం సమీపంలో బుధవారం మధ్యాహ్నం పల్సర్ ద్విచక్రవాహనం పై ముగ్గురు యువకులు ప్రయాణిస్తుండగా జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడిక్కడే మృతి చెందారు. నగరంలో రోడ్డుప్రమాదాలను నివారించేందుకు నగర పోలీసు కమిషనర్ డాక్టర్ ఏ.రవిశంకర్ ఐపీఎస్ ఇప్పటికే పలు కార్యచరణలను అమలులో పెట్టడం జరిగింది. మధ్యాహ్నం జరిగిన ప్రమాదం నేపథ్యంలో నగర కమిషనర్ ఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతమును ప్రత్యేక్షముగా పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను క్షుణ్ణముగా తెలుసుకోవడం జరిగింది. ముఖ్యముగా ఈ ప్రమాదానికి కారణం అతివేగం వలన సంభవించిందని తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రాంతంలో మలుపు ఉండటంతో బైక్ వేగాన్ని నియంత్రించలేక రోడ్డు మధ్యలో గల డివైదర్ కు ఢీకొనడం వలన ఒకరు మరణించారు, అదేవిధంగా డ్రైవింగ్ చేసిన వ్యక్తి హెల్మెట్ ధరించిన కూడా వేగంగా డివైడర్ మధ్యలో స్తంభానికి ఢీకొనడంతో అక్కడిక్కడే మృతిచెందారు. ప్రమాదాలు తగ్గుముఖం పట్టే విధముగా సిపి ఉన్నతాధికారులతో పలు కార్యక్రమాలు చేపట్టారు. అన్ని ముఖ్య కూడళ్ళ వద్దా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ రోడ్డు ప్రమాదాల తగ్గుముఖం కై ఒక ప్రణాళిక ప్రకారం కార్యాచరణ మొదలుపెట్టారు. నగర ప్రజలందరూ ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని త్రిబుల్ రైడింగ్ , రాష్ డ్రైవింగ్, డ్రింక్ అండ్ డ్రైవ్ వంటి ప్రమాదకర శిక్షార్హమైన డ్రైవింగ్ చేయరాదని ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మీకు, మీ కుటుంబాలకు ఎంతో ఆవశ్యకమని ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమిస్తే మీ ప్రాణాలే పణంగా పెట్టినట్లనీ, కుటుంబసభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందని వాహదారులు, వాహనములు నడుపునప్పుడు అప్రమత్తంగా ఉండాలని, తద్వారా వాహనదారులు తమ పాదచారుల భద్రత కాపాడిన వారవుతారనీ ఈ సందర్భంగా నగర పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేసారు. పోలీసు కమిషనర్‌తోపాటు డీసీపీ -2 , కే,ఆనందరెడ్డి, ట్రాఫిక్ ఎ,డి.సిపి, సౌత్ ఎసిపి,జోన్-2 ట్రిఫిక్ ఎసీపీ తదితరులు పాలొ న్నారు.

## గీతం వైద్యునికి అభినందన

విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అనుబంధంగా గల గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ రీసెర్చి (జిమ్‌సర్) లో జనరల్ సర్జరీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ జె ఎన్ మల్లేశ్వరరావు ఈ ఏడాది జరిగిన నీట్ సూపర్ స్పెషలిటీ పరీక్షలో జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి 118వ ర్యాంకు ను సాధించారు గీతం వైద్యుని ప్రతిభను గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ గురువారం అభినందించారు వైద ్య వృత్తిలో ఉన్నత ప్రమాణాలను సాధించడంతో పాటు అట్టడుగు వర్గాల వారికి సేవలు అందించాలని సూచించారు.

## డిసెంబర్ 16న ఆంధ్రా ఫ్యాషన్ వీక్-2023



విశాఖపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త

మనిషిలోని సౌందర్యానికి మానవత్వాన్ని జోడించాలనే ఆలోచనతో హ్యుమానిటీ లీవ్స్ ఆన్ అనే థీమ్‌తో బల్లా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 16న నగరంలోని నోవాటెల్ హెూటల్ లో ఆంధ్రా ఫ్యాషన్ వీక్ 2023 నిర్వహిస్తున్నామని ప్రోగ్రాం ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ అట్టాడ అవినాష్ తెలిపారు. ఈ మేరకు నగరంలోని విజేఎఫ్ సమావేశంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అట్టాడ అవినాష్ మాట్లాడుతూ గతానికి భిన్నంగా రీతిలో ఆంధ్రా ఫ్యాషన్ వీక్ ఉంటుందన్నారు. ఈ పోటీలకు ఎంపిక ప్రక్రియను నాలుగు రోజులపాటు నిర్వహించనున్నామని అందులో భాగంగా ఈనెల 18న విశాఖలో 25న రాజమండ్రిలో 26న విజయవాడలో చివరగా డిసెంబర్ 3న మరోసారి విశాఖ లో ఎంపికలు జరుగునున్నాయని తెలిపారు. ఈఎంపిక ప్రక్రియలో మిసెస్ ఇండియా ఇంటర్నేషనల్ 2017అంజలి వర్మతో పాటు పలువురు ప్రముఖులు సెలెక్టర్లుగా వ్యవహరించనున్నట్లు ఆయన తెలిపారు. మూడు విభాగాలుగా జరగనున్న ఎంపిక విధానంలో ప్రిన్సి అండ్ ప్రిన్సెస్ ఆంధ్రా మిస్టర్ అండ్ మిస్ ఆంధ్రా మిసెస్ ఆంధ్రా (వివాహితులు) గా ఎంపిక సొసైటీ ఆధ్వర్యంలో తాము అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆంధ్రా ఫ్యాషన్ వీక్ 2023కార్యక్రమం అనేకమందిని సేవా మార్గం వైపు నడిపిస్తుందనే నమ్మకం ఉందన్నారు. ఈసందర భ్ంగా ఆంధ్రా ఫ్యాషన్ వీక్ 2023బ్రోచర్ ను ఆవిష్కరించారు ఈసమావేశంలో మిసెస్ ఇండియా ఇంటర్నేషనల్ 2017అంజలి వర్మ ప్రముఖ వైద్యులు, సామాజిక సేవాకార్యకర్త డాక్టర్ పొలిశెట్టి సునీత ఆంధ్రా ఫ్యాషన్ వీక్ చీఫ్ కో ఆర్డినేటర్లు మొల్లి కమల్ కుమార్ పేవకాయల శ్రీనివాస్ కో ఆర్డినేటర్ దీప్తి, కోర్ కమిటీ మెంబర్లు రాజన్ నాగేంద్ర మహేష్ మిర్తిపతి, రాము తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికార సభ గ్రాండ్ సక్సెస్

అనకాపల్లి,నవంబర్ 9, ప్రభాతవార్త

అనకాపల్లి నియోజకవర్గ వైసిపి శ్రేణులు ఉత్సాహంతో ఉరకలేస్తున్నాయి. పార్టీపై వచ్చిన ఆరోపణలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతున్న నాయకులుతమ జనబలం ఏమిటో గురువారం జరిగిన సామాజిక సాధికార సభ ద్వారా నిరూపించారు. గుడివాడ కుటుంఆనికి అనకాపల్లి నియోజకవర్గ ప్రజల గుండెల్లో స్థానం పదిలంగా ఉందని ఈ సభ నిరూపించింది. అనకాపల్లి రాజకీయ చరిత్రలో కనీవిని ఎరుగని భారీ బహిరంగసభ ప్రత్యర్థులను ఆలోచింపచేసేవిధంగా మారింది. మంత్రి అమర్నాథ్ చరిష్మా ఏంటో ఆయనపై విమర్శలు గుపి ్పంచే వారికి అర్థమై ఉంటుంది.స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో గురువారంజరిగిన సామాజిక సాధికార సభ సక్సెస్ కావడంతో పార్టీ శ్రేణులుజోష్‌గా కనిపిస్తున్నాయి. ఎన్నికల దగ్గర పడుతున్న నేపత్యంలో సాధికార సభ విజయవంతం కావడం ఆ పార్టీకి మరింత బలాన్ని పెంచిందని చెప్పుకోవచ్చు. వైసిపి ఉత్తర రీజినల్ కోఆర్డినేటర్ వైవి సుబ్బారెడ్డి సాక్షిగా జరిగిన ఈ సక్సెస్ సభ మంత్రి అమర్నాథ మైలేజ్ మరింత పెంచనుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### బ్రహ్మాండంగా సాగిన బైక్ ర్యాలీ

కాగా ఈసభకు ముందు పార్టీ కార్యకర్తలతో భారీ బైక్‌ర్యాలీ జరిగింది. వై.సుబ్బారెడ్డితో పాటు పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు సామాజిక సాధికార బస్సులో గురువారం ఉదయం అనకాపల్లి మండలం మారేడుపూడిగ్రామానికి చేరుకున్నారు. అక్కడ మంత్రి అమర్నాథ్, పార్టీ పెద్దలు వారికి స్వాగతం పలికారు. అక్కడి నుంచి కశింకోట మండలం తేగాడ వరకు నిర్విరామంగా వేల సంఖ్యలో పార్టీ కార్యకర్తలు , అభిమానులు బైక్‌ర్యాలీతో వీరిని తీసుకువచ్చారు. సుమారు గంటన్నరపాటు ఈ బైక్‌ర్యాలీ సాగింది. తేగాడ చేరుకున్న వైవిసుబ్బారెడ్డి, అమర్నాథ్‌కు కశింకోట జడ్పిటిసి శ్రీధర్‌రాజుగజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈ గ్రామంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌ను వీరు తిలకించారు. నూతనంగా నిర్మింఇన వైయస్సార్ వెల్నెస్ సెంటర్,రైతు భరోసా కేంద్రం, సచివాలయంను సుబ్బారెడ్డి ,అమర్నాథ్ ప్రారంభించారు. వీటన్నింటికి మించి గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిరి ్మంచిన జగనున్న ఇళ్ళను వీరు సందర్శించారు. ఆయా గృహాలలో నివాసం ఉంటున్న వారితో వీరు ముచ్చటించారు. సొంతిల్లు అంటూ లేని తమకు జగనన్న ఇళ్లు నిర్మించిఇవ్వటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. తమ కుటుంబాలు జగన్మోహనరెడ్డికి రుణపడి ఉంటాయని చెప్పారు. ఆ తర్వాత నాడు-నేడు పథకం కింద ఆధునీకరించిన మోడల్‌స్కూల్‌ను వీరు సందర్శించారు. ఆ స్కూల్లో చిన్నారులతో వైవిసుబ్బారెడ్డి కాసేపు ముచ్చటించారు.

## రక్తదానం చేయండి - ప్రాణాలు కాపాడండి

### 70 యూనిట్ల రక్త సేకరణ : జిల్లా కలక్టర్ సుమిత్ కుమార్

పాడేరు, నవంబర్ 9, ప్రభాతవార్త



రక్తదానంతో ప్రమాదంలో ఉన్న రోగుల ప్రాణాలు కాపాడాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఎఎస్ఆర్ బ్రాంచి వారి సౌజన్యంతో ఎపి రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలక్టర్ ప్రోత్సాహంతో గురువారం కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన రక్తదాన శిభిరాన్ని కలక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతులందరూ రక్త దానం చేయాలని, రక్తదానం వల్ల ఎటువంటి అనారోగ్య ఫలితాలు జరగవని, ఆరోగ్యవంతులు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చని వివరించారు. ఈ రక్త దాన శిభిరంలో పాడేరు డివిజనులోని ఎనిమిది మండలాల రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిబిరంలో సిఆర్పిఎఫ్ 198 బెటాలియన్ నుంచి 20 మంది జవాన్లు, పాడేరు డిగ్రీ కళాశాల నుండి 15 మంది విద్యార్థులు రక్తదానంలో పాల్గొని వారి సేవా దృక్పదాన్ని చాటుకొన్నారు. జిల్లా కలక్టర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారికి జిల్లా కలక్టర్ చేతులు మీదుగా సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ శిబిరంలో 70 యూనిట్ల రక్తం సేకరించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడేరు ఎంపిడిఓ నవీన్, ఎపి రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి.చిన్నికృష్ణ, సెక్రటరీ వి.త్రినాధ్‌రావు నాయుడు, ఉపాధ్యక్షుడు కె.అప్పలస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒ.ప్రశాంత్ కుమార్, ట్రెజరర్ వి.చంద్రశేఖర్, రెడ్ క్రాస్ సభ్యులు డా.జి.రూప కళ, కె.సింహాచలం, వి.లోహితాస్, పి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డా.డీవీజి.శంకరరావుకు జిఓ నెం.3 పునరుద్ధరణపై

## అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం వినతి

పాడేరు,నవంబర్9, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యటనకు వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డా.డీవీజి. శంకరరావుని కలిసి ఆదివాసీ ఉద్యోగ ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ముఖ్యంగా రాష్ట్రంలో నూతన జిల్లాలు ఏర్పడినందున అల్లూరి జిల్లా, పార్వతీపురం మన్యం జిల్లాల్లో 99% జనాభా ఆదివాసీలు ఉండడం, ఆదివాసీలు అన్ని రంగాల్లో వెనకబడి ఉండడం, జి.ఒ.నం.3రద్దు వలన రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించడం మూలంగా 99%ఉన్న ఆదివాసీలకు 6 ఉద్యోగాలు ఒకశాతం ఉన్న ఆదివాసేతరులకు 94ఉద్యోగ,ఉపాధి అవకాశాల్లో తీవ్రంగానష్టం జరుగుతుందని కావునా జిఓ నెం-3 పునరుద్దరణ చేసి న్యాయం చేయాలనీ రాష్ట్ర ఎస్టీ కమీషన్ కలిసి వినతిపత్రం అందజేసినట్లు అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం ఏఎస్సార్ జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం, జిల్లా ఉపాధ్యక్షులు పాంగి నందో, వర్కింగ్ ప్రెసిడెంట్ భీముని రాంబాబు, సంయుక్త కార్యదర్శి జి.వికస్, జిల్లా కార్యవర్గసభ్యులు డుంబేరి రాజు,కె.జలంధర్, కె.నాగరాజు పేర్కొన్నారు. కావున అల్లూరి జిల్లా, పార్వతీపురంమన్యం జిల్లా పూర్తిగా ట్రైబల్ డిస్ట్రిక్ట్స్ అయినందున ఆదివాసీలకు ఉద్యోగ నియామకాల్లో 100% రిజర్వేషన్ అమలు చేయాలని, అలాగే స్పెషల్ డిఎస్‌సి ప్రకటించాలని, ప్రమోషన్లు తదితర ప్రధాన సమస్యల పరిష్కారంచాలని కోరగా దానికి ఎస్టీ కమీషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామనీ హామీ ఇచ్చారని అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు ముఖి శేషాద్రి, బోయపల్లి సింహాచలం తెలిపారు.

## పాడేరు-1 సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి మళ్ళీ జగనే ఎందుకు కావాలి? కార్యక్రమం

పాడేరు, నవంబర్ 9, ప్రభాతవార్త



పాడేరు-1 సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి మళ్ళీ జగనే ఎందుకు కావాలి? అనే కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సీపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. గురువారం సచివాలయాన్ని సందర్శించారు. పాడేరు మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, ఏఎంసి ఛైర్మన్ కూతంగి సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్న, జిల్లా పంచాయితి రాజ్ విభాగ అధ్యక్షులు గబ్బాడ చిట్టిబాబు, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు వనుగు బసవన్న దొర, మండల కన్వీనర్ పలాసి కోటేశ్వర రావు, పీఏసిఎస్ ఛైర్మన్ తమర్భ వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు పసుపుల సత్యనారాయణ, ఎఎంసి వైస్ ఛైర్మన్ కొండబాబు, ఎంపీటీసీలు లకే రామకృష్ణ పాత్రుడు, కుంతూరు నరసింహమూర్తి, దూసురు సన్యాసిరావు, సర్పంచులు వంతాల రాంబాబు, సోమెలి లక్ష్మణరావు, గొల్లోరీ నీలకంతం, కుర్రబోయిన సన్నిబాబు, బోయిన చిట్టిబాబు, కన్వీనర్లు కొట్టగుల్లి నాగేంద్రకుమార్, మినుముల కన్నా పాత్రుడు, పలాసి రామారావు, ముదిలి సత్యనారాయణ, వంతాల నరేష్, పాడి సింహాచలం సీనియర్ నాయకులు ఊర్వశీ రాణి, కొట్టగుల్లి కొండాజి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు ఆర్చరీ గోల్డ్ మెడల్ విజేత బైరాగి నాయుడు రాక.. ఘన స్వాగతానికి ఏర్పాట్లు

పాడేరు,నవంబర్9, ప్రభాతవార్త



ఇండియన్ ఒలింపిక్స్‌గా పిలవబడే గోవాలో 26 అక్టోబర్ 26వ తేదీ నుండి నవంబర్ 9 వరకు జరిగిన 37వ జాతీయ క్రీడల్లో, ఆర్చరీలో గోల్డ్ మెడల్ గెలిచి, తొలిసారిగా అల్లూరి జిల్లా పాడేరు ఈ నెల 10వ తేదీ శుక్రవారం విచ్చేస్తున్న సందర్భంగా బైరాగి నాయుడుకి ప్రజలందరి సహకారంతో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నామని నిర్వాహకులు అల్లూరి ఆర్చరీ అకాడెమీ ఫౌండర్, కోచ్ సుధాకర్ నాయుడు, వందేమాతరం శ్రీనన్న, టీమ్ పేర్కొన్నారు. కావునా బైరాగి నాయుడుకు ఘనంగా స్వాగతం పలికేందుకు క్రీడాకారులు, క్రీడాభిమానులు, అన్ని వర్గాల ప్రజలందరూ, అభిమానులు ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## వినియోగదారుడా మేలుకో

### చట్టం నీకు కల్పించిన హక్కులను తెలుసుకో -గోడపత్రిక విడుదల చేసిన ఎస్పీ తుహిన్ సిన్హా

పాడేరు, నవంబర్ 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం జిల్లా ఎస్పీ కార్యాలయం ఆవరణలో అల్లూరి జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య కార్యవర్గం, ఎస్పీ పోలీస్ ఆధ్వర్యంలో గోడ పత్రికలను గురువారం ఆవిష్కరించారు. ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం 2019 అమలు ప్రకారం ప్రతి వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలన్నారు. తూనికలు, కొలతలు వినియోగదారులు పట్ల అప్రమత్తం మూగా ఉండాలన్నారు. పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు మారుమూల సంతలలో జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య సంతలలో అవగాహన కల్పించాలన్నారు. ఎల్లవేళలా మీరు చేస్తున్న కార్యక్రమాలపై పోలీస్‌శాఖ సహకారం ఎప్పుడు ఉంటాయని ఎస్పీ హామీ ఇచ్చారు. మంచి కార్యక్రమం చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉన్నాన్నారు. వినియోగదారుల హక్కులు చట్టలకు సంబంధించిన పివిఏప్ మా పోలీస్ శాఖకు పంపించమన్నారు. మా వంతు వినియోగదారుల హక్కులు చట్టాలపై అవగాహన చేస్తామన్నారు. జిల్లా సూపరింటెండెంట్ పోలీస్ వారికీ వినియోగదారుల సంఘాల సమాఖ్య కమిటీ తరుపున ఎస్పీ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. జిల్లా వినియోగదారుల సంఘాల అధ్యక్షులు బాడిదే చిట్టిబాబు, జిల్లా జనరల్ సెక్రటరీ బాదంగి సూర్యకల, జిల్లా వైస్ ప్రెసిడెంట్ గద్దంగి రమేష్, జిల్లా కార్యదర్శి కిముడు రమేష్, జాయింట్ కార్యదర్శి ఓలిసిరి బాలరాజు జిల్లా మహిళా ఉప అధ్యక్షులు తెడ బారికి ముత్యాలమ్మ, మహిళా కార్యదర్శి దూది రామమ్మ వేదమాయ మండల వినియోగదారుల సంఘం అధ్యక్షులు కూడ కృష్ణబాబు కోశాధికారి జి.అప్పారావు పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్ కమిటీల ఏర్పాటు

పాడేరు,నవంబర్9,ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లాలో కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ కమిటీ గురువారం ఏర్పాటు చేశారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారని పలు శాఖల అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ కమిటీలో వినియోగదారుల సేవాసంఘం నుండి పాంగి వెంకటరమణ, జవ్వాది పరమేశ్వరి, సోనియా ప్రసన్న కుమార్‌లకు చోటు కల్పించారు. ఈ కమిటీ ప్రభుత్వపథకాలపైన, పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం, అంగన్వాడీ, రేషన్ డిపోలంటి వాటిలో ఎటువంటి అవకతవకలు జరుగ కుండా సూపర్‌విజింగ్ చెయ్యనున్నారని జిల్లా వినియోగదారుల సేవా సంఘం అధ్యక్షులు లకే నానిపాత్రుడు పేర్కొన్నారు.



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక పర్యవేక్షణ

పెదబయలు, నవంబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర వైద్యశాఖ జెడి జి జనార్దన్, రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ వైద్య శాఖ గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక పర్యవేక్షణ చేసారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డ్స్, పేషెంట్స్ ఓపి పరిస్థితి పరిశీలించారు. అనంతరం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జనాభా నియంత్రణ (కుటుంబ నియంత్రణ) గూర్చి మాట్లాడుతూ వివాహ వయసు పాడించి కోవాలని అవగాహనా లోపంతో చిన్నప్పుడే వివాహాల్లి అనారోగ్యాన్ని తల్లిబిడ్డలు గురవుతున్నారని వివాహ అనంతరం పిల్లల్ని కనుటకు బిడ్డకు బిడ్డకు మధ్య దూరాన్ని పాటించాలని తెలిపారు పిల్లలు ఇక చాలు అనుకొంటే కుటుంబ నియంత్రణ చేసుకోవాలని లేదా హార్మోన్ ఇంజక్షన్ ద్వారా మూడు నెలలకు ఏపిఎంసిడి ఒక ఇంజక్షన్ వేయించుకోవాలన్నారు. లేదా తరచుగా ఉన్న మందులు వినియోగించాలన్నారు. అపోహలున్నవ తల్లి బిడ్డల ఆరోగ్య పాదవుతుందని గర్భం రాకుండా ఛాయా మాత్రలు నిరోధిక వినియోగించాలన్నారు. వెంటవెంటనే పిల్లలు కనకుండా ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు, గర్భవతులు ప్రసవాలు హాస్పిటల్స్‌లో జరిగే విధంగా ఆరోగ్య సూచనలపై అందుబాటులో గల వైద్యుల దగ్గరకెళ్లి పరీక్షించుకోవాలన్నారు. ఈనెల 21 నుండి డిసెంబర్ 4 వరకు వేసెక్టమి కార్యక్రమంలో ఇద్దరి పిల్లలతో సరిపెట్టుకొని కుటుంబ నియంత్రణ చేపించుకోవాలన్నారు. డా.సింధూరు పడల్ ఎంపీ హెచ్ ఇగ్ర వెంకట రావు సిబ్బంది పాల్గొన్నారు.

### అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పలు సిహెచ్‌సీ, పీహెచ్‌సీలను

## తనిఖీ చేసిన ఏపీ కుటుంబ నియంత్రణ విభాగ జాయింట్ డైరెక్టర్ గంపరాయి జనార్ధన్

ముంచంగిపుట్టు, నవంబర్ 9, ప్రభాతవార్త



ఆంధ్ర ప్రదేశ్ కుటుంబ నియంత్రణ విభాగం జాయింట్ డైరెక్టర్ గురువారం అల్లూరి జిల్లాలోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సామాజిక ఆరోగ్య కేంద్రాలతోపాటు జిల్లా ఆసుపత్రులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు ప్రధానంగా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల సామాజిక ఆరోగ్య కేంద్రం, కిలగాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన ఈ సందర్భంగా తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎక్కువ శాతం మాతా శిశు మరణాలు అధికంగా జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని పలు ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేసి ఆయా ప్రాంతాల్లో గల ప్రజలకు కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయా ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులకు ఆశా కార్యకర్తలకు వైద్య సిబ్బందికి సూచించడం జరిగిందన్నారు. ప్రధానంగా కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించకపోవడం వలన గర్భస్రావం ఎక్కువ జరగడం తోపాటు అనవసర ప్రసవాలు జరగడం వలన తల్లులకు అధిక రక్తహీనత జరగడం వల్ల ఎక్కువగా రక్తహీనత ఏర్పడి మాతా శిశు మరణాలు సంభవిస్తున్నాయని అదేవిధంగా ఎక్కువ ప్రసవాలు జరగడం వలన పొట్టి బిడ్డలకు రక్తహీనత రోగ నిరోధక శక్తి తగ్గిపోవడం వలన శిశు మరణాలు ఎక్కువగా సంభవిస్తున్నాయని ఆయన అన్నారు. అంతేకాకుండా పుట్టబోయే బిడ్డలు నెలలు నిండకుండా పుట్టడంతో పాటు తక్కువ బరువుతో పుట్టడం వలన శిశు మరణాలు సంభవిస్తున్నాయన్నారు. అందుకోసం ప్రధానం గా గర్భం దాల్చకుండా కొన్ని పద్ధతులు పాటించాలని ఆయన సూచించారు. అందులో ప్రధానంగా గర్భం అవసరం లేని సమయంలో మాలయన్ మాత్రలు వాడటం, వారానికి రెండు చొప్పున వేసుకునే ఛాయా మాత్రలు, మూడు నెలలకు ఒకసారి వేసుకుని అంత్ర ఇంజక్షన్, అత్యవసర గర్భ నిరోధక మాత్రలు వాడటం, ప్రసవం అనంతరం పిల్లలు కొంతకాలం వద్దనుకునేవారు కాపర్టీలను వేయించడం వలన గర్భం త్వరగా రాకుండా నిరోధించవచ్చు అన్నారు. కొన్ని సమయాల్లో ఆకస్మికంగా జరిగే గర్భస్రావాల తర్వాత కూడా గర్భ నిరోధక పద్ధతులు పాటించకపోవడం వలన కూడా మాత శిశు మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. అందుకుగాను పెళ్లి అయిన ప్రతి ఒక్కరూ భార్యాభర్తలు తప్పనిసరిగా కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించి మాతా శిశు మరణాలను అరికట్టాలని ఆయన సూచించారు అదేవిధంగా సంబంధిత ఆరోగ్య కేంద్రాల్లో కూడా వైద్య సిబ్బంది వైద్యాధికారులు గ్రామాల్లో ప్రత్యేక కుటుంబ నియంత్రణ అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి ప్రజలకు వివరించాలన్నారు అంతేకాకుండా ప్రతి ఆరోగ్య కేంద్రంలో తప్పనిసరిగా ప్రతి నెల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యులకు ఆయన సూచించారు. అదేవిధంగా పలు ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత ఉందని వాటిని అధిగమించేందుకు ప్రభుత్వానికి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన తెలిపారు. ముంచంగిపుట్టు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు మౌనిక, ధరణి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వినియోగదారుల జిల్లా కమిటీ సభ్యుడు ప్రసన్నకుమార్‌కు ఘన సన్మానం

ముంచింగిపుట్టు, నవంబర్ 9, ప్రభాతవార్త



వినియోగదారుల హక్కులు కాపాడేందుకు కృషి చేస్తానని జిల్లా వినియోగదారుల సేవా సంఘం కమిటీ సభ్యులు సోనియా ప్రసన్నకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వినియోగదారుల సేవా సంఘం ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు జిల్లా విజిలెన్స్ కమిటీలో సభ్యులుగా ఎంపికైనా ప్రసన్నకుమార్‌కు దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం జిల్లా వినియోగదారుల సేవా సంఘం కమిటీ సభ్యులు సోనియా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఇటీవల అల్లూరి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్ కమిటీ నియామకం జరిగాయని, ఈ కమిటీలో అల్లూరి జిల్లాలో ఉన్న 22మండలాలకు సంబంధించి పాంగి వెంకటరమణ, జవ్వాది పరమేశ్వరి,సోనియా ప్రసన్నకుమార్ లను జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులుగా ఎంపిక చేశారని ఆయన అన్నారు. అలాగే జిల్లాలో ఉన్న 22 మండలాల వినియోగదారుల సేవ సంఘం పెద్దలతో సమన్వయం చేసుకుంటూ వినియోగదారుల హక్కుల కోసం పనిచేస్తామని, వినియోగదారులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల మండల కమిటీ సభ్యులు ఎస్,సూర్య జ్యోతి, కాంతారు మోహన్, సొలగం గాసిరామ్ దొర, బి.పూర్ణ రావు,ఆర్.నాగభూషన్, వర్తకులు ఎల్.రమణ, కె.గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం

యలమంచిలి, నవంబర్ 9, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో నెహ్రూ నగర్ సచివాలయంలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త ఎలమంచిలి వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు దొర మున్సిపల్ కమిషనర్ కొండలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నెహ్రూ నగర్ సచివాలయ పరిధిలో డిస్ప్లే బోర్డు ఏర్పాటు చేశామని ఈ బోర్డులో ఈ సచివాలయ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాల గురించి పూర్తి వివరాలు ఇందులో ఉంటాయని తెలిపారు. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి పూర్తిగా విశ్లేషించారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సచివాలయాలు ఏర్పాటు చేసిన తర్వాత ప్రతి సచివాలయంలోని ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందేటట్లు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్త మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఏ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే ఎన్నో ప్రయాసలో వ్యత్యాశలు గురు కావాల్సి వచ్చేదని కానీ జగన్ ముఖ్యమంత్రి అయ్యాక సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయని దీనివల్ల రాబోయే రోజుల్లో కూడా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు మున్సిపల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమం

యలమంచిలి, నవంబర్ 9, ప్రభాతవార్త



యలమంచిలి మండలంలోని షేకిల్ పాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్ పాల్గొన్నారు. వైఎస్ఆర్సిపి జెండా నెగరువేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేకూరే విధంగా వాలంటీర్ వ్యవస్థను సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టారని వాటి ద్వారా అర్హత కలిగిన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు చేరుతున్నాయని తెలిపారు గత ప్రభుత్వం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏ ఒక్క సంక్షేమ పథకం లబ్ధిదారులకు చేరలేదని అభివృద్ధి అంటూ ఏమీ లేదని అన్నారు ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఎటువంటి అవినీతి లేకుండా సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు చేకూరే విధంగా చర్యలు చేపట్టారని ఇది ఎంతో ఆనందదాయకమని మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎన్నుకోవాలని కోరారు. ఈ గ్రామంలో పల్లె నిద్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్ సేనాపతి రాము వేసం వాసు ఎల్లపు శ్రీరాములు రాజు మరిచే అప్పారావు గణేష్ వైఆర్సిపి కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ పరిశుభ్రత కిట్ల పంపిణీ

హుకుంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త



మండల కేంద్రంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి కొడా ఈశ్వరరావు గురువారం స్వచ్ఛపరిశుభ్రత కిట్ల(సానిటైజర్)ను ఉపాధ్యాయులకు పంపిణీ చేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో గల సుమారు 215 పాఠశాలలకు ఈ కిట్లను అందించమని ఒక్కొక్క ప్రైమరీ పాఠశాలకు అందించిన కిట్ల విలువ 8 వేల నుండి పదివేల వరకు ఉంటుందని అలాగే హై స్కూల్ పరిధిలో పాఠశాలలకు 20 వేల నుంచి 25 వేల వరకు విలువ ఉంటుందని ఆయన చెప్పారు. అదే కాక శానిటైజర్‌లతోపాటు పిల్లలకు స్పోర్ట్స్ మెటీరియల్ కూడా అందించమన్నారు. కావున ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా పాఠశాలలో బాత్రూములు అన్నీ కూడా పరిశుభ్రత కలిగి ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## రైతులను ఆదుకోవడంలో వైసిపి ప్రభుత్వం విఫలం

### గుమ్మిరేవుల పంచాయితీలో పంట నష్ట బాధితులను పరామర్శించిన జనసేన నాయకులు

గూడెంకొత్తవీధి, నవంబర్ 9, ప్రభాతవార్త



పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని పాడేరు నియోజకవర్గ జనసేన నాయకులు అన్నారు. గురువారం జీకేవీధి మండల పరిధిలో గుమ్మిరేవుల పంచాయితీలో పంట నష్టపోయిన పలు గ్రామాలను సందర్శించి రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని రైతులకు భరోసానించారు. నాయకులు మాట్లాడుతూ స్థానిక పాడేరు నియోజకవర్గ ఎంపీ ఎమ్మెల్యేలకు రైతుల కష్టాలు అంతుపట్టవా అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పంటలు పూర్తిగా దెబ్బతిని నష్టాలతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఏర్పడుతుంటే నిమ్మకునీరెత్తనట్లు ప్రజా ప్రతినిధులు చోద్యం చూడడం సమంజసం కాదని ప్రజలు నష్టాలలో ఉంటే ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టీ పట్టనట్లు వ్యవహరించడం చాలా బాధాకరమైన అంశమని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు పంట నష్టపోతున్న రైతులను ఆదుకోవడంలో చొరవ చూపాలని లేకుంటే ప్రజాఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. జనసేన మండల అధ్యక్షులు కొయ్యం బాలు, కొయ్యం సిద్ధూ, కోటేశ్వరరావు, వనపాల ఈశ్వర్, కూడా మధు, కిల్లో రాజన్, ఉల్లి సీతారాం, వంతల రాజారావు, శెట్టి స్వామి, జి.మాడుగుల మండల ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహన కమిటీ అధ్యక్షులు తాంగుల రమేష్,కొర్ర భానుప్రసాద్ పాల్గొన్నారు.

## జాతీయ రహదారులలో పైపులైన్ పేరిట తవ్వకాలు జరిపితే చర్యలు

### అనుమతులు లేకుండా రోడ్లు తవ్వితే పైప్‌లైన్‌లను తొలగిస్తాం: ఆర్ అండ్ బి జేఈ భారత్

గూడెంకొత్తవీధి, నవంబర్ 9 ప్రభాతవార్త



జాతీయ రహదారులలో పైప్ లైన్ పేరిట తవ్వకాలు జరిపితే చర్యలు చేపడతామని చింతపల్లి ఆర్ అండ్ బి జేఈ భరత్ అన్నారు. మండల కేంద్రానికి సమీపంలో పూజారిపాకలు రహదారిలో పైప్‌లైన్ కోసం తీసిన గోతులు పూడ్చకపోవడంతో గత రెండు రోజులుగా రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్న విషయం ఆయన దృష్టికి వెళ్లడంతో స్పందించిన జేఈ తవ్వకాలపై నోటీసులు జారీచేసి కేసు నమోదు చేస్తామని మూడు నాలుగు చోట్ల రహదారులు తవ్వడానికి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా రోడ్లు తవ్వి ప్రజలకు తీవ్ర అంతరాయాన్ని కలిగించడంపై ఆయన మండిపడ్డారు. ఎటువంటి అనుమతులు లేకుండా రహదారులు తవ్వితే పైప్ లైన్లను తొలగిస్తామని గుత్తేదారులపై సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

## బాధ్యతగా నిర్వహిద్దాం.: ఎండిఓ శ్రీనివాసరావు

నక్కపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మన రాష్ట్రానికి ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నెరవేస్తున్న కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేయాలని ఏ ఒక్కరు నిర్లక్ష్యం వహించవద్దని ఎండిఓ శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిష్టాత్మంగా ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే కార్యక్రమం మొదటి విడతగా నక్కపల్లి మండలంలో గురువారం మధ్యాహ్నం మండలంలోని దేవవరం గ్రామం నుంచి ప్రారంభమవుతుందని ఈ నెల 23 వరకు పది సచివాలయాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ప్రధానంగా ఈ కార్యక్రమాలకు నోడల్ అధికారిగా ఈవో యుఆర్డీ సత్యనారాయణ, కో-కన్వీనర్‌గా సచివాలయ కార్యదర్శి వ్యవహరిస్తారని దీని దృష్టిలో ఉంచుకొని బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాల బ్రోచర్లను ఇంటింటికి అందజేయడంతో పాటు సంక్షేమ పథకాల లబ్ధి గ్రామానికి ఎంత జరిగిందని బోర్డ్ ఆవిష్కరణ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో జరుగుతుందని, ఈ కార్యక్రమం జయప్రదం చేసే విషయంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి జగన్ ఎందుకు కావాలి అనే బ్రోచర్ను కార్యదర్శిలకు సచివాలయం వారిగా అందజేశారు. ఈ సమావేశంలో హౌసింగ్ డిఇ ఏవో దెందుకూరు సీతారామరాజుతోపాటు మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు మజ్జి శ్రీనివాసరావు, నర్సింగరావు, అప్పలరాజు, కుమారస్వామి, బాబురావులతోపాటు పివిపి రాజశేఖర్‌లు ఉన్నారు.

## దార్లపూడిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం

ఎస్.రాయవరం, నవంబర్ 9, ప్రభాతవార్త



మండలంలోని దార్లపూడి గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎంపిడివో రామచంద్ర మూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక చేపట్టిన పలు అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు పోలిశెట్టి పెద ఈశ్వర్రావు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా, అభివృద్ధి ప్రధాతగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేవలం వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని, ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా సుమారు 98% శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, అందుకే మరలా జగనే ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ముఖ్యమంత్రిగా కావాలని రాష్ట్ర ప్రజలు అందరూ కోరుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఎంపిటిసి దేముడమ్మ వార్డు సచివాలయ పరిధిలో పలు సంక్షేమ పథకాలు పొందిన లబ్దిదారుల పట్టిక గల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఈవో ఆర్డీ సత్యన్నారాయణ, పంచాయతీ సెక్రటరీ రమేష్ బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## 14న ఉచిత కంటి చికిత్సా శిబిరం

ఎస్.రాయవరం, నవంబర్ 9, ప్రభాతవార్త



ఈ నెల 14న అనగా మంగళవారం మండలంలోని అడ్డురోడ్డు తిమ్మాపురంలో ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరం ఏర్పాటు చేసినట్టు జనసేన పార్టీ నాయకులు శానాపతి బాబురావు మాష్టారు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఇటీవల మరణించిన తన కుమార్తె కుసుమ కావ్య జ్ఞాపకార్థం 14న అడ్డురోడ్డులోగల ఎస్‌కెఎంఎల్ ధాబా వద్ద ఉచిత కంటి శస్త్ర చికిత్సా శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరానికి వచ్చేవారు ఆధార్, ఆరోగ్యశ్రీ కార్డులతో పాటుగా ఫోన్ నెంబర్ తప్పనిసరిగా తీసుకురావాలని, అధునాతన పరికరాలపై కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి కంటి శుక్లం ఆపరేషన్ ఉచితంగా చేసి మందులు పంపిణీ చేస్తామని, ఈ కార్యక్రమాన్ని శంకర్ ఫౌండేషన్ సహకారంతో, కిరణ్మయి ప్రాథమిక కంటి ఆసుపత్రి నిర్వహణలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్ము రాజు, సింగర్ల కోటి, కోన దుర్గా ప్రసాద్,బల్లంకి రాజు, శానాపతి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం వద్ద బోరు నిర్మాణం

మాడుగుల, నవంబర్ 9, ప్రభాతవార్త



మాడుగుల మండలం కే జే పురం శివాలయం వద్ద ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు మంజూరు చేసిన బోరను గురువారం నిర్మాణం చేపట్టారు. ఎందుకు గ్రామస్తులు భక్తులు డిప్యూటీ సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఈ బోరు నిర్మాణంలో ఇటు రైతులకు అటు బాటసారులకు, ఆలయానికి వచ్చే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీకి గిరి కుటుంబాల నుండి గట్టి షాక్

### డిప్యూటీ సింఎం సమక్షంలో సిపిఎం పార్టీ నుండి వైసీపీలో చేరిన 17 కుటుంబాలు

మాడుగుల, నవంబర్ 9, ప్రభాతవార్త



కమ్యూనిస్టు పార్టీ సిపిఎంకు మండలంలోని వాకబు పంచాయతీ కోడాపల్లి శివారు గ్రామానికి చెందిన 17 కుటుంబాలు సిపిఎం పార్టీకి షాక్ ఇచ్చాయి. వారంతా మంత్రి ముత్యాలనాయుడు సమక్షంలో గురువారం వైసీపీలో చేరారు. దశాబ్దాల కాలం నుండి తమను పావులుగా వాడుకుంటూ సిపిఎం పార్టీ తన ఉనికిని చాటుకుంటుందని వైసీపీలో చేరిన పలువురు వాపోయారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు గిరిజన గ్రామాల ప్రజలు పట్ల ఉన్న సామాజిక స్పృహతో మారుమూల గ్రామాలలో సైతం మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేశారని, పథకాల ద్వారా కూడు గుడ్డ అందుతుందని, రవాణా సౌకర్యాల కల్పించారని గిరి ప్రజలు వాపోయారు. ఈ నేపథ్యంలో మంత్రి నాయకత్వంలో ముందుగు సాగి భవిష్యత్‌కు బాటలు వేస్తున్న వైసిపి పార్టీ అడుగుజాడలలో నడుస్తమని గ్రామస్థులు చెబుతూ గురువారం మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాళ్ళు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, జెడ్పీటీసీ కర్రి సత్యం, యువ నాయకులు కర్రి సూరి నాయుడు, వాలాబు వైఎస్సార్సీపీ నాయుకుడు పోడెల నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జీవాల పెంపకం మెళకువలపై అవగాహన సదస్సు

మాడుగుల, నవంబర్ 9, ప్రభాతవార్త



మాడుగులలోని డా.వైఎస్సార్ అగ్రి ల్యాబ్ ఆవరణలో పాడేరు డివిజన్ పరిధిలోని 8 మండలాల పశు వైద్యాధికారులతో జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో గురువారం జీవాల పెంపకంలో శాస్త్రీయ యాజమాన్య మెలకువలపై పాడేరు డివిజన్ ఉప సంచాలకులు డా.సి.హెచ్.నరసింహులు అవగాహన సదస్సు నిర్వహించారు. జాతీయ లైవ్ స్టాక్ మిషన్ ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీపై ఔత్సాహిక రైతులకు గొర్రెలు, మేకలు, కోళ్లు ఫారం నిర్వహించుకొనుటకు 20 లక్షల నుండి కోటి రూపాయలు వరకు మీ గ్రామానికి సంబంధించిన బ్యాంకు వారి సమ్మతితో రుణ సదుపాయం వినియోగించుకోవాలని తెలియజేసారు. లింగ నిర్ధారిత వీర్యం, పశు విజ్ఞాన బడుల నిర్వహణ, రైతు భరోసా కేంద్రాల గ్రేడింగ్, 1962 సేవలు మొదలైన శాఖపరమైన అంశాలపై 8 మండలాల డాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. రేపటి నుండి ఈ నెల 30 వరకు నిర్వహించే బ్రూసెల్లోసిస్ వ్యాధి నిరోధక టీకా కార్యక్రమంలో పాడి రైతు లందరూ తమ వద్ద ఉన్న 4 నెలలు వయసు దాటిన ఆడ పెయ్యలకు టీకాలు వేయించి తద్వారా పశువుల నుండి మనుషులకు ఈ వ్యాధి రాకుండా కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా.చిన్నం నాయుడు, డా.చిట్టి నాయుడు, డా.సింహాద్రప్పదు, డా.రాంబాబు, పశు వైద్యాధికారులు పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు

మాడుగుల, నవంబర్ 9, ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎల్ గదబవీధి గ్రామంలో నాటు సారా తయారు చేస్తున్న స్థావరంలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. అందిన సమాచారం మేరకు గదబవీధి గ్రామ శివార్లలో తనిఖీలు నిర్వహించిన ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ ఎస్ సింహాద్రి సిబ్బంది నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 900 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసి వారి నుంచి ఎనిమిది లీటర్ల నాటు సారాను స్వాధీనపరుచుకున్నారు. ఈ కేసుకు సంబంధించి వంతల దేముడు, వి.నాగరాజులను అరెస్టు చేసి డిమాండ్‌కు తరలించినట్టు సిఐ తెలిపారు.

# అనుమతులు లేకుండా బాణసంచా విక్రయిస్తే చర్యలు తప్పవు



గరుగుబిల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త

ఎటువంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బాణాసంచాను నిల్వ ఉంచిన, విక్రయించినా కఠిన చర్యలు తీప్పవని పాలకొండ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.కృష్ణారావు హెచ్చరించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో స్థానిక విలేకర్లతో మాట్లాడారు. బాణాసంచాను విక్రయించేందుకు అనుమతులు పొందిన వారు ఖచ్చితంగా ప్రభుత్వం సూచించిన నిబంధనలు పాటించాల్సి ఉందని, విక్రయించిన 100 నంబర్‌కుగాని, లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఈ సందర్భంగా డిఎస్పీ పి.కృష్ణారావు కోరారు. ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ విక్రయించాలని విక్రయదారులకు సూచించారు. పోలీసుల నియమనిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే చట్ట ప్రకారం వారిపై తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీపావళి పండుగ రోజు టాపాసులు కాల్చి సమయంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దీపావళి పండుగను ప్రజలు ఆనందంగా నిర్వహించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక ఎస్.ఐ రాజేష్ ఉన్నారు.

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించాం : ఎంపిపి

దత్తిరాజేరు, నవంబర్ 9 ప్రభాతవార్త



పార్టీలకతీతంగా కులమతాలకు బేదం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సీఎం జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించారని ఎంపిపి సింహాద్రప్పల నాయుడు అన్నారు. దత్తిరాజేరు గ్రామ సచివాలయం లో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ఆద్వర్యంలో నిర్వహించారు. ముందుగా ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు బోర్డును ఆవిష్కరించారు. తదుపరి పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా మండల అభివృద్ధి అధికారి సచివాలయానికి సంబందించిన లబ్దిదారులకి అందిన సంక్షేమ పథకాలు చదివి వినిపించారు. ఈ సచివాలయానికి 20 కోట్ల పది లక్షల రూపాయలు సీఎం జగన్మోహ్‌న్‌రెడ్డి అభివృదిథ, ప్రజలకు లబ్ది చేకూరిందన్నారు. ఎంతో అభివృద్ధి చేసి సీఎం మళ్ళీ ఆంధ్రప్రదేశ్‌కు కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు ప్రజలకు ఏం చేశారు ఈ ప్రభుత్వంలో జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు ఎంత మేలు చేశారు. ప్రజలే గమనించాలన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చే సొమ్మును పసుపు చొక్కా నాయకులే తినేసేవారని ఈ ప్రభుత్వంలో ఆ డబ్బంతా జగన్మోహన్‌రెడ్డి ప్రజలకి అందిస్తున్నారని ముఖ్యమంత్రి గొప్పో మీరే తెలుసుకోవాలని అన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు ఇచ్చిన ఇంత అభివృద్ధి చేసి మీ కుటుంబాలకు ఇంత అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రికి ఓటేసి ఆయన రుణం తీర్చుకోవాలని అన్నారు. దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రాన్ని ఎంత అభివృద్ధి చేశారని దానికి రెండింతలు తనయుడు వై.ఎస్.జగన్ సంక్షేమ పథకాలు పేదలకు అందించి కనీసం కుటుంబానికి లక్ష రూపాయలు లోప లేకుండా ఇచ్చిన సీఎం జగన్మోహన్‌రెడ్డి మనం గెలిపించుకోవాలని ఈ రాష్ట్రానికి జగన్ సీఎం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, వైస్ ఎంపిపిలు బమ్మిడి అప్పలనాయుడు, మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షుడు సుమల శ్రీనివాసరావు, మండల పార్టీ కన్వీనర్ రాపాక కృష్ణమూర్తి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, జేసిఎస్ కన్వీనర్ మహదేవ పనింద్ర, చుక్కపేట మాజీ సర్పంచ్ చుక్క మురళి, మజ్జి అప్పలనాయుడు, అధికారులు వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# కృషి విజ్ఞాన కేంద్ర భూసేకరణ నిలిపివేయాలి

దత్తిరాజేరు, నవంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని చినచామలాపల్లి రెవెన్యూ పరిధిలో కృషి విజ్ఞాన కేంద్ర నిర్మాణ ప్రక్రియను నిలిపివేయాలని ఇంగిలాపల్లి సచివాలయం వద్ద గొర్రెలు, మేకలు పెంపకం దారులు రెండోరోజు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి జి.శ్రీనివాసరావు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రానికి మేము వ్యతిరేకం కాదని చినన దామలాపల్లి గొర్రెల మేకల పెంపకం వృత్తిదారులు జీవనానికి దెబ్బని ఆ కొండ భూమి తప్ప పెంపకానికి భూమి ఆ పక్కన లేదు అలాంటి పరిస్థితుల్లో భూమి తీసుకోవడం చాలా తప్పు అని చాలా అన్యాయం కాబట్టి ప్రభుత్వం అధికారులు తక్షణమే వృత్తిదారుల రైతుల బాధలను అర్థం చేసుకుని కృషి విజ్ఞాన కేంద్రం భూమిని నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఈ జిల్లాలో ప్రభుత్వం వారు గిరిజన యూనివర్సిటీ కోసం భూమి సేకరించింది. అలాగే ఇతరత్రా ప్రాంతాల్లో అవసరాల కోసం సేకరించిన భూమి కూడా ఉంది ఆ భూముల్లో కృషి విజ్ఞాన కేంద్రానికి 50 ఎకరాల తీసుకోవడం సాధ్యం కాదా ప్రశ్నించారు. పేదలు బతికే భూములు కన్నా ప్రత్యామ్నాయ భూములు ఎంచుకోవాలని కోరారు. బొబ్బిలి గ్రోత్‌సెంటర్‌లో ఉన్న భూములు ప్రైవేటు కంపెనీలకి అక్కడైనా కృషి విజ్ఞాన కేంద్రాన్ని తీసుకుని చేస్తే వృత్తిదారులకు న్యాయం చేసి వాళ్లమవుతారని తెలిపారు. గొర్రెల పెంపకం వృత్తిని పూర్తిగా ద్వంసం చేసేవారి బతుకుల తీసి కృషి విజ్ఞాన కేంద్రానికి ప్రాంతంలో భూమి తీసుకోవడం ఎంతవరకు న్యాయమని వాపోయారు. జీవనం సాగిస్తూ వృత్తుని నమ్ముకుని బతుకుతున్న మాకు కొండ తల్లి సహించేది లేదని హెచ్చరించారు.

# జగన్మోహనరెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యం

## ఎంఎల్‌ఎ బడ్డుకొండ, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు

నెల్లిమర్ల, నవంబరు 9 ప్రభాతవార్త



జగన్మోహనరెడ్డితోనే సంక్షేమ పాలన సాధ్యమని ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయితీ వార్డు 2,3 ప్రాంతాలైన కొండపేటలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. కొండపేటలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వంనుంచి అందిన ఆర్థిక సహాయాలను గురించి వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుయిన సమావేశంలో ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడు మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే ఏపి ముందంజలో ఉందని అన్నారు. సంక్షేమ పథకాల వల్ల ప్రతి కుటుంబం ఆర్థిక స్థాయి పెరిగిందని ఆయన పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి వైసిపి ప్రభుత్వం వస్తేనే, సిఎంగా జగన్మోహనరెడ్డి అయ్యేలా ప్రతి ఒక్కరుకృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయితీ వైసిపి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు, చైర్‌పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్ లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణారావు, కౌన్సిలర్లు పైల భారతి, మొయిద శ్రీనివాసరావు, మైపాడ ప్రసాద్, ఆర్ అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ నౌపడ శ్రీనివాసరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ జనా ప్రసాద్, గంటా సతీష్, నగర పంచాయితీ సచివాలయాల కన్వీనర్ మజ్జి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**సీతారామునిపేటలో....**

మండలంలోని సీతారామునిపేట గ్రామంలో గురువారం ఏపికి ఎందుకు జగనే కావాలి ? కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఎ బడ్డుకొండ అప్పలనాయుడుతో పాటు ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరో సారి రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాకపోతే రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అంబల్ల సుధారాణి, దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబల్ల శ్రీరాములునాయుడు, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, డిసిసిబి వైస్‌చైర్మన్ చనమల్లు వెంకటరమణ, వైస్ ఎంపీపి పతివాడ సత్యనారాయణ, సారిక వైకుంఠనాయుడు, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, పార్టీ నాయకులు రాంబార్కి రామలక్ష్మి, రామారావు, నడుపూరు గౌరి, పరిసినాయుడు, బూర్లె సత్యం, ఎంపీటీసీ మిరప శాంతకుమారి, నారాయణరావు, ఎంపీడీఓ జి.రామారావు, తహసీల్దార్ ధర్మరాజు, పంచాయితీ కార్యదర్శులు ధరణి, అనూష, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మచారిటబుల్ ట్రస్టు మెగా వైద్య శిబిరాలకు స్పందన

శృంగవరపుకోట, నవంబర్ 9 ప్రభాతవార్త



ఎస్.కోటకు చెందిన అమ్మ సహాయం సేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాలకు మంచి స్పందన లభిస్తుంది. గత ఆరు నెలలుగా ఎస్.కోట నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో అనిల్ నీరుకొండ చారిటబుల్‌ట్రస్టు, ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రుల సౌజన్యంతో అమ్మ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు డాక్టర్ పి.శ్రీనివాసరావు నిర్వహిస్తున్నారు. నిర్వహిస్తున్న వైద్య శిబిరాల్లో అనిల్ నీరుకొండ, ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రుల నుంచి ప్రత్యేక వైద్యులు పైడి సురేష్‌బాబు, కృష్ణమూర్తి, సన్యాసినాయుడు, సంతోష్‌కుమార్, హిరణ్మయులు పాల్గొని రోగులకు చికిత్సలు అందిస్తున్నారు. అలాగే ఉచితంగా మందులు కూడా పంపిణీ చేస్తున్నారు. ఓపీకే రోగులకు ఆపరేషన్ అవసరమైతే అనిల్ నీరుకొండ ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందిస్తున్నారు. అదేవిధంగా ఎస్.కోటలో ఉన్న అమ్మ ఆసుపత్రిలో ప్రతి ఆదివారం పేదలకు ఉచిత చికిత్సలతో పాటు ఉచితంగా భోజన సదుపాయాలు కల్పిస్తున్నారు. ఒకవైపు ఉచిత మెగా వైద్య శిబిరాలతో పాటు మరోవైపు అమ్మ సహాయం సేవా ఆసుపత్రిలో పేదలకు ఉచితంగా వైద్యం, భోజన సదుపాయాలు కల్పించడం విశేషం. మొత్తం మీద అమ్మ సహాయం సేవా చారిటబుల్‌ట్రస్టు నిర్వాహకులు శ్రీనివాసరావు అందిస్తున్న ఉచిత వైద్య కార్యక్రమాలు పేదలకు మంచి సేవా సహాయసహకారాలు అందుతున్నాయి.

# పిహెచ్‌సి వైద్యురాలు డాక్టర్ సాయినందినికి

## ఘనంగా వీడ్కోలు సత్కారం



నెల్లిమర్ల, నవంబరు 9 ప్రభాతవార్త

మండలంలోని సతివాడ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యురాలిగా పనిచేసి పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యాభ్యాసానికి వెళ్తున్న డాక్టర్ సాయి నందినికి ఆ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఘనంగా వీడ్కోలు సత్కారం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ సాయిరామ్‌తోపాటు సిబ్బంది సాయినందిని దంపతులకు దుశ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. వారు మాట్లాడుతూ ఆమె అందించిన సేవలను కొనియాడారు. ప్రధానంగా కోవిడ్ సమయంలో ఉత్తమ సేవలు అందించి ఆమె జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయిరామ్‌తో పాటు ఎంపిహెచ్ఇఓ ఎస్.మాధవరావు, పిహెచ్‌ఎన్ కె.విజయలక్ష్మి, హెచ్‌వి యు.ఈశ్వరమ్మ, హెచ్.ఎస్ ఎ.సుధాకర్, ఆసుపత్రి సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలి

## టిడిపి నియోజక వర్గ ఇన్‌చార్జ్ బంగార్రాజు

నెల్లిమర్ల, నవంబరు 9 ప్రభాతవాం



రానున్న ఎన్నికల్లో వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు అన్నారు. తిప్పలవలస గ్రామంలో మండల టిడిపి కమిటి అద్యక్షుడు మహంతి శంకరరావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి బంగార్రాజు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అంతకు ముందు గ్రామంలో పర్యటించి పార్టీ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బంగార్రాజు గ్రామస్తులను ఉద్దేశించిమాట్లాడారు. జగన్ మోహనరెడ్డి కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్నారని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. జగన్ కక్ష సాధింపు రాజకీయాల్లో భాగమే చంద్రబాబు అరెస్టు అని అన్నారు. చంద్రబాబును జైలులో ఉంచి మానసికంగా హింస కు గురిచేశారని అన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి సత్తా ఏమిటో చూపించాలని బంగార్రాజు సూచించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అడుగంటిపోయిందని అన్నారు. సంక్షేమ పథకాలు పేరిట ప్రజలకు భ్రమ కల్పిస్తున్నారని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, పతివాడ తమ్మినాయుడు,మహంతి శంకరరావు, పార్టీ నాయకులు బొంతు రవికుమార్, కొత్తకోట వెంకటరావు,కాళ్ల రాజశేఖర్,చందక ఆనంద్, మూగి దానయ్య, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులు ఆర్థికంగా స్థిరపడాలి : పీవో కల్పనకుమారి

సీతంపేట,నవంబర్ 9 ప్రభాతవార్త



గిరిజనులు ఆర్థికంగా స్థిరపడాలనే ఉద్దేశంతో వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించడం జరుగుతుందని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు.గురువారం సీతంపేట,భామిని మండలాల పరిధిలోని పులిపుట్టి,వడ్డంగిగూడ గ్రామ చెరువుల్లో 36వేల చేపపిల్లలను పీవో కల్పనకుమారి విడిచిపెట్టారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు గిరిజనులకు రాయితీతో కూడిన పథకాలను అందిస్తు వారికి ఆర్థిక చేయూనిచ్చేందుకు ఐటిడిఎ పూర్తి సహకారం అందిస్తుందన్నారు.గిరిజన గ్రామాల్లో ఆసక్తికలిగిన రైతులకు చేపపిల్లలను పంపిణి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌డివో గోపిక్రిష్ణ,ప్రజప్రతినిధులు,ఫిషరీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాలో తప్పులను సరిదిద్దండి

సీతంపేట,నవంబర్ 9 ప్రభాతవార్త



ఓటర్ల జాబితాలో ఉన్న తప్పిదాలను త్వరితగతిన సరిదిద్దాలని ఐటిడిఎ పీవో కల్పనకుమారి అన్నారు. గురువారం సీతంపేట,భామిని మండలాల సూపర్ వైజర్‌లు,బిఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పీవో మాట్లాడుతు ఓటరు జాబితాలో ఉన్న ఓట్లను తొలగించేటప్పుడు ఎన్నికల నియామావళికి అనుగుణంగా తొలగించాలన్నారు.కొత్తగా ఓటు నమోదుకు అర్హత ఉన్న వారిని చేర్పించాలన్నారు.చనిపోయిన వారి ఓట్లను మరణ ధృవీకరణ పత్రం ద్వారా నిర్ధారించుకోని తొలగించాలన్నారు.సరిగ్గా కనపడని,తప్పుగా ముద్రించబడిన ఫోటోలను మార్చాలని సూచించారు.సూపర్‌వైజర్లు,బిఎల్ఓలు బాధ్యతగా పనిచేయాలని అన్నారు.ఈ సమావేశంలో తహశీల్దార్ నర్శింహమూర్తి,ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలి : తెదేపా ఇన్‌చార్జ జయక్రిష్ణ

సీతంపేట,నవంబర్ 9 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో తెదేపాను గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పై ఉందని అన్నారు.గురువారం మండలంలోని రోలుగుడ్డి పంచాయతీ పరిధిలోని తూట్లుగూడ,కోడిపిల్లగూడ, మొఖరనాయుడు గూడ, కొత్తగూడ గ్రామాల్లో బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారింటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో తెదేపా మినీ మేనిఫెస్టోలోని ఆరు అంశాల పై ప్రతీ ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర పరిస్థితులను అధ్యయనం చేస్తున ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడు అని అన్నారు.ఏపిలో పరిపాలన సక్రమంగా ఉండాలంటే తెదేపా అధికారంలోకి రావాలన్నారు.గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్న నారా చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరచాలని సూచించారు.రానున్న ఎన్నికలే వైకాపా చివరివని,వైకాపా పాలన పై ప్రజలు గుర్రుగా ఉన్నారన్నారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చిన ఈ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు సవర సంతోష్,తెదేపా నాయకులు ఎన్ మురళీ.ఉమా,సవర ప్రసాద్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలి

విజయనగరం అర్బన్, నవంబర్ 9 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడి ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ విజయనగరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని జొన్నవలస గ్రామానికి చెందిన పార్టీ నాయకులు, జొన్నవలస ఎమ్పిటీసీ రాజేష్ బాబు ఆధ్వర్యంలో పలువురు కార్యకర్తలు రెండు బస్సుల్లో సింహాచలం వెళ్ళారు. చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దివ్యాంగ విద్యార్థులకు ట్యాబులు పంపిణీ



బాడంగి, నవంబర్ 9 ప్రభాతవార్త

బాడంగి భవిత కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో దృష్టిలోపం, వినికిడి లోపం గల దివ్యాంగ విద్యార్థులకు, ప్రత ఏయక ఉపాధ్యాయులకు డిజిటల్ ట్యాబ్‌లు ఎంఈఓ-2 ఎం.రాజేశ్వరి ద్వారా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ దివ్యాంగుల విద్యకు ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని మండలానికి ఒక భవిత కేంద్రం ద్వారా దివ్యాంగ విద్యార్థులకు అన్ని రకాల విద్యా ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని వినియోగించుకోవాలని మండలానికి చెందిన దివ్యాంగ విద్యార్థులకు, ప్రత్యేక ఉపాధ్యాయులకు సుమారు 2.5 లక్షలు రూపాయలు విలువచేసే సామ్‌సంగ్, లెనోవా ట్యాబులను పంపిణీ చేయడం జరిగిందని, ఇది చాలా అద్భుతమైన కార్యక్రమమని అన్నారు. దీనివలన దివ్యాంగ విద్యార్థులు కూడా సాధారణ విద్యార్థులతో పాటు డిజిటల్ విద్యను సులభంగా నేర్చుకోవడానికి వీలవుతుందన్నారు. ఈ ట్యాబ్‌లలో 33 రకాల యాప్‌లను ఇన్‌స్టాల్ చేయడం జరిగిందని, వాటి ద్వారా దృష్టిలోపం, వినికిడి లోపం గల దివ్యాంగ విద్యార్థులు సులభంగా విద్యను నేర్చుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయుడు కొల్లి ఈశ్వరరావు, ఐఈఆర్పీ సత్యనారాయణ, సరిత మండలానికి చెందిన దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నాటుసారా, అక్రమ మద్యం బాటిళ్లు ధ్వంసం

గరుగుబిల్లి, నవంబర్ 9 ప్రభాతవార్త



నాటుసారాతో పాటు మద్యం బాటిళ్లను గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో పాలకొండ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.వి.కృష్ణారావు సమక్షంలో ద్వంసం చేశారు. మండల పరిధిలోని ఆయా ప్రాంతాలలో అక్రమంగా తరలిస్తున్న నాటుసారా తోపాటు మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకుని స్థానిక ఎస్.ఐ ఎం.రాజేష్ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా బెల్ట్‌షాపు నిర్వహించిన నాటుసారా తయారు చేసి, విక్రయించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్.ఐ ఎం.రాజేష్ తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

# ఆయన ఓ ఉన్నతాధికారి... సాక్షాత్తూ ఓ జిల్లా కలెక్టర్...

## సతీమణిని ప్రసవంకోసం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చి ఆదర్శంగా నిలిచిన కలెక్టర్ నిశంత్‌కుమార్

పార్వతీపురం మన్యం జిల్లా, నవంబర్ 9 ప్రభాతవార్త



ఆయన ఓ ఉన్నతాధికారి... సాదా సీదా ఉన్నతాధికారి కూడా కాదు... సాక్షాత్తూ ఓ జిల్లా కలెక్టర్... పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్.. అయినా ఆయన తాను ఉన్నతాధికారినని, ఓ జిల్లాకి కలెక్టర్‌నని అనుకోలేదు. తాను కూడా ఓ సాధారణ పౌరుడినే అనుకున్నారు. కాబట్టే ఆయన సతీమణి కరుణని ప్రసవం కోసం పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.వాగ్దేవి నేతృత్వంలో కలెక్టర్ నిశాంత్‌కుమార్ సతీమణి కరుణ బుధవారం సాయంత్రం పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. కలెక్టర్ అయ్యారు కాబట్టి ఏదో గొప్ప కోసమో, పది మంది చెప్పుకోవడం కోసమో ఆయన ఇలా చేశారు. అనుకుంటే పొరపాటే... ఇంతకు ముందు రంపచోడవరం ఐటిడిఎ పిఓగా ఉన్నప్పుడు కూడా ఆయన ఇలాగే వ్యవహరించారు. ఆయన తన సతీమణిని ప్రసవం కోసం అక్కడి ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. ఆయన సతీమణి కరుణ మొదటి కాన్పులో ప్రభుత్వ ఆస్పత్రిలో పండంటి ఆడపిల్లకి జన్మనిచ్చారు. అప్పుడూ ఆయన సాధారణ పౌరుడిగానే వ్యవహరించారు... ఇప్పుడూ అలానే వ్యవహరించారు. ఇన్స్పిరేషన్ అంటే ఇదే....



# ఓటర్ల జాబితాలో లోపాలను సవరించాలి

విజయనగరం అర్బన్, నవంబర్ 9 ప్రభాతవార్త



ఇటీవల ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో లోపాలను సవరించాలని కోరుతూ విజయనగరం తెలుగుదేశం పార్టీ నాయకులు విజయనగరం ఈఆర్వో, రెవెన్యూ డివిజనల్ అధికారిణి సూర్యలక్ష్మికి గురువారం వినతి పత్రం అందచేశారు. విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పలు పోలింగ్ బూత్‌లలో ఇంటి నెంబర్లను "0"గా చూపిస్తూ సుమారు 220 ఓట్లు నమోదయ్యాయని తెలిపారు. సదరు జాబితాను వినతి పత్రానికి జత చేసి ఈఆర్వోకి అందచేశారు. ఇలాంటి లోపాలను సవరించాలని, అవకతవకలు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. విజయనగరం పార్టీ అధ్యక్షుడు ప్రసాదుల ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు బొద్దల నరసింగరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వ విశేష కృషి

రామభద్రపురం, నవంబర్ 9 ప్రభాతవార్త

రామభద్రపురం భవిత కేంద్రంలో ఆంధ్రప్రదేశ్, ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో దృష్టిలోపం వినికిడి లోపం గల దివ్యాంగ విద్యార్థులకు, ప్రత్యేక ఉపాధ్యాయులకు డిజిటల్ ట్యాబ్‌లు పంపిణీ ఎంపిపి చొక్కాపు లక్ష్మణరావు ద్వారా పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి చొక్కాపు మాట్లాడుతూ దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని మండలానికి చెందిన దివ్యాంగ విద్యార్థులకు, ప్రత్యేక ఉపాధ్యాయులకు సుమారు మూడు లక్షల రూపాయలు విలువచేసే సామ్‌సంగ్, లేనోవా ట్యాబులను పంపిణీ చేయడం జరిగిందని ఇది చాలా అద్భుతమైన కార్యక్రమమని అన్నారు. దీనివల్ల దివ్యాంగ విద్యార్థులు కూడా సాధారణ విద్యార్థులతో పాటు డిజిటల్ విద్యను సులభంగా నేర్చుకోవడానికి వీలవుతుందన్నారు. ఈ ట్యాబ్‌లలో 30 రకాల యాప్‌లను ఇనీషియల్ చేయడం జరిగిందని, వాటి ద్వారా దృష్టిలోపం, వినికిడి లోపంగల దివ్యాంగ విద్యార్థులు సులభంగా విద్యను నేర్చుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి బెల్లాన ప్రసాదరావు, ఎంపిడిఓ రమామణి, ఎంఈఓ తిరుమల ప్రసాద్, వైసిపి నాయకులు పైడిరాజు, పూడి సత్యనారాయణ, ఐఈఆర్పీ చింతల రాజేశ్వరి, స్పెషల్ ఎడ్యుకేటర్ ఎ.కళావతి మండలానికి చెందిన దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

గజపతినగరం, నవంబర్ 9 ప్రభాతవార్త



రాష్ట్రానికి జగనో మ్హన్‌రెడ్డి పాలన ఎంతో అవసరమని జగన్‌తోనే అభివృద్ధి సాధ్యమని జడ్పీటీసీ గార తవుడు అన్నారు. గురువారం మద్యాహ్నం మండలంలో గజపతినగరం సచివాలయం 1లో ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కొనసాగాలంటే మళ్ళీ జగన్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలోనే జిఎస్‌డిపి రేటింగ్‌లో మన రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదే అన్నారు. అలాగే వ్యవసాయ రంగంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా 8.2 శాతం వృద్ధిని మన రాష్ట్రం సాధించిందన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలలో ఉపాధి కల్పన, సంక్షేమ అభివృద్ధిని సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సరప కొండమ్మ, బెల్లాన త్రినాదరావు, ఉప సర్పంచ్ కర్రి రామునాయుడు, ఎంపిటిసి కర్రి కళావతి, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, జెసిఎస్ కన్వీనర్ కనకల సుబ్రహ్మణ్యం, ఎంపిడివో కె.కిశోర్‌కుమార్, తహశీల్దార్ అరుణకుమారి, కార్యదర్శి మంత్రి రమణ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సంక్షేమ పాలన కోసమే పాదయాత్ర


శృంగవరపుకోట, నవంబర్ 9 ప్రభాతవార్త



జగనన్న సంక్షేమ పాలన కోసమే పాదయాత్ర చేస్తున్నామని ఎమ్మెల్సీ రఘురాజు తెలిపారు. ఎమ్మెల్సీ రఘురాజు నిర్వహిస్తున్న తిరుమల పాదయాత్ర 2వ రోజు ఎస్.కోట మండల కేంద్రం ఆర్కే ఫంక్షన్ హాల్ నుంచి ఉదయం 7.30 గంటలకు ప్రారంభమైంది. మండలంలో కొత్తూరు, వెంకటరమణపేట, తిమిడి జంక్షన్, కొత్తబొద్దాం మీదుగా సాగింది. ఈ పాదయాత్రలో ఎస్.కోట మండల కేంద్రం కొత్తూరు, తిమిడి, వశి, వెంకటరమణపేట, కొత్త బొద్దాం గ్రామాలకు చెందిన వేలాది మంది ప్రజలు, అభిమానులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు పాల్గొని ఎమ్మెల్సీకి సంఘీభావం తెలిపారు. ఈ పాదయాత్రలో ఎస్.కోట ఎంపిపి ఎస్.సోమేశ్వర రావు, జడ్పీటీసీ ఎం.వెంకటలక్ష్మి, ఎస్.కోట మేజర్ పంచాయతీ సర్పంచ్ జి.సంతోష్‌కుమారి, మండలంలో పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వార్డు మెంబర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పలు గ్రామాల నుంచి ప్రజలు పాల్గొన్నారు.

# బోర్డు ఆవిష్కరించిన ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

కురుపాం, నవంబర్ 9 ప్రభాతవార్త



ఎన్నికల ప్రణాళికలతో పొందుపరిచిన సంక్షేమ పథకాలు నూటికి నూరు ప్రజలకు అందజేసిన ప్రభుత్వం వైఎస్సార్ జగనన్న ప్రభుత్వమే ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి అన్నారు. గురువారం మళ్ళీ జగనన్న ఎందుకు రావాలి సంక్షేమ పథకాలు బోర్డు కురుపాం 2 సచివాలయంలో ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా అధ్యక్షుడు పరీక్షతురాజు, ఎంపిపి శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, సర్పంచ్ సుజాత, వైస్ సర్పంచ్ షేక్ ఆదిల్, ఎంపిడిఓ శివరామప్ప, మండల వైఎస్సార్ పార్టీ అధ్యక్షుడు గౌరీ శంకరరావు, తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలి : చైర్‌పర్సన్

సోంపేట, నవంబర్ 9 ప్రభాతవార్త



సోంపేట మేజర్‌పంచాయతీ సచివాలయం 1 పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే ప్రచార కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్, ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు, సర్పంచ్ నగిరి ప్రభావతి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి జగనన్న అందించే పథకాలు ప్రజలకు చేరువై పేద కుటుంబాలకు ఆర్థికంగా నిలబెట్టే విధంగా చేశారని అలానే ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి ఒక్క సచివాలయం పరిధిలోనే సుమారుగా 50కోట్ల రూపాయలను ప్రజలకు నేరుగా అందజేయడం జరిగిందని తెలియజేశారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించి తదుపరి పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు శిలగాన భాస్కరరావు, ఎఎంసి చైర్మన్ బతకల మోహనరావు, పిఎసిఎస్ అధ్యక్షులు రౌతు విశ్వనాథం, వైస్ ఎంపీపీ గుర్రాల శ్రీను, ఎంపీటీసీ సభ్యులు పొడుగు కామేష్, నర్తు జోగారావు, బొమ్మిడి ధర్మారావు, వైస్ సర్పంచ్‌లు సిర్మా, వెంకటరమణ, వార్డు మెంబర్లు వాలంటీర్లు, కన్వీనర్లు, గృహసారధులు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు అభిమానులు పాల్గొన్నారు.

## బాబుతోనే అభివృద్ధి

కోటబొమ్మాళి, నవంబర్ 9 ప్రభాతవార్త



టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు అన్నారు. మేజర్‌పంచాయతీ కోటబొమ్మాళిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా టీడీపీ మేనిఫెస్టోలో పొందుపర్చిన పథకాలు గురించి ఇంటింటా వివరించి ప్రమాణ పత్రాలు అందజేశారు. ఈయనతోపాటు మాజీ సర్పంచ్‌లు బోయిన శారద గోవిందరాజులు, కమ్మకట్టు అప్పలరాజురెడ్డి, దేవాది సింహాద్రిలతో పాటు కోరాడ పెద గోవింద, చినగోవింద తదితరులు ఉన్నారు. సరియాపల్లి గ్రామంలో సీనియర్ నాయకులు వెలమల కామేశ్వరరావు, విజయలక్ష్మి ఆధ్వర్యంలో అలాగే పెద్దబమ్మిడిలో మాజీ సర్పంచ్ సిమ్మ నారాయణరావు, చీపుర్లపాడు పంచాయతీలో మాజీ సర్పంచ్ గుండ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. అలాగే కురుడులో బోర నాగభూషణరావు, అదే పంచాయతీ వానపేటలో శశిభూషణరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. దంతలో చల్ల సింహాచలం, తాటిపర్తిలో మెండ పాపారావు, వాన సింహాచలం ఆధ్వర్యంలో అలాగే హరిశ్చంద్రపురం పంచాయతీ పరిధి వింజాంపాడులో టెక్కలి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ సత్యన్నారాయణ, హనుమంతు అప్పలరాజు, గురువెల్లి ప్రసాదరావు ఆధ్వర్యంలో, కొత్తపేటలో మాజీ ఎంపీటీసీ మట్ట లక్ష్మణరావు, ధర్మాన నాగరాజు, శ్రీను, తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మహాసాహెబ్‌పేట పంచాయతీ కమలనాభపురంలో సిరిగిడి ఈశ్వరరావు, కాంతారావు, పి.అప్పారావు, తదితరుల ఆధ్వర్యంలో అలాగే కిష్టిపురంపంచాయతీ పరిధి బలరాంపురం గ్రామంలో ఈ కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించారు.

## రాష్ట్ర భవిష్యత్తే జగనన్న : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

హిరమండలం, నవంబర్ 9 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ ఇంకా అభివృద్ధి బాటలో నడవాలంటే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీమళ్లీ ఎల్లప్పుడూ ముఖ్యమంత్రిగా ఉండే విధంగా మనందరం కోరుకుంటున్నామని పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. గురువారం హిరమండలం 1 సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం గ్రామ వాలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాట్లాడుతూ ఇంకా సంక్షేమ ఫలాలు అందని లబ్ధిదారుల వివరాలను గ్రామ వాలంటీర్లు గృహసారధులు, సచివాలయ కన్వీనర్లు అందజేయాలని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేయాలని, రాష్ట్రాన్ని ఇంతలా అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి ఉన్నారంటే మన సిఎం జగనన్నేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, జెసిఎస్ మండల కన్వీనర్ అందవరం వెంకట్ సురేష్, ఎంపీటీసీ బెవర గంగాధర్, సర్పంచ్ దేవుడల సుందరమ్మ, పోలయ్య, ఉపసర్పంచ్ వెలమల బాలరాజు, నక్క ఆనందరావు, పొట్నూరు సింహాచలం, ఉపసర్పంచ్ ప్రతినిధి కలమట ఫాల్గుణరావు, ఎంఎల్‌ఓ సిహెచ్‌రాజా, ఈఓపిఆర్‌డి ఎస్.వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ బి.శైలజ, ఈఓ ఏ.నర్సింగరావు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో తప్పులు జరిగితే కఠిన చర్యలు తప్పవు : జేసీ

కొత్తూరు, నవంబర్ 9 ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలులో ఏమైనా తప్పులు జరిగితే క్షేత్ర సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని జేసీ నవీన్‌కుమార్ హెచ్చరికలు జారీ చేశారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో జేసీ నవీన్‌కుమార్ మాట్లాడుతూ వరి చేనుకోతలు ప్రారంభమైన నేపథ్యంలో మండలంలోని 19 రైతు భరోసా కేంద్రాల్లో వారం రోజుల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రారంభం జరపాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో అదనంగా ముగ్గురు సాంకేతిక సిబ్బంది ఉంటారని తెలిపారు. టార్గెట్‌కి మించి ధాన్యం కొనుగోళ్ల జరపరాదని ఆయన సూచించారు. ప్రధానంగా ఒడిశా సరిహద్దు ప్రాంతం కావడంతో ఒడిషా ధాన్యం గాని పంట వేయని రైతు నుంచి కొనుగోళ్ల జరపడం వంటివి జరగకుండా చూసుకోవాలని సూచనలు చేశారు. ముఖ్యంగా రైతులు నుంచి కొనుగోళ్ల చేసే ధాన్యం నాణ్యమైన ధాన్యంగా ఉండేలా సిబ్బంది జాగ్రత్తలు వహించాలన్నారు. అలాగే కొనుగోళ్ల సమయంలో రైతులు ఎవరైనా సిబ్బందికి ఇబ్బందులు కలిగిస్తే సరైన కారణంతో ఆయా రైతులకు బ్లాక్‌లో పెట్టండని సూచించారు. అలాగే రైతులకు సిబ్బంది ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సిబ్బంది సక్రమంగా చిత్తశుద్ధితో పని చేస్తే అధికారులు అండగా ఉంటారని క్షేత్రస్థాయిలో సిబ్బంది ఇబ్బందులు కలిగిస్తే మాత్రం మిమ్మల్ని కాపాడేది ఎవరు ఉండరన్న సంగతిని సిబ్బంది తెలుసుకోవాలన్నారు. ధాన్యం టెస్టింగ్‌లో గాని ప్రాసెస్‌లో గాని రాజీ పడవద్దని ఆయన సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా గతేడాది మండలంలో ధాన్యం కొనుగోళ్లలో బురదతో కూడిన సరుకును కొన్న సంగతిని గుర్తు చేశారు. కావున ఈ దపా కొనుగోళ్లలో అటువంటి తప్పిదాలు జరగకూడదని కోరారు. వెంటనే సోమరాజపురం విఎఎ గతేడాది ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్లు నుంచి ఎదురైన సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం విశేషం. తక్షణమే స్పందించిన జేసి నవీన్‌కుమార్ ఈ ఏడాది అటువంటి తప్పిదాలు జరగకుండా మండలస్థాయి అధికారులు చర్యలు తీసుకుని సిబ్బందికి సహకరించాలని సూచించారు. ఒకవేళ ఒడిశా ధాన్యం కొనుగోళ్ల జరిపితే ప్రత్యేక రిజిష్టర్ పెట్టాలని ఆయన తెలిపారు. ఈకెవైసీ కాని భూమిలో పండించే ధాన్యం కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం.పావని, తహశీల్దార్ ఎం.చక్రవర్తి, ఎడి అగ్రికల్చర్ బొడ్డేపల్లి రాజగోపాల్, విఎఎలు, విఆర్వోలు పాల్గొన్నారు.

## ఏపికి జగనే మళ్లీ ఎందుకు కావాలి

బూర్జ, నవంబర్ 9 ప్రభాతవార్త



మండల కేంద్రమైన బూర్జలో ఆంధ్రప్రదేశ్‌కి మళ్లీ జగనే ఎందుకు కావాలి అనే అంశంపై జెడ్పీటీసీ బెజ్జిపురపు రామారావు, టిడ్కో రాష్ట్ర డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, బూర్జ పంచాయతీ ప్రజలకు గురువారం వివరించారు. ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్మోహన్‌రెడ్డి మాకు ఎందుకు కావాలి, ఎందుకు రావాలి అనే అంశాన్ని మీరు మాకు గుర్తు చేయనవసరం లేదని జగనన్న పాలనే మాకు చెబుతుందని బూర్జపంచాయతీ ప్రజలు, డ్వాక్రా మహిళలు, రైతులు ఈ సమావేశంలో అధికార బృందానికి తెలియజేశారు. ఆయన అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి మాకు స్పష్టంగా కనిపిస్తున్నాయని, వీటి కోసం మళ్లీ ప్రచారం అవసరం లేదని ప్రతి ఒక్కరి హృదయాల్లో జగనన్న ఉన్నారన్నారు. సచివాలయం, రైతు భరోసా, అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి అనేక అధునాతన భవనాలతోపాటు రోడ్లు, కాలువలు, విద్యుత్ దీపాలు, కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి చేయడం జరిగిందని వారు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య సిబ్బంది ఇంటింటా జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించి ప్రజా మన్ననలు పొందిన జగనే ఈ రాష్ట్రానికి మళ్లీ రావాలని, కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణంనాయుడు, ఎఎంసి మాజీ చైర్మన్ గుమ్మడి రాంబాబు,పిఎసిఎస్ అధ్యక్షుడు మగాది నారాయణమూర్తి, డైరెక్టర్ జల్లు బలరాంనాయుడు, బూర్జ సర్పంచ్ ఏగు అనురాధ, ఎంపీడీఓ రవీంద్రబాబు, తహశీల్దార్ రమణారావు, ఈఓపిఆర్‌డి విజయలక్ష్మి, ఎపిఎం రాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు తొత్తడి సురేష్, చొక్కర కృష్ణ, బొడ్డేపల్లి నాగరాజు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సురపు ఉదయ్‌కుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, వెలుగు సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు : ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, నవంబర్ 9 ప్రభాతవార్త



రాష్ట్రంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందించడమే జగనన్న ప్రభుత్వ ధ్యేయమని స్థానిక ఎమ్మెల్యేరెడ్డి శాంతి అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొత్తూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే ప్రారంభ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి జగనన్న నేతృత్వంలో రాష్ట్రంలో ప్రత్యక్ష నగదు బదిలీ కింద 25 పథకాలు, పరోక్ష నగదు బదిలీ కింద 8 పథకాలు అమలు జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో పారదర్శక పాలనకు మారుపేరుగా నిలిచిందని ఆమె తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ప్రధానంగా మహిళలు రైతులు కోసం ఎన్నో మహత్తర పథకాలు తీసుకు వచ్చిన ఘనత సిఎం జగనన్నదే అని ఆమె తెలిపారు. దీంతో పాటు రాష్ట్రంలో నాణ్యమైన విద్యను తీసుకు వచ్చి నాడు నేడుతో పాఠశాలల రూపురేఖలను సమూలంగా మార్చిన ఘనత జగన్మోహన్‌రెడ్డిదేనన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట వైకాపా మండల అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు, పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, వైకాపా జిల్లా కార్యదర్శి బూర్లె శ్రీనివాసరావు, కొత్తూరు సర్పంచ్ రత్నకుమారి, వైకాపా మండల ఉపాధ్యక్షులు గండివలస ఆనందరావు, కురిగాం సర్పంచ్ సీపాన అశోక్‌కుమార్, బమ్మిడి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి రామకృష్ణ వరాహ లింగం పంకజ్ దాస్‌లతో సహా వైకాపా నేతలు కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నేడు ఆర్టీసీ డయల్ యువర్ డిఎం

సాలూరు, నవంబర్ 9 ప్రభాతవార్త

ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసినప్పుడు ప్రయాణీకులకు ఎమైన సమస్యలు ఏర్పడినప్పుడు ఏం చేయాలో తెలియక సతమతమవుతుంటారు. అలాంటి సమస్య ఇకపై ఉండదు. ఎందుకంటే నేరుగా డిపో మేనేజర్‌కు సమస్యలు, సూచనలు తెలియజేసే అవకాశం కల్పించారు. వివరాల్లోకి వెళితే 10వ తేదీ శుక్రవారం సాయంత్రం 4 గంటలకు డయల్ యువర్ డిఎం అనే కార్యక్రమం ఉంటుందని ఆర్టీసీ డిపో మేనేజర్ బాస్కర్‌రెడ్డి స్థానిక విలేకర్లకు తెలిపారు. దీనివల్ల ప్రయాణీకులకు ఎంతో ప్రయోజనం ఉంటుందని ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసినప్పుడు వారికి కలిగిన సమస్యలు అలాగే సుఖ ప్రయాణం కోసం వారి సూచనలు నేరుగా 9959225622 నెంబర్‌కు ఫోన్ చేసి డిఎంకు తెలియజేయవచ్చున్నారు. డయల్ యువర్ డిఎం ప్రయాణీకులు వినియోగించుకుంటారని డిపో మేనేజర్ విజ్ఞప్తి చేశారు.

## బోడిమెట్టపై అక్రమ తవ్వకాలు

మక్కువ, నవంబర్ 9 ప్రభాతవార్త



ఎటువంటి అనుమతులు లేకుండానే రశీదులనే చూపిస్తూ అక్రమంగా కంకర ఇష్టరాజ్యాంగ తరలిపోతుంది. వేరోక మండలాలకు మక్కువ మండల ప్రదాన రహదారి నుంచి దర్జాగా తీసుకుపోతున్న అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం కూడా ఆశ్చర్యానికి గురి చేస్తుంది. కాశీపట్నం రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 91లో ఉన్న బోడిమెట్ట పరిధిలో గత మూడు రోజులుగా అక్రమ కంకర త్వకాలు జరుగుతున్నాయి. ఇక్కడి నుంచి సీతానగరం మండలంలోని తామరకండి గ్రామానికి కంకర తరలిస్తున్నారు. తవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. కాశీపట్నం పరిధిలోని బోడిమెట్ట కంకర తవ్వకాలకు ఎవరికి అనుమతులు ఇవ్వలేదని తహశీల్దార్ సూర్యనారాయణ అన్నారు. అలాగే మైనింగ్‌శాఖ అధికారులు కూడా తమకు సమాచారం ఇవ్వలేదని ఆయన అన్నారు.

## డిస్‌ప్లే బోర్డుని ప్రారంభించిన మీసాల

గరివిడి, నవంబర్ 9 ప్రభాతవార్త



వై.ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా చీపురుపల్లి నియోజకవర్గ పరిధి గరివిడి పట్టణం కొండపాలెం సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాఉ డిస్‌ప్లే బోర్డుని గురువారం రాత్రి వైకాపా నేత, ఎంపిపి ప్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు, వైకాపా అధ్యక్షుడు కొణిశి కృష్ణంనాయుడు ఇతర నాయకులతో ప్రారంభించారు. జగనన్న ప్రభుత్వం ద్వారా కొండపాలెం సచివాలయం పరిధిలో లబ్ధిదారులకు ప్రత్యక్షంగా జగనన్న అమ్మఒడి, రైతుభరోసా, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ కాపునేస్తం, వంటి సంక్షేమ పథకాలు లబ్దిదారులు లబ్ది పొందారని మీసాల పేర్కొన్నారు. జగనన్న విద్యాకానుక, జగనన్న తోడు, జగనన్న గోరుముద్ద, ఇంటిస్థలాలు లాంటి పథకాలు ప్రవేశపెట్టిన జగన్మోహన్‌రెడ్డికి మనం ఎప్పుడు రుణం పడి ఉండాలని కోరారు. అనంతరం పార్టీ జెండాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.ప్రమీల, వైస్ సర్పంచ్ బమ్మిడి కార్తీక్, వైకాపా మండల నాయకులు వలిరెడ్డి లక్ష్మణరావు, గుడివాడ శ్రీరాములునాయుడు, పి.కుమార్, శివుకు కాంతారావు, సాగి బాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## వై నీడ్స్‌జగన్ ఏపీ కార్యక్రమం ప్రారంభం

లక్కవరపుకోట, నవంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని ఎల్.కోట మేజర్ పంచాయతీ కార్యాలయవద్ద గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎంపిపి, జడ్పీటీసీ మండల పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో వైసిపి పార్టీ జెండాను ఎగుర వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసి ఎస్.కన్వీనర్ యడ్ల కిశోర్ ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు ఒకప్పటి టీడీపీ అమలు చేస్తామన్న పథకాలలో ఏమి అమలు అయ్యాయో ప్రజల్ని అడిగి వారి సందానం నమోదు చేసి స్టాంప్ వేయాలన్నారు. ఎంపిపి గేదెల శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఎటువంటి అవినీతికి రికమండేషన్స్‌కి తావు లేకుండా అర్హులందరికీ ఇంటికి వెళ్ళి పథకాలు అందించడం జరిగిందని ఇది ప్రజలు గమనించాలని అన్నారు. ఇదే విషయాన్ని మరోసారి ప్రజలకు గుర్తు చేసేందుకు ఈ కార్యక్రమం ప్రవేశ పెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, మండల పార్టీ ప్రెసిడెంట్ గుమ్మడి సత్యనారాయణ, ఏవో ఆర్.డి.జ్ఞానేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ డైరెక్టర్స్ కొటా ్యడ శ్రీనివాసరావు, ఎర్రా శ్రీనివాసరావు, ఎంఇఒ కూర్మారావు, అన్ని గ్రామాల కార్యదర్శులు సచివాలయ సిబ్బంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆంధ్ర రిజర్వాయర్ నీరు అందివ్వాలి

గజపతినగరం, నవంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని మధుపాడ పంట పొలాలకు ఆంధ్ర రిజర్వాయర్ ద్వారా సాగునీరు అందివ్వాలని తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మధుపాడ గ్రామంలోని పంట పొలాలను పరిశీలించి రైతులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వరి పంట పొట్ట దశలో ఉన్న సమయంలో కూడా ఆంధ్ర రిజర్వాయర్ నుంచి పంట కాలువ ద్వారా సాగునీరు సరఫరా చేయలేకపోవడం బాధకరమన్నారు. అధికశాతం వ్యవసాయదారులే ఉన్న రాష్ట్రంలో రైతుకలు పొలం పనులకు కావాల్సిన పనిముట్లును జగన్ ప్రభుత్వం ఇవ్వకపోవడం దారుణమన్నారు. రైతులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాలు లేక కాలువలు ద్వారా నీటి సరఫరా లేక రైతాంగం కన్నీరు పెడుతుంటే సామాజిక సాధికారయాత్ర పేరిట ప్రభుత్వం డ్రామాలాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లెంక పద్మావతి, మాజీ సర్పంచ్ లెంక చిన్నమ్మానాయుడు, మాజీ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మనాయుడు, మిడతన మహేష్, తాడ్డి శంకరరావు, ఆర్.సత్యనారాయణ, రవికుమార్, పూడి సత్యనారాయణ, దుర్గారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ న్యాయసేవల దినోత్సవ అవగాహన సదస్సు

సాలూరు, నవంబర్ 9 ప్రభాతవార్త



సాలూరు పట్టణ మెప్మా కార్యాలయంలో గురువారం జాతీయ సేవల దినోత్సవ సందర్భంగా బారీ కౌన్సిల్ అధ్యక్షుడు టి.తిరుపతిరావు ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి జూనియర్ సివిల్ జడ్జి సౌమ్యజాస్మిన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఇతరుల నుంచి గాని, భర్తల ద్వారా గాని హింసకు గురి అయితే వెంటనే పోలీసు కేసు పెడితే వారికి కోర్టు ఖర్చులు లాయర్ ఫీజులు ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఇలాంటి న్యాయ సేవలు గురించి పలు విషయాలు, సెక్షన్‌లు చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం స్ఫూర్తి మహిళ మండలి అధ్యక్షురాలు బలగ రాధ, మెప్మా సిఎంఎం పుష్పలత చేతులు మీదుగా జూనియర్ సివిల్ జడ్జి సౌమ్య జాస్మిన్‌కు దుశ్శాలుతో సత్కరించారు. న్యాయవాదులు శర్మ వేణుగోపాలరావు, వెంకట అప్పారావు, మెప్మా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జగన్ దేనికవసరం, ఎవరికి అవసరం : మాజీ ఎమ్మెల్యే కోళ్ళ

లక్కవరపుకోట, నవంబర్ 9 ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఏపికి జగన్ అవసరం అనే కార్యక్రమంపై ఎస్.కోట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి మండిపడ్డారు. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.బి.ఎ రాంప్రసాద్‌తో కలిసి గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ అవసరం ఈ రాష్ట్రానికి లేదన్నారు. ఆయన అవసరం దేనికని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారనా, రోడ్లు వేశారనా, ఉద్యోగులకు సమయానికి జీతాలిస్తున్నాడనా, ఇసుక మద్యం విద్యుత్ చార్జీలు తగ్గించాడనా ఆయన అవసరం అని ఆమె అన్నారు. అధికారులను ఆటబొమ్మలు చేసి ఆయన కోసం ప్రచారం చేయించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జనం ఛీ కొడుతున్న సిగ్గు లేకుండా ఏపికి జగనవసరం అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు లాలం అర్జుపనరావు, జి.దుర్గా ఉమేష్, ఎల్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ముస్తాబైన పార్వతీపురం

పార్వతీపురం, నవంబర్ 9 ప్రభాతవార్త



వైసిపి పార్టీ అదినాయకుడు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన సామాజిక సాధికార యాత్ర సభకు అంగరంగ వైభవంగా ముస్తాబైన పార్వతీపురం శుక్రవారం జరగబోయే సామాజిక సాధికార బసుస యాత్ర సభ విజయవంతం కావాలని అన్ని తానై ఎమ్మెల్యే అలజంగిజోగారావు స్వయంగా దగ్గరుండి ర్యవేక్షిస్తూ సర్వశక్తుల వడ్డి పనులన్నీ చకచక జరిగేటట్టు చూస్తున్నారు. ఈ ఏర్పాట్లను చూసి ప్రతిపక్షాల సతం ఔరా అనేటట్టు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజలకు మరింత చేరువ కావడమే ఈ బస్సుయాత్ర ఉద్దేశమని అలాగే నియోజకవర్గంలో ఈ నాలుగున్నరేళ్లలో తాము చేసిన అభివృద్ధి పనులను తెలియజేస్తూ, సంక్షేమ పథకాలతో ప్రజలు పొందిన లబ్దిని వివరించడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి వైఎస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమం తన సొంత కార్యక్రమంగా బావించి ముందుండి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండలాల నుంచి మున్సిపాలిటీలో నుంచి ప్రజల అత్యధికంగా పాలొగని ఈ బస్సుయాత్రను సభను విజయవంతం చేస్తారని బావిస్తున్నట్లు తెలిపారు. బస్సుయాత్ర సభ కోసం పార్వతీపురం పట్టణాన్ని కొత్త పెళ్లి కూతురుల అలంకరించడం తుది మెరుపు వధువుగా అలంకరిస్తున్నట్లు తెలిపారు.

## నూరుశాతం ఫలితాలు సాధించాలి : ఐటిడిఎ పివో

మక్కువ, నవంబర్ 9 ప్రభాతవార్త



రానున్న పదోతరగతి పరీక్షల్లో శతశాతం ఫలితాలు సాధించాలని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి.విష్ణుచరణ్ అన్నారు. మక్కువ మండలం ఎర్రసామంత వలస ఆశ్రమ పాఠశాలను గురువారం ప్రాజెక్టు అధికారి సి.విష్ణు చరణ్ అన్నారు. మక్కువ మండలం ఎర్రసామంత వలస ఆశ్రమ పాఠశాలను గురువారం ప్రాజెక్టు అధికారి సందర్శించారు. పాఠశాల పరిసరాలను, ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. పారిశుద్ధ్యం పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. విద్యా బోదనలో లోపాలు ఉండరాదని ఆయన పేర్కొన్నారు. పదోతరగతి చదువుతున్న విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. పదోతరగతి పరీక్షల్లో ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించాలని అందుకు ఇప్పటి నుంచే సరైన ప్రణాళికతో ఇష్టపడే చదవాలని ఆయన సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువుకు అడుగులు వేయాలని ఆయన అన్నారు. ఇష్టంతో చదివితే ఏదీ కష్టం కాదని హితవు పలికారు. సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తర్ఫీదు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు జి.శాంతీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 13న స్పందన రద్దు

విజయనగరం అర్బన్, నవంబర్ 9 ప్రభాతవార్త

దీపావళి సందర్భంగా ఈ నెల 13వ తేదీ సోమవారం ప్రభుత్వ శెలవు ప్రకటించడంతో ఆ రోజు కలెక్టరేట్‌లో జరగాల్సిన స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా రెవెనూ ్య అధికారి ఎస్‌డి అనిత తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు.

## ఉచిత న్యాయ సేవలు అందించడమే న్యాయసేవా సంస్థ ఉద్దేశం

### జిల్లా మాజీన్యాయమూర్తి దుర్గయ్య

నెల్లిమర్ల, నవంబరు 9 ప్రభాతవార్త



న్యాయ వ్యవస్థలో కక్షిదారులకు ఉచిత న్యాయ సేవలను అందించడంతో పాటు సబ్ జైలులో ఉన్న ముద్దాయిలకు ఉచిత న్యాయ సేవలు అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ఉద్దేశమని జిల్లా మాజీ న్యాయమూర్తి,శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ గరికిన దుర్గయ్య అన్నారు. స్థానిక మిమ్స్ మెడికల్ కళాశాలలో గురువారం జాతీయ న్యాయ సేవల దినోత్సవ కార క్రమంలో మాట్లాడారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 1995నుంచి ఉచిత న్యాయ సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ లో ఉచిత న్యాయం,రాజీ కేసుల శాశ్వత పరిష్కారం కోసం లోక్ అదాలత్, ప్రజలకు చేరువలో వివిధ ప్రాంతాల్లో న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.నాగమణి మాట్లాడుతూ మహిళల పట్ల అనుచితంగా ప్రవర్తించడం చట్ట రీత్యా నేరమని హెచ్చరించారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి వాటికి బానిసలై వారి జీవితాలను పాడుచేసుకుంటున్నారని అన్నారు. మత్తును వదిలి విద్యను అభ్యసించి జీవితాల్లో స్థిరపడాలని ఆమె సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి ,జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి బిహెచ్‌వి కుమారి మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవలను అందించడం న్యాయ సేవా సంస్థ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ సమావేశంలో విజయనగరం సర్వజన ఆసుపత్రి సైకాలజిస్టు ఎస్.వి.రమణ , మిమ్స్ వైద్య కళాశాల డీన్ డాక్టర్ లక్ష్మీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి విజయానికి ప్రతి ఒక్కరు సహకరించాలి

### మండల కమిటి అధ్యక్షుడు ఆనంద్‌కుమార్

నెల్లిమర్ల, నవంబరు 9 ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని టిడిపి నెల్లిమర్ల మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ అన్నారు. మండలంలోని కొత్తపేట లో గురువారం రాత్రి జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోపర్యటించి పార్టీ ముద్రించిన బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ సిఎం కక్షపూరిత రాజకీయాలకు తెర దించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కక్ష సాధింపు రాజకీయాలకు జగన్ శ్రీకారం చుట్టారని, చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి హింసిస్తున్నారని అన్నారు. జగన్ పాలనా తీరును ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ నాయకులు గురాన అసిరినాయుడు, చక్రధర్, లక్ష్మి రెడ్డి కృష్ణ, కలిశెట్టి సీతారాం, అట్టాడ శివ, కలిశెట్టి నాగరాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



ఆమదాలవలస, నవంబర్ 9 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతినెల పేదలకు ఉచితంగా అందజేస్తున్న పిడిఎఫ్ ఆమదాలవలస పట్టణానికి చెందిన పొట్నూరు మనోజ్ ఇతర గ్రామాల నుంచి అక్రమంగా కొనుగోలు చేసి ఆటోలో నైరా సమీపంలో ఉన్న రైస్‌మిల్లుకు తరలిస్తుండగా గురువారం ఉదయం కృష్ణాపురం జంక్షన్ వద్ద శ్రీకాకుళం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్సై బి.రామారావు, హెచ్‌సిలు కె.అప్పన్న, రామ్మోహనరావుతో పాటు ఆమదాలవలస డిప్యూటీ తహశీల్దార్ దువ్వాడ అమర్నాథ్ మరియు రెవెన్యూ సిబ్బంది పట్టుకుని అతనిపై క్రిమినల్ కేసు నమోదు చేసి పోలీస్‌స్టేషన్‌కు అప్పగించారు. బియ్యం విలువ సుమారు 33000 ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ సందర్భంగా విజిలెన్స్ ఎస్ఐ బి.రామారావు మాట్లాడుతూ ఎవరైనా పేదల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే తమకు తెలియజేయాలని అటువంటి వారిపై క్రిమినల్ చర్యలు చేపడతామని హెచ్చరించారు.

## అత్తవారి ఇంటి వేధింపులు తాళలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య

### ఇద్దరు కుమార్తెలకు పురుగుల మందు తాగించిన తల్లి - చికిత్స పొందుతూ తల్లి మృతి... ఇద్దరు పిల్లల పరిస్థితి విషమం

ఆమదాలవలస, నవంబర్ 9 ప్రభాతవార్త



ఆమదాలవలసమ ఒడలం అక్కులపేట గ్రామానికి చెందిన పేడాడ శ్రీనివాసరావు పురపాలక సంఘంలో ఒకటో వార్డు జగ్గు శాస్త్రులపేటకు చెందిన సుజాత (35)ను 15 సంవత్సరాల కిందట వివాహం చేసుకున్నారు. శ్రీనివాసరావుకు ఇద్దరు అమ్మాయిలు. మౌనిక (14), మేఘన (13) సంవత్సరాలు. పెళ్లి నాటి నుంచి శ్రీనివాసరావు నిత్యం అదనపు కట్నం తేవాలని కన్నవారి నుంచి భూమి తీసుకు రమ్మని నిత్యం వేధించేవాడని ఈ వేధింపులకు తాళలేక తమ కుమార్తె సుజాత పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని మృతురాలు తల్లి సత్యవతితో పాటు కుటుంబ సభ్యులుఆరోపిస్తున్నారు. ఆదివారం రాత్రి ఈ సంఘటన జరిగితే బయట వారికి ఎవరికి తెలియకుండా ఆసుపత్రిలో జాయిన్ చేసి చికిత్స జరుగుతున్న సమయంలో బుధవారం రాత్రి సుజాత ఆరోగ్య పరిస్థితి విషమంగా మారడంతో ఆసుపత్రిలో మరణించింది. ప్రభుత్వ రిమ్స్ ఆసుపత్రిలో ఇద్దరు పిల్లలను ఐసీయులో చికిత్స అందిస్తున్నామని పిల్లల పరిస్థితి కూడా విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. తన అల్లుడు శ్రీనివాసరావే బలవంతంగా సుజాతకు పిల్లలకు పురుగుల మందు పెట్టడం వల్లే మరణించారని బంధువులు ఆరోపిస్తున్నారు. తన కుమార్తె చావుకు కారణమైన అల్లుడు శ్రీనివాసరావు, మామ వెంకటరావు, మరిది శ్యామలరావు నాపై కేసు నమోదు చేయాలని సుజాత బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై మృతురాలి తల్లి సత్యవతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రఘునందరావు తెలిపారు.

## మూలపేట పోర్టు టిప్పర్ లారీ బోల్తా

సంతబొమ్మాళి, నవంబర్ 9 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం ఎం.సున్నాపల్లి గ్రామ సమీపంలో గురువారం మూలపేట పోర్టుకి సంబంధించిన టిప్పర్ అదుపు తప్పి బోల్తా పడింది. పోర్టు నిర్మాణానికి రాళ్లు తీసుకెళ్లి వస్తుండగా సున్నాపల్లి సమీపంలో వంతెన పైనుంచి టిప్పర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్‌కి స్వల్ప గాయాలైనట్లు తెలుస్తోంది. ఇటీవల మూలపేట పోర్టుకి సంబంధించి తిరుగుతున్న భారీ వాహనాలు కారణంగా ప్రమాదాలు నిత్యం చోటు చేసుకుంటున్నాయి. డ్రైవర్ల నిర్లక్ష్యం, వాహనాలు అతివేగంగా నడపడమే ఈ ప్రమాదాలకు కారణమని స్థానికులు భావిస్తున్నారు.

## ఏపీ మోడల్ స్కూల్ నిర్వహణ సంతృప్తికరం



నరసన్నపేట, నవంబర్ 9 ప్రభాతవార్త

పోలాకి మండలం ఈదులవలస ఏపీ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్‌ని గురువారం స్టేట్ ఆఫీసర్ కె.వి.రమణ, డిఎస్ఓ కుమారస్వామి, ఎటిఎల్ ల్యాబ్ పర్యవేక్షించారు. అనంతరం ల్యాబ్ యొక్క మెయింటినెన్స్ చాలా బాగుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేవారు. అదే విధంగా ఫిజిక్స్ ల్యాబ్, కెమిస్ట్రీ ల్యాబ్, బయాలజీ ల్యాబ్ ఆయన పర్యవేక్షించారు. విద్యార్థులకు ఇంకా మెరుగైన విద్యను ఈ అటల్ ల్యాబ్ ద్వారా అందించాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమీక్ష సమావేశం నిర్వహించిన 'కలమట'

పాతపట్నం, నవంబర్ 9 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో కలమట క్యాంపు కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లతో ఓటరు వెరిఫికేషన్, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం పాతపట్నం మాజీ శాసనసభ్యులు, తెదేపా ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణమూర్తి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి ఆదుకున్న ప్రదీప్ యువసేన హెల్పింగ్ హ్యాండ్స్



పాతపట్నం, నవంబర్ 9 ప్రభాతవార్త

పాతపట్నం ఎస్సీ వీధిలో ఇటీవల అగ్నిప్రమాదం జరిగిన కుటుంబానికి ప్రదీప్ యువసేన హెల్పింగ్ హ్యాండ్స్ ఆదుకుంది. మంగళవారం యువసేన అధినేత సవిరిగాన ప్రదీప్ యువకులతో వచ్చి 13,500 నగదు, బియ్యం, కూరగాయలను అందజేశారు. ఇంకా ఎటువంటి సహకారం కావాలన్నా అధికారులతో మాట్లాడి తక్షణ సహకారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే రెడ్డి శాంతికి తెలియజేసి ప్రభుత్వ సహకారం అందేలా చూస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దింటి తిరుపతిరావు, టంకాల సుధాకర్, గోకవలస రాము, పిన్నింటి ఫాల్గుణరావు, ఎన్ని శిరీష్, పాణిగ్రాహి, తమ్మిరెడ్డి వంశీతో పాటు ప్రదీప్ యువసేన హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎన్‌పేటలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

సంతబొమ్మాళి, నవంబర్ 9 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం హనుమంతునాయుడుపేట పంచాయతీలో టీడీపీ శ్రేణులు భవిష్యత్తు గ్యారెంటీ బాబు షూరిటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ మేనిఫెస్టో వివరించారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే అందించబోయే పథకాలకి ప్రమాణపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, యూనిట్ ఇన్‌చార్జ్, బూత్ ఇన్‌చార్జ్‌లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టెక్కలి గూడెం వైపు వెళ్లిన పెద్దపులి

టెక్కలి, నవంబర్ 9 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లాలో గత కొన్ని రోజులుగా పెద్దపులి సంచరిస్తూ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న విషయం తెల్సిందే. గురువారం మధ్యాహ్నం టెక్కలి మండలం గూడెం గ్రామ సమీపంలో పులి పాదముద్రలను అటవీశాఖ అధికారులు గుర్తించారు. అనంతరం పులి దమరు గ్రామం చేరుకుని అక్కడ నుంచి సమీపంలో ఉన్న అడవిలోకి వెళ్లినట్లు టెక్కలి అటవీశాఖ అధికారి వై.సంజయ్ తెలిపారు. స్థానిక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.



పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా హాజరై పాతపట్నం 1 గ్రామసచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్నే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. -ప్రభాతవార్త-పాతపట్నం

## మరోసారి జగనే సీఎంగా ఉండాలి



ఇచ్ఛాపురం, నవంబర్ 9 ప్రభాతవార్త

మరోసారి రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కావాలని ప్రజలు కోరుకుంటున్నారని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. లాలాపేట సచివాలయం 16, 17 వార్డులు మరియు లొద్దపుట్టిలో వై నీడ్స్ ఏపీ జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. నాలుగున్నరేళ్ల పాటు సంక్షేమ పథకాలతోపాటు అభివృద్ధిని అందించిన సిఎం జగన్ మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా కొనసాగితే అభివృద్ధి పరుగులు పెడుతుందని అన్నారు. ఈ మేరకు ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి వివరాల డిస్‌ప్లే బోర్డు ఏర్పాటు చేశారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, సీడాప్ ఛైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ ఛైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, పట్టణ అధ్యక్షులు బలివాడ ప్రకాశరావు పట్నాయక్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, వైస్‌ఛైర్‌పర్సన్ ఉలాల భారతిదివ్య, కన్వీనర్ సాలిన ఢిల్లీ, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు నర్తు నరే oద్రయాదవ్, వైస్ ఎంపీపీలు దున్న గురుమూర్తి, దువ్వు వివేకానందరెడ్డి, మండల అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి, ఆశి పురుషోత్తంరెడ్డి, కారంగి మోహనరావు, ఉప్పాడ రాజారెడ్డి, ఆశి సులోచన, దక్కత నూకయ్యరెడ్డి, పిట్ట ఆనంద్, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు లాలాపేట సచివాలయం పరిధిలో వైస్‌ఛైర్మన్ ఉలాల భారతిదివ్య లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డును ప్రారంభించారు. 14.71 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరిందని వివరించారు. కమిషనర్ ఎన్.రమేష్, ఎంఎల్ఓ విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవిజ్ఞాన సదస్సులు సద్వినియోగం చేసుకోవాలి

ఇచ్ఛాపురం, నవంబర్ 9 ప్రభాతవార్త



న్యాయ విజ్ఞాన సదసుసలు సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి పి.పరేష్‌కుమార్ అన్నారు. స్థానిక స్వర్ణభారతి స్కూల్ ఆవరణలో జాతీయ న్యాయసేవ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఛైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి, కోఆర్డినేటర్ నీలిమరెడ్డి, న్యాయవాదులు గిన్ని సీతయ్యరెడ్డి, రంగారావు, కృష్ణమూర్తిరెడ్డి, మురళి, రాంబాబు, ప్రిన్సిపాల్ గౌరీశంకర్‌రెడ్డి, జల్లు జయప్రకాష్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి జర్నలిస్టుల పాలాభిషేకం



ఇచ్ఛాపురం, నవంబర్ 9 ప్రభాతవార్త

అక్రిడేషన్ కలిగి ఉన్న జర్నలిస్టులకు మూడు సెంట్లు చొప్పున ఇంటిస్థలం కేటాయిస్తూ ఇటీవల క్యాబినేట్‌లో తీర్మానం చేయడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ఇచ్ఛాపురం ప్రెస్‌క్లబ్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు గాంధీపార్కులో సిఎం చిత్రపటంకు పాలాభిషేకం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, లోకేష్, నవీన్, రఘు, శ్రీహరి, శంకర్, చిరంజీవి, కోటేష్, రామారావు, దివాకర్, కృష్ణతేజ, నారాయణ, ధనుంజయ్, శ్రీను, రాజేష్, కేశవరావు, జీవన్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## 175 మందికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ

రేగిడి, నవంబర్ 9 ప్రభాతవార్త



విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం రేగిడి మండలం పెద్ద శిర్లాం గ్రామంలో కీర్తిశేషులు కాందూరి జగన్నాథం మాస్టారు సంవత్సర విముఖం సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం వారి కుమారులు రిటైర్డ్ ఎస్సై వెంకటకృష్ణ, వారి సోదరులు ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జగన్నాథం మాస్టారు కుమారులు రిటైర్డ్ ఎస్సై వెంకటకృష్ణ అలాగే కంటి పరీక్షలో 22 సంవత్సరాలు అనుభవం గల బాలకృష్ణ తదితర సోదరులు స్థానిక విలేకర్లుతో మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం ప్రతి ఏడాది ఈ విధంగానే ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి పేదవారికి తమకు తోచిన సహాయంగా ముందుకు సాగుతున్నామని తమ తండ్రి ఆశీస్సులు ఉన్నంత వరకు ప్రతి ఏడాది ఈ విధంగానే పేదవారికి తమ వంతు సహాయాన్ని అందజేస్తుంటామని అన్నారు. ఈ కంటి వైద్య శిబిరానికి గ్రామ సర్పంచ్ లంక రాంబాబు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన జగన్నాథం మాస్టారు జ్ఞాపకార్థం వారి తొమ్మిది మంది కుమారులు, ముగ్గురు కుమార్తెలు తమ గ్రామంలో గల పేదవారికి ప్రతి ఏడాది ఈ విధంగా వైద్యశిబిరం ఏర్పాటు చేసి పేదవారిని ఆదుకోవడం ఎంతో అభినందనీయమని కొనియాడారు. గురువారం నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో 175 మంది వరకు కంటి పరీక్ష నిర్వహించి కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లంక రాంబాబు, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## పలు పరామర్శల్లో పాల్గొన్న ఎంజీఆర్

పాతపట్నం, నవంబర్ 9 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం ఎల్.ఎన్.పేట మండలం ముంగెనపాడు గ్రామానికి చెందిన ఎంజీఆర్ యువసేన సభ్యుడు మక్కా రమణ భార్య మక్కా ప్రభావతి గర్భప్రసవ సమయంలో తీవ్ర రక్తస్రావంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎంజీఆర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. హిరమండలం మండల కేంద్రానికి చెందిన కారుణ్య రాజు ఇటీవల ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ప్రమాదంలో మరణించారు. వారి కుటంబ సభ్యులను తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సామాజికవేత్త మామిడి గోవిందరావు పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఆయనతోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎంజీఆర్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## సమీక్ష సమావేశం నిర్వహించిన 'కలమట'

పాతపట్నం, నవంబర్ 9 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో ఎల్.ఎన్.పేట మండల కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్లాయంలో మండల క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లతో ఓటరు వెరిఫికేషన్, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం పాతపట్నం మాజీ శాసనసభ్యులు, తెదేపా ఇన్‌చార్జ్ కలమట వెంకటరమణమూర్తి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బాలల హక్కులపై అవగాహన



పాతపట్నం, నవంబర్ 9 ప్రభాతవార్త

పాతపట్నం మేజర్‌పంచాయతీ పరిధిలో గల ఏపీ మోడల్ కాలేజీ ఇంటర్ విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ కె.వి.రత్నకుమారి అధ్యక్షతన బ్రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో బాలల హక్కులు గురించి వివరించడం జరిగింది. నేటి బాలలే రేపటి పౌరులు. అందుకే బాలిక విద్యకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. ప్రభుత్వం బాల్య వివాహాల నిషేద చట్టం 2006 అతిక్రమించకూడదు. బాల్యం చాలా విలువైంది. 18 సంవత్సరాలు లోపు అందరూ బాలలే. అందుకే బాల్య వివాహాలను పోత్సహించడం నేరం, ప్రభుత్వం 2023లో కొత్త జీఓ పెట్టింది. ఈ చట్టం ప్రాప్తికి బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని బ్రెడ్స్ సంస్థ మరియు కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ మండల కోఆర్డినేటర్ జి.జగన్నాథం మాట్లాడారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని విద్యాలయాలు, దేవాలయాలుగా విద్యార్థులు చూడాలని కోరారు. లక్ష్య సాధనలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ సందర్శించిన డివిజినల్ ఉపవిద్యాశాఖాధికారి

సోంపేట, నవంబర్ 9 ప్రభాతవార్త



సోంపేట మండలం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జరిగిన ఒకరోజు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు మరియు మండల విద్యాశాఖ అధికారులకు శిక్షణ కార్యక్రమంలో సోంపేట, కంచిలి, ఇచ్ఛాపురం, కవిటి నాలుగు మండలాల స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎంలు మరియు ఎంఈఓలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో సమావేశాలు ఎలా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని టెక్కలి డివిజనల్ ఉపవిద్యాశాఖాధికారి పగడాలమ్మ సందర్శించారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## గ్రిగ్స్ పోటీలు ప్రారంభం

టెక్కలి, నవంబర్ 9 ప్రభాతవార్త



మండల గ్రిగ్స్ పోటీలు ప్రారంభోత్సవానికి మండల విద్యాశాఖ అధికారులు 1 దల్లి తులసిరావు, 2 దాసుపురం చిన్నారావు, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రోణంకి శ్రీనివాస్, టెక్కలి ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల నుంచి సుమారు 450 మంది బాలబాలికలు హాజరయ్యారు. సీనియర్ కబడ్డీ బాలికలు, బాలురు వాలీబాల్ సీనియర్ బాలురు బాలికలు, జూనియర్ బాలురు బాలికలు హాజరయ్యారు. టెక్కలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ బాడాన నారాయణరావు, టెక్కలి మండలం ఎంఎస్ఓ కెకె రామిరెడ్డి, జగ్గమ్మ, సూర్యం, లక్ష్మణరావు, వెంకటరమణ, శ్యామలరావు, నీలకంఠేశ్వరరావు, ఢిల్లేశ్వరి, అలివేణి, దివ్యవాణి, గిరి, శ్యాం, రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మెఖలింగపురం పంచాయతీలో పలు ప్రాంతాలు సందర్శన

టెక్కలి, నవంబర్ 9 ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, టెక్కలి నియోజకవర్గ శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు టెక్కలి మండలంలో పలు కరువు ప్రాంతాల్లో భాగంగా మెఖలింగపురం పంచాయతీలో పలు ప్రాంతాలను సందర్శించి రైతుల బాధలు తెలుసుకుని సమస్యను ప్రభుత్వం దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు బగాది శేషగిరిరావు, హనుమంతు రామకృష్ణ, మట్ట పురుషోత్తం, పోలాకి షన్ముఖరావు, ఇప్పిలి జగదీష్, గుజ్జు సత్యనారాయణ, దారపు పాపారావు, గండేటి భీమారావు, కెల్లి శ్రీరాములు, దల్లి ప్రసాద్‌రెడ్డి, రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధికి కేరాఫ్ జగనన్నే : ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు

వీరఘట్టం, నవంబర్ 9 ప్రభాతవార్త

అభివృద్ధికి కేరాఫ్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నే నిలుస్తారని ఎంపీపీ దమలపాటి వెంకటరమణనాయుడు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఒకటవ సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సచివాలయ పరిధిలోని నాడు నేడు, గడపగడపకు మన ప్రభుత్వం, గ్రామ సచివాలయాల కార్యాలయాలు, రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి రూ.1,42,07,060 రూపాయలు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతకు ముందు డిస్‌ప్లేలను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ వై.వెంకటరమణ, సర్పంచ్ పులిటి గౌరమ్మ, జెడ్పీటీసీ ప్రతినిధి జంపు ఉమామహేశ్వరరావు, మేజర్‌పంచాయతీ ఈఓ వి.రామచంద్రరావు, వైకాపా పట్టణ అధ్యక్షులు దిబ్బ లలితకుమారి, మండల వ్యవసాయ సలహా కమిటీ ఛైర్మన్ కె.ఎల్.ప్రసాద్, విశ్వబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ బి.క్ష్మికాంతం, లక్ష్మినారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ భోగి మాణిక్య చంద్రశేఖర్ (మణి), ఎఎంసి డైరెక్టర్ కె.ఆంజనేయులు, మేదర కార్పోరేషన్ డైరెక్టర్ గ్రంధి దుర్గమ్మ, శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుసి జేఈ పవన్, ఈఓపిఆర్‌డి నాయుడు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కోటబొమ్మాళి, నవంబర్ 9 ప్రభాతవార్త



మండలం చీపుర్లుపాడు పంచాయతీ దుర్గంపేట గ్రామ సమీపంలో కోటబొమ్మాళి నుంచి సంతబొమ్మాళి వెళ్లే రహదారిలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో చీపుర్లుపాడు గ్రామానికి చెందిన లింగుడు సూర్యనారాయణ (37) మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే సంతబొమ్మాళి మండలం వడ్డివాడ గ్రామంలో మృతుడు అమ్మమ్మ ఇటీవల మృతి చెందింది. ఆమె దినకార్యం కోసం చీపుర్లుపాడు నుంచి కూరగాయలు కొనుగోలు చేసుకుని తన సొంత ఆటోలో భార్య త్రివేణి, కుమార్తె సత్యశ్రీలతో కలిసి వడ్డివాడకు వెళ్తుండగా దుర్గంపేట సమీపంలో రోడ్డుకు ఉన్న గుంతలు తప్పించబోయి ఆటో అదుపు తప్పి బోల్తాపడడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. తీవ్రంగా గాయపడిన సూర్యనారాయణకు స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందాడు. కాగా ఆటోలో ప్రయాణించిన భార్య, కుమార్తెలకు ఎటువంటి గాయాలు కాలేదు. మృతుడు భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై షేక్ మహమ్మద్ ఆలీ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జగన్మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలి

కోటబొమ్మాళి, నవంబర్ 9 ప్రభాతవార్త



వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి ఎందుకు ఎన్నుకోవాలని అన్న అంశంపై మండల జెసిఎస్ కన్వీనర్ గడ్డవలస నాగభూషణరావు, మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజుల ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం 1లో గ్రామ వాలంటీర్లుకు, గృహసారథులకు శిక్షణ ఇచ్చారు. వీరంతా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రజలకు ఎలా అవగాహన కల్పించడం వంటి అంశాన్ని వారికి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాళ్ల సంజీవరావు, బోయిన కృష్ణారావు, సచివాలయ కన్వీనర్లు, పాల్గొన్నవారిలో ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధి క్షేత్ర సహాయకుడు తలకు గాయాలు

మెళియాపుట్టి, నవంబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని సుందరాడ గ్రామానికి చెందిన విజయ్ పాండే రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. క్షతగాత్రుడు తెలిపిన వివరాల మేరకు ఇంటి అవసరాలకు సరుకులు కొనుగోలు చేయడానికి పాతపట్నం వెళ్తుండగా పాతపట్నం వైపు నుంచి వస్తున్న టిప్పర్ వేగంగా రావడంతో ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. రోడ్డుకు తల బలంగా తగలడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

## తక్షణసాయంగా రూ.10వేలు అందజేత



వీరఘట్టం, నవంబర్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రం వీరఘట్టం రెల్లివీధిలో ఇటీవల అనారోగ్యం కారణంగా మృతి చెందిన నేతేటి సూర్యారావు కుటుంబానికి గురువారం వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా తక్షణ సాయంగా 10వేలు రూపాయల నగదును వైకాపా నాయకులు మృతుడు భార్య నేతేటి పూర్ణిమకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షురాలు దిబ్బ లలిత కుమారి, ఎంపీటీసీ సభ్యులు మంతిని హేమలత శ్రీనివాసరావు, సచివాలయం-4 కన్వీనర్ బొమ్మాళి హేమలత, పార్టీ నాయకులు జలుమూరు అమర్‌నాథ్, సోషల్ మీడియా కోకన్వీనర్ శనపతి జీవన్‌కుమార్, వాలంటీర్లు దేవులపల్లి వెంకటరావు, రాయపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## దయచేసి ఈ మట్టి రోడ్డుకి తారు రోడ్డు వేయరూ... : ఎంపీటీసీ బెవర గంగాధర్

హిరమండలం, నవంబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని కొత్తపేట నుంచి గులుమూరు గ్రామానికి సుమారు ఒక కిలోమీటరు మేర మట్టిరోడ్డు పూర్తిగా పాడైపోయి వర్షం పడితే బురద గోతులు మయంతో పూర్తిగా పాడైపోయి వాహనాలు రాకపోకలకు పాదచారులకు చాలా ఇబ్బందిగా ఉంటుందని ఎంపీటీసీ సభ్యులు బెవర గంగాధర్, ఉపసర్పంచ్ ప్రతినిధి కలమట ఫాల్గుణరావు, గ్రామస్తులు విలేకర్ల వద్ద గురువారం వెల్లడించారు. సుమారు ఈ మట్టి రోడ్డు వేసి 15 సంవత్సరాలు కావస్తుంది అయితే మట్టి రోడ్డు కావడంతో మట్టి వర్షాలకు కరిగిపోతూ గోతులు, బురద మయంగా తయారవుతుందని వారు తెలిపారు. దయచేసి ఈ మట్టిరోడ్డుకు సీసీ రోడ్డు గాని, తారు రోడ్డు గాని మంజూరు చేయాలని స్థానిక శాసనసభ్యులు రెడ్డి శాంతికి పత్రికాముఖంగా వేడుకుంటున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎంతో మంది పాతపట్నంకు ఎమ్మెల్యేలు అయ్యారు గాని మా మట్టిరోడ్డుకు తారు రోడ్డుగా మార్చలేకపోయారని, మా ఎమ్మెల్యే రెడ్డి శాంతి ద్వారానే ఈ పని సాధ్యమని వారు వెల్లడించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.